'బీడుబడిన భూముల్లో జలయజ్ఞంతో ఆనందపు సిరులు పండాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 8+8 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 252

బుధవారం 3-12-2025

వైకల్యాలకు చికిత్స అందాలి

అన్ని అవయవాలూ సరిగా ఉన్నవారే ఈ లోకంలో మనుగడ సాగించడం కష్టమయ్యే ఈ రోజుల్లో ఏదైనా కారణాలవల్ల ఏదైనా అవయవం కోల్పోతే? ఎంతో కష్టమయ్యే ఆ జీవితాన్ని ఏదో విధంగా మళ్లీ నార్మల్ చేయడానికి ప్రయత్నిస్తుంటారు నిపుణులైన డాక్టర్లు. నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైకల్యాలను సరిదిద్దడంలో నిపుణులైన డాక్టర్ ప్రేమ్‌నాథ్ బల్లా అందించిన వివరాలు...
-IIలో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ప్రియా దోషి | మిథ్లేష్ గుప్తా | రాఖీ తవాలే | గీతాదేవి | జ్యోతి కరణ్ | రీటా మైని | అర్చన పాండే | సుస్మితా ఘోష్ | సుప్రీతి చోంగ్దర్ | ఉమా చవాన్ | సంగీతా అల్లా | అఫ్సర్ తైయాబ్ షేక్ | సరోజ్ ఝా | ఇంద్రాణి దాస్‌గుప్తా | సెల్వకుమారి టి ఎల్ | దేవి ప్రసూన | నితా ఘాటియా | సంధ్యా వారద్ | శిప్రా భరద్వాజ్ | దీపాలి జైన్ | సునీతా సింఘాల్ | సీమా ప్రసాద్ | రంజీతా అగర్వాల్ | శారదా గిర్ధారామ్ ఘంఘవ్ | నిర్మలా శెట్టి | వల్లి | జయంతి కృష్ణారావు | హేమ మాలిని తాయల్ | కవిత | జయసుధ మన్నాని | రేవతి | పుష్పా మహేంద్ర బగుల్ | జసింత డి సౌజా | అల్కా మాథుర్ | దేవయంతి దేవి | నిపా జగేష్ షా | కుమారి రీనా గుప్తా | హప్పూర్ ఆశా లత | కవితా పన్వర్ | రంజు | మాల ఠాకూర్ | రేఖ ఎం వి | జానపతి శాంతి | సైరా ఇక్బాల్ | రేఖా గోయల్ | గుర్మీత్ కౌర్ | మంజుల డి ఎం | సునీత | రజని | మంజుల పాటిదార్ | సునీతా సింగ్ | దేవి ప్రసూన | శ్రీదేవి చెన్నుపాటి | లలిత కుమారి | బబితా కుమారి | చంచల్ సేన్ | రేఖా చౌహాన్ | కవితా శుక్లా దీక్షిత్ | శుభప్రద | గీత గుప్తా | శాంతిదేవి | చింతం సుజాత | రేవతి కేసరి | సీమా ఝా | నీర్జా నిగానియా | వందనా సింగ్ | రాజలక్ష్మి నాయక్ | ఉషా కుమారి | భారతి జోషి | సంతోష్ మాలి | వినీతా జైన్ | జయలక్ష్మి కె ఎస్ | మాలిని రామన్ | శిలా షెలార్ | ప్రేమలత పాసి | ప్రియాంక సింగ్ | సమీనా బాను | వైశాలి భండాల్కర్ | నల్లూరి సుధా రాణి | విశ్వనాథుని రాజమణి | చంద్రమ్మ | బీభా సింగ్ | సోమ సిన్హా | వసంత కుమారి | నేహా పాండే | రాజబాల | పరమజీత్ కౌర్ | సుమన్ | క్లారా లిల్లీ పుష్పం | ప్రతిభా ప్రహ్లద్ పాటిల్ | నీలిమా జైన్ | సీమా శ్రీవాస్తవ | రీనా గుప్తా | ఉషా టి | సిమ్రాన్ ప్రేమాని | లలితా సింగ్ | శుభలక్ష్మి | సంగీతా అగర్వాల్ | లెక్ష్మి ముత్తుస్వామి | కామినీ యాదవ్ | విజయలక్ష్మి | అంజు దేవి | రీనా శ్రీవాస్తవ | షాలిని అగర్వాల్ | నిషా పవార్ | దివ్య చౌదరి | లీల | యక్కల శ్రీదేవి | రేఖా బర్న్వాల్ | మంజు భాటి | రంజనా గుప్తా | సారమ్మ చెరియన్ | రోలీ అగర్వాల్ | అల్కా బన్సాల్ | స్వాతి అహివాలే | స్వీటీ భట్ | ఉషా రవీంద్రన్ | వృషు | షాలన్ గైక్వాడ | మంగళ్ కైలాస్ బంగర్ | సరస్వతి పాల్ | సుకాంతి పట్నానాయక్ | గీతా మెహతా | సుర్సతి సోని | కృష్ణ శర్మ | వందన | లీనా పటేల్ | కవిత ఖన్నా | ఉజ్వల మనోజ్ కేట్ | ... సింగ్ | హేమా ఓస్వాల్ | అర్షియా ఖాన్ | అనుపమ పాత్ర | ప్రద్న్య ప్రకాష్ షెనాయ్ | కిరణ్ ఖండేల్వాల్ |
రేణు సిన్హా | చిన్మయి మొహంతి | రేఖా పాటిల్ | రేఖా చోప్రా | సునీతా కొఠారి | ... నిర్మల | సుమన్ ఆజాద్ | మయూర జగ్తాప్ | రేఖా సింగ్ | హేమ విజయ్ శర్మ | జయశ్రీ రాజేంద్ర చవాన్ | సునీతా చంద్రవంశీ | నరీందర్ కౌర్ | పుష్పలతా తాంబే | మీనా | ... రం పాటిల్ | సంధ్యా తగ్వాలే | సంధ్య రేపాక | విద్య | చంపా కేశ్రీ | విమలా పాండే | ఊర్మిళ | కమలేష్ కుమారి | రేఖా అగర్వాల్ | జయశ్రీ శరద్ శిరోల్కర్ | రేఖా పాండురం... ముంతాజ్ | రీనా | నిర్మలా పాటిల్ | వీర్ బాల | ఖుష్బూ ప్రకాష్ గస్వానీ | లతా యెర్కల్ | సీతా కర్మాకర్ | మీరా దుర్యోధన మేష్రం | ప్రేమ | సెజల్ | వందనా జైన్ | సునీతా లఖ... మ్ అగర్వాల్ | సుమన్ మురళీధర్ పవార్ | అంజు సింఘ్వీ | గీతా కోటియన్ | ఆశా పటేల్ | పూజా కేశ్వాని | గంగ | శకుంతల జ్యోత్స్నా దైతంకర్ | షాన్ | భావన కాంట్రాక్టర్ ... సీతారాం కర్మార్కర్ | కుసుమ్ సింగ్ | సునీతా తుకారాం పటోలే | జ్యోతి కేతన్ షా | శ్రీదేవి | సరోజ్ జైస్వాల్ | బిర్మా దేవి | ఉషా చంద్రకాంత్ లాల్గే | జయశ్రీ పాటిల్ | మా... ంద్రా | సునీత రాజా జైన్ | సుమన్ దేవి | స్వాతి ఆశిష్ అహివాలే | శశి టంగూరియా | బీనా రాజేంద్ర ఠాకూర్ | గౌసియా బేగం మొయిన్ మోమిన్ | అన్నపూర్ణ | కల్పనా దిలీప్ ... దాశివ్ సుతార్ | మాధురీ సంజయ్ దండేగావ్కర్ | వైశాలి కిర్వే | అంజలి మధురనాథ్ లాయెక్ | రాజశ్రీ నార్వేడ | సలీనా | శశి త్యాగి | మనోరమ | లోరెన్ వాజ్ | వందన... కర్ పాటిల్ | తపతి భౌవల్ | చెల్లమ్మాళ్ | లిల్లీ | శశికళ హిరేమాట | యమునా సింగ్ జి ఎస్ | పద్మ కె | షాహిన్ తాజ్ | అంజుమ్ సయ్యద్ | ప్రబున్ నిషా | సంగీతా మొహం... ంద్రా | షమీమ్ | సువాసిని రాజలక్ష్మి గుప్తా | కుంజన్ దూబే | కమల | లలితా | గురుప్రీత్ సర్నా | సుజత | కుషీద | హర్ష ధీరేన్ షా | స్నేహలతా లిమ్యార్ | శిల్పి చక్రవర్తి | కాంచ... ండే | బుష్రా బేగం | సునీతా సింగ్ | నహీదా సుల్తానా | నీలం తలేటైల్కర్ | రీనా ఘోష్ | గీతా విధాలని | స్వాతి సూపర్ సూద్ | సంగీతా జైన్ | ఇందిర బొడ్డేపల్లి | అన్నెట్ ఫె... ట్ కదమ్ | ప్రీతి సలూజా | కౌసర్ ఖాన్ | విజయమాల | విజయ్ లక్ష్మి | ఎస్. తన్వీర్ బాను | మంజు కుమారి | నిషా కదమ్ | రేఖా మోర్లే | జ్యోతి సాంత్‌పుర్కర్ | అల్కా... బిందు ఎ నాయర్ | కవితా కోల్ | కల్పనా మోర్ | దమయంతీ అపదండ మేడప్ప | సుష్మా దేవి బల్బీర్ సింగ్ చౌహాన్ | నిర్మలా దేవి | ఉమా దేవి | లక్ష్మి వి | ఎం రమా దే... న్ | జుబేదా నాజ్ | రాధ టి | సంగీత యాదవ్ | నజ్మా ఖాతూన్ | నజ్మా ఖాతూన్ | తాయక్క ఖోట్ | సుకన్య శెట్టి | కళ్యాణి ఘోష్ | అలో చక్రవర్తి | మనీషా బన్సాల్ | కవి... ఆశా | ముంతాజ్ | కవిత | గంగా కృష్ణ చారి | సంగీత | సుశీల భోజరాజ్ | రేఖా దేవి | హర్మతి చౌదరి | ముబీనా సైఫ్ | జీడిగుంట ఉషా రాణి | అర్చన | తాయమ్మ | తులసీ ... ండే | రాజేశ్వరి మిశ్రా | పియలీ దాస్ | సంగీత | శారద వడయార్ | దర్శన రాజేంద్ర జోషి | కిరణ్ దేవి | అంజనా గిరి | సజీతా భాస్కరన్ | పద్మ శంకరరాజా | లతా శర్మ | మంజ... మిశ్రా | శోభా ఆర్ | వీణా ఎస్ శంభోగ్ | హర్జిందర్ కౌర్ గిల్ | వందనా కాలే | శుక్లా | జుమా చక్రవర్తి | స్వాతి టి | సుశీల ముంద్రా | సునీత రాజా జైన్ | సుమన్ దేవి | స్వా... శశి టంగూరియా | బీనా రాజేంద్ర ఠాకూర్ | గౌసియా బేగం మొయిన్ మోమిన్ | అన్నపూర్ణ | కల్పనా దిలీప్ పాటిల్ | అంజనా సదాశివ్ సుతార్ | మాధురీ సంజయ్ దం... | అంజలి మధురనాథ్ లాయెక్ | రాజశ్రీ నార్వేడ | సలీనా | శశి త్యాగి | మనోరమ | లోరెన్ వాజ్ | వందనా సాహు | శోభా ప్రభాకర్ పాటిల్ | తపతి భౌవల్ | చెల్లమ్మాళ్ | లిల్లీ | ... జుమ్ సయ్యద్ | ప్రబున్ నిషా | సంగీతా మొహంతి | గుర్మీత్ కౌర్ బింద్రా | షమీమ్ | సువాసిని | రాజలక్ష్మి గుప్తా | కుంజన్ దూబే | కమల | లలితా | గురుప్రీత్ సర్నా | సుజాత | కుషీద | ... స్నేహలతా లిమ్యార్ | శిల్పి చక్రవర్తి | కాంచన్ చేరా | సాధనా పాండే | బుష్రా బేగం | సునీతా సింగ్ | నహీదా సుల్తానా | నీలం తలేటైల్కర్ | రీనా ఘోష్ | గీతా విధలని | స్వాతి సూపర్ సూద్ | సంగీతా జైన్ | ఇందిర బొడ్డేపల్లి | అన్నెట్ ఫెర్నాండెజ్ | సింధు గణపత్ కదమ్ | ప్రీతి సలూజా | కౌసర్ ఖాన్ | విజయమాల | విజయ్ లక్ష్మి | ఎస్. తన్వీర్ బాను | మంజు కుమారి | నిషా కదమ్ | రేఖా మోర్లే | జ్యోతి సాంత్‌పుర్కర్ | అల్కా జలీందర్ హరాల్ | బిందు ఎ నాయర్ | కవితా కోల్ | కల్పనా మోర్ | దమయంతి అపదండ మేడప్ప | సుష్మా దేవి బల్బీర్ సింగ్ | చౌహాన్ | నిర్మలా దేవి | ఉమా దేవి | లక్ష్మి వి | ఎం రమా దేవి | కీర్తి | ప్రియా బర్దన్ | జుబేదా నాజ్ | రాధ టి | సంగీత యాదవ్ | నజ్మా ఖాతూన్ | తాయక్క ఖోట్ | సుకన్య శెట్టి | కళ్యాణి ఘోష్ | అలో చక్రవర్తి | మనీషా బన్సాల్ | కవిత | సునీతా పరీక్ | ఆశా | ముంతాజ్ | కవిత | గంగా కృష్ణ చారి | సంగీత | సుశీల భోజరాజ్ | రేఖా దేవి | హర్మతి చౌదరి | ముబీనా సైఫ్ | జీడిగుంట ఉషా రాణి | అర్చన | తాయమ్మ | తులసీ బాయి ఎం | ప్రేమ పాండే | రాజేశ్వరి మిశ్రా | పియలీ దాస్ | సంగీత | శారద వడయార్ | దర్శన రాజేంద్ర జోషి | కిరణ్ దేవి | అంజనా గిరి | సజితా భాస్కరన్ | పద్మ శంకరరాజా | లతా శర్మ | మంజుశ్రీ ఘోష్ | సంబ్రాధి మిశ్రా | శోభా ఆర్ | వీణా ఎస్ శంభోగ్ | హర్జిందర్ కౌర్ గిల్ | వందనా కాలే | శుక్లా | జుమా చక్రవర్తి | స్వాతి టి |

ఈ యాడ్ లో మీరు మా అమ్మల పేర్లను ఎందుకు చూస్తున్నారు?

ఎందుకంటే 'అమ్మ మీద ఒట్టు'-మేము అందిస్తున్నాం **అన్నిటికంటే తక్కువ*** హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలని

మాకు 'అమ్మ మీద ఒట్టు' కంటే ఎక్కువ మరేది లేదు. మా అమ్మ పేరు పెట్టి అబద్ధం చెప్పే ధైర్యం మాకు లేదు, ఎందుకంటే అబద్ధం చెప్తే అమ్మ ఊరుకోదు! మీరు హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ఎప్పుడు ఎక్కువ చెల్లించాల్సిన అవసరం లేదని నిర్ధారించుకోవడానికి, మేము నిరంతరం మా ధరలను పోల్చుకుంటుంటాం. **మీరు ఇప్పటికి ఎక్కడైనా తక్కువ ధరను కనుగొంటే, మేము ప్రీమియంలలో వ్యత్యాసాన్ని చెల్లిస్తాము. అమ్మ మీద ఒట్టు!**

11 మంది ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థలు

ఇన్సూరెన్స్ కోసం 1 కోటికి పైగా వినియోగదారుడిచే విశ్వసించబడింది

క్లెయిమ్‌లపై 24x7 సహాయం

20-నిమిషాల కాల్‌బ్యాక్ సహాయం^

LOWEST PRICE PROMISE

Health Insurance on PhonePe

నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫోన్‌పే ఇన్సూరెన్స్) ఐఆర్‌డిఏఐ రిజిస్ట్రేషన్ 766 మరియు బ్రోకర్ రిజిస్ట్రేషన్ కోడ్ ఐఆర్‌డిఏ/డిబి 822/20 డైరెక్ట్ బ్రోకర్ (లైఫ్ అండ్ జనరల్) 10/8/2027 వరకు చెల్లుతుంది. రిజిస్టర్డ్ ఆఫీస్ – ఆఫీస్-2, ఫ్లోర్ 4,5,6,7, వింగ్ ఏ, బ్లాక్ ఏ, సాలర్పురియా సాఫ్ట్‌జోన్, సర్వీస్ రోడ్ గ్రీన్ గ్లెన్ లేఅవుట్, బెల్లందూర్, బెంగళూరు, కర్ణాటక-కెఏ, పిన్ - 560103 - CIN: U66000KA2020PTC132814. ఫోన్‌పే ఇన్సూరెన్స్ అనేది థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉత్పత్తుల బ్రోకర్ మరియు ఇది రిస్క్‌ను అండర్‌రైట్ చేయదు లేదా ఇన్సూరెన్స్ సంస్థగా వ్యవహరించదు. అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి ఉత్పత్తి అమ్మకాల బ్రోచర్‌ను జాగ్రత్తగా చదవండి.' అత్యల్ప ధర వాగ్దానం వర్తించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది, పాలసీ ముందు గరిష్ట అమౌంట్ ఇతర వివరాల కోసం దయచేసి నిబంధనలు మరియు షరతులను జాగ్రత్తగా చదవండి. నెట్‌వర్క్ అంతరాయాలు, డౌన్‌టైమ్ లేదా ఏదైనా కనెక్టివ్/సాంకేతిక సమస్యలు లేనట్లయితే, ^ప్రశ్న సమర్పించిన తర్వాత కస్టమర్‌తో మొదటిసారి కనెక్ట్ అవ్వడాన్ని సూచిస్తుంది. ప్రకటన/కోడ్ PM/2158.

కొన్ని విజయగాథలు ఎలా ఉంటాయంటే చక్రవర్తుల గెలుపులు కూడా దాని ముందు వెలవెలబోతాయి. చైనా అమ్మాయి లియాంగ్ యూ జీవితం వీల్‌చెయిర్‌కే పరిమితం. అయినా సరే రెండు చక్రాలు కదిలితేనే తన జీవితం కదిలేలా ఉండకూడదు అనుకుంది. ప్రయత్నించింది. పోరాడింది. నేను నాలానే ఉంటూ యాంకర్ అవగలను అని నమ్మి ప్రపంచాన్ని ఒప్పించింది. చైనా మొదటి వీల్‌చెయిర్ యాంకర్ లియాంగ్ స్ఫూర్తి గాథ నేడు ప్రత్యేకం.

లియాంగ్ యూ

ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ద ఇయర్ 'రేజ్ బెయిట్' ఎంపిక!

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ కొత్తగా వాడుకలోకి వస్తున్న పదాలను షార్ట్ లిస్ట్ చేసి అందులో 'ఆరా ఫార్మింగ్', 'బయో హ్యాక్', 'రేజ్ బెయిట్' అనే మూడు పదాల్లో ఒకదాన్ని 2025 వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపిక చేయాలంటూ కోరిన విషయం తెలిసిందే. వీటిల్లో 'రేజ్ బెయిట్' అనేది వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైంది. 'రేజ్' అంటే ఆగ్రహం, 'బెయిట్' అంటే ఎర. 'ఆన్‌లైన్‌లో ఎవరినైనా రెచ్చగొడుతూ, వాళ్ల రెస్పాన్స్‌ ఆగ్రహంగా వ్యవహరించేలా మ్యానిప్యులేట్ చేయడాన్ని 'రేజ్ బెయిట్' అంటారు.

వీల్‌పవర్ యాంకర్

పట్టు పట్టనేకూడదు. పడితే విడవనూ కూడదు. అంతరాయాల అడ్డుగోడలను బద్దలుకొట్టి ముందుకు సాగడమే పని. లియాంగ్‌ను చూడండి. తను టీవీలో యాంకర్‌గా పని చేయాలనుకుంది. యాంకర్ అయింది. అయితే ఆమెను విధి వీల్‌చెయిర్‌కు పరిమితం చేసింది. అయినా సరే మళ్లీ యాంకర్ అయ్యింది. కాకపోతే ఈసారి వీల్‌చెయిర్ యాంకర్. గ్లామర్ రంగంలో వీల్‌చెయిర్‌తో ముందుకు వచ్చి స్క్రీన్ మీద కనపడి ఒప్పించడానికి చాలా స్థయిర్యం ఉండాలి. ఆ స్థయిర్యంతోనే చైనాలో ఫస్ట్ వీల్‌చెయిర్ యాంకర్‌గా గౌరవం పొందుతోంది లియాంగ్.

ఉద్యోగంలో చేరిన నాలుగు నెలలకే..

చైనాలోని హునాన్‌లో జన్మించిన లియాంగ్‌కు ఒకటే కోరిక. టీవీ వ్యాఖ్యాతగా మారాలి అని. ఆ విధంగానే చదువు పూర్తి చేసి చైనాలో ప్రసిద్ధి చెందిన 'హ్యూమన్ టీవీ'లో యాంకరింగ్ ఉద్యోగం సంపాదించుకుంది. చలాకీతనం, చక్కని చిరునవ్వు కలగలిసిన ఆమె యాంకరింగ్ అందర్నీ ఆకట్టుకుని ఆ రంగంలో ఆమె రాణిస్తుందని భావించేలా చేసింది. కానీ నాలుగు నెలల తర్వాత పరిస్థితి మారిపోయింది. ఓ ప్రోగ్రామ్ సిద్ధమవుతున్న సమయంలో స్టేజీ వెనుక ఆమె స్పృహ తప్పి పడిపోయింది. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా ఆమె వెన్నెముకలో సమస్య కారణంగా నాడీవ్యవస్థ దెబ్బతిని పక్షవాతం సోకినట్లు వైద్యులు వివరించారు. దీంతో లియాంగ్ ఆశల ప్రపంచం కుప్పకూలిపోయింది. భవిష్యత్తు అంధకారంగా మారింది.

ఆసుపత్రిలో చూపిన ఆదరణతో..

అప్పటికి లియాంగ్ వయసు 21. జీవితాంతం చక్రాల కుర్చీకే పరిమితం కావాలన్న నిజాన్ని తట్టుకోవడం ఆమెకు కష్టమైంది. అతి కష్టం మీద చికిత్స వల్ల ఆమె ఛాతీ పైభాగంలో కదలికలు వచ్చినా కింది భాగమంతా పక్షవాతం నుంచి కోలుకోలేకపోయింది. తనకా జీవితం వద్దని, తొందరగా మృత్యువును చేరుకుంటే బాగుండునని లియాంగ్ భావించింది. తీవ్ర నిర్వేదానికి గురైంది. అయితే ఆసుపత్రిలో ఇతర రోగుల తీరు ఆమెలో మార్పు తెచ్చింది. అక్కడందరూ ఆమెను ప్రేమతో చూసేవారు, పలకరించేవారు, తమ కష్టాలను ఆమెకు వివరించేవారు. ఈ ప్రపంచంలో తనకు మాత్రమే కష్టాలు లేవని, అందరూ ఏదో ఒక రకమైన కష్టంతో బాధ పడుతున్నారని లియాంగ్‌కు అర్థమైంది.

ఆలోచనలను మార్చిన చైనీస్ రచయిత

లియాంగ్ ఆరోగ్యం కొంత మెరుగైన తర్వాత ప్రఖ్యాత చైనీస్ రచయిత షి టీషెంగ్‌ని కలిసింది. ఆయన కూడా ఒక ప్రమాదం కారణంగా 21 ఏళ్లకే చక్రాల కుర్చీకి పరిమితమయ్యారు. అయితే తనలోని ప్రతిభను ఆ సమస్య అడ్డుకోలేదని నిరూపిస్తూ అనేక పుస్తకాలు రాశారు. ఆయన లియాంగ్‌కి కౌన్సెలింగ్ ఇచ్చారు. జీవితం ఇక్కడితో ముగిసిపోలేదని, భయపడి పారిపోవడం విజేతల లక్షణం కాదని హెచ్చరించారు. దీంతో లియాంగ్ ఆలోచనల్లో మార్పు మొదలైంది. కష్టపడి చదివి, బ్రాడ్‌కాస్టింగ్ అండ్ హోస్టింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేసింది. తిరిగి టీవీ ముందుకు వచ్చి 'వీల్‌చెయిర్ యాంకర్'గా తన ప్రత్యేకత చాటుకుంది.

తల్లి సహకారంతో ముమ్ముందుకు..

'ఎవరూ నా మీద జాలిపడటం నాకు ఇష్టం లేదు. నన్ను అందరితో సమానంగా చూడండి. అదే నాకు ఇష్టం' అంటారు లియాంగ్. గత పదేళ్లుగా ఆమె అనేక టీవీ, రేడియో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పుస్తకాలు రాశారు. అనేక కార్యక్రమాల్లో తన జీవితం గురించి వివరించి తోటివారితో స్ఫూర్తి నింపారు. ఇవాళ్టికీ టీవీలో కార్యక్రమం ఉందంటే మూడు గంటల ముందే ఇంటి నుంచి బయలుదేరి స్టూడియోకు చేరుకుంటారు. 'పనిలో చిన్న పొరపాటు జరగడం కూడా నాకు ఇష్టం ఉండదు. అందుకే అన్నీ సరిగ్గా ఉండేలా చూసుకుంటాను' అంటారామె. ఆమె రోజూ వచ్చి పని చేసేందుకు తల్లి అండగా నిలబడ్డారు. లియాంగ్ కోసం వీల్ చెయిర్ మోసుకొస్తూ, అనేక మార్లు సహాయకురాలిగా వ్యవహరించారు. తన తల్లి తనకు అందించే మద్దతు వల్లే తాను తిరిగి ఈ స్థాయిలో ఉన్నానని అంటారు లియాంగ్. 'పని లేకపోతే నా స్థితి నాకింకా గుర్తుకొచ్చి ఇబ్బంది పెడుతుంది. పనిలో పడితే నా ఇబ్బందిని పూర్తిగా మర్చిపోతాను. ఉత్సాహంగా పని చేస్తాను' అంటున్నారు లియాంగ్.

వైకల్యాలకు చికిత్స అందాలి

అన్ని అవయవాలూ సరిగా ఉన్నవారే ఈ లోకంలో మనుగడ సాగించడం కష్టమయ్యే ఈ రోజుల్లో ఏదైనా కారణాలవల్ల ఏదైనా అవయవం కోల్పోతే? ఎంతో కష్టమయ్యే ఆ జీవితాన్ని ఏదో విధంగా మళ్లీ నార్మల్ చేయడానికి ప్రయత్నిస్తుంటారు నిపుణులైన డాక్టర్లు. ఈ నెల (డిసెంబరు) 3న ప్రపంచ డిజ్‌ఎబిలిటీ డే (ఇంటర్నేషనల్ డే ఆఫ్ పర్సన్స్ విత్ డిజ్‌ఎబిలిటీస్) సందర్భంగా దివ్యాంగుల వైకల్యాలను సరిదిద్దడంలో నిపుణులైన డాక్టర్ ప్రేమ్‌నాథ్ బల్లా అనేక వైకల్యాల గురించి అందించిన వివరాలు తెలుసుకుందాం.

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రశ్న: వైకల్యాలు ఎన్ని రకాలుగా ఉండవచ్చు?

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : వైకల్యాలు దాదాపుగా వందల రకాలుగా ఉండవచ్చు. అయితే ప్రధానంగా రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదటిది శారీరక వైకల్యాలూ (ఫిజికల్ / విజిబుల్ డిజ్‌ఎబిలిటీస్), రెండోది మానసిక వైకల్యాలు. వీటిని మెంటల్ ఇల్‌నెస్ / డిజ్‌ఎబిలిటీస్‌గా చెప్పవచ్చుగానీ ఆధునికమైన భాషలో అదంత నాగరికంగా ఉండకపోవచ్చు కాబట్టి సైకలాజికల్ / ఇన్‌విజిబుల్ అని చెప్పడమే ఔచిత్యంగా ఉంటుంది. వాటిని అధ్యయనం చేయడానికి, ఒక కేటగిరీలో ఉంచడం ద్వారా వైద్యం అందించడం సులభతరం చేయడానికి వాటిని ప్రధానంగా (బ్రాడ్‌గా) నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి..1. భౌతికమైన వైకల్యాలు 2. ప్రవర్తనా పూర్వకమైనవి 3. అభివృద్ధి లోపించడం వల్ల కలిగినవి 4.జ్ఞానేంద్రియాలకు సంబంధించినవి.

ప్రశ్న : కాస్త వాటిని విపులీకరిస్తారా?

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : తప్పకుండా...

● **మొదటగా ఫిజికల్ డిజ్‌ఎబిలిటీ:** తలకు ఏదైనా దెబ్బతగిలి మెదడుకు గానీ, వెన్నుపూసకు గానీ గాయమైందనప్పుడు మెదడు కంట్రోల్ చేసే సెంటర్ తాలూకు అవయవానికీ లేదా వెన్నుపూస నుంచి వెళ్లే నరాల నుంచి ఆ అవయవానికి తగిన సిగ్నల్స్ అందక సదరు అవయవం చచ్చుబడవచ్చు. ఇందులో రోడ్డు ప్రమాదాలు వల్ల వచ్చిన వైకల్యాలూ ఉండవచ్చు.

● **రెండో రకం బిహేవియరల్ డిజ్‌ఎబిలిటీస్** అంటే... ప్రవర్తనలో లోపాలు. ఇవి చాలారకాలుగా ఉండవచ్చు. పిల్లల విషయానికి వస్తే... స్కూల్లో పిల్లల ప్రవర్తన అతిగా ఉండటం, ఇక పెద్దల విషయానికి వస్తే... సామాజికంగా వ్యవహరించాల్సిన తీరులో వ్యవహరించకపోవడం... దాంతో వ్యక్తిగత బంధాలూ, సంబంధాలూ దెబ్బతినడం జరుగుతాయి. ఉదాహరణకు పిల్లల్లో అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివ్ డిజార్డర్ (పిల్లలు కంట్రోల్ చేయలేనంత అతి చురుగ్గా ఉండటం) అపోజిషనల్ డీఫియెంట్ డిజార్డర్ (పిల్లలు చాలా తిరుగుబాటుదనంగా వ్యవహరించడం) వంటివి. పెద్దల విషయానికి వస్తే యాంగ్జైటీ డిజార్డర్, ఈటింగ్ డిజార్డర్స్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్స్ (ఓసీడీ) వంటివి ఉండవచ్చు. ఈ లోపాల్లో అంగవైకల్యాలు పెద్దగా ఉండవు గానీ మానసిక వైకల్యాలు ఉంటాయి.

● **మూడోది డెవలప్‌మెంటల్ డిజ్‌ఎబిలిటీస్:** ఇందులో కొన్ని చిన్న చిన్న బాహ్య లక్షణాలు మినహాయించి పిల్లలు చూడటానికి అన్ని విధాలా అన్ని అవయవాలతో కనిపిస్తారు. కానీ వాళ్లలో ఏ వయసు తగినంతగా ఆ వయసుకు సరిపడిన వికాసం (మైల్‌స్టోన్స్) లేనందున ఇటు పిల్లలకూ, అటు వారి తల్లిదండ్రులకూ ఈ వైకల్యాలు ఎంతో బాధగా పరిణమిస్తాయి. ఉదాహరణకు ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిసీజ్, సెరిబ్రల్ పాల్సీ, సరిగా మాట్లాడలేని / కమ్యూనికేట్ చేయలేని లాంగ్వేజ్ డిజార్డర్స్, డౌన్స్ సిండ్రోమ్... ఇలా వివరించుకుంటూ పోతే ఒక్కోటీ ఒక పుస్తకమే రాసేంత సబ్జెక్టులు ఇవి.

● **నాలుగో రకం వైకల్యాలను సెన్సరీ డిజ్‌ఎబిలిటీస్**గా చెప్పవచ్చు. ఇవి జ్ఞానేంద్రియాలకు సంబంధించినవి. అంటే చూపు జ్ఞానం ఇచ్చే కళ్లకు ఏదైనా దెబ్బతగలడం వల్ల అంధత్వం, చెవులకు వచ్చే వినికిడి సమస్యలు... జ్వరం లేదా జలుబు వచ్చినప్పుడు తాత్కాలికంగా రుచి, వాసన తెలియకపోవడం (ఇది చాలా తాత్కాలికం). ఇలా మన జ్ఞానేంద్రియాలల్లో ఏదైనా అడ్డంకులు కలగడం వల్ల ఏర్పడే వీటికి సంబంధించిన చికిత్సలు అందించి సాధ్యమైనంతవరకు సెన్సరీ డిజ్‌ఎబిలిటీస్‌ను సరిచేయడానికి ప్రయత్నిస్తారు.

ఇలా మన వైకల్యాలను వర్గీకరించి, వాటికి అనుగుణంగా చికిత్సలు అందిస్తాం.

ప్రశ్న : ఇప్పుడు ఎలాంటి వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయి?

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : వైకల్యాన్ని బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. ఉదాహరణకు... మొదట భౌతిక వైకల్యాల విషయానికి వస్తే... గతంలో క్యాన్సర్ సోకి... అది కాళ్లు లేదా చేతుల ఎముకలకు పాకిందంటే... దాన్ని దేహం నుంచి వేరు చేయాల్సి వచ్చేది. అలా ఒక అవయవాన్ని తొలగించడాన్ని 'యాంపుటేషన్' అంటారు. దాంతో ఆ వ్యక్తి జీవితాంతం అంగవైకల్యంతో బాధపడాల్సి వచ్చేది. అయితే ఇప్పటి సాంకేతిక పురోగతి, అధునాతన వైద్యవిజ్ఞానాలతో కాళ్లు, చేతుల యాంపుటేషన్ చేయకుండా... వాటిని రక్షించేందుకు 'లింబ్ సాల్వేజ్ శస్త్రచికిత్సల'తోనూ, ఆపైన ఫిజియోథెరపీలతో ఇలాంటి వారికీ వైకల్యం తగ్గేలా చూసేందుకు అవకాశముంది. ఇందులోనూ బ్రెయిన్‌డెడ్‌గా మృతిచెందిన వ్యక్తుల నుంచి గుండె, లంగ్స్, కిడ్నీల మాదిరిగానే మృతి చెందిన వ్యక్తి దేహం నుంచి సేకరించిన ఎముకలను బాధితుడికి అమర్చే అల్లోగ్రాఫ్ట్ బోన్ రీప్లేస్‌మెంట్ అనే ప్రక్రియ; ఇక మృతుడి శరీరం నుంచి కాకుండా... కృత్రిమంగా, ఎలాంటి రసాయన చర్యలకు లోనుకాని/గురికాని లోహం (ఇనర్ట్ మెటల్)తో తయారైన ఎండోప్రోస్థెసిస్ ను అమర్చడం; ఇక బాధితుడి సొంత కణాలనే సేకరించి, వాటిని 'ప్యూరిఫైడ్ ప్రోటీన్ గ్రోత్ ఫ్యాక్టర్'లాంటి చర్యలతోనూ, 'సింథటిక్ మాట్రిక్స్ మెటీరియల్' లాంటి పదార్థాలతో బాధితుడు కోల్పోయిన అవే కణాలూ, కణజాలాలను... మళ్లీ ముందు లాగే పెరిగేలా చేసే 'టిష్యూ రీజనరేషన్' వంటి అధునాతన ప్రక్రియలు ఉంటాయి.

డాక్టర్ ప్రేమ్‌నాథ్ బల్లా,
సీనియర్ న్యూరో రీ-హ్యాబిలిటేషన్ మెడిసిన్ స్పెషలిస్ట్ అండ్ స్పీచ్ పాథాలజిస్ట్

ప్రశ్న : మరి బిహేవియరల్ డిజ్‌ఎబిలిటీస్‌కు?

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : ప్రధానంగా బిహేవియరల్ డిజ్‌ఎబిలిటీస్‌కు సైకియాట్రిస్టులు / రీహ్యాబిలిటేషన్ స్పెషలిస్టులు / క్లినికల్ సైకాలజిస్టుల ఆధ్వర్యంలో బిహేవియర్ థెరపీ వంటి ప్రక్రియలతో చికిత్స అందిస్తారు.

ప్రశ్న : డెవలప్‌మెంటల్ డిజ్‌ఎబిలిటీస్ గురించి వివరించండి.

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : డిజ్‌ఎబిటీస్‌లో అన్నిటికంటే ప్రధానమైనవి ఈ డెవలప్‌మెంటల్‌కు సంబంధించినవి. వీటిలో ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిసీజ్ తీసుకుంటే ఇది ఇదమిత్థంగా ఎలా వస్తుందో తెలియదు. నిర్ణీతమైన చికిత్స ప్రక్రియలు ఉండవు. అంటే ప్రతి బిడ్డకూ ఒకేలాంటి చికిత్స కాకుండా వ్యక్తిగతమైన (పర్సనలైజ్‌డ్) చికిత్స అందించాల్సి వస్తుంది.

ఇక సెన్సరీ డిజార్డర్స్‌లో కొన్నిటికి చికిత్స ఉంటుంది. మరి కొన్నింటికి ఉండదు. ఉదాహరణకు ఒక వ్యక్తికి కంటిలో క్యాటరాక్ట్ వస్తే... దాన్ని చిన్న శస్త్రచికిత్సతో సరిదిద్ది మళ్లీ చూపు కనిపించేలా చేయవచ్చు. అలాగే వినికిడి కోసం కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చగానే సమస్య సరైపోతుంది. కొన్నిసార్లు హియరింగ్ ఎయిడ్స్‌తోనూ వినికిడి సమస్యను సమసిపోతుంది. ఇలా సెన్సోరియల్ డిజెబిలిటీస్‌లో చాలావరకు చికిత్స ఉంటుంది. కానీ డెవలప్‌మెంట్ డిజ్‌ఎబిలిటీస్ విషయంలో చాలా అనుభవం, నైపుణ్యం అవసరం. బిడ్డలోని లోపాన్నీ, లోపం తీవ్రతనూ, దాన్ని ఏ మేరకు మెరుగుపరచగలమనే అంశాన్ని బట్టి అనేక కోణాలలో చిన్నారి తాలూకు డిజ్‌ఎబిలిటీస్‌ను విశ్లేషించి చికిత్స అందించాలి. బిడ్డను చాలావరకు నార్మల్ చేయగలిగేలా, కనీసం తాను ఎవరికీ భారం కాకుండా తన పనులు తాను చేసుకోగలిగేలా తీర్చిదిద్దాలి. సరిగా మాట్లాడలేనివారికి స్పీచ్ థెరపీ ఇవ్వాలి. తన చేతులు సరిగా వాడగలిగేలా ఆక్యుపేషనల్ థెరపీ ఇవ్వాలి. ఇలా రకరకాల పద్ధతుల్లో చికిత్స అందించాల్సి వస్తుంది.

ప్రశ్న : మెడికల్ రిహాబిలిటేషన్ చికిత్సలో ప్రధానమైన విభాగాలు ఏమిటి?

డాక్టర్ ప్రేమనాథ్ : స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ... ఇలా వాళ్ల రుగ్మతలను బట్టి, లోపాలూ, అవసరాలను బట్టి ఈ విభాగాల ద్వారా చికిత్స అందిస్తారు.

ప్రశ్న : ఇప్పుడు డిజెబిలిటీ ఉన్న దాదాపు అందరికీ చికిత్స అందే పరిస్థితిగానీ, అవకాశాలుగానీ ఇప్పుడు ఉన్నాయా?

డాక్టర్ ప్రేమ్‌నాథ్ : దురదృష్టవశాత్తూ పూర్తిగా లేవనే చెప్పాలి. పెద్ద నగరాల్లో ఉండేవారికే ఈ వైకల్యాలపై తగినంత అవగాహన లేదు. మారుమూల పల్లెల్లోవాళ్ల సంగతి గురించి చెప్పనే అక్కర్లేదు. ఇక మన దగ్గర ఆడపిల్ల అంటే ఉన్న వివక్ష ఉండనే ఉంది. ఉదాహరణకు ఆటిజమ్ మగ, ఆడపిల్లల్లో 2:1 నిష్పత్తిలో ఉంది. కానీ మన సమాజంలో ఆడపిల్లలకు జబ్బు ఉందంటే తాను ఎంతో వివక్షకు గురవుతుంది కాబట్టి వారిని చికిత్స కోసం తీసుకురారు. ఆటిజమ్ మొదలుకొని అన్నిరకాల వైకల్యాలలోనూ ఎంత త్వరగా చికిత్స కోసం తీసుకువస్తే అంత మంచిది. ఆటిజమ్ వంటి కొన్ని వైకల్యాల విషయంలో నిర్ణీతమైన చికిత్స లేకపోవడం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని కొందరు ఏమాత్రం పరిజ్ఞానమూ, అనుభవమూ, సరైన విద్యార్హతలు లేనివారు కూడా చికిత్స పేరిట పేరెంట్స్‌ను దోచుకుంటున్నారు. ఎంతో అనుభవం, నైపుణ్యం అవసరమైన ఈ వైకల్యాలకు చికిత్స అందించే విషయంలో శిక్షణ పొందిన చికిత్సకుల అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం నేనూ, మాలాంటి కొందరు... తగిన శిక్షణ ద్వారా అలాంటి అనుభవజ్ఞులను అనేక మందిని తయారు చేసి వారిని సమాజానికి అందించడం అనే పని కూడా చేస్తున్నాం. అది మా బాధ్యత అని అనుకుంటున్నాం.

– యాసీన్

● లీగల్

ఆ డివోర్స్ ఆర్డర్స్ ఇక్కడా చెల్లుతాయి

నేను గత 8 సంవత్సరాలుగా అమెరికాలో ఉంటున్నాను. ఇక్కడే కలిసిన ఒక అమ్మాయిని ఇండియాకు వచ్చి పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నాను. కోవిడ్ సమయంలో నాకు–తనకు మనస్పర్థలు రావడంతో ఒక సంవత్సరం ప్రయత్నం చేసి విడిపోవాలి అనుకున్నాము. అయితే ఈలోగా తను అమెరికాలోనే డివోర్స్ కోసం దాఖలు చేసుకుంది. నేను కూడా నా వాదనలు వినిపించాను, డివోర్స్‌కు అంగీకరించాను. అమెరికా కోర్టు డివోర్స్ మంజూరు చేసింది. అందులో భాగంగానే మాకు ఉన్న ఆస్తులను, అప్పులను కూడా అమెరికా కోర్టు పంచి ఇచ్చింది. అదే సమయంలో నేను ఇండియాలోని ఒక లాయర్‌ను సంప్రదించగా అమెరికా డివోర్స్ భారతదేశంలో చెల్లవు అని హైదరాబాదులో కూడా 13(1)ia కింద డివోర్స్‌కు పిటిషన్ వేయించారు. నేను పిటిషన్ వేసిన తర్వాత అమెరికాలో డివోర్స్ వచ్చింది. ఇప్పుడు నా మాజీ భార్య మరలా హైదరాబాద్ కోర్టు ముందుకు వచ్చి (జీపీఏ ద్వారా) నా డివోర్స్ పిటిషన్ కొట్టివేయాలని కోరుతూ, భారీగా భరణం కూడా డిమాండ్ చేస్తోంది. అంతే కాక, ఒకపక్క డివోర్స్ వేసి మరోపక్క నా మీద, నా కుటుంబం మీద క్రిమినల్ కేసులు కూడా పెట్టి నానా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పుడు మేము విడిపోయినట్లేనా? లేక ఇంకా డివోర్స్ తీసుకోవాలా? దయచేసి వివరించగలరు.

– మద్దెల శేఖర్, హైదరాబాద్

మీ కేసు వివరాలు బాధాకరంగా ఉన్నాయి. విదేశాలలో తీసుకున్న డివోర్స్ కానీ, మరేదైనా కోర్టు తీర్పు గాని భారతదేశంలో చెల్లుతుందా లేదా అనే విషయాన్ని సివిల్ కోడ్ లోని సెక్షన్ 13 నిర్ణయిస్తుంది. మీరు చెప్పిన వివరాలను బట్టి చూస్తే ఆవిడే డివోర్స్ కేసు వేసి, గృహహింస ఆరోపణలు చేసి, అందులో మీరు పాల్గొన్నాక అమెరికా కోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి, ఆ తీర్పు భారతదేశంలో ఖచ్చితంగా చెల్లుతుంది. ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తూ ఎన్నో హైకోర్టులు, సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాలలో ఫారిన్ డివోర్స్ ఆర్డర్లు ఇండియాలో ఏ పరిణామాలలో చెల్లుతాయో, ఎటువంటి పరిణామాలలో చెల్లవో వివరిస్తూ చాలా సుదీర్ఘమైన జడ్జిమెంట్లను ఇచ్చాయి. నిజానికి మీరు ఇండియాలో మరొకసారి డివోర్స్ కేసు వేయవలసిన అవసరం కూడా లేదు. కేవలం అమెరికా డివోర్స్‌ను ధ్రువీకరించుకోవడానికి భారతదేశ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసుకుంటే సరిపోతుంది. అక్కడ డివోర్స్ తీసుకుని మరీ ఇక్కడ మీరు వేసిన డివోర్స్ డిస్మిస్ చేయాలి అనే తన ధోరణిని కోర్టు సమర్థించదు. ఇప్పటికయినా మించిపోయింది లేదు. సరైన న్యాయ సలహా తీసుకొని (అవసరమైతే మీరు వేసిన డివోర్స్ విత్ డ్రా చేసుకొని మరీ) ఫారిన్ డివోర్స్ ఆర్డరు ధ్రువీకరణకు పిటిషన్ దాఖలు చేసుకోండి. మీ మీద, మీ కుటుంబ సభ్యుల మీద పెట్టిన క్రిమినల్ కేసులు కూడా కోర్టు కొట్టేసే ఆస్కారాలే ఎక్కువ! ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి అనిపిస్తే హైకోర్టును కూడా మీరు ఆశ్రయించవచ్చు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన తర్వాత మాత్రమే ఎలాంటి చర్య తీసుకోవాలనేదీ అర్థమవుతుంది కనుక, పత్రాలు అన్నీ తీసుకుని ఎవరైనా నిపుణులైన అడ్వొకేట్‌ను కలిస్తే మంచిది.



– శ్రీకాంత్ చింతల, హైకోర్టు న్యాయవాది

మీకున్న న్యాయపరమైన సమస్యలు, సందేహాల కోసం sakshifamily3@gmail.comకు మెయిల్ చేయవచ్చు.

● నాస్టాల్జియా

మీ చిన్నప్పటి ఫొటోలను అప్పుడప్పుడు చూస్తుంటారు కదా. ఆ ఫొటోలు కథల పుస్తకంలో క్యారెక్టరై వివిధ రూపాల్లో కనిపిస్తే, సినిమాలలో సీన్‌లా కనిపిస్తే ఎంత ముచ్చటగా ఉంటుంది! ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేకంగా ఆర్టిస్ట్ అక్కర్లేదు. జస్ట్...గూగుల్ లేటెస్ట్ ఏఐ టూల్ నానో బనానా ప్రో చాలు.

ఎలా అంటే....

స్టెప్ 1: గూగుల్ జెమిని వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.
స్టెప్ 2: గూగుల్ క్రెడెన్షియల్స్‌తో లాగిన్ కావాలి
స్టెప్ 3: ఇమేజ్ జనరేషన్, ఎడిటింగ్ కోసం 'థింకింగ్ విత్ 3 ప్రో' సెలెక్ట్ చేసుకోవాలి.
స్టెప్ 4: 'క్రియేట్ ఇమేజ్' లేదా 'హెల్ప్ మీ ఎడిట్' ఫీచర్‌ని ఉపయోగించి చిన్నప్పటి ఫొటోను అప్‌లోడ్ చేయాలి.
స్టెప్ 5: స్టోరీ బుక్‌కు సంబంధించి స్టైల్ అండ్ సీన్‌ను వివరించాలి.
ఉదా: టర్న్ దిస్ ఫొటో ఇన్ టూ ఏ పేజ్ ఫ్రమ్ ఏ చిల్డ్రన్స్ స్టోరీబుక్. ఇలస్ట్రేటెడ్ స్టైల్, విత్ మీ యాజ్ ఏ క్యారెక్టర్ ఇన్ ఎ ఫారెస్ట్.
ప్రాంప్ట్ 1: మోషన్ పిక్చర్, 9-ఎక్స్‌లాంటి సినిమాటిక్ స్టోరీబోర్డ్‌ను క్రియేట్ చేయాలి. ప్రతి సీక్వెన్స్ ఒక ఆర్డర్‌లో ఉండాలి.
ప్రాంప్ట్ 2: మోషన్ పిక్చర్‌లో ప్రతి ఫ్రేమ్ స్టోరీలో కీలకం కావాలి.

● బ్యూటిప్స్

గుప్పెడు తులసి ఆకులు, పుదీనా ఆకులు, రెండు కీరా ముక్కలు, కొద్దిగా కరివేపాకు అన్నీ కలిపి మిక్సీలో వేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాల తరవాత కడిగేస్తే మంచి ఫలితం ఉంటుంది.

టీ స్పూన్ శనగపిండిలో చిటికెడు పసుపు, అర టీ స్పూన్ పాలు, అర టీ స్పూన్ నిమ్మరసం కలిపి పేస్ట్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఆరిన తరవాత కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తుంటే, ముఖం కాంతివంతంగా ఉంటుంది.

వయసుతో పాటు వివేకమూ పెరుగుతుందని నొక్కి చెబుతోంది ఆస్ట్రేలియన్ సైకలాజికల్ ప్రొఫెసర్ గిగ్నాక్ అధ్యయన పత్రం. సైకలాజికల్ ఫంక్షనింగ్ 55 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయసులో అన్ని రకాలుగా గరిష్ఠానికి చేరుతుందని, అయితే 75 ఏళ్ల తరువాత క్రమంగా తగ్గుతుందని చెబుతుంది ఈ అధ్యయనం.



ఆ ప్రాంతంలో కాన్పు కోసం గర్భిణీని అంగడికి తీసుకువెళతారు. తీసుకెళ్లాల్సింది ఆస్పత్రికి కదా అంగడికి ఎందుకు అనుకుంటున్నారా? అయితే ఇది చదవాల్సిందే...

● సమ్‌థింగ్ స్పెషల్

ఆనాటి వింత ఆచారం ఈనాటికి!

కాన్పు జరగడంలో ఆలస్యం అయితే చాలు అక్కడ ముందు అంగడికి తీసుకువెళతారు. గర్భిణీ తన కొంగు జాపి కూరగాయలు అడుక్కుంటుంది. ఇంటికి వచ్చిన తరువాత ఆ కూరగాయలను వండుకునే సంప్రదాయం చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది. మంజీర నది పరివాహక ప్రాంతంలోని చాలా గ్రామాల్లో దశాబ్దాల కాలంగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

తొమ్మిది నెలలు నిండిన తరువాత కాన్పు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూడడం సహజం. పూర్వ కాలంలో కాన్పు ఆలస్యం అవుతుందంటే చాలు దగ్గరలో జరిగే అంగడికి తీసుకువెళ్లేవారు. ఆమె వెంట తల్లీ, కుటుంబ సభ్యులు వెళ్లి గర్భిణి కొంగు పట్టుకుని ఐదు రకాల కూరగాయలు సేకరిస్తారు. కూరగాయలు అమ్మేవారు గర్భిణిని చూడగానే కూరగాయలు ఆమె కొంగులో వేసి దీవిస్తారు. తరువాత గర్భిణికి ఇష్టమైన పదార్థాలను తినిపిస్తారు. అంగడికి తీసుకువెళ్లడం మూలంగా గర్భిణికి శారీరక వ్యాయామం కలుగుతుంది. ఇంట్లో కూర్చుని కాన్పు కోసం పడే ఆందోళన కూడా తగ్గుతుంది, కాన్పు సులభంగా జరుగుతుంది అనే నమ్మకంతో ఈ ఆచారం మొదలైంది అంటారు.

తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట, లింగంపేట, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహ్మద్‌నగర్, పిట్లం, బాన్సువాడ, బిచ్కుంద, పెద్దకొడప్‌గల్, జుక్కల్ తదితర మండలాలతో పాటు పొరుగున ఉన్న మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లో గర్భిణులను అంగడికి తీసుకువెళ్లే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది.

– ఎస్.వేణుగోపాలచారి, సాక్షి ప్రతినిధి, కామారెడ్డి

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
డిసెంబర్ 2న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,29,410	1,32,380	1,29,870	1,32,380	1,27,900	1,31,340
బంగారం (22 క్యారెట్లు)	1,14,300	1,19,350	1,19,050	1,22,930	1,17,670	1,20,400
వెండి	1,72,300	1,80,100	1,96,000	1,80,200	1,75,000	1,96,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 8+8 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 252

బుధవారం 3-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సిరీస్ విజయంపై గురి

నేడు రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికా జట్టుతో రెండో వన్డే ఆడనున్న భారత్ -స్పోర్ట్స్‌లో

అయ్యో.. రూ'పాయే'

43 పైసలు బలహీనపడి 89.96 వద్ద ముగింపు -బిజినెస్‌లో



వచ్చే ఏడాది నుంచి జనగణన

దేశ జనాభా సరళిని తెలియజేసే అత్యంత కీలకమైన జనగణన ఎట్టకేలకు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఆరంభంకానుంది.

వివరాలు 4లో ▸



ఎన్నికల సంస్కరణలపై చర్చకు సై

ఎన్నికల సంస్కరణలపై చర్చకు కేంద్రం అంగీకరించింది. ఈ నెల 9న దీనిపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది.

వివరాలు 4లో ▸



రెడ్‌కార్పెట్ పరుద్దామా?

మన దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలకాలా? అని సుప్రీంకోర్టు మండిపడింది.

వివరాలు 4లో ▸

సంచార్ సాథీని డిలీట్ చేయొచ్చు

కొత్త మొబైల్స్‌లో ప్రీ-ఇన్‌స్టాల్ చేసే సంచార్ సాథీ యాప్‌ను యూజర్లు వద్దనుకుంటే డిలీట్ చేయొచ్చని కేంద్రం తెలిపింది.

వివరాలు బిజినెస్‌లో ▸

ఇప్పటికే ప్రైవేటుకు మెడికల్ కాలేజీలు..

ఇక అప్పనంగా ఆస్పత్రులూ..

వైఎస్ జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోధనాస్పత్రులను ప్రైవేట్ వ్యక్తులకు హస్తగతం చేయనున్న చంద్రబాబు సర్కారు

అందులో పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలను సైతం చెల్లించనున్న ప్రభుత్వం

తద్వారా రాష్ట్ర ఖజానా నుంచి రూ.వందల కోట్లను దోచిపెట్టే కుతంత్రం

ఓవైపు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుకు ధారాదత్తం చేయడమే గాక మరో బంపర్ ఆఫర్

మెడికల్ కళాశాలల్లోని మిగులు భూముల్లో నర్సింగ్, ఆయుష్, డెంటల్ కాలేజీల ఏర్పాటుకు పచ్చ జెండా

ఈ మేరకు పీపీపీ వైద్య కళాశాలల ఆర్‌ఎఫ్‌పీకి సవరణలు

ఇదేం సంపద సృష్టి అంటూ విస్తుపోతున్న మేధావులు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ సమరభేరి

2లో

పులివెందుల బోధనాస్పత్రి

నిన్న

ప్రభుత్వ భూమిలో... ప్రభుత్వ డబ్బుతో... వైఎస్సార్‌సీపీ సర్కారులో వైఎస్ జగన్ నిర్మించిన వైద్య కళాశాలలను పప్పుబెల్లాల తరహాలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేసింది చంద్రబాబు ప్రభుత్వం. తద్వారా మన విద్యార్థుల ఎంబీబీఎస్ కలలను చిదిమేసింది. మనకు రావాల్సిన మెడికల్ సీట్లను కూడా పోగొట్టింది. పేదలకు ఉచితంగా అందాల్సిన మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని దూరం చేసింది.

నేడు

చంద్రబాబు సర్కారు మరింత బరితెగించింది. ప్రభుత్వ డబ్బులతో నిర్మించిన నాలుగు ప్రభుత్వ ఆసుపత్రులను కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పబోతోంది. కొసమెరుపు ఏంటంటే... ఇప్పటికే ఇక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తోంది. రెండేళ్ల పాటు గంపగుత్తగా ఆస్పత్రిని ప్రైవేటుకు అప్పజెప్పడమే కాకుండా.. ఈ రెండేళ్లు పాటు అక్కడ పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఇతర పారా మెడికల్ సిబ్బంది అందరికీ ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తుందట. అంటే... ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టి, ప్రభుత్వ ఆస్పత్రిని, దానిలో పనిచేసే సిబ్బంది జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లించి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టబోతోంది. బహుశా ప్రపంచ చరిత్రలో ఏ ప్రజాస్వామిక ప్రభుత్వమూ చేయని రీతిలో చంద్రబాబు సర్కారు అడ్డగోలుగా వ్యవహరిస్తోంది.

నాడు ఇంటర్నేషనల్..

నేడు మున్సిపాల్టీ!

అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి

2015లోనే రాజధాని నిర్మాణానికి రైతుల నుంచి 34,823.12 ఎకరాలు సమీకరణ

ప్రభుత్వ, అటవీ భూములు కలిపి మొత్తం 53,748 ఎకరాల్లో రాజధానికి ప్రణాళిక

సింగపూర్ కన్సార్షియానికి రూ.28.96 కోట్లు చెల్లించి మాస్టర్ ప్లాన్

ఆ ప్లాన్‌తో ప్రపంచంలో ఎక్కడా లేని రాజధాని నిర్మిస్తామంటూ గొప్పలు

ఇప్పుడేమో 29 గ్రామాలకే పరిమితమైతే రాజధాని చిన్న మున్సిపాల్టీగా మిగులుతుంది అంటున్న బాబు

రెండో విడతలో 20,494.87 ఎకరాల సమీకరణకు సమాయత్తం



విజనరీనని చెప్పే బాబు నాడే ఈ మాట ఎందుకు చెప్పలేదంటూ రైతుల ఆగ్రహం

రాజధాని ముసుగులో బినామీలు, సన్నిహితులతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెర తీశారంటూ మండిపాటు

2లో

రాజధానిలో రెండో విడత భూసమీకరణ

- ఏడు గ్రామాల్లో రైతుల నుంచి రూ.16,562.56 ఎకరాల పట్టా భూమి సమీకరణ
- 104.01 ఎకరాల అసైన్డ్, 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా..
- మొత్తం రూ.20,494 ఎకరాల సమీకరణకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి

2లో

న్యూస్‌రీల్

కొనసాగుతున్న వాయుగుండం 6లో

దిత్వా తుపాను వాయుగుండంగా బలహీనపడి కొనసాగుతుండడంతో పలుచోట్ల వర్షాలు కురిశాయి. బుధవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

మూడు జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ అధికం 2లో

ఈ ఏడాది కాకినాడ, విశాఖ, చిత్తూరు జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ కేసులు అధికంగా నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో 380కుపైగా, విశాఖ, కాకినాడ జిల్లాల్లో 270కు పైగా కేసులు నమోదైనట్లు తేలింది.

డీకే సీఎం అవుతారు.. అధిష్టానం నిర్ణయిస్తే! 6లో

'డీకే శివకుమార్ సీఎం అవుతారు! అది... హైకమాండ్ నిర్ణయించినప్పుడు' అని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. అధిష్టానం ఏం తీర్మానిస్తే ఆ ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు.

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్ 125 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో 220 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్ 152 కిలో	స్కిన్ లెస్ 251 కిలో

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

చిత్తూరు జిల్లా 189 కొత్తపల్లె సమీపంలో జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న మామిడి రైతులు

రోడ్డెక్కిన మామిడి రైతులు

కిలో మామిడికి రూ.3-4 ఇవ్వడంపై ఆగ్రహం 5లో

ఇదేం దారుణమంటూ ఆందోళన

చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా

పీహెచ్‌సీకి తాళాలు.. సకాలంలో రాని 108

చికిత్స అందక వ్యక్తి మృతి

- కాకినాడ జిల్లా చేబ్రోలులో ఘటన.. సిబ్బంది కొరతే కారణమన్న డీఎంహెచ్‌వో
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నియోజకవర్గంలో దారుణం
- మండిపడిన స్థానికులు.. డీఎంహెచ్‌వో నిలదీత

3లో

ప్రధాని కార్యాలయం

ఇకపై సేవాతీర్థ్

ఢిల్లీలో కర్తవ్యపథ్ సమీపంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు నిలయమైన ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ భవనాల్లోకి ప్రధానమంత్రి కార్యాలయాన్ని త్వరలో తరలించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని కార్యాలయం(పీఎంవో) ఉండే భవనాన్ని సేవాతీర్థ్ పేరుతో పిలవనున్నారు.

4లో

నాడు ఇంటర్నేషనల్.. నేడు.. మున్సిపాల్టీ!



అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి

రాజధాని ముసుగులో బినామీలు, సన్నిహితులతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెర తీశారంటూ రైతుల మండిపాటు

సాక్షి, అమరావతి: ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని రీతిలో అత్యద్భుతంగా అమరావతి రాజధానిని నిర్మిస్తానంటూ 2014 నుంచి 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చే వరకూ ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే నమ్మబలికారు! కానీ ఇప్పుడు 29 గ్రామాలకే పరిమితమైతే రాజధాని అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుందంటూ వితండ వాదనకు తెరతీశారు. నాడు ఇంటర్నేషనల్ సిటీ అంటూ ప్రగల్భాలు పలికి, ఇప్పుడు మున్సిపాల్టీ అంటూ బీద అరుపులు అరవడమేమిటని మేధావులే కాదు.. రాజధాని రైతులూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనను తాను విజనరీగా చెప్పుకునే చంద్రబాబు నాడే ఈ మాట చెప్పి ఉంటే.. అసలు రాజధానికి భూములు ఇచ్చేవాళ్లమే కాదని రైతులు మండిపడుతున్నారు. భూములిచ్చి 11 ఏళ్లవుతున్నా.. ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకుండా ఇప్పుడు రెండో విడత అంటూ 20,494.87 ఎకరాల భూసమీకరణకు అనుమతిస్తూ చంద్రబాబు సర్కార్ ఉత్తర్వులు జారీ చేయడంపై రైతులు రగిలిపోతున్నారు. రెండో విడతలో సమీకరించే భూములను ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ పేరుతో తక్కువ ధరకు బినామీలు, సన్నిహితులకు కట్టబెట్టేసి.. ఇప్పటికే తొలి విడతలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా కాజేసిన భూముల ధరలు పెంచుకోవడానికి రాజధాని ముసుగులో సీఎం చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీశారని ఆరోపిస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ ఉత్తదేనా..?

సంక్షోభాన్ని అవకాశంగా మల్చుకుని రాజధాని లేని రాష్ట్రానికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానంటూ 2014లో సీఎం చంద్రబాబు ప్రకటించారు. తుళ్లూరు, తాడికొండ, మంగళగిరి మండలాల్లో 29 గ్రామాల పరిధిలో రాజధాని ఏర్పాటుపై బినామీలు, సన్నిహితులకు లీకులు ఇచ్చి ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి రైతుల నుంచి తక్కువ ధరలకే భారీ ఎత్తున భూములు కాజేశారు. ఆ తర్వాత రాజధానిపై తాపీగా ప్రకటన చేశారు. అప్పట్లో రాజధాని నిర్మాణం కోసం 29 గ్రామాల్లో 29,442 మంది రైతుల నుంచి 34,823.12 ఎకరాలు సమీకరించారు. మరో 18,924.88 ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములు కలిపి మొత్తం 53,748 ఎకరాల్లో (217 చ.కి.మీ) రాజధాని నిర్మాణానికి ప్రణాళిక రచించారు. ఆ పరిధిలో రాజధాని నిర్మాణానికి సింగపూర్ కన్సార్షియం 'సుర్బానా–జురాంగ్'లకు రూ.28.96 కోట్లు చెల్లించి 2015–16లో మాస్టర్ ప్లాన్ రూపొందించారు. సింగపూర్ మాస్టర్ ప్లాన్‌తో ప్రపంచంలోనే ఎక్కడా లేని రీతిలో రాష్ట్రానికి అత్యద్భుతమైన రాజధాని నిర్మిస్తామంటూ నాడు చంద్రబాబు నమ్మబలికారు. మన ఇంజనీర్ల మాస్టర్ ప్లాన్‌తో నిర్మిస్తే అవి మురికివాడలుగా మారుతాయంటూ మన రాష్ట్ర, దేశ ఇంజనీర్లను అప్పట్లో అవమానించారు. సింగపూర్ మాస్టర్ ప్లాన్‌తో 53,748 ఎకరాల్లో ప్రపంచంలోనే అత్యద్భుతమైన రాజధాని నిర్మిస్తానని చంద్రబాబు 2014 నుంచి చెబుతూ వచ్చారు. తాజాగా 29 గ్రామాలకే పరిమితమైతే అదో చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది అంటూ కాడి పారేశారు! అంటే.. మరి సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఉత్తదేనా..? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే చంద్రబాబు రాజధాని విషయంలోనూ రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తూ దాగుడుమూతలాడుతున్నారని మండిపడుతున్నారు.

రియల్ ఎస్టేట్‌కు రాజధాని ముసుగు..!

ప్రస్తుతం రాజధాని నిర్మిస్తున్న 53,748 ఎకరాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాలు, రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు, ఇతర అవసరాలు పోనూ ప్రభుత్వం వద్ద ఇంకా 8,274 ఎకరాలు మిగులు భూమి ఉందని 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన శ్వేతపత్రంలో సీఎం చంద్రబాబే వెల్లడించారు. ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్ సిటీతోపాటు స్మార్ట్ ఇండస్ట్రీస్‌కు ఆ భూమి సరిపోతుందని నిపుణులు, రాజధాని రైతులు స్పష్టం చేస్తున్నారు. తొలి విడతలో సమీకరించిన భూముల్లోనే ఇప్పటికీ రాజధాని పనులు ప్రాథమిక దశ దాటలేదని, రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు నేటికీ ఇవ్వలేదని గుర్తు చేస్తున్నారు. ఆ పనులను 2036 నాటికి పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రభుత్వమే ప్రపంచ బ్యాంకుకు చెబుతోందని పేర్కొంటున్నారు. రాజధాని నిర్మించడమంటే నగరం నిర్మించడం కాదని.. పరిపాలన భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ బాధ్యతని.. ఆ తర్వాత తనకు తానుగానే నగరంగా రూపుదిద్దుకుంటుందని.. హైదరాబాద్ అందుకు నిదర్శనమని నిపుణులు స్పష్టం చేశారు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే.. ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా బినామీలు, సన్నిహితులతో కలిసి కాజేసిన భూముల ధరలు పెంచుకోవడానికే చంద్రబాబు రాజధాని ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెర తీశారని విశ్లేషిస్తున్నారు.

ఐఎంజీ భారత్, బిల్లీ రావు తరహా బినామీలను ముందు పెట్టి..

ఉమ్మడి రాష్ట్రంలో 2004లో చంద్రబాబు ఆపద్ధర్మ సీఎంగా ఉన్నప్పుడు క్రీడల అభివృద్ధి ముసుగులో ఊరూ పేరులేని ఐఎంజీ భారత్ అనే సంస్థ ముసుగులో బిల్లీరావుకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అత్యంత విలువైన 400 ఎకరాలు, శంషాబాద్‌కు సమీపంలో 450 ఎకరాలు కేటాయించేశారు. అంతేకాదు.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో స్టేడియంలు, క్రీడా మైదానాలను బిల్లీరావుకు 45 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేసి వాటి నిర్వహణ వ్యయాన్ని ప్రభుత్వమే భరించేలా ఒప్పందం చేసుకున్నారు. కానీ.. నాడు చంద్రబాబు భూకుంభకోణానికి 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చెక్ పడింది. ఇప్పుడు అదే రీతిలో అమరావతిలో మరో భూకుంభకోణానికి తెరతీశారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. రాజధాని తొలి విడత, రెండో విడతలో సమీకరించే భూముల్లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణం పేరుతో 5 వేల ఎకరాలు, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం పేరుతో 2,500 ఎకరాలు, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు పేరుతో మరో 2,500 ఎకరాలను బిల్లీరావు లాంటి సన్నిహితులు, బినామీలకు కట్టబెట్టేందుకు పావులు కదుపుతున్నారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

రాజధానిలో రెండో విడత భూసమీకరణ

ఏడు గ్రామాల్లో రూ.20,494 ఎకరాల సమీకరణకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణం కోసం రెండో విడతలో 20,494.87 ఎకరాల భూసమీకరణకు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనర్‌కు ప్రభుత్వం అనుమతిచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలో నాలుగు గ్రామాలు, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో మూడు గ్రామాల్లో 16,562.56 ఎకరాలు పట్టా, 104.01 ఎకరాల అసైన్డ్ భూమి కలిపి మొత్తం 16,666.57 ఎకరాలను రైతుల నుంచి సమీకరించనుంది. మంత్రుల బృందం(జీవోఎం) 21వ సమావేశం మినిట్స్ ప్రకారం ఆ భూములను ఏపీ సీఆర్‌డీఏ చట్టం సెక్షన్–55(2) ప్రకారం రైతుల నుంచి సమీకరించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి ఇస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పట్టా, అసైన్డ్ భూమి 16,666.57 ఎకరాలతోపాటు 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా సీఆర్‌డీఏ కమిషనర్ సమీకరించనున్నారు. అంటే.. రెండో విడత భూసమీకరణలో మొత్తం 20,494.87 ఎకరాల భూమిని సీఆర్‌డీఏ సమీకరించనుంది. రాజధానిలో రెండో విడత భూసమీకరణకు జూన్ 24న రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. తొలుత గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 11 గ్రామాల్లో 44,676.44 ఎకరాలను సమీకరించేందుకు సిద్ధమైంది. రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో అప్పట్లో వెనక్కి తగ్గింది. తొలుత ఏడు గ్రామాల పరిధిలో 20,494.87 ఎకరాల సమీకరణకు గత నెల 28న మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండో విడత భూసమీకరణ కింద భూములు ఇచ్చే రైతులకు జూలై 1న జారీ చేసిన ల్యాండ్ పూలింగ్ స్కీం–2025 మార్గదర్శకాల ప్రకారం ప్రయోజనం చేకూర్చుతామని ప్రభుత్వం పేర్కొంది.

భూసమీకరణ ఇలా...

ప్రస్తుతం పల్నాడు జిల్లా అమరావతి మండలం వైకుంఠపురంలో పట్టాభూమి 1,965 ఎకరాలు, ప్రభుత్వ భూమి 1,395.48 ఎకరాలు, పెదమద్దూరులో పట్టా భూమి 1,018 ఎకరాలు, ప్రభుత్వ భూమి 127 ఎకరాలు, యండ్రాయిలో పట్టా భూమి 1,879 ఎకరాలు, అసైన్డ్ భూమి 46 ఎకరాలు, ప్రభుత్వ భూమి 241 ఎకరాలు, కర్లపూడి లేమల్లెలో పట్టా భూమి 2,603 ఎకరాలు, అసైన్డ్ భూమి 51 ఎకరాలు, ప్రభుత్వ భూమి 290.75 ఎకరాలను సమీకరిస్తారు. అదే విధంగా గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమానులో పట్టా భూమి 1,763.29 ఎకరాలు, అసైన్డ్ భూమి 4.72, ప్రభుత్వ భూమి 168.86, హరిశ్చంద్రాపురంలో పట్టా భూమి 1,448.09 ఎకరాలు, అసైన్డ్ భూమి 2.29 ఎకరాలు, ప్రభుత్వ భూమి 977.87 ఎకరాలు, పెదపరిమిలో పట్టా భూమి 5,886.18 ఎకరాలు, ప్రభుత్వ భూములు 627.34 ఎకరాలను సమీకరిస్తారు.

మూడు జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ అధికం

చిత్తూరు, విశాఖ, కాకినాడల్లో వెలుగులోకి ఎక్కువ కేసులు

సాక్షి, అమరావతి: నల్లిని పోలిన స్క్రబ్ టైఫస్ కీటకం కుట్టడం ద్వారా సోకే జ్వరాలు రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది కాకినాడ, విశాఖ, చిత్తూరు జిల్లాల్లో కేసులు అధికంగా నమోదయ్యాయి. ఒక్క చిత్తూరు జిల్లాలోనే 380కుపైగా కేసులు వెలుగు చూశాయి. విశాఖ, కాకినాడ జిల్లాల్లో 270కు పైగా కేసులు నమోదయ్యాయి. ఇటీవల స్క్రబ్ టైఫస్ జ్వరంతో విజయనగరంలో ఒక మహిళ మృతిచెందింది. ఈ ఏడాది నవంబర్ వరకు రాష్ట్రంలో 736 పాజిటివ్ కేసులు నమోదు అయినట్టు వైద్యశాఖ నిర్ధారించింది. ఇది ప్రాణాంతకమైన వ్యాధి కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యశాఖ మంగళవారం ఒక ప్రకటనలో సూచించింది. 2023లో 579 కేసులు, 2024లో 803 కేసులు బయటపడినట్టు వెల్లడించింది. డెంగీ, మలేరియా తరహాలో ఇది కూడా ఓ సాధారణ జ్వరం లాంటిదేనని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. శరీరంపై చిన్న నల్లమచ్చ కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైఫస్‌గా అనుమానించవచ్చన్నారు. కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోవచ్చని తెలిపారు.

ఇప్పటికే ప్రైవేటుకు మెడికల్ కాలేజీలు..

ఇక అప్పనంగా ఆస్పత్రులూ

గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోధనాస్పత్రులు రెండేళ్లపాటు ప్రైవేట్ వ్యక్తులకు హస్తగతం చేయనున్న చంద్రబాబు సర్కారు

వాటిలో పని చేసే వైద్యులు, సిబ్బందికి జీతాలను సైతం ప్రభుత్వమే చెల్లించేలా ఉత్తర్వులు జారీ

వైఎస్ జగన్ నిర్మించిన పులివెందుల మెడికల్ కాలేజీ

పులివెందుల బోధనాస్పత్రి

సాక్షి, అమరావతి: సంపద సృష్టి హామీతో గద్దెనెక్కిన చంద్రబాబు... పచ్చపార్టీ కార్పొరేట్‌లు, అస్మదీయులు, బంధుమిత్రులకు ప్రజా సంపదను దోచిపెట్టడంలో కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఇందుకు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ)ను ప్రధాన ఆయుధంగా మలుచుకున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొత్త వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటు వారికి పప్పుబెల్లాల్లా కట్టబెడుతున్నారు. అది చాలదన్నట్లు బోధనాస్పత్రులను కూడా వారికి ఇచ్చేస్తున్నారు. భూమి ప్రభుత్వానిది, మెడికల్ కాలేజీ ప్రభుత్వానిది, ఆస్పత్రులు ప్రభుత్వానివి, అక్కడ పనిచేసే వైద్య సిబ్బందిని హోల్‌సేల్‌గా ప్రైవేటుకు అప్పజెప్పడమే కాక రెండేళ్ల పాటు వారి జీతాలను ప్రభుత్వమే చెల్లించడానికి సిద్ధమైంది. తద్వారా జీతభత్యాల రూపేణానే వందల కోట్ల రూపాయిలను అప్పనంగా ప్రైవేటు వారికి దోచిపెడుతోంది.

జగన్ శ్రీకారం.. చంద్రబాబు బేరం

వైఎస్ జగన్ రూ.8,480 కోట్లతో కొత్తగా 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టగా, గత ప్రభుత్వంలోనే ఐదు కళాశాలలు ప్రారంభమై తరగతులు కూడా మొదలయ్యాయి. ఇప్పుడు 10 వైద్య కళాశాలలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌కు కట్టబెడుతున్న విషయం తెలిసిందే. తొలి దశలో పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లె కళాశాలలను కైవసం చేసుకుని ప్రైవేట్‌కు ధారాదత్తం చేసింది. ఇది చాలదన్నట్లు వాళ్లకు ప్రభుత్వ ఆస్పత్రులను రెండేళ్ల పాటు అప్పగించనుంది. వాటిలో పనిచేసే వైద్యులు, సిబ్బందికి సర్కారు ఖజానా నుంచి వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఏకంగా రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అధికారికంగా దోచిపెడుతోంది.

ఆర్ఎఫ్‌పీకి సవరణలు చేస్తూ ఉత్తర్వులు

ఇప్పటికే రూ.కోట్ల విలువైన భూములను ఎకరానికి రూ.వంద లీజు, వైద్యసేవలకు రుసుములు, ప్రైవేట్ కళాశాలల మాదిరి వైద్య విద్యార్థుల నుంచి ఫీజు వసూలుతో ప్రైవేట్ వ్యక్తులకు భారీ మేలు తలపెట్టడానికి బాబు సర్కారు సిద్ధమైంది. ఇదికూడా సరిపోనట్లుగా ప్రైవేట్ వ్యక్తులకు మరింత లబ్ధి చేకూరుస్తూ ఖజానా నుంచి ఏకంగా రూ.వందల కోట్లపైనే ప్రయోజనం చేకూర్చే రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)కు సవరణలు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

అత్యాధునిక పరికరాలు సమకూర్చి, పోస్టులు భర్తీ చేసిన జగన్ సర్కారు

తొలి దశలో పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లె వైద్య కళాశాలలను ప్రైవేట్‌కు ఇస్తూ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) టెండర్లు పిలిచింది. వీటిలో పులివెందుల వైద్య కళాశాల, ఆస్పత్రి నిర్మాణం గత వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే పూర్తయ్యాయి. మిగతా మూడుచోట్ల ఏపీవీవీపీ ఆస్పత్రులను 300 పైగా పడకల ఆస్పత్రులుగా అభివృద్ధి చేశారు. అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చడంతోపాటు, నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు, బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేశారు. పులివెందుల కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులను ప్రారంభించడానికి ఎన్ఎంసీ నుంచి అనుమతులు కూడా వచ్చాయి. కానీ, బాబు సర్కారు కళాశాలకు సీట్లు వద్దని లేఖ రాసి రద్దు చేయించింది. దీన్నిబట్టి పరిశీలిస్తే ప్లగ్ అండ్ ప్లే తరహాలో నాలుగు కళాశాలలు ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. కాగా, ఎన్ఎంసీ మార్గదర్శకాల ప్రకారం ఒక కొత్త వైద్య కళాశాలను స్థాపించాలంటే 25 ఎకరాల భూమి సమకూర్చుకోవాలి. కనీసం 320 పడకల బోధనాస్పత్రిని అభివృద్ధి చేశాక... ఎన్ఎంసీకి దరఖాస్తు చేసి ఓపీ, ఐపీ, సర్జరీలు, ఇతర సేవల్లో నిర్దేశించిన ప్రమాణాలను అధిగమించాకే నెలకొల్పే అర్హత వస్తుంది. ఇది ఎంతో ఖర్చు, ప్రయాసలతో కూడినది. దీనంతటికీ రూ.వందల కోట్ల పెట్టుబడి పెట్టి, సుమారు ఐదేళ్లు వేచి చూడాల్సి ఉంటుంది. ఈ వ్యయ ప్రయాసలేమీ లేకుండా తరగతులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న కళాశాలలను బాబు సర్కార్ ప్రైవేట్‌కు ఇచ్చేసింది. దాంతో ఆగకుండా మరింత బరితెగించి ఆస్పత్రులను ఇచ్చేసి, అక్కడి పనిచేసే వైద్య సిబ్బందికి జీతాలను కూడా ప్రభుత్వ ఖజానా నుంచి ఇవ్వడానికి సిద్ధమైంది.

ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి 800 మంది వైద్య సిబ్బంది

నాలుగు ఆస్పత్రుల్లో 800 మంది మేర వైద్యులు, సిబ్బంది పనిచేస్తున్నారు. టెండర్లలో కళాశాలలను కైవసం చేసుకున్న ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఆస్పత్రులు పెట్టి, వైద్యులు, సిబ్బంది వేతనాలను ప్రభుత్వమే చెల్లించబోతోంది. అంటే, రూ.వందల కోట్లపైగా ప్రజాధనాన్ని జీతాల రూపంలో ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు భారీ మేలు చేయబోతోంది. ఇదేమి సంపద సృష్టి అంటూ మేధావులు, విద్యావేత్తలు విస్తుపోతున్నారు.

గోరంత ప్రభుత్వానికి ఇస్తే చాలు

భవిష్యత్‌లో నర్సింగ్, ఆయుష్, డెంటల్ వంటి అనుబంధ వైద్య విద్య కళాశాలలు మిగులు భూముల్లో ఏర్పాటు చేసుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ప్రతిఫలంగా వచ్చే ఆదాయం నుంచి ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వానికి 3 శాతం ఇవ్వాలని ఆఫర్ ఇచ్చారు. వాస్తవానికి తొలుత మెడికల్, నర్సింగ్, అనంతరం డెంటల్, ఆయుష్ వంటి ఇతర కళాశాలలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడానికి వీలుగా వైఎస్ జగన్ హయాంలో కళాశాలలకు భూములను కేటాయించారు. ఇప్పుడా భూములన్నింటినీ నామమాత్రం లీజు ధరలతో ప్రైవేట్‌కు కట్టబెట్టేయడమే కాకుండా అనుబంధ కళాశాలలు ఏర్పాటు చేసుకుని లాభాలు గడించడానికి చంద్రబాబు ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చేసింది. పీపీపీలో వైద్య కళాశాలల అభివృద్ధిలో ప్రభుత్వం, ప్రజలు, విద్యార్థులపై ఎలాంటి భారం ఉండదంటూ చంద్రబాబు, మంత్రులు తేనె పూసిన కత్తిలాంటి ప్రకటనలు చేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వం, ప్రజలు, విద్యార్థులకు నష్టం తలపెడుతూ ప్రైవేట్ వ్యక్తులకు లాభాల పంట పండించేలా పీపీపీ విధానం రూపొందించారు. ఈ కళాశాలల్లో... మిగతా ప్రైవేట్ వైద్య కళాశాలల్లో మాదిరిగానే ఫీజులు ఉంటాయని సాక్షాత్తు అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించింది.

2. Transfer of human resource of existing hospital and cost thereof

A. The Government of Andhra Pradesh will provide only salary for the medical and non-medical staff, transferred with the existing hospital, for two years from the 'Effective Date'. The existing list of staff to be transferred is appended.

B. The staff available on the 'Effective Date' shall be transferred to the Concessionaire with existing hospital and will report to the

ప్రైవేటు వ్యక్తులు బోధనాస్పత్రులను కైవసం చేసుకున్న రోజు నుంచి రెండేళ్లు ప్రభుత్వమే జీతాలు ఇస్తుందని చంద్రబాబు సర్కారు ఇచ్చిన ఉత్తర్వులు

కోటి సంతకాలతో కలమెత్తి..!

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపునకు అపూర్వ స్పందన
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కదంతొక్కిన వైఎస్సార్‌సీపీ
- ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థుల నుంచి స్వచ్ఛందంగా మద్దతు

ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కారు ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ, వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన కోటి సంతకాల సేకరణ పిలుపునకు అపూర్వ స్పందన లభించింది. రూ.లక్షల కోట్ల విలువైన సంపద లాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను చంద్రబాబు తన సన్నిహితులకు పప్పుబెల్లాల మాదిరిగా పంచిపెట్టడంపై వైఎస్ జగన్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. పేదలు వైద్యం కోసం వెళ్లిన క్రమంలో ప్రైవేటు దోపిడీకి బలికాకుండా అరికట్టి సేవలందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు స్వచ్ఛందంగా మద్దతు పలికి పెద్దఎత్తున పాల్గొన్నారు. 175 నియోజకవర్గాల్లోనూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ర్యాలీల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు కోటి గొంతుకలతో సింహగర్జన చేశారు. ప్రభుత్వ రంగంలోనే కొత్త మెడికల్ కాలేజీలు నిర్వహించాలంటూ చంద్రబాబు సర్కార్‌పై సమరభేరి మోగించారు. మరోవైపు కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పరాకాష్టకు చేరిన చంద్రబాబు సర్కారు అవినీతికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ ఊరూరా రచ్చబండ నిర్వహిస్తూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. ప్రభుత్వ రంగంలో కొత్త మెడికల్ కాలేజీలతో పేదలకు చేరువలో నాణ్యమైన వైద్యంతో పాటు మన విద్యార్థులకు కన్వీనర్ కోటాలో సగం మెడికల్ సీట్లు ఉచితంగా, మిగిలినవి కూడా ప్రైవేట్ కాలేజీలతో పోలిస్తే అతి తక్కువ ఫీజులతో అందుబాటులోకి వచ్చే అవకాశాన్ని చంద్రబాబు కాలదన్నడాన్ని వివరించింది.

మహోద్యమంగా రూపాంతరం

కాగా, కోటి సంతకాల కార్యక్రమంలో సంతకాలు చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు పోటీపడ్డారు. ఇది ఒక మహోద్యమంగా రూపాంతరం చెందడంతో బాబు ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి దిగింది. నిరసన ర్యాలీల్లో పాల్గొనొద్దని, కేసులు పెడతామని వైఎస్సార్‌సీపీ నేతలకు పోలీసుల చేత నోటీసులిప్పించింది. అయినా నిరసన ర్యాలీల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజాసంఘాలు గళం విప్పాయి.

మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధనాస్పత్రి

మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి

ఆదోని ఏరియా ఆస్పత్రి

తెలంగాణను అవమానించడమే..
క్షమాపణ చెప్పండి

- పవన్‌కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై తెలంగాణ నేతల మండిపాటు

కోమటిరెడ్డి

వాకిటి శ్రీహరి

పొన్నం

చామల

సాక్షి, హైదరాబాద్/ న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణను అవమానించడంపై ఆ రాష్ట్ర మంత్రులు మండిపడ్డారు. గాంధీభవన్‌లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..‘ పవన్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. అలా చెబితేనే నైజాంలో ఆయన సినిమాలు 2 రోజులు నడుస్తాయి. లేదంటే ఆడవు’అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. పవన్ తలతిక్క మాటలు మానుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఎక్కడో కోనసీమలో చెట్లు ఎండిపోతే తెలంగాణ వాళ్ల దిష్టి తగిలిందనడం ఆయన అవివేకమన్నారు. ఆ వ్యాఖ్యలపై చంద్రబాబు, బీజేపీ నేతలు స్పందించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి అంటే స్క్రిప్ట్ చదివి వెళ్లిపోవడానికి 2 గంటల సినిమా కాదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి.. పవన్‌కు చురకలు అంటించారు.

రూ.300 కోట్లతో
రియల్ వ్యాపారి పరారీ

మారెళ్ళ శ్రీనివాసరెడ్డి

మాధవి

డోన్ టౌన్: నంద్యాల జిల్లా డోన్‌లో రూ.300 కోట్ల భారీ కుంభకోణం కలకలం రేపుతోంది. తుగ్గలి మండలం మారెళ్లకి చెందిన మారెళ్ల శ్రీనివాసరెడ్డి, మాధవి దంపతులు బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. గోవాతో పాటు ఇతర దేశాల్లో హాలిడే ట్రిప్పులు వంటివి నిర్వహిస్తూ పలువురితో స్నేహం పెంచుకున్నారు. బెంగళూరులో హోస్కో పేరుతో అతి తక్కువ ధరలకే ఇంటి స్థలాలు, ఇళ్లు ఇస్తామని నమ్మబలికారు. ఈ వ్యాపారాల నిర్వహణకు తెలిసిన వారి వద్ద, బంధువులు, రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, అహ్మదాబాద్‌కు చెందిన పార్టనర్ వద్ద, బెంగళూరుకు చెందిన స్నేహితుడి వద్ద ఇలా రూ.300 కోట్లు అప్పులు చేసినట్లు సమాచారం.కొద్ది రోజుల క్రితం శ్రీనివాసరెడ్డి అమెరికాలో ఉన్న అతడి తమ్ముడి వద్దకు భార్య, తండ్రి, అత్తమామలతో సహా ఉడాయించడం పట్టణంలో సంచలనం రేపింది.

ఏడాదిన్నరలోనే బాబు చేసిన అప్పు

₹2,66,175 కోట్లు

అప్పులు చేయడంలో రికార్డు సృష్టిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

అప్పుల్లోనే వృద్ధి.. సంపద సృష్టిలో తిరోగమనం

- మంగళవారం మరో రూ.3,000 కోట్ల అప్పు
- దీంతో బడ్జెట్ అప్పులే రూ.1,54,880 కోట్లకు చేరిక
- బడ్జెటేతర అప్పులు మరో రూ.1,11,295 కోట్లు
- ఇన్ని అప్పులు చేసినా ఆస్తుల కల్పన నిల్

సాక్షి, అమరావతి: సంపద సృష్టించి హామీలు అమలు చేస్తానంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. ఆ హామీలకు తిలోదకాలివ్వడమే కాకుండా రాష్ట్రాన్ని రుణ భారంతో ముంచెత్తుతున్నారు. బడ్జెట్‌లోనూ, బడ్జెటేతర అప్పుల్లోనూ రికార్డులు సృష్టిస్తున్నారు. ఏడాదిన్నర పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.2,66,175 కోట్ల అప్పులు చేసింది. తద్వారా ప్రజలపై భారీగా రుణ భారం మోపింది. చంద్రబాబు ప్రభుత్వం మంగళవారం బడ్జెట్ లోపల రూ.3,000 కోట్ల అప్పు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా రూ.3,000 కోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) సమీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి సమకూర్చింది. దీంతో బడ్జెట్ లోపల చంద్రబాబు సర్కారు చేసిన అప్పులు రూ.1,54,880 కోట్లకు చేరాయి. ఇక బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్లు, రాజధాని పేరుతో మరో రూ.1,11,295 కోట్ల అప్పులు చేసింది. బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ చంద్రబాబు ప్రభుత్వం రూ.71,295 కోట్ల అప్పు చేసింది. అలాగే రాజధాని పేరుతో ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హడ్కో, జర్మనీకి

చెందిన కేఎఫ్‌డబ్ల్యూ, నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్(ఎన్‌ఏబీఎఫ్ఐడీ), ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీపీఎఫ్‌సీఎల్) నుంచి ఏకంగా రూ.40,000 కోట్ల అప్పు చేసింది.

ఆస్తులను సైతం ప్రైవేటుకు కట్టబెడుతూ..

బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట ఎడాపెడా అప్పులు చేస్తున్న చంద్రబాబు సర్కారు.. సూపర్ సిక్స్‌లోని ప్రధాన హామీలు సైతం అమలు చేయకుండా ఎగనామం పెట్టింది. అలాగే ఇప్పటివరకు చేసిన అప్పులతో ప్రజలకు ఆస్తులు కల్పించకపోగా.. గత వైఎస్సార్‌సీపీ సర్కారు అభివృద్ధి చేసిన ఆస్తులను సైతం ప్రైవేటుపరం చేస్తోంది. వైఎస్ జగన్ ప్రభుత్వం 17 కొత్త మెడికల్ కాలేజీలతో ఆస్తుల కల్పన చేయగా.. ఇప్పుడు వాటిని కూడా చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ పేరుతో ప్రైవేట్ పరం చేస్తోంది. కేవలం ఏడాదిన్నర పాలనలోనే చంద్రబాబు సర్కారు రూ.2.66 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినా ఎల్లో మీడియాకు కనిపించట్లేదా అని ఆర్థిక విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. కానీ గత వైఎస్సార్‌సీపీ పాలనలో లేని అప్పులు కూడా ఉన్నట్లుగా ఎల్లో మీడియా ఇష్టారీతిన దుష్ప్రచారం చేసిందని వారు గుర్తు చేస్తున్నారు. రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేస్తున్నారంటూ బాబు అండ్ కో గగ్గోలు పెట్టిందని పేర్కొంటున్నారు. ఇప్పుడు చంద్రబాబు రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు చేస్తున్నా ఎల్లో మీడియాకు నోరు మెదపకపోవడం గమనార్హమని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

బడ్జెట్ అప్పు(రూ.కోట్లలో)

2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి వరకు కాగ్ గణాంకాల మేరకు అప్పు	81,597
2025-26 ఆర్థిక సంవత్సరం అక్టోబర్ వరకు కాగ్ గణాంకాల మేరకు అప్పు	67,283

నవంబర్ 4వ తేదీ (ఆర్బీఐ ప్రకారం)	డిసెంబర్ 2వ తేదీ (ఆర్బీఐ ప్రకారం)	మొత్తం
3,000	3,000	1,54,880

బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్ల ద్వారా బాబు సర్కారు అప్పులు (రూ.కోట్లలో)

పౌరసరఫరాల సంస్థ	మార్క్‌ఫెడ్	ఏపీఐఐసీ	ఏపీఎండీసీ	ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్
7,000	18,700	8,500	9,000	6,710

బ్యాంకుల నుంచి విద్యుత్ సంస్థలు	ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్	ఏపీ జలజీవన్ మిషన్ కార్పొరేషన్
1,150	1,000	10,000

ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్ ద్వారా..	నాబార్డు నుంచి డిస్కంలకు	మొత్తం
5,473	3,762	71,295

రాజధాని కోసం చేసిన అప్పులు(రూ.కోట్లలో)

ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు	హడ్కో	జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ
15,000	11,000	5,000

ఎన్‌ఏబీఎఫ్ఐడీ	ఏపీపీఎఫ్‌సీఎల్	మొత్తం
7,500	1,500	40,000

పీహెచ్‌సీకి తాళాలు.. సకాలంలో రాని 108

చికిత్స అందక వ్యక్తి మృతి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నియోజకవర్గంలో దుస్థితి

మృతుడు మాణిక్యం

పిఠాపురం: 24 గంటలూ పనిచేయాల్సిన పీహెచ్‌సీకి సిబ్బంది కొరతతో తాళాలు వేయడంతో అర్ధరాత్రి గుండెనొప్పితో అత్యవసరస్థితిలో వచ్చిన ఓ వ్యక్తి సకాలంలో చికిత్స అందక మరణించిన హృదయవిదారక ఘటన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం చేబ్రోలులో జరిగింది. ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామానికి చెందిన ఇమంది మాణిక్యం (56) చేబ్రోలులోని ఒక హోటల్‌లో పని చేస్తున్నాడు. అతడు సోమవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుండెనొప్పిగా ఉందంటూ సహచరులకు చెప్పాడు. హోటల్ నిర్వాహకులు అతడిని చేబ్రోలు పీహెచ్‌సీకి తరలించారు. అక్కడకు వెళ్లేసరికి పీహెచ్‌సీకి తాళాలు వేసి ఉండడంతో 108కి కాల్ చేశారు. కానీ, 108 వాహనం కూడా గంట తరువాత వచ్చింది. అందులోని సిబ్బంది మాణిక్యాన్ని పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు చెప్పారు. సకాలంలో వైద్యం అందకే మాణిక్యం మృతి చెందినట్లు అతడి బంధువులు ఆరోపిస్తున్నారు. పీహెచ్‌సీ తీసి ఉంటే, ప్రథమ చికిత్స అంది ఉండేదని, మాణిక్యం బతికేవాడన్నారు.

డీఎంహెచ్‌వో విచారణ

ఈ ఘటన నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి జె.నరసింహ నాయక్ మంగళవారం చేబ్రోలు పీహెచ్‌సీలో విచారణ జరిపారు. సిబ్బందిని, స్థానికులను అడిగి మాణిక్యం మృతికి కారణాలు తెలుసుకున్నారు. ఆస్పత్రికి తాళాలు వేసి ఉండకూడదన్నారు. ఇక్కడ సిబ్బంది కొరతపై ఆరు నెలలుగా డీఎంహెచ్‌వోకు వినతులిచ్చామని, వాట్సాప్ సందేశాలు పంపించామని, అయినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని స్థానికులు ఆయనను నిలదీశారు. దీనిపై డీఎంహెచ్‌వో స్పందిస్తూ వైద్య సిబ్బంది సెలవుల పైన, డిప్యూటేషన్‌లో ఉండటం వల్ల ఇబ్బంది కలిగి ఉండవచ్చని, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు విచారణ నివేదిక అందజేస్తామని తెలిపారు.

వైద్యుడి సస్పెన్షన్

డ్యూటీ రోస్టర్ వేయడం, అత్యవసర విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యుడు సాయిరతన్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు డీఎంహెచ్‌ఓ నరసింహ నాయక్ తెలిపారు. చేబ్రోలు పీహెచ్‌సీలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని, వీరిలో ఒకరైన డాక్టర్ వి.నిఖిల్ సెలవులో ఉన్నారని, రెండో మెడికల్ ఆఫీసర్ సాయిరతన్‌ను సస్పెండ్ చేశామని, స్టాఫ్ నర్సుకు షోకాజు నోటీసు ఇచ్చామని వివరించారు. తాళ్లరేవు వైద్యాధికారి ఎల్.సురేష్‌కుమార్‌ను డిప్యూటేషన్‌పై చేబ్రోలు పీహెచ్‌సీకి పంపించామన్నారు. డిప్యూటేషన్‌పై ఉన్న స్టాఫ్ నర్స్‌ను చేబ్రోలు పీహెచ్‌సీలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. ఇదిలా ఉంటే చంద్రబాబు పాలనలో పీహెచ్‌సీల్లో సిబ్బందినీ నియమించలేని దుస్థితి నెలకొందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీకి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు

- రాష్ట్రంలో 5 వేల ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు
- ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



సాక్షి, అమరావతి: ఆర్టీసీకి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులన్నిటినీ ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలన్నారు. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలను మరో ఏడాది పొడిగిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ఉత్పత్తిని విస్తతంగా చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన సంస్థలు ఐస్ (ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు చెప్పారు. పీఎం కుసుమ్ కింద దేవదాయ, జలవనరుల శాఖల భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలని చెప్పారు. బీసీ వినియోగదారులకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ ఇస్తామన్నారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు.

గనుల శాఖపై సమీక్ష

లీజుకిచ్చిన గనులు కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే ఆర్టీజీఎస్ ద్వారా గుర్తించి చెక్ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం గనుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా మెటల్‌కు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటు చేసి విశాఖలో ఏర్పాటు కాబోయే వివిధ కంపెనీల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. లైమ్ స్టోన్, బీచ్ శాండ్, ఐరన్ ఓర్, మాంగనీస్, సిలికా శాండ్, క్లేస్, గ్రానైట్ సహా వివిధ ఖనిజాలు ఏయే ఉత్పత్తులకు ముడి సరుకుగా ఉపయోగపడతాయో విశ్లేషించాలన్నారు. ఫ్యూచరిస్టిక్ మినరల్స్ మీద దృష్టిసారించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్ ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సీఎం కోరారు. ఇసుక సరఫరా విషయంలో సంతృప్తస్థాయి మరింత పెరగాలన్నారు.

India Rank	World Rank	Institution Name	Overall Score
1	205	Indian Institute of Technology Delhi (IITD)	83.1
2	235	Indian Institute of Technology Bombay (IITB)	81.4
3	236	Indian Institute of Technology Kharagpur (IIT-KGP)	81.3
4	241	University of Delhi	80.9
5	305	Indian Institute of Technology Madras (IITM)	77.3
6	310	Indian Institute of Technology Kanpur (IITK)	77
7	352	Vellore Institute of Technology (VIT)	74.9
7	352	Indian Institute of Technology Roorkee (IITR)	74.9
9	462	Indian Institute of Science (IISc) Bangalore	70.5
10	467	Manipal Academy of Higher Education, Manipal	70.3

పవన్ మాటలను వక్రీకరించవద్దు: జనసేన

సాక్షి, అమరావతి: ‘రాజోలు నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించిన సందర్భంలో రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొన్న క్రమంలో ఆ మాటలు వక్రీకరించవద్దు’ అంటూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేసింది.

ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా పవన్ వ్యాఖ్యలు: సీపీఎం

సాక్షి, అమరావతి: బాధ్యతాయుతమైన ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లకు తెగులు సోకిందని పవన్ వ్యాఖ్యానించడాన్ని శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తప్పుబట్టారు. పవన్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు.

ప్రతిపక్షాలపై మోదీ వ్యాఖ్యలు అప్రజాస్వామికం

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

సాక్షి, అమరావతి: ప్రతిపక్షాలను, పార్లమెంట్ సమావేశాలను ప్రధాని మోదీ కించపరుస్తూ చేసిన వ్యాఖ్యల్ని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ తప్పుబట్టారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తితే..అది ఎందుకు డ్రామా అవుతుందో సమాధానం చెప్పాలని మోదీని నిలదీస్తూ మంగళవారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు.

‘అరిదమన్’ వచ్చేస్తోంది!

నావికా దళంలోకి మూడో స్వదేశీ అణు జలాంతర్గామి ● ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉంది ● నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి వెల్లడి

న్యూఢిల్లీ: భారత నావికా దళం నానాటికీ బలోపేతం అవుతున్నట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి చెప్పారు. అణు శక్తిని సముపార్జించుకుంటూ తిరుగులేని దళంగా మారుతోందని వెల్లడించింది. దేశంలో మూడో స్వదేశీ అణు జలాంతర్గామి ‘ఐఎన్ఎస్ అరిదమన్’ త్వరలో నావికా దళంలో లాంఛనంగా చేరనుందని ప్రకటించారు. ఈ నెల 4వ తేదీన ‘నేవీ డే’ను నిర్వహించుకోనున్న నేపథ్యంలో దినేశ్ త్రిపాఠి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇండియన్ నేవీని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా దీటుగా తిప్పికొట్టగల సామర్థ్యం మనకు ఉందన్నారు. ప్రాజెక్టు 75 ఇండియా(పీ75–ఐ)లో భాగంగా ఆరు స్టీల్త్ సబ్‌మెరైన్లను సమకూర్చుకొనే ప్రక్రియ దాదాపు ముగింపు దశకు వచ్చిందని వెల్లడించారు. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్–ఎం యుద్ధవిమానాలు కొనుగోలు చేస్తున్నామని, ఇందులో మొదటి నాలుగు విమానాలు 2028లో మనదేశానికి రాబోతున్నాయని చెప్పారు.

పాకిస్తాన్‌కు భారీగా ఆర్థిక నష్టం

ఆపరేషన్ సిందూర్‌లో భారత నావికా దళం కీలక పాత్ర పోషించిందని దినేశ్ కె.త్రిపాఠి గుర్తుచేశారు. మనం దూకుడుగా ముందుకెళ్లడంతో పాకిస్తాన్ నావికా దళానికి దిక్కుతోచలేదని, దాడులు జరుగుతాయన్న భయంతో అక్కడ వెంటనే ఓడరేవులను మూసివేశారని వెల్లడించారు. పశ్చిమ అరేబియా సముద్రంలో ఎలాంటి ఆపరేషన్లకైనా సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ భారత్, పాకిస్తాన్ మధ్య గత ఎనిమిది నెలలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ ఆగలేదని, ఇంకా కొనసాగుతూనే ఉందని ఆయన తేల్చిచెప్పారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌కు ఆర్థికంగా భారీ నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. విదేశీ వాణిజ్య నౌకలు పాకిస్తాన్‌కు వెళ్లడానికి వెనుకంజ వేస్తున్నాయని తెలిపారు. పాకిస్తాన్‌కు వెళ్లే నౌకల బీమా వ్యయం విపరీతంగా పెరిగిందన్నారు.

సముద్ర గర్భం నుంచి అణ్వాయుధాల ప్రయోగం

అణుశక్తి సంపన్న బాలిస్టిక్ మిస్సైల్ సబ్‌మెరైన్(ఎస్ఎస్‌బీఎన్) కార్యక్రమానికి భారత ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ జలాంతర్గాములను అభివృద్ధి చేశారు. నావికా దళంలో ప్రవేశపెట్టారు. మూడో జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్ ట్రయల్స్ దాదాపు పూర్తయ్యాయి. భూఉపరితలం, ఆకాశం నుంచి అణ్వాయుధాలను ప్రయోగించే శక్తిసామర్థ్యాలను భారత్ ఇప్పటికే సొంతం చేసుకుంది. సముద్ర గర్భం నుంచి ప్రయోగించడంపై దృష్టి పెట్టింది. అణు జలాంతర్గాములు అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా, భారత్ వంటి కొన్ని దేశాల వద్ద మాత్రమే ఉన్నాయి.

- ఐఎన్ఎస్ అరిదమన్ జలాంతర్గామిని విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో నిర్మించారు. వచ్చే ఏడాది జనవరిలో నావికాదళంలో ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సబ్‌మెరైన్ పొడవు 112 మీటర్లు, వెడల్పు 15 మీటర్లు, ఎత్తు 10 మీటర్లు.
- లాంగ్ రేంజ్ కె–4 క్షిపణులను మోసుకెళ్లగలదు.
- ఇందులో అత్యాధునిక అండర్ వాటర్ కమ్యూనికేషన్ వ్యవస్థ ఉంటుంది.
- ఎనిమిది వర్టికల్ లాంచ్ సిస్టమ్ ట్యూబ్స్ ఉంటాయి. 3,500 కిలోమీటర్ల దూరం వరకు క్షిపణులను ప్రయోగించవచ్చు.
- 83 ఎండబ్ల్యూ కాంపాక్ట్ లైట్ వాటర్ రియాక్టర్‌తో తనకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది.
- గంటకు 44 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

రెండోరోజూ అదే తీరు

విపక్షాల నినాదాల నడుమ వాయిదా పడిన లోక్‌సభ

న్యూఢిల్లీ: పలు రాష్ట్రాల్లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేపై పార్లమెంట్‌లో చర్చకు విపక్షపార్టీల సభ్యులు పట్టుబట్టడంతో శీతాకాల సమావేశాల రెండోరోజు సభాకాలంసైతం నిరుపయోగంగా ముగిసింది. ఎస్ఐఆర్‌పై చర్చకు తామేమీ విముఖత చూపట్లేమని, కాలావధిపై పట్టుబట్టడం సరైన పద్ధతికాదంటూ కేంద్రప్రభుత్వం వ్యాఖ్యానాలతో విపక్షాలు ఏమాత్రం సంతృప్తిచెందలేదు. మంగళవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జార్జియా ప్రతినిధి బృందాన్ని పార్లమెంట్ గ్యాలరీలోకి ఆహ్వానించి సభాకార్యక్రమాలు మొదలెట్టారు. ప్రశ్నోత్తరాల సమయం ఆరంభంకాగానే విపక్షసభ్యులు తమతమ స్థానాల నుంచి లేచినిలబడి ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చించాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనల నడుమే పలువురు మంత్రులు తమను అడిగిన లిఖితపూర్వక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అయినా విపక్షసభ్యులు నినాదాలు ఆపలేదు. దీంతో స్పీకర్ ఆగ్రహంతో ‘‘ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు ఉండటం సహజం. కానీ సభలో కొందరు సభ్యుల ప్రవర్తన ఏమాత్రం ఆమోదనీయంగా లేదు. సభ గౌరవాన్ని కాపాడండి. ప్రతి ఒక్క సభ్యునికి మాట్లాడే అవకాశమిస్తా. అప్పటిదాకా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యయుత పార్లమెంట్‌గా సభ అత్యున్నత ప్రమాణాలను పాటించండి’’ అని హితవు పలికారు. అయినా నినాదాలు సద్దుమణగకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదావేశారు. తర్వాత సభ మొదలైన కేవలం 10 నిమిషాలకే నినాదాలు రెట్టించడంతో సభను వెంటనే 2 గంటలకు వాయిదావేశారు. లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటలకు మళ్లీ మొదలైనా విపక్షసభ్యుల నినాదాలతో హోరెత్తిపోయింది. ఎస్ఐఆర్‌పై చర్చకు ప్రభుత్వం సైతం సమాయత్తమవుతోందని, సభ సజావుగా సాగేలా సంయమనం పాటించాలని విపక్ష సభ్యులకు సభాధ్యక్షుడి స్థానంలో కూర్చున్న దిలీప్ సైకియా విజ్ఞప్తిచేశారు. విపక్ష సభ్యులు నినాదాలు ఆపకపోవడంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదావేశారు.

ఆందోళనలో పాల్గొన్న రాహుల్, సోనియా, ఖర్గే, ప్రియాంక

పార్లమెంట్ ప్రాంగణంలో విపక్ష ఎంపీల ధర్నా

ఎస్ఐఆర్‌తోపాటు ఎన్నికల సంస్కరణలపై ఉభయసభల్లో చర్చకు ప్రభుత్వం సమ్మతి తెలపకపోవడంతో నిరసనగా విపక్ష పార్టీల ఎంపీలు మంగళవారం పార్లమెంట్ ప్రాంగణంలో ధర్నాకు దిగారు. నిరసనలోభాగంగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిచ్చారు. ‘‘ఎస్ఐఆర్‌ను అంతం చేద్దాం. ఓట్ల చోరీకి ముగింపు పలుకుదాం’, ‘ఎస్ఐఆర్ అంటేనే ఓట్ల చోరీ’, ‘వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల ఓట్లను తొలగించారు’’ అనే ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ వాద్రాసహా పలు విపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడారు. ‘‘ పార్లమెంట్ దేశ ప్రజలదని మోదీ పదే పదే అంటారు. తీరా ప్రజాసమస్యలపై చర్చిద్దామంటే జడుసుకుంటారు. చర్చించకుండా పారిపోతున్నారు’’ అని ఎద్దేవాచేశారు. ‘‘ప్రజాస్వామ్యంలో ఓటింగ్ హక్కుల కంటే పెద్ద సమస్య మరోటి ఉంటుందా?’’అని తర్వాత ‘ఎక్స్’లో రాహుల్ ఒక పోస్ట్ చేశారు. డీఎంకే నేతలు కనిమొళి, టీఆర్ బాలు, సీపీఐ(ఎం) నేత జాన్ బ్రిట్టాస్ తదితరులు సైతం పార్లమెంట్ మకరద్వారం వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు.

ఎన్నికల సంస్కరణలపై చర్చకు సిద్ధం

- అఖిలపక్ష, బీఏసీ సమావేశాల్లో కేంద్రం అంగీకారం
- ఈ నెల 8న వందేమాతరం 150వ వార్షికోత్సవంపై..
- 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ఎస్ఐఆర్ ముసుగులో బీజేపీ వ్యతిరేక ఓటర్లను తొలగించడానికి కుట్ర జరుగుతోందని మండిపడుతున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో వెంటనే చర్చ చేపట్టాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఎన్నికల సంస్కరణలపై చర్చకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించింది. ఈ నెల 9వ తేదీన దీనిపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తేల్చిచెప్పింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన మంగళవారం జరిగిన అఖిలపక్ష సమావేశంతోపాటు బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8న మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ గీతం వందేమాతరం 150 వార్షికోత్సవంపై, ఈ నెల 9న మధ్యాహ్నం 12 గంటలకు ఎన్నికల సంస్కరణపై లోక్‌సభలో చర్చించబోతున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. అఖిలపక్ష భేటీ అనంతరం ఆయన ‘ఎక్స్’లో పోస్టుచేశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. జాతీయ గీతం 150వ వార్షికోత్సవంపై సోమవారం మధ్యాహ్నం తర్వాత రోజంతా ప్రత్యేక చర్చ చేపట్టబోతున్నట్లు తెలిపారు. అలాగే ఎన్నికల సంస్కరణలపై మంగళవారం చర్చకు తాము సంసిద్ధత వ్యక్తం చేశామని అన్నారు. ఇందులో భాగంగా మన దేశంలో అమల్లో ఉన్న ఎన్నికల ప్రక్రియ, సంబంధిత అంశాలను ప్రస్తావించవచ్చని చెప్పారు. రెండు అంశాలపై లోక్‌సభలో చర్చ ముగిసిన తర్వాత రాజ్యసభకు చర్చ చేపట్టాలంటూ ప్రతిపాదిస్తామని వెల్లడించారు.

పట్టుబట్టడం సరైంది కాదు: రిజిజు

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ధోరణిని ఖండిస్తున్నట్లు మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఉభయ సభల్లో మాట్లాడారు. మిగతా కీలక అంశాలను వదిలేసి కేవలం ఒక్క డిమాండ్‌పైనే చర్చకు పట్టుబట్టడం ఏమిటని మండిపడ్డారు. చిన్న పార్టీల నాయకులు చాలా అంశాలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలని భావిస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. విపక్షాలు లేవనెత్తే అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. రెండు మూడు పార్టీలు సభలో ఉద్దేశపూర్వకంగా అలజడి సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌పై ప్రత్యేకంగా చర్చించలేమని, ఎన్నికల సంస్కరణలపై చర్చిద్దామని ప్రతిపాదించారు.

10 గంటల చొప్పున సమయం

రాజ్యసభలో వందేమాతరం వార్షికోత్సవంపై ఈ నెల 9, ఎన్నికల సంస్కరణలపై ఈ నెల 11న చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. కేవలం ఎస్ఐఆర్‌పైనే ప్రత్యేకంగా చర్చించబోరని తెలుస్తోంది. బీఏసీ సమావేశం కంటే ముందు ఓం బిర్లా అన్ని పార్టీల నేతలతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లో ప్రతిష్టంభనకు తెరదించాల్సిన అవసరం ఉందని, అందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల సంస్కరణల్లో భాగంగానే ఎస్ఐఆర్‌పై చర్చించనున్నట్లు కాంగ్రెస్ చీఫ్ విప్ కె.సురేశ్ తెలిపారు. వందేమాతరం వార్షికోత్సవంపై చర్చను ప్రధాని మోదీ ప్రారంభిస్తారని చెప్పారు. రెండు అంశాలపై చర్చకు 10 గంటల చొప్పున సమయం కేటాయించినట్లు వివరించారు. అవసరమైతే సమయం పొడిగించే అవకాశం ఉందన్నారు.

వచ్చే ఏడాది నుంచి జనగణన షురూ

- 2026 ఏప్రిల్ నుంచి 2027 ఫిబ్రవరిదాకా రెండు విడతల్లో జనాభాలెక్కల సేకరణ
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రేషన్ కార్డుల జారీ మొదలు వృద్ధాప్య పెన్షన్ల దాకా పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులను గణించడంతోపాటు దేశ జనాభా సరళిని తెలియజెప్పే అత్యంత కీలకమైన జనగణన క్రతువు ఎట్టకేలకు వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో ఆరంభంకానుంది. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ విషయాన్ని లోక్‌సభలో వెల్లడించారు. రెండు విడతల్లో జనగణనను పూర్తిచేస్తారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌దాకా తొలి విడత పూర్తిచేసి 2027 ఫిబ్రవరిలో మలివిడతతో ముగిస్తారు. తొలి విడతలో దేశంలో మొత్తం ఎన్ని ఇళ్లు ఉన్నాయి, నివాస ప్రాంతాల్లో పక్కా గృహాలు ఎన్ని, ఎన్ని అంతస్తుల్లో భవనాలు నిర్మించారు? పూరి గుడిసెలు ఎన్ని? కాంక్రీట్ నిర్మాణాలు ఎన్ని? ఏఏ రకం ముడి పదార్థాలతో ఏ తరహా ఇల్లు నిర్మించారు? ఇలా ఇళ్లకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. రెండో విడతలో ఆయా ఇళ్లలో ఉంటున్న కుటుంబాలెన్ని? కుటుంబంలో ఎంత మంది ఉంటున్నారు? వారి పేరు, వయసు వంటి వివరాలు సేకరిస్తారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ప్రతి 30 రోజులకు ఒక కాలావధిగా తీసుకుని లెక్కిస్తారు. 2027 మార్చి ఒకటోతేదీని రిఫరెన్స్ తేదీగా లెక్కలోకి తీసుకుంటూ 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలు మొదలెడతారు. మంచు, అతి చలి, అననుకూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్,ఉత్తరాఖండ్‌లలో అనువైన సమయాల్లోనే జనగణన చేపట్టనున్నారు. ఇక్కడ 2026 అక్టోబర్ ఒకటోతేదీని రెఫరెన్స్ తేదీగా తీసుకోనున్నారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు అందించే సలహాలు, సూచనలతోపాటు పాత డేటాను లెక్కలోకి తీసుకుని జనగణన ప్రశ్నావళిని ఖరారుచేశామని మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న కేంద్ర కేబినెట్ కమిటీలో నిర్ణయించిన మేరకు ఈసారి కులగణన సైతం చేపట్టనున్నారు. స్వీయ జనగణనతోపాటు మొబైల్ యాప్‌ల సాయంతో ఈసారి డిజిటల్ రూపంలో జనగణన–2027 కొనసాగనుంది.

ప్రధాని కార్యాలయం ఇకపై సేవాతీర్థ్

న్యూఢిల్లీ: ఢిల్లీలో కర్తవ్యపథ్ సమీపంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు నిలయమైన ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ భవనాల్లోకి ప్రధానమంత్రి కార్యాలయాన్ని త్వరలో తరలించనున్న నేపథ్యంలో ఇకపై ప్రధానికార్యాలయం(పీఎంఓ) ఉండే భవనాన్ని సేవాతీర్థ్ పేరుతో పిలవనున్నారు. సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రాజెక్ట్‌లో భాగంగా ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ భవనాలను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. వీటి నిర్మాణం దాదాపు పూర్తయింది. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లో సేవాతీర్థ్‌తో పాటు కేబినెట్ సచివాలయం, జాతీయ భద్రతా మండలి సచివాలయం కొలువుతీరనున్నాయి. పలు దేశాల అగ్రనేతలు విచ్చేసినప్పుడు ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు కొత్తగా ఇండియాహౌస్‌ను సైతం ఇదే ఎన్‌క్లేవ్‌లో నిర్మిస్తున్నారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ జాతీయప్రయోజనాలే పరమావధిగా జరిగే కార్యస్థలి కాబట్టే పీఎంఓకు సేవాతీర్థ్ అని నామకరణం చేసినట్లు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు మంగళవారం ప్రకటించారు. ‘‘పాలనారీతి అనేది అధికార దర్పం ప్రదర్శించే స్థాయి నుంచి సేవాతత్పరతతో మెలిగే దిశగా వెళ్తోందని చెప్పేందుకే ఈ పేరు పెట్టాం. కార్యనిర్వాహణ పరంగా మాత్రమే కాదు సంస్కృతి, నైతిక విలువల విషయంలో మార్పును చూస్తారు. ప్రధాని మోదీ తన కర్తవ్యాన్ని, పారదర్శకతలకు దర్పణం పట్టేలా పరిపాలనా కార్యాలయాలను మార్చుతున్నారు. ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఒక సార్వజనిక ఆలోచనకు ప్రతిరూపం. సేవచేసేందుకే ప్రభుత్వం ఉంది’’ అని అధికారులు వ్యాఖ్యానించారు. కొన్ని నెలల క్రితమే రాష్ట్రపతిభవన్ నుంచి ఇండియాగేట్ వరకు ఉన్న మూడు వరసల ప్రఖ్యాతరహదారి ‘రాజ్‌పథ్’కు కేంద్ర ప్రభుత్వం కర్తవ్యపథ్ అని నామకరణం చేయడం తెల్సిందే. 2016లో ప్రధాని అధికారిక నివాసం పేరును సైతం లోక్‌కళ్యాణ్ మార్గ్‌గా మార్చారు. సెంట్రల్ సెక్రటేరియట్ పేరు ను సైతం కర్తవ్యభవన్‌గా మార్చారు. ‘‘ భారతీయ ప్రజాస్వామ్యం అనేది అధికారం, హోదా కంటే బాధ్యతలు, సేవకే ప్రాధాన్యతనిస్తోందని తెలియ జెప్పేందుకే ఈ మార్పులు చేశాం. పేరు మార్పుల తో ఆలోచన ధోరణి సైతం మారుతుంది. ఇప్పుడు ప్రజలంతా సేవ, కర్తవ్య భాష గురించే మాట్లాడుకుంటున్నారు. ప్రజలను దృష్టిలో పెట్టు కుని పరిపాలన సాగుతోందని విశ్వసిస్తు న్నారు’’ అని అధికారులు తెలిపారు.

చార్జీల భారం తగ్గించేలా భారత్ ట్యాక్సీ

- ఇటు ప్రయాణికులకు, అటు డ్రైవర్లకు భారీ లబ్ధి ఖాయమన్న కేంద్రం
- లోక్‌సభలో ప్రకటించిన అమిత్ షా

న్యూఢిల్లీ: ప్రైవేట్ కంపెనీల రైడ్–ఆధారిత మొబైల్ యాప్‌ల అధిక చార్జీల భారం నుంచి ఉపశమనం కల్పించే లక్ష్యంతో ‘భారత్ ట్యాక్సీ’ యాప్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీల అధిక చార్జీల మోత నుంచి ఇటు ప్రయాణికులకు విముక్తి కల్పిస్తూనే డ్రైవర్లకు సైతం అధిక లాభాలు ఒనగూరేలా యాప్‌ను డిజైన్‌చేస్తున్నట్లు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ విషయం వెల్లడించారు. ‘‘ సహకారసంస్థల దన్నుతో బైకులు, ఆటోలు, కార్లలో వినియోగించేలా రైడ్–ఆధారిత మొబిలిటీ యాప్‌ను తీసుకురావాలని ప్రతిపాదించాం. ప్రయాణికులు ఎంతో సులభంగా రైడ్ బుక్ చేసుకునేలా యాప్ డిజైన్ ఉంటుంది. చార్జీల్లో పారదర్శకత, వాహన ట్రాకింగ్, సందేహాలు నివృత్తిచేసేందుకు పలు భాషల్లో 24 గంటలూ సేవలందించే కస్టమర్‌కేర్ సౌకర్యం, భద్రత, సురక్షణల వంటి ఎన్నో ఫీచర్లతో యాప్‌ను సిద్ధంచేస్తాం. ఈ యాప్‌లో సంస్థ కమిషన్ అనేది సున్నా. అందుకే డ్రైవర్లకు ఎలాంటి కమిషన్ కోతలు లేకుండా నేరుగా భారీ ప్రయోజనం చేకూరుతుంది. కోఆపరేటివ్ సొసైటీకొచ్చే ఆదాయం నేరుగా డ్రైవర్లకే చేరుతుంది. తక్కువ చార్జీల కారణంగా ప్రయాణికులకు సైతం సొమ్ము ఆదా అవుతుంది. అటు డ్రైవర్లకు, ఇటు ప్రయాణికులకు లబ్ధిచేకూరేలా ధరల శ్రేణి ఉంటుంది’’ అని అమిత్ షా అన్నారు. ‘భారత్ ట్యాక్సీ’ డిజిటల్ యాప్‌ను సహకార్ ట్యాక్సీ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహించనుంది. కేంద్ర ప్రభుత్వ దన్నుతో పలు కేంద్ర, రాష్ట్ర, డ్రైవర్ల సహకార సంఘాలు ఇందులో వాటాదారులుగా ఉన్నాయి. రాష్ట్రాల సహకార సొసైటీల చట్టం–2002 కింద ఈయాప్‌ను 2025 జూన్ ఆరోతేదీన నమోదుచేశారు. డ్రైవర్లు సైతం ఈ సహకార్ ట్యాక్సీ కార్పొరేషన్‌లో భాగస్వాములుగా ఉండటం విశేషం. ‘సహకార్ సే సమృద్ధి’ దార్శనికతలో భాగంగా ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నట్లు సమాచారం.

రెడ్‌కార్పెట్ పరుద్దామా?

- రోహింగ్యాలకు అన్ని రకాల వసతులు కల్పించాలా?
- అక్రమంగా తిష్టవేసిన వారిని ఎందుకు పంపించకూడదు?
- ప్రశ్నించిన సుప్రీంకోర్టు ధర్మాసనం
- దేశంలో పేదల బతుకులను బాగు చేయడంపై దృష్టి పెట్టాలని సూచన

న్యూఢిల్లీ: రోహింగ్యాల చొరబాట్లపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. మన దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న వారికి రెడ్ కార్పెట్ స్వాగతం పలకాలా? అని మండిపడింది. ఇప్పటికే ఇక్కడ తిష్టవేసినవారిని ఎందుకు బయటకు పంపించకూడదు అని ప్రశ్నించింది. దేశంలో ఉండడానికి చట్టపరమైన అనుమతి లేనివారంతా చొరబాటుదారులేనని తేల్చిచెప్పింది. మన సొంత పౌరులు పేదరికంలో మగ్గిపోతున్నారని, పరాయి వ్యక్తులను భరించలేమని పరోక్షంగా స్పష్టంచేసింది. మానవ హక్కుల కార్యకర్త రీటా మన్‌చందా దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ ఏడాది మే నెలలో ఢిల్లీలో కొందరు రోహింగ్యాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, తర్వాత వారి జాడ తెలియడం లేదని పిటిషనర్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. బాధితుల ఆచూకీ బయటపెట్టేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. ఒకవేళ రోహింగ్యాలను వెనక్కి పంపించాలనుకుంటే చట్టప్రకారం నడుచుకోవాలని 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వును ప్రస్తావించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. దేశంలో చొరబాటుదార్ల సమస్య తీవ్రంగా ఉన్నట్లు ఆందోళన వ్యక్తంచేసింది.

బయటకు పంపిస్తే సమస్య ఏమిటి?

‘‘చొరబాటుదార్లు సరిహద్దును దాటేసి మన దేశంలోకి యథేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. సొరంగం తవ్వుకొని లేదా కంచెను ఛేదించి అక్రమంగా అడుగుపెడుతున్నారు. భారతదేశంలోకి వచ్చారు కాబట్టి వారిని ఇక్కడి పౌరులుగా గుర్తించాలని, స్థానిక చట్టాలను వర్తింపజేయాలని కొందరు వాదిస్తున్నారు. ఆహారం, నివాసం, విద్య వంటి వసతులు కల్పించాలని అంటున్నారు. నిజంగా చొరబాటుదార్లకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలకాలా? వారికి అన్ని రకాల వసతులు కల్పించాలా? ఇదెక్కడి చోద్యం? వారిని బయటకు పంపిస్తే వచ్చే సమస్య ఏమిటో చెప్పాలి? చొరబాటుదార్లను పక్కనపెట్టి మన దేశంలో పేదల బతుకులను బాగు చేయడంపై దృష్టి పెడితే బాగుంటుంది. మన పౌరులకు ప్రభుత్వ ప్రయోజనాలు, వసతులు ఎందుకు కల్పించకూడదు? దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారి పట్ల థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించాలని మేము చెప్పడం లేదు’’ అని ధర్మాసనం వెల్లడించింది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ దాఖలు చేసే అర్హత రీటా మన్‌చందాకు లేదని, పోలీసుల అదుపులో ఉన్న రోహింగ్యాలెవరూ కోర్టును ఆశ్రయించలేదని పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ధర్మాసనం ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

శరణార్థులా? అక్రమ వలసదారులా?

రోహింగ్యాల అంశంపై దాఖలైన పిటిషన్లపై ఈ ఏడాది జూలై 31న సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది. వారు శరణార్థులా? లేక అక్రమ వలసదారులా? అనేది మొదట తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంలో స్పష్టత వస్తే తదుపరి చర్యలు చేపట్టవచ్చని సూచించింది. రోహింగ్యాలను శరణార్థులుగా గుర్తిస్తే వారికి ఎలాంటి రక్షణలు, ప్రయోజనాలు, హక్కులు కల్పించాన్నలది పరిగణనలోకి తీసుకోవచ్చని తెలియజేసింది. ఒకవేళ అక్రమ వలసదారులే అయితే వారిని వెనక్కి పంపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని వివరించింది.

స్లెడ్ పరీక్ష దృశ్యం

రాకెట్ స్లెడ్ పరీక్ష దిగ్విజయం

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో భారత్ మరో అరుదైన ఘనత సాధించింది. యుద్ధ విమానాల ఎస్కేప్ వ్యవస్థ తాలూకు రాకెట్ స్లెడ్ పరీక్షను దిగ్విజయంగా జరిపింది. ఈ ఘనత సాధించిన అతి కొద్ది దేశాల సరసన సగర్వంగా నిలిచింది. అత్యంత అపరిమిత వేగంతో కూడిన ఈ పరీక్షను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీఓ) మంగళవారం విజయవంతంగా జరిపింది. ఎయిర్ క్రూ రికవరీతో పాటు పలు కీలక భద్రతా పరిమితులను విజయవంతంగా సాధించింది. ‘చండీగఢ్ లోని టెర్మినల్ బాలిస్టిక్ రీసెర్చ్ లాబొరేటరీ లో ఉన్న రైలు ట్రాక్ రాకెట్ స్లెడ్ వేదికగా గంటకు ఏకంగా 800 కి.మీ. నియంత్రిత వేగంతో ఈ పరీక్షను నిర్వహించారు. కనోపీ సెవెరెన్స్ ఎజెక్షన్ సీక్వెన్సింగ్ తో పాటు పూర్తిస్థాయిలో ఎయిర్ క్రూ రికవరీ వంటి అన్ని లక్ష్యాలనూ ఈ పరీక్ష సాధించింది‘ అని రక్షణ శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. తద్వారా ఈ ఘనత సాధించిన అరుదైన దేశాల క్లబ్‌లో భారత్ సగర్వంగా నిలిచిందని తెలిపింది. డీఆర్ డీఓతో పాటు వాయు సేన, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, హిందూస్తాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ లను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభినందించారు. మన దేశీయ రక్షణ సామర్థ్యాల పెంపులో స్వావలంబన దిశగా కొన్నేళ్లుగా చేస్తున్న ప్రయత్నాల్లో దీనిని ఒక మైలురాయిగా ఆయన అభివర్ణించారు.

ఏమిటీ స్లెడ్ టెస్టు?

విమానం గాల్లో అత్యధిక వేగంతో ఎగిరేటప్పటి పరిస్థితులను రాకెట్ స్లెడ్ పద్ధతిలో నేల మీదే కృత్రిమంగా సృష్టిస్తారు. ఇందుకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రెండు పట్టాలపై రాకెట్ ప్రొపల్షన్ వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు.

ఈయూ కోరుకుంటే యుద్ధానికైనా సిద్ధం

- ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను ఐరోపా సమాఖ్యనే అడ్డుకుంటోంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆరోపణ

మాస్కో: నాలుగేళ్ల యుద్ధానికి ఇకనైనా ముగిద్దామని భావిస్తుంటే యురోపియన్ యూనియన్ సభ్యదేశాలు అడ్డు తగులుతున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. మంగళవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జరేడ్ కుష్నర్, ఆ దేశ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్‌ల ప్రతినిధి బృందం మంగళవారం రష్యా అధ్యక్షభవనం క్రిమ్లిన్‌లో పుతిన్‌తో భేటీ అయింది. ఆ తర్వాత పుతిన్ మాట్లాడారు. ‘‘ శాంతి ఒప్పందం విషయంలో ట్రంప్‌కు, యురోపియన్ యూనియన్ దేశాలకు మధ్య సఖ్యత లేదనుకుంటా. నిజానికి ఉక్రెయిన్‌లో శాంతి కపోతాలు ఎగరడం ఈయూ దేశాలకు ఇష్టం లేదనుకుంటా. శాంతి చర్చలకు ఈ దేశాలే విఘాతం కల్గిస్తున్నాయి. నిజానికి ఈయూ దేశాలతో యుద్ధానికి దిగడం నాకు ఏమాత్రం ఇష్టంలేదు. కానీ వాళ్లు యుద్ధానికే మొగ్గుచూపితే రణరంగంలోకి దూకేందుకు నేను సిద్ధంగా ఉన్నా. ఈయూ దేశాలకు స్పష్టమైన శాంతి అజెండా లేదు. చూస్తుంటే వాళ్లు యుద్ధానికే మొగ్గుచూపుతున్నట్లు కన్పిస్తోంది. వాళ్లు చేసిన శాంతి ఒప్పంద ప్రతిపాదనలు రష్యాకు ఏమాత్రం అనుకూలంగా లేవు. ఈ ప్రతిపాదనలు మొత్తం శాంతి ప్రక్రియను స్తంభింపజేసేలా ఉన్నాయి. అదే వాళ్ల లక్ష్యం అనుకుంటా’’ అని పుతిన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

క్లుప్తంగా...

వాగుపొంగి.. అడవిలో చిక్కుకున్న 23 మంది భక్తులు

- బత్తినయ్యకొండకు వెళ్లి వస్తుండగా ఘటన
- సురక్షితంగా తీసుకొచ్చిన స్థానికులు

ఏర్పేడు: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మునలిపేడు పంచాయతీ పరిధిలోని బత్తినయ్య కొండకు వెళ్లివస్తున్న 23 మంది మార్గం మధ్యలో వాగునీటి ప్రవాహం కారణంగా అడవిలో చిక్కుకున్నారు. వీరిని స్థానికులు సురక్షితంగా తీసుకొచ్చారు. బత్తినయ్యకొండ మీద ఉన్న భక్తకన్నేశ్వరుని ఆలయానికి ప్రతి సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో వెళుతుంటారు. శ్రీకాళహస్తి పట్టణం తేరువీధికి చెందిన సుమారు 40 మంది భక్తులు ఆదివారం సాయంత్రం ట్రాక్టర్లలో మునలిపేడుకు చేరుకుని రాత్రి అక్కడే నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున కాలినడకన బత్తినయ్యకొండ ఎక్కి భక్త కన్నేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వారిలో కొందరు సాయంత్రం బయల్దేరి ఇళ్లకు చేరుకున్నారు. 22 మంది కొండపైనే రాత్రి జాగారం చేశారు. రాత్రంతా జోరువాన కురవడంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఉదయం ఆ 22 మంది, మునలిపేడుకు చెందిన పూజారి కలిసి కొండదిగి వస్తుండగా మార్గమధ్యంలో ఉన్న పంబలార్లు వాగులో వర్షపునీటి ప్రవాహం పెరగడంతో దానిని దాటలేక అడవిలోనే ఉండిపోయారు. పూజారి సమాచారం ఇవ్వడంతో మునలిపేడు వాసులు తహసీల్దార్ భార్గవికి తెలిపారు. తహసీల్దార్ భార్గవి, ఎంపీడీవో డాక్టర్ సాఖ్యాగ్నం, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి అక్కడకు వెళ్లి స్థానిక గ్రామస్తుల సాయంతో ట్రాక్టర్లు, జేసీబీతో అక్కడికి చేరుకున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో అడవి వైపు ఉన్నవారిని వాగు దాటించడం సాధ్యంకాలేదు. దీంతో జేసీబీ మీద అటువైపు వెళ్లిన నలుగురు యువకులు భక్తులను వెంటబెట్టుకుని అడవిలో సుమారు 10 కిలోమీటర్లు నడిచి మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు బత్తినయ్య ఎస్టీ కాలనీకి చేరుకున్నారు. కొందరిని స్థానికులు బోలేరోలో తీసుకొచ్చారు. స్థానిక పాఠశాలలో వారికి ప్రథమ చికిత్స చేయించారు. ఆహారం అందించిన తరువాత వారిని ఇళ్లకు చేర్చారు.

గాల్లో విమానం చక్కర్లు

రేణిగుంట: రేణిగుంట సమీపంలోని విమానాశ్రయం వద్ద ఓ విమానం గాలిలో 20 నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టింది. దీంతో విమానంలోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఇండిగో విమానం (6ఈ7737) బెంగళూరు నుంచి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి మంగళవారం సాయంత్రం 5.50 గంటలకు చేరుకోవాల్సి ఉంది. దిత్వా తుపాను కారణంగా వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో విమానాశ్రయంలో ల్యాండ్ చేయకుండా 20 నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టింది. చివరకు 6.10 గంటలకు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ 20 నిమిషాలపాటు విమానంలో ప్రయాణిస్తున్న 70 మంది ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉండాల్సి వచ్చిందని తెలిపారు.

టీటీడీ ఉద్యోగులకు రూ. 16,940 చొప్పున బ్రహ్మోత్సవ కానుక

సాక్షి, అమరావతి: టీటీడీ పర్మినెంట్ ఉద్యోగులకు రూ.16,940 చొప్పున, కాంట్రాక్టు – ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.8,289 చొప్పున టీటీడీ నిధుల నుంచి బ్రహ్మోత్సవ కానుకగా చెల్లించాలని టీటీడీ బోర్డులో చేసిన తీర్మానానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు దేవదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వివాహిత దారుణ హత్య

మద్యం మత్తులో నాలుగో అంతస్తు నుంచి తోసేసిన నిందితుడు



నిందితుడు సుధాకర్

పాలకొల్లు సెంట్రల్: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి వివాహితను భవనంపై నుంచి తోసేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ శివారు పెంకుళ్లపాడులో మంగళవారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. స్థానిక టిడ్కో గృహాల సముదాయంలో తాడి సుధాకర్, రాధ(30) ఏడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. రాధకు గతంలో వివాహమవగా ఆమెకు ఇద్దరు కుమార్తెలున్నారు. సుధాకర్, రాధ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం వేకువజామున మరోమారు గొడవ పడ్డారు. మద్యం మత్తులో ఉన్న సుధాకర్ రాధను మూడో అంతస్తు నుంచి నాలుగో అంతస్తుకు లాక్కెళ్లి అక్కడి నుంచి తోసేశాడని రాధ కుమార్తెలు చెబుతున్నారు. స్థానికులు కిందకు వెళ్లి చూసేసరికి రాధ మృతి చెందింది. మృతురాలి సోదరుడు జమ్ము సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ జి.శ్రీనివాస్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రేషన్... పరేషాన్..!

చంద్రబాబు పాలనలో పల్లెల్లో రేషన్ కష్టాలకు ఈ చిత్రమే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ రేషన్‌లో భాగంగా ఎండీయూ వాహనాలు వచ్చేవి. కానీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఎండీయూ వాహనాలకు చరమగీతం పాడటంతో ఇదిగో ఇలా కష్టాలు తప్పడం లేదు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గుత్తివారి పల్లి గ్రామంలో మంగళవారం చౌకధరల దుకాణంలో బియ్యం పంపిణీ చేశారు. ఆ సమయంలో వర్షం కురుస్తోంది. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ పరిస్థితుల్లో బియ్యం తీసుకున్న ఓ దివ్యాంగుడు కట్ట నెత్తిన పెట్టుకుని వర్షపు నీళ్లలో రేషన్ షాప్ నుంచి ఇంటికి రావడాన్ని చూసి స్థానికులు 'అయ్యో ఎంత కష్టం...' అంటూ ఆవేదన వక్తం చేశారు. **- రేణిగుంట**

రామేశ్వరం కాదండీ... గండికోట జలాశయమే..!

సముద్రం మధ్యలో నుంచి బ్రిడ్జిపై రైలు వెళుతుంటే చూడటానికి ఎంత కనువిందుగా ఉంటుందో కదూ... కన్యాకుమారి నుంచి రామేశ్వరానికి రైలు సముద్రం మధ్యలో వెళుతుంటే ఆ అనుభూతిని కొంతమందికి తెలిసే ఉంటుంది. ప్రస్తుతం అటువంటి అనుభూతే వైఎస్సార్ కడప జిల్లా గండికోట జలాశయం వెనుక జలాల మధ్య తిరుపతి నుంచి రైలు కడప వస్తోంటే కలుగుతోంది. ఈ దృశ్యాన్ని డ్రోన్ కెమెరాలో స్థానికులు బంధించారు. **- జమ్మలమడుగు**

రోడ్డెక్కిన మామిడి రైతులు

- కిలో మామిడికి రూ.3–4 ఇవ్వడంపై ఆగ్రహం
- ఇదేం దారుణమంటూ జ్యూస్ ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన
- చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నా

రైతులను నెట్టివేస్తున్న పోలీసులు

గుడిపాల: మామిడి పండ్లకు రూ.8 చొప్పున చెల్లిస్తామని చెప్పిన జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. ఆ ధర చెల్లించకుండా మోసగించడంతో ఆగ్రహించిన రైతులు ఆందోళనకు దిగారు. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం కొత్తపల్లి సమీపంలోని తాసా జ్యూస్ ఫ్యాక్టరీకి మామిడి పండ్లను సరఫరా చేసిన రైతులకు కేజీకి రూ.3, రూ.4 చొప్పున రెండు రోజులుగా చెక్కుల రూపంలో బిల్లులు చెల్లిస్తోంది. దీంతో అవాక్కయిన రైతులు మంగళవారం ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని యాజమాన్యంపై తిరగబడ్డారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తాము ఇంతే ఇస్తామని తేల్చిచెప్పడంతో రైతులంతా 189 కొత్తపల్లె సమీపంలోని చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కిలోకు రూ.8 ఇస్తామని చెప్పడంతో తామంతా మామిడిని ఫ్యాక్టరీకి తోలామని, ఇప్పుడు రూ.3 నుంచి రూ.4 మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. రైతులు చెక్కులు తీసుకోకుండా ఫ్యాక్టరీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న మామిడి రైతుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆనందనాయుడు, రైతు నేత హరిబాబు అక్కడకు చేరుకున్నారు. గంటకు పైగా రైతులు ధర్నా చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంబులెన్స్‌లు మినహా అన్నిటినీ రోడ్డుపై నిలిపివేశారు.

అడ్డుకున్న పోలీసులు

డీఎస్పీ సాయినాథ్, సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్‌ఐలు రామ్మోహన్, అశోక్‌కుమార్ రోడ్డుపై ధర్నాలు చేయకూడదని వెంటనే విరమించాలని రైతులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రైతుల ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రైతులు కలెక్టర్‌ను కలవాలని పట్టుబట్టడంతో ఆర్డీవో శ్రీనివాసులు వారిని కలెక్టరేట్‌కు పంపారు. కలెక్టర్ లేకపోవడంతో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

రూ.8 ఇస్తేనే ధర్నాను విరమిస్తాం

మామిడి పండ్లను తోలి ఇప్పటికే 5 నెలలు గడుస్తోందని, ఫ్యాక్టరీ యాజమాన్యం తమకు డబ్బులు ఇవ్వకుండా వేధిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కేజీకి రూ.8 చొప్పున చెల్లిస్తేనే ధర్నా విరమిస్తామని.. ఈ విషయంపై కలెక్టర్ వచ్చి తమకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ సాయినాథ్, గుడిపాల ఎస్సై రామ్మోహన్, తహశీల్దార్ శ్రీనివాసులు రైతులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

చివరికి మిగిలింది ఇదే బాబూ..!

- ధాన్యం కొనుగోలులో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలం
- వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు ఆగ్రహం
- బాపట్ల జిల్లా పల్లెకోనలో ధాన్యం బస్తాలకు పాడె కట్టి రైతుల వినూత్న నిరసన

పల్లెకోన(భట్టిప్రోలు): ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో మంగళవారం రైతులతో కలసి అశోక్‌బాబు వినూత్నంగా నిరసన తెలిపారు. 'దళారుల వ్యవస్థను అడ్డుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం... మద్దతు ధరకు ధాన్యం కొనడంలో విఫలం... పంటలకు బీమా చేయకుండా నిర్లక్ష్యం... రైతులకు యూరియా, కోతయంత్రాలను, టార్పాలిన్లను సరఫరా చేయడంలో వైఫల్యం... కులం, పార్టీలను పట్టించుకోకుండా రైతును రైతుగా చూడకపోవడం...' అనే ఐదు రకాల పాడెలను కట్టి వాటిపై ధాన్యం బస్తాలు పెట్టి పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆ పాడెల చుట్టూ అశోక్‌బాబు తిరిగి తలకొరివి పెట్టారు. ఆ తర్వాత ఆయన రోడ్డుపై స్నానం చేశారు. అశోక్‌బాబు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తోందని చెప్పారు.

ధాన్యం బస్తాలకు కట్టిన ఐదు రకాల పాడెలు

అనంతను రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు

- రైతులకు పంటరుణాల మాఫీ చేసి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం: 'సీఎం చంద్రబాబు ప్రభుత్వం అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ చేయడం సంగతి దేవుడెరుగు... రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చకుంటే చాలు' అని వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలో ప్రధానంగా పండే అరటి, వేరుశనగ, పత్తి, వరి, సజ్జ, మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)తో కొనుగోలు చేయడానికి ఒక్క కేంద్రాన్ని అయినా ఏర్పాటు చేశారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్న గొప్పలు కాగితాలకే పరిమితమని, 18 నెలలుగా ఏ ఒక్క పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. విత్తనం నుంచి పంట విక్రయం వరకు రైతులు రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు.

దళారులు మీసాలు మెలేస్తున్నారు బాబూ..

'రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని సీఎం చెబుతున్నారు. వాస్తవానికి మీ ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారు చంద్రబాబూ.. ఈ విషయాన్ని గుర్తించండి. జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు పెట్టి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేశారు. అప్పట్లో అరటి టన్ను రూ.30వేలు పలికింది. నేడు రూ.2వేల కన్నా తక్కువకు పడిపోయింది. అయినా చంద్రబాబు ప్రభుత్వంలో చలనం లేదు. పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం అయినా స్పందించాలి. గిట్టుబాటు ధరలు లేక నష్టపోయిన అరటి, మొక్కజొన్న, ఉల్లి, సజ్జ, వేరుశనగ, పత్తి, వరి రైతులకు పంటరుణాలు మాఫీ చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి. లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధిస్తాం. అన్నదాలకు అండగా వైఎస్సార్‌సీపీ పోరాటం సాగిస్తుంది' అని వెంకట్రామిరెడ్డి చెప్పారు.

కళ్లుంటే రైతుల కష్టాలు చూడండి

- అరటి రైతుల గోడు పట్టదా?
- చంద్రబాబు ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతన్నలకు నష్టాలు
- అన్నదాతలను విస్మరించి డేటా సెంటర్ జపం చేస్తున్నారు
- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం
- నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో అరటి తోటల పరిశీలన

అరటి రైతులతో మాట్లాడుతున్న బుగ్గన

ప్యాపిలి: సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులకు కళ్లుంటే క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల కష్టాలు చూడాలని, తగిన తోడ్పాటును అందించాలని రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బుగ్గన రాజేంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం హుసేనాపురం, చంద్రపల్లి, పీఆర్ పల్లి గ్రామాల్లోని అరటి తోటలను పరిశీలించారు. సుమారు ఎనిమిది కిలో మీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి తోటల్లో ఉన్న రైతులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ చంద్రబాబు 18 నెలల పాలనలో రైతులకు ఒరిగింది శూన్యమని చెప్పారు. ఒకవైపు తుపానుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, మరోవైపు కాస్తో కూస్తో పండిన పంటలకు కూడా ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం దారుణమన్నారు. అరటి, ధాన్యం, ఉల్లి, టమాటా, మొక్కజొన్న సాగుచేసిన రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా చేతికి రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బుగ్గన ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.

కరోనాలోనూ రైతులకు వైఎస్ జగన్ అండ

కరోనా, లాక్‌డౌన్ తదితర విపత్కర పరిస్థితులు ఉన్నప్పుడు కూడా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా తాడిపత్రి నుంచి ముంబై, ఢిల్లీ వరకు నేరుగా రైళ్ల ద్వారా అరటి ఎగుమతి చేసేందుకు రైతులకు తోడ్పాటును అందించినట్లు వివరించారు. ప్రస్తుతం అరటి కిలో 50 పైసలకు పడిపోవడం చూస్తుంటే చంద్రబాబు ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటనేది తేటతెల్లం అవుతోందన్నారు. అష్టకష్టాలు పడుతున్న అన్నదాతలను చంద్రబాబు విస్మరించి డేటా సెంటర్ జపం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నట్లు తమ అనుకూల మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు.

చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతాంగానికి శాపం

- వరసగా ప్రకృతి వైపరీత్యాలు.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వ్యవసాయం కుదేలు
- ధాన్యం బస్తా రూ.1,000కి కొనేవారు కరువు
- మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఫైర్

సాక్షి,అమరావతి: ఒకవైపు వరుస ప్రకృతి వైపరీత్యాలు... మరోవైపు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో వ్యవసాయం కుదేలవుతోందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఏ ఒక్క పంటకూ కనీస గిట్టుబాటు ధర లభించక రైతులు అల్లాడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ధాన్యం బస్తా రూ.1,000కి కూడా కొనేవారు కరువయ్యారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంలా మారిందని మండిపడ్డారు. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం ఒక పండగలా సాగింది. విత్తనాలు మొదలు పంటల అమ్మకం వరకు ప్రతి గ్రామంలో అన్నదాతలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అండగా నిలిచింది వైఎస్ జగన్ ప్రభుత్వం. ఆర్బీకేలను వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్న అక్కసుతోనే వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారు.' అని అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కళ్లాల్లోనే ధాన్యం...

'రాష్ట్రంలో ఎక్కడికక్కడ కళ్లాల్లోనే ధాన్యం ఉండిపోయింది. ఇంకా చాలాచోట్ల రోడ్లపైనా ధాన్యం రాశులు ఉన్నాయి. మచిలీపట్నం హైవే మీద పెనమలూరు నుంచి 10 రోజులుగా ధాన్యం రాశులు పోసి ఉన్నాయి. ఓ మంత్రి అటుగా వెళ్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, వాటిని అక్కడి నుంచి తీసేయాలని ఆదేశించారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు చేయని ప్రభుత్వం, మరోవైపు రైతులను ఈ విధంగా కూడా ఇబ్బంది పెడుతోంది. మోంథా తుపానుతో నష్టపోయిన రైతులను ఎలా ఆదుకుంటామనే దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒక్క ప్రకటనా లేదు. కనీసం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినా రైతుల కష్టాలు కొంత వరకైనా తీరేవి. కానీ, చంద్రబాబు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీకి పూర్తిగా మంగళం పాడింది.

'ఫిల్మ్ టూరిజం రూట్‌మ్యాప్‌ను ప్రకటించాలి'

తెనాలి: ఫిల్మ్ టూరిజం పాలసీకి సంబంధించి వివిధ శాఖల నిపుణులతో చర్చించి రూట్‌మ్యాప్‌ను విడుదల చేయాలని మా–ఏపీ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా కోరారు. మంగళవారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. ముంబైలో జరుగుతున్న సమ్మిట్‌లో ఫిల్మ్ టూరిజం పాలసీని ప్రకటించామని, దీనివల్ల సినీ పరిశ్రమకు మేలు జరుగుతుందన్నారు. సినిమాల నిర్మాణం నుంచి థియేటర్లలో ప్రదర్శించే వరకు భరోసా ఉంటుందన్నారు.

వైకుంఠ ద్వార దర్శనానికి టోకెన్ల కేటాయింపు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 30 నుంచి ప్రారంభం కాకున్న వైకుంఠ ద్వార దర్శనాల మొదటి మూడు రోజులకు టోకెన్లను ఈ–డిప్ ద్వారా మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కేటాయించారు. 24,05,237 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 1.76 లక్షల మందికి టోకెన్లు జారీ చేశారు. డిసెంబర్ 30న 57 వేల మందికి, 31న 64 వేల మందికి, జనవరి 1న 55 వేల మందికి ఈ–డిప్‌లో కేటాయించారు. వీరందరికీ టీటీడీ ఐటీ శాఖ మెసేజిలు పంపింది.

జూలకంటి వైఫల్యం వల్లే జంట హత్యలు

- తన అసమర్థతను పిన్నెల్లి సోదరులపై నెట్టి అక్రమ కేసు బనాయించారు
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- అందరి లెక్కలు సరిచేస్తామన్న మాజీ మంత్రి విడదల రజిని
- సంబంధం లేకపోయినా పిన్నెల్లిని ఇరికించారన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



మాట్లాడుతున్న కాసు మహేష్‌రెడ్డి, చిత్రంలో విడదల రజని, గోపిరెడ్డి తదితరులు

సాక్షి, నరసరావుపేట: టీడీపీలో వర్గపోరును పరిష్కరించడంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి విఫలం కావడం వల్లే గుండ్లపాడు జంట హత్యలు జరిగాయని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి విమర్శించారు. జూలకంటి తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు పిన్నెలి సోదరులపై అక్రమ కేసు బనాయించారన్నారు. నరసరావుపేటలో మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. అధికార పార్టీలో ఒకర్ని ఒకరు చంపుకుంటే చంద్రబాబు ప్రభుత్వం దాన్ని ప్రత్యర్థి పార్టీ నేతలపై నెట్టి అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డిలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మొదలు కార్యకర్త వరకు అంతా అండగా నిలుస్తామని చెప్పారు. కాసు కుటుంబం గురించి మాట్లాడే అర్హత జూలకంటి బ్రహ్మారెడ్డికి లేదని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, బుగ్గవాగు, జాతీయ రహదారులు వంటివెన్నో తెచ్చి ఈ ప్రాంతాన్ని కాసు కుటుంబం ఎంతో అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు తీర్పులతో అన్ని అనుమతులు తీసుకుని మాల్ నిర్మించి, విద్యాసంస్థల్ని నిర్వహిస్తున్నామన్నారు. మర్డర్లు చేసిన చరిత్ర ఉన్న జూలకంటి నీతులు చెబుతున్నారని, ఆయన తప్పు చేయకపోతే ఏడు మర్డర్ల కేసులో ఎందుకు అతని పేరుందని, టీడీపీ ఎందుకు ఆయనను సస్పెండ్ చేసిందని ప్రశ్నించారు.

రిటర్న్ గిఫ్టలిస్తాం

వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే అందరి లెక్కలు సరిచేస్తామని, అక్రమ కేసులతో వేధిస్తున్న వారిని, వారికి సహకరిస్తున్న పోలీసులకు రిటర్న్ గిఫ్టులు ఇస్తామని మాజీ మంత్రి విడదల రజిని హెచ్చరించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ అరాచకాలు పరాకాష్టకు చేరాయని, అందులో భాగంగానే పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కాసు కుటుంబంపై ఎవరో బురదజల్లితే గౌరవం తగ్గదని వ్యాఖ్యానించారు. గుండ్లపాడు హత్యల తరువాత అప్పటి ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఇది టీడీపీ వర్గపోరుతో జరిగిందని తేల్చారని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు. ఏమాత్రం సంబంధం లేకపోయినా కుట్రతో పిన్నెల్లి సోదరులను కేసులో ఇరికించారన్నారు. తప్పుచేసి శిక్షలు పడిన వారిని చట్టసభలకు పంపిన చరిత్ర చంద్రబాబుకే ఉందన్నారు.

కత్తితో మెడ నరికి, నాపరాళ్లతో కొట్టి.. హత్య

ఏలూరు జిల్లా భీమడోలు మండలంలో ఘటన

నాగరాజు (ఫైల్)

భీమడోలు: ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ల సంత మార్కెట్ వద్ద మంగళవారం పట్టపగలే నడిరోడ్డుపై ఒక వ్యక్తిని నలుగురు హత్య చేశారు. పాతకక్షల నేపథ్యంలో కత్తితో మెడ నరికి, నాపరాళ్లతో కొట్టి చంపేశారు. స్థానికులు తెలిపిన మేరకు.. పూళ్ల పడమర దళితపేటకు చెందిన పాతల నాగరాజు (45) ఆక్వా కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అతడికి, అదే ప్రాంతానికి చెందిన కాంట్రు ఇస్సాకు, కాంట్రు నాగతేజ, కాలి రాజేష్, అర్థంకి బాబీకి పాతకక్షలున్నాయి. ఈ నేపథ్యంలో నాగరాజును హత్యచేయాలని వారు పన్నాగం పన్నారు. రోజూలాగే మంగళవారం కూలిపనికి వెళుతున్న నాగరాజు పూళ్ల సంతమార్కెట్ వద్దకు వచ్చేసరికి ఆ నలుగురు ఒక్కసారిగా దాడిచేసి కత్తితో మెడపై నరికేశారు. నాపరాళ్లతో కొట్టారు. దీంతో నాగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. భీమడోలు సీఐ యూజే విల్సన్, ఎస్ఐ మదీనాబాషా ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య మాధురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

తిరుమల: తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి మంగళవారం ఘనంగా జరిగింది. శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేసి హారతిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నం. 42-43/2025-26, తేది : 28.11.2025
గ్రా.నీ.స & పారిశుద్ధ్య శాఖ, నెల్లూరు వారి ద్వారా స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ్) గ్రాంట్ క్రింద అంచనా విలువ: రూ. 102.00 లక్షలతో మంజూరుకాబడిన 02 (34 యూనిట్లు) పనులకు టెండర్లు జారీచేయడమైనది. టెండరు షెడ్యూలు ప్రారంభ తేదీ: 04.12.2025, సా. 4.00గం.ల తరువాత. ఇతర వివరాలను **https://tender.apeprocurement.gov.in**లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీరు, గ్రా.నీ.స & పా., వలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
DIPR RO No. 18236/CL/ADVT/1/1/2021-22, Dt. : 02.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎ.పి. పోలీస్ శాఖ
రీ-టెండరు ప్రకటన
రీ-టెండరు ప్రకటన నం. EAGLE/IT-PROC/2025-26/005, టెండరు ఐడి నం. 870264, ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (EAGLE), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి కోసం ఎంటర్‌ప్రైజ్- గ్రేడ్ సర్వర్స్, NAS మరియు Next-Gen ఫైర్‌వాల్ సిస్టమ్స్ సేకరణ కోసం రీ-టెండరు కోరుతున్నారు. రీ-టెండరు వివరాలు వెబ్‌సైట్ **https://tender.apeprocurement.gov.in**లో 28.11.2025న రా॥ 8.30 గం॥ నుండి 15.12.2025న సా॥ 5.00 గం॥ వరకు లభిస్తాయి. సంప్రదించాల్సిన అధికారి: DSP, Tech, EAGLE, ఆం.ప్ర. మంగళగిరి, ఫోన్ నం. 8686068888
సం/- ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, EAGLE, ఆం.ప్ర., మంగళగిరి
DIPR RO No.18241/CL/Advt/1/1/2021-22, Dt: 02.12.2025

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
హెల్త్ ఆఫీస్,తిరుమల
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
హెల్త్ ఆఫీస్, తితిదే, తిరుమలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు, మ్యాన్ పవర్-06 నం.లు సరఫరా చేయుట కొరకు సరఫరాదారుల నుండి హెల్త్ ఆఫీస్, తితిదే, తిరుమల ఆన్‌లైన్ బిడ్లు (3వ పిలుపు) కోరుతోంది. టెండరు డాక్యుమెంట్ అప్‌లోడ్ తేది: 04.12.2025 మరియు టెండరు డాక్యుమెంట్ దాఖలుకు చివరి తేది: 11.12.2025. టెండరు డాక్యుమెంట్ కొరకు వెబ్‌సైట్ http://www.tirumala.org మరియు http://tender.apeprocurement.gov.inకు లాగాన్ అవ్వండి. తదుపరి వివరాలకు కార్యాలయ పని వేళలలో సంప్రదించండి:ఫోన్ నం.0877-2263686 & 9866132451 మరియు మెయిల్ ఐడి:ttdhealthoffice@gmail.com
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.310) Dt: 02.12.2025 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
e-Procurement TENDER NOTICE
APTRANSCO invites bids online for the following work, Spec No. APT-e-22/2025 for Supply, Erection, Testing & Commissioning of i) 220kV Switching Station with 2 Nos feeder bays and 1 No. 220kV Metering Bay at M/s Indosol Solar Pvt Ltd near Karedu. ii) 220 kV DC line (11KM) from the existing 220kV SS Kandukur to Proposed 220kV Switching Station at M/s Indosol Solar Pvt Ltd near Karedu and iii) 2Nos. 220kV bays at 220 kV SS Kandukur in SPSR Nellore district on turnkey basis." Date & availability of tenders in **http://www.apeprocurement.gov.in from 02.12.2025.**
Phone : 7075270101, 9494078751
Sd/- **Chief Engineer/Projects**
DIPR RO No. 4622PP/CL/ADVT/1/1/2021-22, Dt. : 02.12.2025

క్లుప్తంగా...

పీజీ సీటు రాలేదని విద్యార్థిని ఆత్మహత్య

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా కొలనుకొండలో నివాసముంటూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తూ పీజీ సీటు కోసం ప్రయత్నిస్తోన్న యువతి ఆత్మహత్య చేసుకుంది. నిమ్మగడ్డ శ్రీనివాసరావు ఏకైక కుమార్తె సాయి వేదశ్రీ (28) ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యురాలు. పీజీలో చేరేందుకు ప్రయత్నించగా సీటు లభించలేదు. దీంతో మనస్తాపం చెంది సోమవారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రమాత్రలు మింగింది. సాయంత్రం గమనించిన ఆమె తల్లిదండ్రులు విజయవాడలో సాయివేదశ్రీ పనిచేస్తోన్న హాస్పిటల్‌లో చేర్చారు. ర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది.

ప్రాథమిక మెరిట్ జాబితా విడుదల

సాక్షి, అమరావతి: మెడికల్ పీజీ కోర్సుల్లో యాజమాన్య కోటా ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రాథమిక మెరిట్ జాబితాను మంగళవారం ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసింది. అభ్యంతరాలను శుక్రవారం ఉదయం 11 గంటల్లోగా తెలియజేయాలంది. అభ్యంతరాల పరిశీలన అనంతరం జాబితాలో మార్పులు ఉంటాయని తెలిపింది.

పలు పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ షెడ్యూల్ విడుదల

సాక్షి, అమరావతి: వివిధ ఉద్యోగ పరీక్షల నిర్వహణకు ఏపీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. గతంలో విడుదల చేసిన 21 నోటిఫికేషన్లకు సంబంధించి వచ్చేనెల 27 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు జరిగే నోటిఫికేషన్లలో ఫారెస్ట్ బీట్, అసిస్టెంట్ బీట్, సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు మెయిన్స్, వివిధ శాఖల్లో అసిస్టెంట్ ఇంజినీర్, ఎండోమెంట్ ఆఫీసర్ తదితర పోస్టుల పరీక్షలు ఉన్నాయి.

సీఐడీ సీనియర్ లీగల్ కన్సల్టెంట్‌గా అఖిల్ చౌదరి

సాక్షి, అమరావతి: సీఐడీ సీనియర్ లీగల్ కన్సల్టెంట్‌గా హైకోర్టు న్యాయవాది ఉన్నం అఖిల్ చౌదరి నియమితులయ్యారు. కాంట్రాక్ట్ పద్ధతిన నియమితులైన అఖిల్ చౌదరి ఏడాదిపాటు సీనియర్ లీగల్ కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఇందుకోసం ఆయనకు నెలకు రూ.2.40 లక్షల గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ మేరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ మంగళవారం ఉత్తర్వులిచ్చారు. అయితే అఖిల్ చౌదరి నిర్వర్తించే విధులేమిటో ఆ జీవోలో పేర్కొనలేదు. ప్రభుత్వంలో షాడో ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న మంత్రి లోకేశ్‌కు న్యాయపరంగా సూచనలు, సలహాలు ఇస్తూ, తెరవెనుక కీలకంగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు సోదరుడి కుమారుడే ఈ అఖిల్ చౌదరి. ఈయన 2018లో హైకోర్టు న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు.

డ్రైవర్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించిన క్లీనర్

ప్రైవేటు పాఠశాల బస్సు దగ్ధం

అర్ధవీడు: ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్‌పై క్లీనర్ పెట్రోలు పోసి నిప్పంటించగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలవడంతో పాటు బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటన ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం పాపినేనిపల్లి ఎస్సీ కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. కంభంలోని ఓ ప్రైవేటు స్కూలు బస్సును నిత్యం పాపినేనిపల్లి ఎస్సీ పాలెం మెయిన్ రోడ్డు సమీపాన పార్క్ చేస్తారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో బస్సు డ్రైవర్ నబీ బస్సును స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించగా స్టార్ట్ కాలేదు. ఈ క్రమంలో క్లీనర్ అద్దంకి గోపాల్‌కు, అతనికి మధ్య వివాదం జరిగింది. దీంతో బస్సు ముందు ఉన్న ఇంజిన్ సెల్ఫ్ స్టార్ట్ చేసేందుకు డ్రైవర్ నబీ ప్రయత్నిస్తుండగా క్లీనర్ గోపాల్ తన దగ్గర ఉన్న పెట్రోల్ బాటిల్ తీసుకొచ్చి డ్రైవర్ వీపుమీద పోసి నిప్పంటించాడు. దీంతో బస్సుకు కూడా మంటలు అంటుకుని, బస్సు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు క్లీనర్ గోపాల్‌ను అదుపులోకి తీసుకుని.. గాయపడిన డ్రైవర్ నబీని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ప్రత్తిపాడు హైస్కూల్లో అగ్నిప్రమాదం

ప్రత్తిపాడు: గుంటూరు జిల్లా ప్రత్తిపాడులోని భవనం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. పాఠశాలలో కుడివైపున శిథిలమైన రేకుల షెడ్డులో నాలుగు తరగతి గదులున్నాయి. వాటిలో పాడైపోయిన ఫర్నీచర్, బెంచీలు, పాత రికార్డులను పెట్టి తాళాలు వేశారు. మంగళవారం సాయంత్రం 3.30గంటల సమయంలో ఆ షెడ్డులోని మూడో గదిలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగసిపడటంతోపాటు భారీగా పొగ కమ్మేయడం, శబ్దాలు రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉలిక్కిపడ్డారు. వెంటనే విద్యార్థులు వెళ్లి రేకుల షెడ్డు ఆవరణలో ఉన్న తమ సైకిళ్లను బయటకు తెచ్చుకున్నారు. రేకుల షెడ్డు నిరుపయోగంగా ఉండటం, దానికి సమీపంలో విద్యార్థులకు తరగతులు నిర్వహించకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీస్, ఫైర్, రెవెన్యూ శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. కాగా, రేకుల షెడ్డులోని గదులకు విద్యుత్ సరఫరా లేకపోవడం, సమీపంలో ఎలాంటి అగ్నిప్రమాద కారకాలు లేకపోవడంతో ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై స్పష్టత లేదు.

కొనసాగుతున్న వాయుగుండం

శ్రీనివాసపురం వద్ద సముద్ర తీరం

తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో వర్షాలు

తిరిగి పుదుచ్చేరి వైపు కదులుతున్న వాయుగుండం

నేడు పుదుచ్చేరి-మహాబలిపురానికి మధ్య తీరాన్ని తాకే అవకాశం

సాక్షి, అమరావతి/వాకాడు/చెన్నై: దిత్వా తుపాను వాయుగుండంగా బలహీనపడి కొనసాగుతుండంతో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తిరుపతి జిల్లా మల్లంలో 5.3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నెల్లూరు జిల్లా తడ, చిత్తమూరులో 5, పూలతోటలో 3.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బుధవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇదిలావుండగా బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం బుధవారం అల్పపీడనంగా బలహీనపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

వాకాడులో 30 మీటర్ల ముందుకొచ్చిన సముద్రం

మంగళవారం తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. సముద్ర తీర ప్రాంత మండలాలైన చిల్లకూరు, కోట, వాకాడు, తడ, సూళ్లూరుపేటలో 52 తీర గ్రామాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాకాడు మండలంలో సముద్రం దాదాపు 30 మీటర్లు ముందుకొచ్చింది. వాకాడు బ్యారేజ్‌లో వరద నీరు అధికంగా చేరడంతో 7 గేట్ల ద్వారా 7 వేల క్యూసెక్కులను దిగువకు వదిలారు. దిగువన ఉన్న బాలిరెడ్డిపాళెం-గంగన్నపాళెం మధ్య ఉన్న చప్టా వరద ముంపునకు గురై మునిగిపోయే ప్రమాదం ఉన్నందున అధికారులు గస్తీ కాస్తున్నారు. చిట్టమూరు మండలంలో వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను రెవెన్యూ అధికారులు, పోలీసులు గుర్తించి నిఘా ఉంచారు.

తమిళనాడులో కొనసాగుతున్న వర్షాలు

బలహీనపడ్డ దిత్వా తుపాను దిశను మార్చుకున్నప్పటికీ తమిళనాడులో వర్షాలు కొనసాగుతున్నాయి. బుధవారం కూడా అనేక జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మంగళవారం చెన్నై, శివారులలో 30 చోట్ల భారీగా వర్షం పడింది. ఉత్తర చెన్నై పరిధిలోని ఎన్నూరులో 26 సెం.మీ., బ్రాడ్‌వేలో 25 సెం.మీ. వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై వరదలు పోటెత్తాయి. నీటి తొలగింపు పనులను వేగవంతం చేశారు. 40కి పైగా ప్రాంతాలలో ఈదురు గాలుల ధాటికి చెట్లు నేల కొరగడంతో వాటిని తొలగించారు. ఆంధ్రప్రదేశ్ వైపుగా వాయుగుండం కదలుతుందని భావిస్తే.. అది వచ్చిన దారిలో మళ్లీ పుదుచ్చేరి వైపుగా కదలడం గమనార్హం. బుధవారం పుదుచ్చేరి–మహాబలిపురానికి మధ్యలో తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో చెన్నై, శివారులలో చిరు జల్లులతో వర్షం పడుతోంది. ఇక అలాగే, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుపత్తూరు, వేలూరు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.

డీకే సీఎం అవుతారు.. అధిష్ఠానం నిర్ణయిస్తే!

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య..
- శివకుమార్ ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు హాజరు

అల్పాహార భేటీలో సిద్దరామయ్య, శివకుమార్

సాక్షి బెంగళూరు: ''డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారు..! అది... హైకమాండ్ నిర్ణయించినప్పుడు'' అని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. అధికార మార్పిడి విషయంలో అధిష్ఠానం ఏం తీర్మానిస్తే ఆ ప్రకారం నడుచుకుంటానని స్పష్టం చేశారు. కానీ, ఇప్పటివరకు ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఢిల్లీ వెళ్లి పార్టీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్‌ను కలుస్తానని... అయితే, ఇప్పటివరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. అధికార మార్పిడి విషయంలో అధిష్ఠానం నిర్ణయానికి తాను, డీకే కట్టుబడతామని వెల్లడించారు. మంగళవారం సీఎం సిద్ధరామయ్య బెంగళూరు సదాశివనగరలోని డీకే ఇంటికి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు వెళ్లారు. ఇద్దరు నేతలు రెండు గంటలకు పైగా పలు అంశాలను చర్చించారు. కాగా, నాయకత్వ మార్పుపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అల్పాహార భేటీ అనంతరం ఇద్దరు నేతలు మరోసారి స్పష్టం చేశారు. సిద్ధు ఆహ్వానంతో గత నెల 29న ఆయన ఇంటికి డీకే బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. అప్పుడు డీకే కోరిక మేరకు మంగళవారం సిద్ధు ఆయన ఇంటికి వచ్చారు. రెండు సమావేశాల తర్వాత తామిద్దరం ఒక్కటేనన్న సందేశాన్ని ఇచ్చారు.

మైసూరు మెనూతో...

అల్పాహార విందులో తనకు పల్లె నుంచి నాటుకోడి తెప్పించాలని డీకేను కోరినట్లు సిద్ధు చమత్కరించారు. ఈ మేరకు మైసూరు శైలిలో నాటు కోడి పులుసు, ఇడ్లీ, సాంబార్‌ను డీకే సిద్ధం చేశారు. భేటీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌డీ రంగనాథ్ పాల్గొన్నారు. విందు అనంతరం సిద్ధు మీడియాతో మాట్లాడుతూ తామెప్పుడూ ఒకటిగానే ఉన్నామని, ఎమ్మెల్యేలూ కలసికట్టుగా ఉన్నారని, ఒకే సిద్ధాంతం ప్రకారం నడుచుకుంటామని చెప్పారు. 2028లో ఉమ్మడిగా పనిచేసి.. తాను, డీకే మళ్లీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామనే ఆశాభావం వ్యక్తం చేశారు. డీకేతో రాజకీయ, పార్టీ అంశాలు, 8 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడామన్నారు. 8న ఢిల్లీ వెళ్లి ఎంపీలతో మాట్లాడతామని, సమయం ఇస్తే హైకమాండ్‌ను కలుస్తానని సీఎం చెప్పారు. డీకే మాట్లాడుతూ... ఎమ్మెల్సీల ఎంపిక సహా సీఎం సిద్ధుతో రాజకీయ విషయాలను చర్చించానన్నారు. తమది ఒకటే గొంతుక అని, ఒకటే ఆచార వ్యవహారమని, ప్రతిపక్షాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు.

సాదర ఆహ్వానం..

సీఎం సిద్ధును డీకే శివకుమార్, ఆయన సోదరుడు డీకే సురేశ్ ఇంట్లోకి సాదరంగా ఆహ్వానించారు. సిద్ధుకు డీకే సురేశ్ పాదాభివందనం చేశారు. ఇద్దరు అన్నదమ్ములను సీఎం ఆత్మీయంగా పలకరించారు. సిద్ధు, డీకే ఇద్దరూ కార్టియర్ కంపెనీ వాచీలతో కనిపించారు. ఈ రెండూ ఒకేలా ఉన్నాయి. వీటి విలువ రూ.43 లక్షలని తెలిసింది. కాగా, సీఎం వాచీ విషయమై రాష్ట్ర బీజేపీ విమర్శలు గుప్పించింది. సర్వసాధారణమైన సమాజవాదినని చెప్పుకొనే సీఎం సిద్ధుకు ఇంత ఖరీదైన వాచీ ఎందుకని ప్రశ్నించింది.

పరకామణి కేసులో హైకోర్టుకు సీఐడీ, ఏసీబీ నివేదికలు

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న ఏపీ సీఐడీ మంగళవారం తన దర్యాప్తు పురోగతి నివేదికను హైకోర్టుకు సమర్పించింది. అలాగే పరకామణి చోరీ కేసులో నిందితుడిగా ఉన్న సీవీ రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేస్తున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కూడా తన నివేదికను హైకోర్టు ముందుంచింది. రెండు దర్యాప్తు సంస్థలూ నివేదికలను హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ముందుంచడంతో వాటిని పరిశీలన నిమిత్తం తన ముందుంచాలని న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 4కి వాయిదా వేశారు.

సీల్డ్ కవర్‌లోని వివరాలన్నీ టీవీ-5లో వచ్చేశాయి

విచారణ సందర్భంగా సీఐడీ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాణిని సోమయాజీ, ఏసీబీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ శీతిరాజు శ్యాంసుందర్ స్పందిస్తూ, నివేదికలను హైకోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సీల్డ్ కవర్‌లో అందచేశామని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమయంలో పరకామణి అప్పటి ఏవీఎస్‌వో సతీష్ కుమార్, నిందితుడు సీవీ రవికుమార్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తరవు నాగేశ్వరరావు స్పందిస్తూ, సీఐడీ సీల్డ్ కవర్‌లో ఇచ్చిన నివేదిక వివరాలన్నీ టీటీడీ చైర్మన్‌కు సంబంధించిన టీవీ చానెల్ టీవీ-5లో వచ్చేశాయని పేర్కొన్నారు. 156 పేజీలతో నివేదిక సిద్ధం చేశారని, 40 మంది సాక్షులను విచారించినట్లు ఆ టీవీ చానెల్ తన కథనంలో పేర్కొందని నాగేశ్వరరావు హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సీఐడీ నివేదిక కాపీని తమకూ ఇవ్వాలని చిత్తర్వు న్యాయస్థానాన్ని కోరారు. దీంతో ఆ నివేదికలు కేవలం తమ పరిశీలనకు మాత్రమేనని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

మీ సహకారం ఇప్పుడు అవసరం లేదు

అనంతరం ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసనంద సరస్వతి తరఫున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు స్పందిస్తూ, ఈ వ్యాజ్యంలో తాము ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశామని, దానిని అనుమతించాలని కోర్టును కోరారు. ఈ కేసులో తాము కోర్టుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ, ప్రస్తుతం ఎలాంటి సహకారం అవసరం లేదని, అవసరమైన పక్షంలో తప్పకుండా సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఈ నెల 4కి వాయిదా వేశారు.

వర్సిటీ హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య

సమగ్ర విచారణ కోరుతూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ధర్నా

సురేష్ రెడ్డి (ఫైల్)

ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులు

సాక్షి,అమరావతి, తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలోని ఓ యూనివర్సిటీ విద్యార్థి వి.సురేష్‌రెడ్డి హాస్టల్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాపట్ల జిల్లా పోతిని కొత్తపాలెంకు చెందిన నాగిరెడ్డి కుమారుడు సురేష్‌రెడ్డి (20) బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతను మరో ముగ్గురు విద్యార్థులతో కలసి వర్సిటీలోని హాస్టల్‌లో ఉంటున్నాడు. మంగళవారం పరీక్ష ఉండటంతో ముగ్గురూ ఉదయమే బయలుదేరగా.. సురేష్‌రెడ్డి తాను తర్వాత వస్తాను మీరు వెళ్లండని చెప్పాడు. 12.30 గంటల సమయంలో మళ్లీ విద్యార్థులు రూమ్‌కు వచ్చి చూడగా సురేష్‌రెడ్డి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నాడు. సమాచారం అందుకున్న యూనివర్సిటీ అధికారులు వచ్చి ఉరికి వేలాడుతున్న సురేష్‌రెడ్డిని కిందికి దించి ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై వర్సిటీ యాజమాన్యం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా.. విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో యూనివర్సిటీ హాస్టల్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, నేతలు సురేంద్ర, వరుణ్, ప్రేమ్‌జీ మాట్లాడుతూ.. విద్యార్థి మృతి చెందితే పోలీసులు రాకుండానే మృతదేహన్ని తరలించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం విద్యార్థులు బలవంతంగా చనిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురేష్ మృతిపై వెంటనే విచారణ చేపట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, ఏబీపీపీ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

ఎమ్మెల్సీలకు డబ్బులు ఎర... చంద్రబాబు అనైతిక క్రీడ

తొలి నుంచి రాజకీయ నాయకులను కొనడమే బాబు నైజం

- అధికారులను బెదిరించి కేసులు మాఫీచేసుకుంటున్న బాబు
- యథేచ్ఛగా అధికారదుర్వినియోగం
- చంద్రబాబు లాంటివాడు వస్తారని అంబేడ్కర్ ఊహించి ఉండరు
- మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం

సాక్షి, అమరావతి: ప్రతిపక్ష ఎమ్మెల్సీలకు డబ్బు ఎర వేసి చంద్రబాబు అనైతిక క్రీడకు పాల్పడ్డారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని)ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పేర్ని మీడియాతో మాట్లాడారు. తొలి నుంచి రాజకీయ నాయకులను కొనడం చంద్రబాబు నైజమని విమర్శించారు. నాడు ఎన్టీఆర్‌ను పదవి నుంచి దించడం నుంచి ఇప్పటి రాజకీయాల వరకు చంద్రబాబు తీరు ఇదేనని దుమ్మెత్తిపోశారు. దీనిలో భాగంగానే ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో రాజీనామాలు చేయించారని పేర్ని విమర్శించారు. యథేచ్ఛగా అధికారిక దుర్వినియోగానికి పాల్పడడం, నైతిక విలువలకు, చట్టాలకు తిలోదకాలివ్వడం చంద్రబాబుకు అలవాటని, ఇలాంటి వాడు వస్తాడని, బీఆర్ అంబేడ్కర్ కూడా ఊహించి ఉండరని పేర్ని దుయ్యబట్టారు.

నిస్సిగ్గుగా కేసుల మాఫీ

'సీఎం చంద్రబాబు యథేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఆయనపై ఉన్న కేసులను నిస్సిగ్గుగా మాఫీ చేయించుకుంటున్నారు. సాక్షులను, అధికారులను బెదిరించి కేసులు క్లోజ్ చేయించుకుంటున్నారు. ఇంతటితో ఆయన పునీతుడైపోడు. ఎప్పటికైనా మళ్లీ కోర్టు బోనులో నిలబడక తప్పదు' అని పేర్ని హెచ్చరించారు. 'పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రా.. లేక మాంత్రికుడా? కోనసీమలో కొబ్బరిచెట్లు చనిపోతున్నాయంటే తెలంగాణ వాళ్ల దిష్టితగిలిందని అంటారా? శాస్త్రవేత్తలను పిలిపించి చెట్లకు సోకిన తెగులు ఏమిటో తెలుసుకుని చికిత్స చేసి బతికించాలి. కానీ ఆయన మాంత్రికుడిలా దిష్టితగిలిందని చెప్పడమేమిటీ' అని పేర్ని ప్రశ్నించారు. ''ప్రజల సొమ్ము నయా పైసా కూడా ఖర్చు చేయకుండా మంత్రి లోకేశ్ విమానాల్లో తిరుగుతున్నారని చెబుతున్నారు. మరి ఆయన తిరుగుతున్న ప్రత్యేక విమానాలు, స్పెషల్ హెలికాప్టర్ల ఖర్చు ఎవరు పెడుతున్నారు? ఆ ఖర్చు ఆయన బినామీలదా? లేక 99 పైసలకే వైజాగ్‌లో భూములు తీసుకున్న వారిదా? ఉర్సా, బిర్లా వంటి కంపెనీలదా? గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీకి రాని చంద్రబాబు జీతం తీసుకున్నారా? లేదా? దీనిపై సమాచార హక్కుచట్టం కింద ప్రశ్నిస్తే ఇప్పటివరకు సమాధానం ఎందుకు ఇవ్వలేదు? అని పేర్ని ప్రశ్నించారు.

అమరావతిని చంపేస్తున్న చంద్రబాబు..

''తెలంగాణపై పవన్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ రాష్ట్రంలో ఆయన సినిమాలు ఆడనివ్వబోమని అక్కడి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అసలు పవన్ సినిమాలేవీ ఆడడం లేదు.. మార్నింగ్‌షో పడితే మ్యాట్నీకి తీసేసే సినిమాలే. ఆడని సినిమాలను అడ్డుకోవడం ఎందుకు? ఆయన సినిమాలు తీసిన వారు బికారులైపోయారు'' అని పేర్ని ఎద్దేవా చేశారు. ''అమరావతికి చంద్రబాబు పాలనే శాపం. ఆయన ఆ ప్రాంతాన్ని చంపేస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న ప్రతి కంపెనీని అమరావతిలో కాకుండా, విశాఖలో పెట్టడమే అందుకు నిదర్శనం. అలా అన్నీ విశాఖ వెళ్లిపోతే అమరావతి ఎందుకు? ఇక్కడ కేవలం అసెంబ్లీ, ఆఫీసులు, కోర్టు, చంద్రబాబు ఇల్లు మాత్రమే ఉంటుందట? మరి ఇంకా ఊరు ఏం ఉంటుందని ఇక్కడి రైతులు ప్రశ్నిస్తున్నారు. అసలు తాము భూములు ఎందుకిచ్చామా? అని రైతులు ఏడ్చే దుస్థితి నెలకొంది'' అని పేర్ని విమర్శించారు.

ఏపీ ఇన్ పార్లమెంట్

లోక్‌సభ

తిరుపతి గోశాలలో మృతిచెందిన ఆవుల వివరాలు లేవు

వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీలోని తిరుపతి గోశాలలో మృతిచెందిన ఆవుల వివరాలు తమవద్ద లేవని కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్ చెప్పారు. లోక్‌సభలో సోమవారం వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. తిరుపతి గోశాల జంతుచికిత్స, పశువైద్య సేవల కోసం సొంత ఏర్పాటు కలిగి ఉన్నట్లు తెలిపారు. అది స్వతంత్రసంస్థ అని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్ తెలిపిందన్నారు. అవసరమైతే వారు గోశాలకు సమీపంలో ఉన్న తిరుపతి వెటర్నరీ సైన్స్ కళాశాల నిపుణుల మార్గదర్శకాలు తీసుకుంటారని చెప్పారు.

రాజ్యసభ

వాయుకాలుష్యంపై యుద్ధం ప్రకటించాలి

రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో వాయుకాలుష్యంపై యుద్ధం ప్రకటించాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి చెప్పారు. ఈ అంశాన్ని జాతీయ రాజకీయ, సామాజిక ప్రాధాన్యతాంశంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో వాయుకాలుష్యంపై మాట్లాడారు. కాలుష్యం పర్యావరణ సమస్య మాత్రమే కాదని.. ఆరోగ్య, ఆర్థిక పరమైన సమస్య కూడా అని చెప్పారు. కాలుష్యంతో ఏటా 2–3శాతం జీడీపీని కోల్పోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఢిల్లీలో కాలుష్యం కారణంగా 17 వేల మందికిపైగా మృత్యువాతపడ్డారని తెలిపారు. ఢిల్లీ తరహాలో విశాఖపట్నంలో కూడా పీక్యూ లెవల్స్ పెరుగుతున్నట్లు చెప్పారు. నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం కింద ఏపీకి రూ.129.4 కోట్లు కేటాయిస్తే రూ.39 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. అధికారుల మధ్య సమన్వయలేమి, పర్యవేక్షణ లోపం వల్ల కాలుష్యాన్ని అరికట్టలేకపోతున్నట్లు ఆయన చెప్పారు.

11 పంటలకు ఉపగ్రహ ఆధారిత సర్వే

ఏపీ, తెలంగాణ సహా 20 రాష్ట్రాల్లో ఫసల్ కార్యక్రమం కింద జాతీయ పంటల అంచనా కేంద్రం 11 ప్రధాన పంటలపై ఉపగ్రహ ఆధారిత సర్వే నిర్వహిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమశాఖ సహాయమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. వరి, గోధుమ, చెరుకు, సోయాబీన్, కంది తదితర పంటలను సర్వే చేస్తున్నట్లు వివరించారు.

50 లక్షల మంది మహిళల నమోదు

పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వార్షిక నివేదిక ప్రకారం.. కార్మిక, ఉపాధిశాఖ ఈశ్రమ్ పోర్టల్‌లో ఏపీకి చెందిన దాదాపు 50 లక్షలమంది మహిళలు రైతులుగా నమోదు చేసుకున్నారని కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమశాఖ సహాయమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్.. వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజారాణి ప్రశ్నకు జవాబిచ్చారు.

పశుసంపద అభివృద్ధికి రూ.113.06 కోట్లు

జాతీయ పశుసంపద అభివృద్ధి మిషన్ కింద ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ.113.06 కోట్లు కేటాయించి, రూ.53.53 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. దీన్లో తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా రూ.5.27 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. తిరుపతి జిల్లాలో 15,553 పశువులకు బీమా చేసి రూ.2.89 కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. రైతులకు 1,463 పశుగ్రాసం మినీకిట్లు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. 62 మందికి పశుసంవర్థక రంగంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో రూ.5.89 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని చెప్పారు.

టర్న్‌రౌండ్ సమయం పెరిగింది

అనధికార డిజిటల్ లావాదేవీల ఫిర్యాదులపై ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ చర్యల్లో జాప్యం అవుతోందని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. ఇటీవల కాలంలో అనధికార డిజిటల్ లావాదేవీల ఫిర్యాదుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. ఈ విషయంలో బ్యాంకులు, ఫిర్యాదుదారులు, లబ్ధిదారుల ఖాతా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్లే గతంలో కంటే ఇప్పుడు టర్న్‌రౌండ్ సమయం పెరిగిందని చెప్పారు.

రూ.1,855.72 కోట్ల విలువైన ఔషధమొక్కల ఎగుమతి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు వరకు రూ.1,855.72 కోట్ల విలువైన ఔషధ మొక్కలను ఎగుమతి చేసినట్లు నిరంజన్‌రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆయుష్‌శాఖ సహాయమంత్రి ప్రతాపరావు జాధవ్ సమాధానమిచ్చారు. సుగంధ ద్రవ్యాలు, ఫార్మసీ, పురుగుమందులు వాడకానికి లేదా ఇలాంటి ప్రయోజనాల కోసం ఉపయోగించే మొక్కలు, భాగాలు ఎగుమతి అవుతున్నట్లు చెప్పారు.

ఓడరేవుల్లో సమానపనికి సమాన వేతనం

ఓడరేవుల్లో పనిచేసే పురుషులు, మహిళలకు సమానపనికి సమాన వేతనం ఇస్తున్నట్లు కేంద్ర షిప్పింగ్, పోర్టులు, వాటర్‌వేస్ మంత్రి సర్బానంద్ సోనోవాల్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి ప్రశ్నకు ఆయన జవాబిస్తూ..ప్రధాన ఓడరేవులు కాకుండా ఇతర ఓడరేవులు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నియంత్రణలో ఉంటాయని తెలిపారు. ప్రధాన ఓడరేవుల్లో సమాన అవకాశాల సృష్టిని పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. వీటిలో పురుష, మహిళా ఉద్యోగుల మధ్య వేతన వివక్ష లేకుండా చూడటం కూడా ఒకటన్నారు. ప్రతి మేజర్ పోర్టులో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా అన్ని మేజర్ పోర్టులు ఇన్‌హౌజ్ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తాయని చెప్పారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

'సంక్షేమ పథకాల అమలే
సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 8+8 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 252

బుధవారం 3-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఇప్పుడు మన విజయవాడలో
వారాహి
— సిల్క్స్ —

సౌత్ ఇండియాలోనే అతి పెద్ద
5వ శారీ స్టోర్ ఇప్పుడు మన విజయవాడ
MG రోడ్‌లో

వారాహి
— సిల్క్స్ —

సాంప్రదాయానికి సౌందర్యానికి వారధి

సూపర్ హీరో తేజ సజ్జ గారు మరియు సినీ నటి మీనాక్షి చౌదరి గారుల
చేతుల మీదుగా రేపే గొప్ప ప్రారంభం

HDFC బ్యాంక్ ప్రక్కన, MG రోడ్, చంద్రమౌళీపురం, విజయవాడ.

తేది: 04-12-2025 ఉ॥ 11 గంటలకు

vision 99665 47998

ప్రారంభోత్సవ సందర్భంగా గ్రాండ్ ఆఫర్స్

ప్రతి రూ. 10,000/- కొనుగోలుపై
100mg బంగారు నాణెం
ఉచితం

ప్రతి రూ. 15,000/- కొనుగోలుపై
బంగారం & వెండి ఉచితం
మరియు రూ. 1500/-
విలువైన వోచర్ ఉచితం

మొదటి ప్రైజ్
3 ఐఫోన్లు
గెలుచుకునే గొప్ప అవకాశం
సెకండ్ ప్రైజ్
500g వెండి ఉచితం

ఈ ఆఫర్స్ డిసెంబర్ 4వ తేది నుండి డిసెంబర్ 14 వరకు మాత్రమే

ప్రారంభోత్సవం రోజు సా. 5 గంటలకు లక్కీ డ్రా
తీయబడును. మొదటి లక్కీ డ్రా విజేతకు
iPhone అందించబడును.

షరతులు వర్తిస్తాయి

ఫోన్: +91 9100003343 | www.vaarahisilks.com

> ఏదైనా సాధించడానికి మీరు అపర మేధావో, గొప్ప దార్శనికుడో కావాల్సిన అవసరం అస్సలు లేదు, ఇంకా చెప్పాలంటే కాలేజీ గ్రాడ్యుయేట్ అవ్వాల్సిన పని కూడా లేదు. మీకు కావల్సిందల్లా ఒక గొప్ప కల, దాన్ని నిజం చేసుకునేందుకు ఒక కార్యాచరణ ఉండాలి.

-మైకెల్ డెల్, డెల్ కంపెనీ చైర్మన్

ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో ఉద్యోగార్థులకు, ముఖ్యంగా ఇటీవలే కోర్సులు పూర్తిచేసుకుని ఉద్యోగాన్వేషణ ప్రారంభించినవారికి క్లిష్ట పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఐటీ పరిశ్రమలు యూఎస్ పాలసీల ప్రభావంతో పెను సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా తదితర రంగాలు కూడా నియామకాలు తగ్గించాయి. ఈ నేపథ్యంలో సరికొత్త నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉద్యోగసాధనలో విజయ సాధిస్తారంటున్న ప్రముఖ హెచ్ఆర్ సర్వీసెస్ గ్రూప్ టీఎంఐ నెట్‌వర్క్ వ్యవస్థాపక డైరెక్టర్ టి.మురళీధరన్‌తో ఇంటర్వ్యూ...

ఉద్యోగసాధనలో నైపుణ్యమే.. విజయ సోపానం

ఉద్యోగార్థులు ఏయే నైపుణ్యాలను పెంపొందించుకోవాలి?

ఉద్యోగసాధనలో నైపుణ్యమే విజయసోపానం. ప్రధానంగా ఐటీ ఉద్యోగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్ వంటి డిజిటల్ సాధనాలను నేర్చుకోవాలి. ఫ్రెషర్లు సంబంధిత రంగాలలో సర్టిఫికేషన్లు పొందడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే కేవలం కోడింగ్ నైపుణ్యాలు సరిపోవు. చాట్‌జీపీటీ కారణంగా కోడింగ్ ఇప్పుడు పూర్తిగా పాతబడిపోతోంది. లాజికల్ స్కిల్స్ పెంపొందించుకోవాలి. చాట్‌జీపీటీ తదితర ఇంటర్నెట్ సాధనాలను చాలా బాగా ఉపయోగించగలగాలి. సమస్య పరిష్కార నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి. సాంప్రదాయ సాంకేతికతలు వాడుకలో లేనందున ఉద్యోగార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్ వంటి డిజిటల్ సాధనాలను నేర్చుకోవాలి. శిక్షణ ద్వారా జాబ్ రెడీ స్కిల్స్‌ను సొంతం చేసుకోవాలి. అప్పుడే ఉద్యోగ సాధనలో విజయం సాధిస్తారు. నాన్-ఐటీ ఉద్యోగాల్లో అత్యంత ముఖ్యమైన లక్షణం వైఖరి(ఆట్టిట్యూడ్). సానుకూల వైఖరితో పనిచేస్తూ ఉద్యోగంలో నిరంతరం నేర్చుకోవాలి. నెట్‌వర్క్‌ను పెంపొందించుకుంటూ స్థిరమైన కెరీర్ సొంతంచేసుకోవచ్చు.

ప్రస్తుత జాబ్‌మార్కెట్ ఎలా ఉంది?

జాబ్ మార్కెట్‌లో గత మూడు దశాబ్దాలలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫ్రెషర్లకు ఉద్యోగ మార్కెట్ ప్రస్తుతం సవాలుగా ఉంది. పలు రంగాలలో ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు గణనీయంగా తగ్గాయి. పలు సంస్థలు నియామకాలను తగ్గించడమే కాకుండా ఇప్పటికే ఖరారు చేసిన వారికి కూడా ఉద్యోగాల్లో చేరే తేదీలను సైతం వాయిదా వేస్తున్నాయి. యూఎస్ పాలసీలు తదితర అంశాలు ఐటీ పరిశ్రమ మందగమనానికి ప్రధాన కారణం. అలాగే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, బీమా తదితర రంగాలు కూడా నియామకాల్లో జాప్యం వహిస్తున్నాయి.

మొదటి ఉద్యోగాన్ని ఎంచుకునేటప్పుడు ఏయే అంశాలను పరిగణించాలి?

తొలి ఉద్యోగం మొత్తం కెరీర్‌లో అత్యంత ముఖ్యమైనది. సరైన మొదటి ఉద్యోగాన్ని ఎంచుకునే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారు. తప్పు ఎంపిక చేసుకునేవారు ఉద్యోగంలో నిలదొక్కుకోలేరు. తద్వారా తరచుగా ఉద్యోగాలు మారుతూ ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి సరైన ఉద్యోగాన్ని ఎంపిక చేసుకోవడానికి రెండు ప్రాథమిక నియమాలు పాటించాలి. మొదటిది వ్యక్తిత్వానికి తగిన ఉద్యోగం. ఒక్కో ఉద్యోగంలో ఒక్కో నిర్దిష్ట వ్యక్తిత్వం ఉన్నవారు రాణిస్తారు. కాబట్టి అభ్యర్థులు తమ వ్యక్తిత్వానికి అనుగుణంగా ఉండే ఉద్యోగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో విజయం సాధిస్తారు. రెండోది సరైన సంస్థ. అభ్యర్థులు తొలిసారి చేరబోయే సంస్థ ఎంపికలోనూ పలు జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన సంస్థలో చేరినప్పుడే సరైన శిక్షణ లభిస్తుంది. తద్వారా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సులభంగా చేరుకుంటారు.

స్టార్టప్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్/పై అభిప్రాయం?

ఎంటర్‌ప్రెన్యూర్, స్టార్టప్ ఔత్సాహికులు నేరుగా స్టార్టప్ దిశగా అడుగులు వేయకుండా.. కనీసం నాలుగేళ్ల పని అనుభవం గడించాక తమ ఆలోచనలను అమలు చేయాలి. తద్వారా వాస్తవ పరిస్థితులపై అవగాహన లభించడంతో పాటు నిర్వహణ నైపుణ్యాలు కూడా సొంతమవుతాయి. అయితే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్టార్టప్‌లకు ప్రస్తుతం చాలా గడ్డు పరిస్థితులున్నాయి. స్టార్టప్‌లు ప్రారంభించేవారు సరైన భాగస్వాములను ఎంచుకోవాలి. నేరుగా స్టార్టప్ ఏర్పాటు చేసి అనుభవ లేమితో నిరాశాజనక ఫలితాలు చవిచూస్తే అది జీవితంపైనే ప్రభావం చూపుతుంది.

ఉద్యోగార్థులకు సలహా?

ఉద్యోగార్థులు సానుకూల వైఖరితో ఉండాలి. ప్రస్తుత మందగమనం కొన్ని నెలల తర్వాత ముగిసే అవకాశాలు ఉన్నాయి. నైపుణ్యాలను మెరుగుపరచడం, అందుబాటులో ఉన్న ఏదైనా అవకాశాన్ని వెతకడంపై అభ్యర్థులు దృష్టి సారించాలి. ఖర్చులను తగ్గించుకుని జీవనశైలిని మార్చుకోవాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను తట్టుకుని ముందుకు సాగాలి.

జాబ్ మార్కెట్‌లో విజయం సాధించేలా విద్యార్థులను విద్యా సంస్థలు ఎలా సన్నద్ధం చేయాలి?

విద్యా సంస్థలు ముందుగా విద్యార్థులకు జాబ్ మార్కెట్ వాస్తవ పరిస్థితులను వివరించాలి. కేవలం ప్లేస్‌మెంట్ ఆఫీస్‌పై ఆధారపడకుండా విద్యార్థులు స్వయంగా ఉద్యోగ శోధనలో నిపుణులుగా మారడానికి మార్గనిర్దేశం చేయాలి. విద్యాసంస్థలు బోధించే కోర్సులతోపాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న నైపుణ్యాల్లో వారిని సిద్ధం చేయడంలో సహాయపడాలి. డిమాండ్ ఉన్న ఉద్యోగాల గురించి విద్యార్థులకు వివరించాలి.

కష్టాల కడలి దాటి.. 4 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించానిలా..

ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సమస్యలు చుట్టుముట్టినా, ఏమాత్రం వెనకడుగు వేయకుండా పట్టుదలతో పోరాడి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 లో విజయం సాధించిన ఆనంద్ కుమార్ స్ఫూర్తిదాయకమైన కథనం ఎంతో మంది నిరుద్యోగులకు ఆదర్శప్రాయం. నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆనంద్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో అడుగడుగునా ఎదురైన ఆర్థిక సవాళ్లు , సామాజిక ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నారు. తన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరాయంగా కృషి చేసి, గ్రూప్ 1 తో సహా మొత్తం నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో తన పూర్తి ప్రిపరేషన్ ప్రయాణం, సిఫారసు చేసిన బెస్ట్ పుస్తకాలు, ప్రిపరేషన్ టిప్స్, కొత్తగా సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాబోయే నోటిఫికేషన్ల కోసం ఇవ్వదగిన సలహాలను పంచుకున్నారు. ఈ గ్రూప్-1 ర్యాంకర్ చెప్పిన పూర్తి విషయాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..



కెరీర్ గైడెన్స్

కృత్రిమ మేథ(ఏఐ) ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోంది. కంపెనీల కార్యకలాపాలన్నీ ఏఐ ఆధారితం అవుతున్నాయి. చాట్ జీపీటీ, ఏఐ ద్వారా అవసరమైన సమాచారాన్ని తక్షణమే పొందుతున్నారు. ఇదే ఇప్పుడు యువతకు సరికొత్త కెరీర్ అవకాశంగా ముందుకొచ్చింది. అదే.. ప్రాంప్ట్ ఇంజనీరింగ్! ఇందులో నైపుణ్యాలుంటే.. నేటి ఏఐ యుగంలో ఎవర్‌గ్రీన్ కెరీర్స్ సొంతం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. ప్రాంప్ట్ ఇంజనీరింగ్ అంటే ఏంటి.. ఎలాంటి అవకాశాలు లభిస్తాయి.. ఎలాంటి నైపుణ్యాలు కావాలి.. వాటిని అందుకోవడానికి మార్గాలు తదితర వివరాలు..

ప్రాంప్ట్ ఇంజనీరింగ్.. డిమాండ్ రైజింగ్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తో ఉద్యోగాలకు ముప్పు ఏర్పడుతుందని సర్వే నివేదికలు పేర్కొంటున్నాయి. ఏఐ కారణంగా సంప్రదాయ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో కోత పడుతున్నట్లు స్పష్టమవుతోంది. మరోవైపు ఏఐతో సరికొత్త అవకాశాలు పుట్టుకొస్తున్నాయని చెబుతున్నారు. వాటిల్లో ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ఒకటి.

ప్రాంప్ట్ ఇంజనీరింగ్ అంటే: చాట్ జీపీటీ, పర్‌ప్లెక్సిటీ వంటి ఏఐ మోడల్‌లో మనం టైప్ చేసేదే ప్రాంప్ట్. మంచి ప్రాంప్ట్ ఇస్తే కచ్చితమైన సమాచారం వస్తుంది. సరైన ప్రాంప్ట్ ఇవ్వకుంటే.. ఏఐ మోడల్ ఇచ్చే అవుట్‌పుట్ గందరగోళంగా ఉంటుంది. అందుకే ఏఐని వినియోగిస్తున్న సంస్థలు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. అవసరమైన సమాచారం లభించే విధంగా సరైన ప్రశ్నలు అడిగే నైపుణ్యమే.. ప్రాంప్ట్ ఇంజనీరింగ్. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఏఐ మోడల్స్‌కు సరైన ప్రశ్నలు అడిగే విధానమే (ఇన్‌పుట్) ప్రాంప్ట్ ఇంజనీరింగ్. దీని ద్వారా ఏఐ మోడల్స్ నుంచి కచ్చితత్వంతో కూడిన సమాధానాలను పొందే అవకాశం ఉంటుంది.

అన్ని రంగాల్లో: ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ సంస్థలు ఏఐ ఆధారిత సేవల దిశగా అడుగులు వేస్తున్నాయి. సంస్థలతోపాటు వ్యక్తులు సైతం తమకు అవసరమైన సమాచారం కోసం చాట్ జీపీటీ, జెమినై వంటి ఏఐ టూల్స్‌ను వినియోగిస్తున్నారు. మనం ఏదైనా సమాచారం అడగ్గానే.. చాట్ జీపీటీ, జెమినీ, పర్‌ప్లెక్సిటీ తదితర ఏఐ టూల్స్ సమాచారాన్ని కళ్ల ముందు ఉంచుతున్న సంగతి తెలిసిందే. కొన్ని సందర్భాల్లో మనం అడిగే ప్రశ్న లేదా సమాచార ఇన్‌పుట్ సరిగా లేకపోతే కచ్చితమైన సమాధానం లభించదు. మన అడిగే ప్రశ్న లేదా ఇచ్చే ప్రాంప్ట్ ఆధారంగానే ఏఐ మోడల్స్ మనకు అవుట్‌పుట్ అందిస్తాయి.

ఏఐ టూల్స్ డిజైనింగ్

ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌లో మరో ముఖ్యమైన అంశం.. ప్రాంప్ట్స్‌కు సంబంధించి ఏఐ టూల్స్ డిజైనింగ్, స్ట్రక్చరింగ్, ప్రోగ్రామింగ్, కోడింగ్‌లను రూపొందించడం. ఏఐలో నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, నేచురల్ లాంగ్వేజ్ అండర్ స్టాండింగ్ వంటి అంశాలను వినియోగిస్తారు. వీటన్నింటి ద్వారా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్(ఎల్ఎల్ఎం) ఆధారంగా వినియోగదారులు అడిగే ప్రశ్నలకు కచ్చితత్వంతో కూడిన సమాచారం, సమాధానం ఇచ్చేలా సదరు ఏఐ టూల్స్‌ను రూపొందిస్తారు.

ఈ రెండు నైపుణ్యాలు

ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌లో కెరీర్ కోరుకునే వారికి ప్రధానంగా రెండు రకాల నైపుణ్యాలు చాలా అవసరం. అవి.. ప్రోగ్రామింగ్, డేటా అనాలిసిస్. ఎందుకంటే.. ఆయా ప్రాంప్ట్‌లకు సంబంధించి ఏఐ టూల్స్ సమర్థంగా పని చేయాలంటే.. అందుకు తగిన సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌ను రూపొందించాల్సి ఉంటుంది. అదే విధంగా ఆయా సంస్థలకు సంబంధించిన సేవలు, ఉత్పత్తులు, వినియోగదారుల డేటాను విశ్లేషించాల్సి ఉంటుంది. దీని ఆధారంగా సదరు ఉత్పత్తులకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని రూపొందించడానికి వీలవుతుంది. అందుకే డేటా అనాలిసిస్ నైపుణ్యాలు ప్రాంప్ట్ ఇంజనీర్‌గా కెరీర్ కోరుకునే వారికి ఎంతో కీలకం. ప్రోగ్రామింగ్, డేటా అనాలిసిస్ నైపుణ్యాలతోపాటు.. ఆయా కంప్యూటర్ భాషలపై పరిజ్ఞానం, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, టీమ్ వర్కింగ్ స్కిల్స్ ఉంటే ప్రాంప్ట్ ఇంజనీర్‌గా మరింత సమర్థవంతంగా రాణించే అవకాశం ఉంటుంది.

టెక్నికల్ నేపథ్యం : ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌లో కెరీర్ కోరుకుంటున్న వారికి అకడమిక్‌గా టెక్నికల్ నేపథ్యం ఉంటే మేలని నిపుణులు పేర్కొంటున్నారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లలో బీటెక్ ఉన్న వారు ఈ జాబ్ ప్రొఫైల్‌కు సరితూగుతారని చెబుతున్నారు. ఈ అభ్యర్థులు అకడమిక్‌గా ప్రోగ్రామింగ్, కోడింగ్ అంశాలపై అవగాహన కలిగి ఉంటారు. ఇది ఏఐ మోడల్స్ పనితీరును అర్థం చేసుకోవడంలో దోహదపడుతుంది. అకడెమిక్‌గా ఎలాంటి నేపథ్యమున్నా.. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌తో పాటు సంబంధిత టెక్నికల్, ప్రాబ్లంసాల్వింగ్ నైపుణ్యాలుంటే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు.

సర్టిఫికేషన్స్: ప్రాంప్ట్ ఇంజనీర్‌గా కెరీర్ కోరుకునే వారు నిర్దేశిత సర్టిఫికేషన్స్ పూర్తి చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. నెట్‌వర్క్ సెక్యూరిటీ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, సర్టిఫైడ్ సెలీనియం ప్రొఫెషనల్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, యాక్సెసిబిలిటీ టెస్టింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, పైథాన్, డేటా సైన్స్ వంటి విభాగాల్లో సర్టిఫికేషన్స్ పూర్తి చేసుకుంటే.. ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌లో కెరీర్స్ సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కోర్సులను ఉడెమీ, కోర్సెరా, ఎడ్యురేక వంటి సంస్థలు అందిస్తున్నాయి. అదే విధంగా పలు ఐటీ సంస్థలు తమ సిబ్బందికి అంతర్గత శిక్షణ ద్వారా ప్రాంప్ట్ ఇంజనీరింగ్ నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నాయి.

విస్తృత అవకాశాలు: ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ఏఐ టెక్నాలజీ, చాట్‌బోట్, ఇతర వర్చువల్ అసిస్టెంట్ టూల్స్ వినియోగం పెరుగుతోంది. దీంతో ప్రాంప్ట్ ఇంజనీర్స్‌కు కెరీర్ అవకాశాలు విస్తృతమవుతున్నాయి. ఏఐ కాంట్రాక్ట్ రివ్యూ ఫర్మ్స్, ఫిన్‌టెక్, ఎడ్ టెక్, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి.

ఆకర్షణీయ వేతనాలు: ప్రాంప్ట్ ఇంజనీర్లకు సంస్థలు ఆకర్షణీయ వేతనాలను అందిస్తున్నాయి. ఎంట్రీ లెవల్‌లో ఏడాదికి రూ.ఆరు లక్షల వరకు; రెండు నుంచి అయిదేళ్ల అనుభవంతో మిడిల్ లెవల్‌లో కనిష్టంగా రూ.ఆరు లక్షలు.. గరిష్టంగా రూ.12 లక్షల వార్షిక వేతనం పొందే అవకాశం ఉంది. అయిదేళ్లకు పైగా అనుభవంతో సీనియర్ లెవల్‌లో గరిష్టంగా రూ.20 లక్షల వరకు వార్షిక వేతనం సొంతం చేసుకోవచ్చు. అంతర్జాతీయంగా అమెరికాలో సగటున 2.3 లక్షల డాలర్ల వార్షిక వేతనంతో ప్రాంప్ట్ ఇంజనీర్లను సంస్థలు నియమించుకుంటున్నాయి.

పెరుగుతున్న డిమాండ్: ప్రాంప్ట్ ఇంజనీర్లకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. ఓ తాజా సర్వే ప్రకారం-ఈ ఏడాది చివరికి చాట్ జీపీటీ, ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగించే వారి సంఖ్య 2.5 బిలియన్లకు చేరుకోనుంది. దీంతో డిమాండ్‌కు తగ్గటు సేవలు అందించేలా ఆయా సంస్థలు ప్రాంప్ట్ ఇంజనీర్లను భారీ స్థాయిలో నియమించుకునేందుకు అడుగులు వేస్తున్నాయి. గత రెండేళ్లలో ప్రాంప్ట్ ఇంజనీర్ల నియామకం 51 శాతం పెరిగిందని ఓ తాజా సర్వే పేర్కొంది.

ముఖ్య సర్టిఫికేషన్స్

నెట్‌వర్క్ సెక్యూరిటీ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, సర్టిఫైడ్ సెలీనియం ప్రొఫెషనల్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ , యాక్సెసిబిలిటీ టెస్టింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, పైథాన్, డేటా సైన్స్.

ప్రధాన నైపుణ్యాలు

డేటా అనాలిసిస్, ప్రోగ్రామింగ్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, నేచురల్ లాంగ్వేజ్ స్కిల్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, నేచురల్ లాంగ్వేజ్ అండర్ స్టాండింగ్ స్కిల్స్, రీసెర్చింగ్ స్కిల్స్.

టాప్ జాబ్‌గా : ప్రాంప్ట్ ఇంజనీరింగ్ టాప్-5 జాబితాలో నిలుస్తోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విడుదల చేసిన ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ ప్రకారం-గత ఏడాది సరికొత్త ఉద్యోగావకాశాల్లో నెంబర్ 1 జాబ్‌గా ప్రాంప్ట్ ఇంజనీరింగ్ విభాగాన్ని పేర్కొంది.

ఉద్యోగ సమాచారం

గెయిల్(ఇండియా)లిమిటెడ్ న్యూఢిల్లీలో 29 పోస్టులు

న్యూఢిల్లీలోని గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్).. దేశవ్యాప్తంగా ఉన్న గెయిల్ వర్క్ సెంటర్లు/యూనిట్‌లలో చీఫ్ మేనేజర్, సీనియర్ ఇంజనీర్, ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 29.
- పోస్టుల వివరాలు: చీఫ్ మేనేజర్-01, సీనియర ఆఫీసర్-13, సీనియర్ ఇంజనీర్-13, ఆఫీసర్-02.
- విభాగాలు: ఎఫ్ అండ్ ఏ, గెయిల్‌టెల్, ఎలక్ట్రికల్, బాయిలర్, మెకానికల్, ఇన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, అఫీషియల్ లాంగ్వేజ్, మార్కెటింగ్, హెచ్ఆర్, లా, మెడికల్ సర్వీసెస్, సివిల్.
- అర్హత: లా డిగ్రీ, సీఏ, సీఎంఏ, సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ, డిప్లొమా, ఎంబీఏ, బీఏ, బీఎస్సీ, ఎంబీబీఎస్ పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- వేతనం: నెలకు చీఫ్ మేనేజర్‌కు రూ.90,000 నుంచి రూ.2,40,000, సీనియర్ మేనేజర్, సీనియర్ ఇంజనీర్‌కు రూ.60,000 నుంచి రూ.1,80,000, ఆఫీసర్‌కు రూ.50,000 నుంచి రూ.1,60,000.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, పీఈటీ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది: 24.11.2025.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 23.12.2025.
- వెబ్‌సైట్: https://gailonline.com

ఎస్ఆర్ఎఫ్‌టీఐ, కోల్‌కతాలో 14 ఫ్యాకల్టీ పోస్టులు

కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఆర్ఎఫ్‌టీఐ) ఒప్పంద ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 14.
- పోస్టుల వివరాలు: ప్రొఫెసర్-04, అసోసియేట్ ప్రొఫెసర్-04, అసిస్టెంట్ ప్రొఫెసర్-06.
- విభాగాలు: ఆర్ట్ డైరెక్షన్, డైరెక్షన్, థియేటర్ ఆర్ట్స్, స్క్రీనింగ్ యాక్షన్, యానిమేషన్, స్క్రీన్‌ప్లే రైటింగ్, డైరెక్షన్, స్క్రీన్ యాక్టింగ్, పీఎఫ్‌టీ, సౌండ్ రికార్డింగ్ అండ్ డిజైన్, సినిమాటోగ్రఫీ.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- వేతనం: నెలకు ప్రొఫెసర్‌కు రూ.1,38, 072, అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,19,424, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.99,936.
- వయసు: 63 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్ట్, ట్రేడ్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: గూగుల్ లింక్ ఆధారంగా.
- దరఖాస్తులకు చివరితేది: 05.12.2025.
- వెబ్‌సైట్: https://srfti.ac.in

టీసీఐఎల్, న్యూఢిల్లీలో 150 పోస్టులు

న్యూఢిల్లీలో టెలీకమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(టీసీఐఎల్).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 150.
- పోస్టుల వివరాలు: టీమ్ లీడ్-16, మైక్రోవేవ్/వైర్‌లెస్ టెక్నీషియన్-16, రిగ్గర్-32, ఐబీఎస్ డిజైనర్/ఇంజనీర్-02, ఐబీఎస్ టెక్నీషియన్-05, ఐబీఎస్ హెల్పర్-15, సివిల్ ఇంజనీర్-02, సివిల్ సూపర్‌వైజర్-05, సివిల్ హెల్పర్-20, ఐపీ ఇంజనీర్-02, సీనియర్ ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్-11, జూనియర్ ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్-09, సివిల్ టీమ్ లీడ్-06,సివిల్ హెల్పర్-08, సీనియర్ ఇంజనీర్-01.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, డిప్లొమా/ఐటీఐ, డిగ్రీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి. ➤ వయసు: పోస్టును అనుసరించి 35 ఏళ్ల నుంచి 50 ఏళ్లు ఉండాలి.
- ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 09.12.2025.
- వెబ్‌సైట్: https://www.tcil.net.in

ట్రిపుల్ ఐటీ నాగ్‌పూర్‌లో అడ్జంక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ట్రిపుల్ ఐటీ) నాగ్‌పూర్ తాత్కాలిక ప్రాతిపదికన అడ్జంక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ మొత్తం పోస్టుల సంఖ్య: 06.

- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్/పీహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్-ఇంజనీరింగ్)లో ఉత్తీర్ణులై ఉండాలి.
- వేతనం: నెలకు పీహెచ్‌డీ హోల్డర్లకు రూ.65,000. నాన్ పీహెచ్‌డీ హోల్డర్లకు రూ.60,000.
- ఎంపిక విధానం: ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ఈమెయిల్: recruitment@iiitn.ac.in. ➤ దరఖాస్తులకు చివరితేది: 10.12.2025.
- వెబ్‌సైట్: https://www.iiitn.ac.in

డీఆర్‌డీవో-సీఎఫ్ఈఈఎస్‌లో 38 అప్రెంటిస్‌లు

ఢిల్లీలోని డీఆర్‌డీవో-సెంటర్ ఫర్ ఫైర్, ఎక్స్‌ప్లోసివ్ అండ్ ఇన్విరాన్‌మెంట్ సేఫ్టీ(సీఎఫ్ఈఈఎస్) ట్రేడ్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ మొత్తం ఖాళీల సంఖ్య: 38.

- ఖాళీల వివరాలు: మెకానిక్ మోటార్ వెహికల్(ఎంఎంవీ)-05, డ్రాఫ్ట్స్‌మన్(సివిల్)-04, ఎలక్ట్రానిక్స్ మెకానిక్-03, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్-04, ల్యాబొరేటరీ అసిస్టెంట్(కెమికల్ ప్లాంట్)-10, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(సీవోపీఏ)-12.
- అర్హత: ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి. ➤ వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక విధానం: మెరిట్, షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా. ➤ ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 10.12.2025.
- వెబ్‌సైట్: https://drdo.gov.in

సాక్షి గుంటూరు

బుధవారం । 3 । డిసెంబర్ । 2025

భగవద్గీత ఆవిర్భావ వేడుకలు

నాదెండ్ల: సాతులూరు రెడ్డి పేరంటాలమ్మ ఆలయం వద్ద మంగళవారం భగవద్గీత ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీసీఐ కేంద్రం పరిశీలన

నాదెండ్ల: గణపవరంలో ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ కుటుంబరావు పరిశీలించారు. మొత్తం 5 వేల క్వింటాళ్లు కొనుగోలు చేశామన్నారు.

త్రికోటేశ్వరుడి సేవలో నటుడు

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని సినీ నటుడు కిరణ్ అబ్బవరం మంగళవారం దర్శించుకున్నారు. తర్వాత ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

న్యూస్‌రీల్

కృష్ణానదిలో రసాయనాలు కలపటంపై విచారణ

భూగర్భ గనులశాఖ ఏడీ ప్రకాష్

దాచేపల్లి: కృష్ణానదిలో కెమికల్స్ కలపటంపై విచారణ చేస్తున్నామని భూగర్భ గనుల శాఖ ఏడీ ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని తంగెడ గ్రామ సమీపంలోని కృష్ణానదిలో కలిసిన కెమికల్స్ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. నదిలో ఎక్కడెక్కడ కెమికల్స్‌ని కలిపారు..ఎక్కడ నుంచి తీసుకువచ్చారనే విషయంపై స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. నదిలో కెమికల్స్ కలపటం వలన నీరు రంగు మారాయని, తంగెడ గ్రామస్తులకు కృష్ణానది నుంచి కాకుండా గ్రామంలో ఉన్న బోర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. పర్యావరణ శాఖ అధికారులు నదిలో నీటిని పరిశీలన చేసి నమూనాలు సేకరించారని, త్వరలోనే నివేదిక వస్తుందని తెలిపారు. సిమెంట్ పరిశ్రమల నుంచి ఇటువంటి కెమికల్స్ వెలువడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని, ల్యాబ్ ఫలితాలు వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని ఏడీ చెప్పారు. కార్యక్రమంలో ఏఈ అంగడి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు, వీఆర్వో బి.యలమంద తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో తనిఖీలు

గురజాల: గురజాల సబ్‌జైలులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి షేక్ జియావుద్దీన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సబ్‌జైలులోని ఖైదీలను కలసి భోజనం, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందరికి న్యాయవాదులు ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకుని ఒకవేళ న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేనివారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఖైదీల వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కలివెల ప్రభుదాసు, జైలు సూపరింటెండెంట్ జి రామారావు, అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లవరం గ్రామంలో స్వామిత్వ యాప్ ప్రోగ్రాం

గుంటూరు రూరల్: దశాబ్దాల తరబడి ఆస్తి హక్కుల కోసం ఎదురు చూస్తున్న గ్రామీణ ప్రజలకు స్వామిత్వ యాప్ ప్రోగ్రాం మంచి శుభ పరిణామమని గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మల్లవరం గ్రామంలో స్వామిత్వ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని గృహాల మ్యాపింగ్ నిర్వహించారు. మ్యాపింగ్ పూర్తయిన అనంతరం ప్రభుత్వం వారికి స్థిరాస్తి కార్డులను అందజేస్తుందని తెలిపారు.

తెనాలి జిల్లా వైద్యశాలకు ఉత్తమ అవార్డు

తెనాలిఅర్బన్: హెచ్ఐవీ విభాగం అందిస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తెనాలి జిల్లా వైద్యశాలలోని ఐసీటీసీ, డీఎస్ఆర్‌సీ విభాగాలకు రెండు మెమోంటోలు, ప్రశంసాపత్రాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అందజేశారు. వివరాలలోకి వెళ్తే....తెనాలి జిల్లా వైద్యశాలలో హెచ్ఐవీ నియంత్రణకు ఐసీటీసీ, డీసీఆర్‌సీ విభాగాలు పనిచేస్తుంటాయి. హెచ్ఐవీ సోకే విధానాలను ప్రజలకు తెలియజేయటంతో పాటు వాటి బారిన పడిన వారికి వైద్యశాల ఆవరణలోని ఎఆర్‌టీ సెంటర్‌కు పంపి చికిత్స అందించేలా చూస్తుంటారు. వీరి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందజేసింది. వాటిని మంగళవారం ఆ విభాగాల నోడల్ ఆఫీసర్ డాక్టర్ శేషిరెడ్డి, సిబ్బంది ఎండీ రఫీ, రాజ్యలక్ష్మి, లక్ష్మీప్రసన్నలు సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, ఆర్ఎంవో డాక్టర్ మల్లికార్జునరావులకు అందజేశారు. అవార్డులను అందుకున్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు.

అక్రమాలకు అడ్డా సీసీఐ

పత్తి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ).. వ్యాపారులతో కుమ్మక్కై రూ.కోట్ల స్కాంలో ఇరుక్కుపోయినట్లు సమాచారం. దీనిపై సీఐడీ దృష్టి సారించింది. సోమవారం సీఐడీ అధికారులు సీసీఐ కార్యాలయానికి వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. పలు అంశాలకు సంబంధించిన ఫైళ్లను తమకివ్వాలని సూచించారు. ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయానికి కూడా పలువురు ఫిర్యాదు చేయడంతో సీబీఐ కూడా రంగంలోకి దిగనున్నట్లు సమాచారం.

పత్తి కొనుగోళ్లలో రూ.కోట్ల మేరకు మాయాజాలం

- గతేడాది వ్యాపారులతో కుమ్మక్కు
- 40 వేల బేళ్ల పత్తి మాయం
- సీఐడీ అధికారుల తనిఖీలు
- పలు రికార్డులు స్వాధీనం
- సీబీఐ కూడా విచారించే అవకాశం

గుంటూరులోని సీసీఐ కార్యాలయం (ఫైల్)

సాక్షి ప్రతినిధి, గుంటూరు: సీసీఐలోని ప్రొక్యూర్‌మెంట్ అధికారులు జిన్నింగ్ మిల్లుల అధికారులతో కుమ్మక్కు అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాలలోని బాపట్ల, జగ్గయ్యపేట, సత్తెనపల్లి, ఇబ్రహీంపట్నం కేంద్రాల్లో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ 19 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. వీటిని 3.75 లక్షల బేళ్లుగా మార్చారు. ఇందులో 40 వేల బేళ్లను బయ్యర్లు అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపణలు వచ్చాయి.

నకిలీ రికార్డులు

ఎప్పుడూ లేని విధంగా గత ఏడాది నుంచి సీసీఐ కొనుగోలు కేంద్రాలను జిన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఆసరాగా తీసుకుని రైతుల నుంచి కొనుగోళ్ల ప్రారంభం కాకముందే సీసీఐ నియమించిన జిన్నింగ్ మిల్లుల యజమానులు పత్తి బేళ్లను తరలించారు. జిన్నింగ్ మిల్లు యజమానులు తక్కువ ధరకే తక్కువ నాణ్యత గల తడి పత్తిని మధ్యవర్తుల ద్వారా కొనుగోలు చేసి దాన్ని రైతులు అమ్మిన పత్తిగా నకిలీ రికార్డులు తయారు చేశారు. సీసీఐ విధించిన ప్రమాణాల ప్రకారం నాసిరకం పత్తిని నాణ్యమైన పత్తిగా సీసీఐ అధికారులతో ధ్రువీకరించేలా వారితో కుమ్మక్కు అయ్యారు. సీసీఐ గోదాముల్లో నకిలీ, నాసిరకం పత్తిని నిల్వ చేయడం వల్ల నాణ్యత మరింత దెబ్బతిని కార్పొరేషన్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రక్రియ వల్ల రైతులు నష్టపోగా మధ్యవర్తులు, మిల్లర్లకు లాభాల పంట పండింది.

రైతులకు కష్టాలు

పత్తి కొనుగోలు కేంద్రాలు రెండు నెలలు ఆలస్యం చేయడం, కపాస్ కిసాన్ యాప్ వల్ల ఏర్పడిన ఇబ్బందులు రైతులను కష్టాల్లోకి నెట్టాయి. రైతుకు మద్దతు ధర పేరుతో క్వింటా పత్తికి నాలుగు నుంచి ఐదు కేజీల వరకు కోత విధించారు. దీంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి సీసీఐలో కొన్నేళ్లుగా సాగుతోంది. రైతులు తక్కువ ధరకే మధ్యవర్తులకు అమ్ముకోవాల్సి వస్తోంది. జిన్నింగ్ మిల్లులు ఆ పత్తిని సీసీఐకి నాణ్యమైన పత్తిగా చూపించి రూ.కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై రైతు సంఘాలు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. గతంలో సీసీఐలో పనిచేసిన ఉన్నతాధికారి ఒకరు 40 వేల బేళ్ల వరకు అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదు చేశారు. దీనిలో సీసీఐ ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉండటంతో సీబీఐ రంగంలోకి దిగే సూచనలు కనపడుతున్నాయి.

'సామాజిక' మత్తు వల

- గంజాయి, మద్యం మత్తులో హల్‌చల్
- ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ల్లో సెర్చింగ్
- మైనర్ బాలికలే వారి లక్ష్యం
- ప్రేమ పేరుతో ముగ్గులోకి దించి ముంచుతున్న యువత
- లబోదిబోమంటున్న బాలికల తల్లిదండ్రులు
- కేసులను నీరుగారుస్తున్న పోలీసులు

తాడేపల్లి పోలీస్‌స్టేషన్

తాడేపల్లి రూరల్ /పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): కొందరు యువకులు మద్యం, గంజాయి మత్తులో సామాజిక మాధ్యమాలలో వల విసురుతున్నారు. బాలికలను లక్ష్యంగా చేసుకుని ప్రేమ పేరుతో వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. బాలికల తల్లిదండ్రుల నుంచి వారితో డబ్బు తెచ్చేలా చేసి పబ్బం గడుపుతున్నారు. పరిచయమైన నాలుగైదు రోజుల్లోనే ఆకర్షణీయమైన ప్రదేశాల్లో తిప్పుతూ లాడ్జీలకు తీసుకువెళ్లి అసభ్యకరంగా ఫొటోలు సైతం తీసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ తరహాలో తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు సంఘటనలు జరిగాయి.

ఇవిగో నిదర్శనాలు...

ఒక బాలిక తనకు 18 సంవత్సరాలు నిండిన మొదటిరోజే ఆటో డ్రైవర్ అయిన మద్యం, గంజాయి అలవాటు ఉన్న వ్యక్తితో వెళ్లింది. ఆ బాలిక తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే రాజకీయ నాయకులు వచ్చి మైనారిటీ తీరిందని చెప్పడంతో వెనుదిరిగి వెళ్లారు. గత నాలుగు రోజుల క్రితం పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ అక్కాచెల్లెళ్లను ఆటో డ్రైవర్, మరో గుర్తుతెలియని వ్యక్తి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశారు. డబ్బులు, ఇతర వస్తువులు తీసుకురమ్మని చెప్పడంతో వారు నగదు, రూ.లక్ష విలువైన సెల్‌ఫోన్లు తీసుకువెళ్లి ఆ కేటుగాళ్లకు అప్పగించారు. తండ్రి కష్టపడి ఒక కుమార్తెను తీసుకురాగా, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. కానీ బాలిక అదేరోజు ఇంటి నుంచి మళ్లీ పరారైంది. రెండవ బాలిక ఆచూకీ నేటికీ లభించలేదు. సదరు ఆటోడ్రైవర్‌పై ఫిర్యాదు చేయకపోవడంతో తమదైన శైలిలో కౌన్సెలింగ్ నిర్వహించి ఇంటికి పంపించారు. ఇంటి నుంచి పారిపోయని బాలికను మంగళగిరిలోని టిడ్కో గృహ సముదాయంలో ఉండే ఓ యువకుడు తాను పోలీస్ అని చెప్పి ద్విచక్రవాహనంపై ఇంటికి తీసుకువెళ్లాడు. మత్తుపదార్థాలు ఇచ్చి లోబర్చుకున్నాడు. విషయం తెలిసి తల్లిదండ్రులు తాడేపల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

డబ్బు కోసం జీవితాలు నాశనం....

ఇలా ప్రేమ వ్యవహారాలు నడిపే యువకులకు ప్రత్యేకంగా షెల్టర్ ఇచ్చేందుకు కొంతమంది పనిచేస్తున్నారు. ఈ బాలిక విషయంలో కూడా ఇదే తరహాలో జరిగింది. నవులూరులో ఉడా కాలనీలో నివాసముండే ఓ మహిళతోపాటు నులకపేటలో వివాహిత కూడా బాలికలకు ఏకాంతంగా గడిపేందుకు తమ ఇంట్లోనే ఆశ్రయం కల్పిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొంప ముంచుతున్న కొత్త స్నేహాలు

ప్రస్తుతం యువత బయట కంటే సోషల్ మీడియాకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పలకరింపులన్నీ ఆ వేదికగానే సాగుతున్నాయి. కొత్త కొత్త స్నేహాలు పుట్టుకొస్తున్నాయి. తెలిసీ తెలియని వయసులో బాలికలు ఆకర్షణకు గురై లేనిపోని సమస్యల్లో ఇరుక్కుంటున్నారు. ఇటీవల కాలంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పట్టాభిపురం పోలీసుస్టేషన్ పరిధిలో 17 సంవత్సరాల బాలిక ఒక యువకుడితో పరిచయం ఏర్పడటం, వారు శారీరకంగా కలవటం, ఆ బాలిక గర్భం దాల్చిన పరిస్థితులు ఉన్నాయి. గుంటూరు జిల్లాలోని ఒక యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదివే విద్యార్థిని తన బ్యాచ్‌మేట్‌తోనే ఇలా పరిచయం కావడంతో ప్రైవేట్ ఫొటోలను పంపింది. అతడు ఇతరులకు పంపడంతో జైలుకు వెళ్లాడు. రెండు నెలల క్రితం కొత్తపేట పోలీసుస్టేషన్ పరిధిలో సైతం ఒక మైనర్‌ను యువకుడు తీసుకెళ్లాడు. గుంటూరు యువకుడు ఒకరు తానరు సాఫ్ట్‌వేర్ ఇంజినీరునని చెప్పి ఇన్‌స్టాగామ్‌లో పరియమైన విజయవాడకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినికి మోసం చేసేందుకు యత్నించాడు. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కూలి పనులు చేసుకునే వ్యక్తిగా తేలింది.

నకిలీ బాండ్లపై విచారణ వేగవంతం

- సీఈవో రమేష్‌పై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు
- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్
- పీఏసీఎస్‌లను సందర్శించిన క్రైం బ్రాంచ్ డీఎస్పీ

కురగల్లు పీఏసీఎస్ వద్ద రైతులతో మాట్లాడుతున్న క్రైం బ్రాంచ్ డీఎస్పీ

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సీసీజీఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు వీరాంజనేయులు, మురళీకృష్ణ

మంగళగిరి టౌన్: మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) జరిగిన నకిలీ బాండ్ల అవినీతిపై అధికారులకు విచారణ వేగవంతం చేశారు. సీసీఆర్‌సీఎస్ కమిషనర్ అహమ్మద్ బాబు ఆదేశాల మేరకు గుంటూరు డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు అయిన వీరాంజనేయులు, మురళీకృష్ణలు మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్‌లలో మంగళవారం సీఈవో రమేష్‌పై ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... మంగళగిరి, కురగల్లు పీఏసీఎస్, జీడీసీసీ బ్యాంకుల విచారణ చేపట్టేందుకు తులసీ భ్రమరాంబ, సరళ, జయదాసు, భావన్నారాయణరాజులతో కూడిన బృందాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా నియమించినట్లు తెలియజేశారు. మంగళగిరి పీఏసీఎస్‌లో ఇప్పటికి 18 మంది ఖాతాదారులు నకిలీ బాండ్లతో రూ.1.99 కోట్లు, కురగల్లు పీఏసీఎస్‌లో 110 ఫిక్స్‌డ్ డిపాజిట్‌లకు సంబంధించి నకిలీ బాండ్లతో రూ.7.98 కోట్ల నగదు మాయమైనట్లు తెలిపారు. ఇంకా బాధితులు, నకిలీ బాండ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా విచారణ సాగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 20వ తేదీ వరకు రమేష్ అందుబాటులోనే ఉన్నారని, ఆ తరువాతే అమెరికా వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం వచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గుంటూరు క్రైం బ్రాంచ్ డీఎస్పీ మధుసూదనరావు మంగళవారం మంగళగిరి, కురగల్లు పీఏసీఎస్‌లను పరిశీలించారు. ఆయా చైర్మన్లను వివరాలను అడిగి తెలుసుకొని, రికార్డులను చూశారు. కురగల్లులో బాధిత రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. మంగళగిరి పట్టణ, రూరల్ సీఐలు వీరాస్వామి, ఎ.వి. బ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణ కీలకం

మాదకద్రవ్యాలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్‌లు

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అవగాహన, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలను సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగానికి ఆకర్షితులవుతున్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించాలన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ నవంబరు 1 – 28వ తేదీ వరకు 12 కేసులకుగాను 42 మందిని అరెస్టు చేశామన్నారు.

తగినంత ఇసుక సరఫరా కావాలి

జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా మైనింగ్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టండి

రెవెన్యూ సమస్యల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దారు సోమవారం అందుకున్న అర్జీలపై శుక్రవారం నాటికి స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని చెప్పారు.

గుంటూరు జీజీహెచ్‌లో గత ప్రభుత్వంలో ఉచితంగా కాక్లియర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి అవసరమైన ఒక్కొక్కరికి సుమారు రూ.16 లక్షల ఖరీదు చేసే ఆపరేషన్లు ఉచితంగా చేశారు. రెండేళ్లుగా ఈ ఆపరేషన్‌లకు గ్రహణం పట్టింది. ఈఎన్‌టీ వైద్యులు ఆపరేషన్‌లకు ముందుకు రాకపోవడం, అధికారులు చొరవ చూపక పోవడంతో పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేసినప్పటికీ స్పీచ్ థెరపీ, ఇతర వైద్య పరీక్షల నిమిత్తం కొంత డబ్బు వసూలు చేస్తున్నారు.

చిన్నారుల గోడు 'చెవి'కెక్కదా?

గుంటూరు జీజీహెచ్‌లో కాక్లియర్ శస్త్రచికిత్సలకు గ్రహణం

- ఈఎన్‌టీ విభాగంలో నిలిచిన ఆపరేషన్లు
- కాక్లియర్ ఆపరేషన్ చేస్తే పిల్లల వినికిడి సమస్యకు చెక్
- ఈఎన్‌టీ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రైవేటు ఆస్పత్రులకు తరలింపు
- ఆపరేషన్ చేస్తే జీజీహెచ్‌కు, వైద్యులకు కూడా ఆదాయం
- రెండేళ్లుగా పట్టించుకోని ఆసుపత్రి అధికారులు
- జిల్లా కలెక్టర్ చొరవ చూపించాలని బాధితుల వినతి

జీజీహెచ్‌లో కాక్లియర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న ఈఎన్‌టీ వైద్యులు (ఫైల్)

కాక్లియర్ ఆపరేషను చేస్తున్న వైద్యులు (ఫైల్)

గుంటూరు మెడికల్: దక్షిణ భారత దేశంలో మొట్టమొదటి సారిగా కాక్లియర్ ఆపరేషన్లు చేసిన సీనియర్ ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ ఇ.సి.వినయ్‌కుమార్ తన స్వచ్ఛంద సంస్థ సాహి ద్వారా గుంటూరు జీజీహెచ్‌లో ఉచితంగా ఆపరేషన్లు గత ప్రభుత్వంలో చేశారు. ఆపరేషన్లకు అవసరమైన సుమారు రూ.50 లక్షల ఖరీదు చేసే వైద్య పరికరాలను సైతం ఆయన జీజీహెచ్‌కు అందజేశారు. ఆయన ఆపరేషన్లు చేయటంతోపాటు జీజీహెచ్‌లోని ఈఎన్‌టీ వైద్యులకు అందులో మెలకువలు నేర్పించారు. ఆ తరవాత జీజీహెచ్ ఈఎన్‌టీ వైద్యులు కొద్దిరోజులపాటు ఆపరేషన్లు చేసి అర్ధంతరంగా నిలిపివేయడంతో నేడు వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

కాక్లియర్‌తో చెక్ ...

వినికిడి సమస్యలకు చెక్ పెట్టేందుకు కాక్లియర్ ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. ఒక చెవికి ఆపరేషన్ చేసేందుకు సుమారు రూ.8 లక్షలు ఖర్చు అవుతుంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మొట్టమొదటిసారిగా ఒక చెవికి కాక్లియర్ ఆపరేషన్ చేసేందుకు ఆరోగ్యశ్రీ పథకంలో ప్రవేశపెట్టారు. ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో రెండు చెవులకు ఉచితంగా కాక్లియర్ ఆపరేషన్లు చేసేలా ఆరోగ్యశ్రీ పథకంలో మార్పు చేశారు.

15 మందికి విజయవంతం

పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న 15 మంది చిన్నారులకు గుంటూరు జీజీహెచ్‌లో ఉచితంగా ఒక్కొక్కరికి సుమారు రూ.16 లక్షల ఖరీదు చేసే కాక్లియర్ ఆపరేషన్లు గత ప్రభుత్వంలో చేశారు. పేదలకు ఎంతో ఉపయోగకరంగా, నయాపైసా ఖర్చు లేకుండా ఉచితంగా కాక్లియర్ ఆపరేషన్లు చేసే సౌకర్యం జిల్లా మొత్తంలో గుంటూరు జీజీహెచ్‌లోనే ఉంది. జీజీహెచ్ వైద్యులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి కాక్లియర్ ఆపరేషన్లు చేస్తున్నారేగానీ, జీజీహెచ్‌లో ఆపరేషన్లు జరిగేలా చూసేందుకు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. ఇక్కడ ఆపరేషన్లు చేయడం ద్వారా అధిక మొత్తంలో ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా జీజీహెచ్‌కు ఆదాయంతోపాటు పేరు ప్రఖ్యాతులు వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు జీజీహెచ్, విశాఖపట్నం కింగ్‌జార్జ్ ఆస్పత్రుల్లో మాత్రమే ప్రభుత్వపరంగా కాక్లియర్ ఆపరేషన్లకు అవకాశం ఉంది. జీజీహెచ్‌లో గతంలోలా నేడు కూడా కాక్లియర్ ఆపరేషన్లు జరిగేలా చూడాలని పలువురు బాధితులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాను కోరుతున్నారు.

రాజధాని నడిబొడ్డున చెరువు కబ్జా

రోడ్డు వేస్తే వచ్చే పరిహారం కోసం తమ్ముళ్ల అక్రమ నిర్మాణాలు

మందడం(తాడికొండ): రాజధాని నడిబొడ్డున సచివాలయానికి కూతవేటు దూరంలో తుళ్ళూరు మండలం మందడం చెరువులో ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సుమారు 35 ఎకరాల్లో ఉన్న చెరువులో గతంలో పలువురు ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం అప్పట్లోనే వారికి పట్టాలు అందజేసింది. ఇటీవల తెలుగు తమ్ముళ్లు తెగించడంతో నెల రోజుల వ్యవధిలో 4 షెడ్లు వెలిశాయి. వీరిని చూసి మరి కొంతమంది ఆక్రమణలకు తెరలేపడంతో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఏపీ సచివాలయానికి కూతవేటు దూరం, సీఆర్‌డీఏ స్థానిక కార్యాలయానికి వెళ్లే దారిలోనే ఈ ఆక్రమణలు జరుగుతుండటంతో ముక్కున వేలేసుకోవడం అందరి వంతవుతోంది. త్వరలో ఇటుగా రోడ్డు నిర్మాణం జరగనున్న నేపథ్యంలో ఈ గృహాలను తొలగిస్తే పరిహారం భారీగా వస్తుందంటూ ప్రచారం సాగుతోంది.

భయపెడుతున్న స్క్రబ్ టైఫస్

- జిల్లావ్యాప్తంగా 31 మందికి ఈ వ్యాధి
- జ్వరాలతో ఆందోళన చెందుతున్న ప్రజలు
- శరీరంపై నల్ల మచ్చ గుర్తిస్తే వైద్యులను సంప్రదించాలి
- చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావంతో స్క్రబ్ టైఫస్

వ్యాధి సోకినప్పుడు శరీరంపై కనిపించే మచ్చ



స్క్రబ్ టైఫస్ కలుగజేసే కీటకం

గుంటూరు మెడికల్: సాధారణ జ్వరం మాదిరిగా సోకి ప్రాణాంతకమైన పరిస్థితులకు దారి తీస్తున్న స్క్రబ్ టైఫస్‌తో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 31 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. మేడికొండూరు, చేబ్రోలు, వేజండ్ల, తుళ్లూరు, గుంటూరు అర్బన్ పరిధిలోని గోరంట్ల, ఇతర ప్రాంతాల్లో వ్యాధి బాధితులు ఉన్నారు. ఈ వ్యాధి జ్వరంతో ప్రారంభమవుతోంది. జ్వరం వచ్చి మూడురోజుల వరకు తగ్గకుంటే వెంటనే రక్త పరీక్షలు చేయించాలి. చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైఫస్‌గా అనుమానించాలి. కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోవచ్చు.

వర్షాకాలంలో ఈ జ్వరాలు ఎక్కువ

సాధారణంగా స్క్రబ్ టైఫస్ కేసులు వర్షా కాలంలో ఎక్కువగా నమోదవుతాయి. జిల్లాలో ఒక్క వేసవి కాలంలో మినహా వర్షా కాలం, చలి కాలంలో కేసులు నమోదయ్యాయి. జ్వరంతో పాటు, కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ లేదా దద్దుర్లు ఉంటాయి. అధిక జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు ఉంటాయి. వాంతులు, తీవ్రమైన చలి, అలసట, దగ్గు, కళ్లు ఎర్రబడడం ఉంటాయి. శ్వాస సమస్యలు, వాంతులు, కడుపునొప్పి, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. వ్యాధి సోకిన వారిలో సగం మందికి పైగా వీపు, ఛాతి, కడుపుపై ఎర్రటి దద్దుర్లు ఏర్పడతాయి. దద్దుర్లు లేత గులాబీ రంగులో ఉంటాయి. వాటిని నొక్కినప్పుడు మసకబారుతాయి. అనంతరం ఎరుపుగా మారతాయి. తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ ఉన్నవారిలో చర్మంలో కొద్దిగా రక్తస్రావం కావచ్చు.

కీటకం ద్వారా సోకుతోంది

బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ కలిగించే చిగ్గర్ మైట్ అనే కీటకం మనుషులను కుడుతుంది. ఈ క్రమంలో దానిలో ఉండే లాలాజలం (ఒరియెంటియా సుత్సుగముషి అనే బ్యాక్టీరియా) రక్తంలోనికి ప్రవేశించి ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతుంది. ఎలుకలు సంచరించే ప్రదేశాల్లో ప్రభావితమయ్యే కీటకాలు మనుషులను కుట్టడంవల్ల స్క్రబ్ టైఫస్ వస్తుంది. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అధికంగా రాత్రి సమయాల్లో ఈ పురుగులు కుడుతుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలి. వీరిలో ఊపిరితిత్తులు, కిడ్నీలు, మెదడు, కాలేయం, ఇతర అవయవాలపై ప్రభావం చూపిస్తుంది.

వైద్యులకు అవగాహన

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ జ్వరమా? కాదా? అని రోగులను పరీక్షించి, నిర్ధారిస్తున్నారు. తగ్గకుండా ఉంటే... రోగి లక్షణాలను అనుసరించి తదుపరి పరీక్షలు (స్క్రబ్ టైపస్ వంటి) కోసం వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో చికిత్స పరంగా ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు. వ్యాధి లక్షణాలను బట్టి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నారు. ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవడం ఉత్తమం.

– డాక్టర్ కొర్రా విజయలక్ష్మి ,డీఎంహెచ్ఓ

ముందస్తు జాగ్రత్తలు

జ్వరం రాగానే కంగారు పడకుండా ముందస్తుగా అది ఎలాంటి జ్వరమో వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి, చికిత్స చేయడం ద్వారా త్వరితగతిన నయం చేయవచ్చు. వ్యాధి సోకకుండా ముందస్తుగా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పొలం పనులకు వెళ్లే వారు రబ్బరుతో తయారుచేసే షూలు ధరిస్తే మంచిది. పాత మంచాలు, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేసుకోవడం మంచిది. నివాసం ఉండేచోట ఎలుకలు సంచరించకుండా చూసుకోవాలి. నేలపై నిద్రించే సమయంలో దుప్పట్లు ఉపయోగించాలి.

– డాక్టర్ నరేంద్ర వెంకటరమణ, జనరల్ ఫిజీషియన్, గుంటూరు

ధాన్యం రైతుల ఆందోళన పట్టని ప్రభుత్వం

- తేమశాతంతో పనిలేకుండా కొనుగోలు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి

మాట్లాడుతున్న శివసాంబిరెడ్డి

తెనాలి: ఖరీఫ్ సీజనులో ధాన్యం దిగుబడులు తగ్గి, ధరలు పడిపోవటంతో అన్నదాతలు ఆందోళన పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి విమర్శించారు. స్థానిక చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం సీపీఐ డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత సంవత్సరం 75 కిలోల ధాన్యం బస్తా బయట మార్కెట్లో రూ.1480 ఉండగా ఈ సంవత్సరం రూ.1280కే వ్యాపారులు కొంటున్నారని తెలిపారు. గత సంవత్సరం 35-40 బస్తాలు దిగుబడి రాగా ఈ సంవత్సరం 25-30 బస్తాలు లోపే వస్తున్నాయని చెప్పారు. గత నెలలో మొంథా తుఫాన్ కారణంగా వరి దిగుబడి తగ్గిందన్నారు. కొన్నిచోట్ల చేలు పడిపోయినా, ప్రభుత్వం కనీసం నష్టం నమోదు చేయకపోవటం శోచనీయమన్నారు. కౌలురైతులు ఎకరాకు 25-32 బస్తాలు ధాన్యం లేదా రూ.25-40 వేల నగదుకు కౌలుకు తీసుకున్నారని గుర్తుచేశారు. తుఫాన్‌కు నేలవాలిన చేల్లో హార్వెస్టింగ్ అదనపు ఖర్చవుతోందని చెప్పారు. కొనుగోలు కేంద్రంలో తేమశాతం 17 చూపిస్తే, మిల్లులకు వెళ్లాక 21 శాతంగా చూపుతున్నారని శివసాంబిరెడ్డి తెలిపారు. ఈ కారణంగా రైతుల దగ్గర నాలుగు నుంచి ఐదు కిలోల తరుగు తీస్తున్నారని చెప్పారు. ఒకేసారి కోతలు రావటం వలన హార్వెస్టింగ్ మిషన్ల కొరత, టార్పాలిన్లు లేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తేమశాతంతో పనిలేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

గంజాయి సేవిస్తున్న ఏడుగురు అరెస్టు

20 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ వంశీధర్

గుంటూరు రూరల్: జనావాసాల మధ్యలో గంజాయి సేవిస్తున్న ఏడుగురు యువకులను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అడవితక్కెళ్లపాడులోని నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వంశీధర్ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి నల్లపాడు రోడ్డులోని మిర్చి యార్డ్ సమీపంలోని ఒక కాలేజీ వద్ద కొంతమంది యువకులు గుంపులుగా కూర్చుని గంజాయి సేవిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మహేష్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడిచేశారు. గంజాయి తాగుతున్న ఏడుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని సోదా చేయగా వారి వద్ద రెండు 10 గ్రాముల గంజాయి ప్యాకెట్లు లభించాయి. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. మిర్చి యార్డు సమీపంలో నివాసం ఉండే ముప్పిరి సుబ్బారావు, వేముల యోహాన్‌ల నుంచి 10 గ్రాముల చిన్న గంజాయి ప్యాకెట్ రూ 500 లకు కొనుగోలు చేసి తాగుతుంటారని తెలిసింది. గంజాయి విక్రయిస్తున్న ముప్పిరి సుబ్బారావు, వేముల యోహానులు పరారీలో ఉన్నారన్నారు. వారి కోసం గాలింపు చేపట్టామని, వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: జిల్లాలో గడిచిన 75 రోజుల్లో గంజాయి క్రయ, విక్రయాలకు సంబంధించి 163 మందిని గుర్తించి 28 కేసులు నమోదు చేసి 127 మందిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 48 కిలోల గంజాయి, 139 గ్రాముల లిక్విడ్ గంజాయిని, 28 గ్రాముల ఎండీఎం, మూడు మోటారుసైకిళ్లను సీజ్ చేశామని పేర్కొన్నారు. గంజాయి కార్యకలాపాలను గుర్తించేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా, నిరంతరం తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. అవగాహనతో అంతు చూద్దామనే ఆలోచనతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఇటీవల సంకల్పం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రోన్లతో గస్తీ చేస్తున్నారని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుంచి విముక్తి పొందేందుకు పోలీసుల సాయం పొందవచ్చని అన్నారు. స్థానికంగా ఎవరైనా గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్లల్లో లేదా డయల్ 112, టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని తెలిపారు.

మిర్చి యార్డు సమాచారం

(మంగళవారం ధరలు)

వచ్చిన బస్తాలు	45,716
అమ్మకాలు	43,642
నిల్వ	11,317

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000–17,000
నంబరు–5	11,000–15,000
341	10,500–17,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500–17,200
నంబరు–5	10,500–15,800
341	12,000–16,800
4884	12,000–14,200

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 15,500
బాడిగ–355	10,500 – 17,300
దేవనూరు డీలక్స్	11,000 – 16,800
ఆర్మూర్	10,500 – 13,300
తాలుకాయలు	5,200 – 7,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000–15,000
బాడిగ – 355	11,000–17,300
దేవనూరు డీలక్స్	10,500–16,300
తాలు	5,200 – 7,500

–కొరిటిపాడు (గుంటూరు)

పసుపు ధరలు

(మంగళవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 43

కొమ్ములు : 00 బస్తాలు (ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
----	----	----

కాయలు : 43 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,500	12,350	12,350

మొత్తం అమ్మకాలు : 32.25 క్వింటాళ్లు

–దుగ్గిరాల

జంట హత్యల కేసులో నిందితులకు రిమాండ్

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో తల్లి, కుమారుడిని హతమార్చిన కేసులో ముగ్గురు మైనర్లకు గుంటూరు జువైనల్ కోర్టు న్యాయమూర్తి 10రోజులు రిమాండ్ విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లకు చెందిన దొప్పలపూడి కృష్ణకుమారి, ఆమె కుమారుడు దొప్పలపూడి సాంబశివరావు గత నెల 30న ఇంటిలోనే దారుణహత్యకు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. ముగ్గురు నిందితులు మైనర్లు కావటంతో సత్తెనపల్లి రూరల్‌పోలీసులు మంగళవారం అరెస్టు చూపి గుంటూరు జువైనల్ కోర్టుకు తరలించగా న్యాయమూర్తి 10 రోజులు రిమాండ్ విధించారు. ముగ్గురు మైనర్లను విజయవాడలోని జువైనల్ హోమ్‌కు తరలించారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గుంటూరు వెస్ట్: మాజీ భారత ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, నాయకులు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. తిరుపతిరావు మాట్లాడుతూ నిస్వార్థమైన సేవతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని రింగు రోడ్డులోని ఐటీసీ హోటల్, మెడికల్ క్లబ్ ప్రాంతాల్లో ఏర్పాటుకు అనుమతి కోసం వినతిపత్రం అందించామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, బీజేపీ నాయకులు భజరంగ్ రామకృష్ణ, తాడువాయి రామకృష్ణ, దర్శనం శ్రీనివాస్, ఆలపాటి రవికుమార్, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ పాల్గొన్నారు.

ముక్కోటి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలను మంగళవారం మంత్రి నారా లోకేష్ తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారి దర్శనానికి రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. భక్తులకు ప్రచార నిమిత్తం గోడపత్రికలను, ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్‌మనీ ఉచ్చులో చిరు ఉద్యోగులు

గుంటూరు రూరల్: కాల్‌మనీ ఉచ్చులో చిక్కుకుని చిరు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాల్‌మనీ వేధింపులు తట్టుకోలేకపోతున్నామని చిరు ఉద్యోగులు తనను ఆశ్రయించారని తెలిపారు. కాల్‌మనీ వ్యాపారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డుకు చెందిన కొండమడుగుల రత్నారెడ్డి, ముప్పాళ్ల నాగరాజులు వారి భార్యలతో వడ్డీలకు డబ్బులు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేస్తు ఇబ్బందులు పెడుతున్నారని బాధితులు తనను ఆశ్రయించారన్నారు. కేవలం ప్రత్తిపాడు నియోజకవర్గపరిధిలోని 2400 మంది 4వ తరగతి ఉద్యోగులు, యువత వారి అధిక వడ్డీ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. కాల్‌మనీ బాధిత ఉద్యోగులను తనవంతుగా కాపాడేందుకు కృషిచేస్తానని తెలిపారు.

10,18న సీపీఐ నిరసనలు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): రైతు సమస్యలు, వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై సీపీఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు కొత్తపేటలోని మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల సమస్యలపై ఈ నెల 10న అన్ని జిల్లాల్లోని మార్కెట్ యార్డుల వద్ద నిరసన తెలుపుతామని చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా 17 మెడికల్ కాలేజీల వద్ద 18న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విగ్రహ ఏర్పాటు విషయమై ఘర్షణ

అద్దంకి రూరల్: మండలంలోని కలవకూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన టీడీపీ నేతలు పోటీలు పడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద పెద్ద మర్రిచెట్టు ఉండేది. కాలక్రమంలో చెట్టు కూలిపోవడంతో కొన్ని నెలల క్రితం గ్రామానికి చెందిన ఒక వర్గం టీడీపీ నాయకులు ఆ ప్రదేశంలో ఎన్టీఆర్ విగ్రహంతో పాటు తమ సామాజిక వర్గానికి చెందిన నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయాలని తలంచారు. ఈనేపథ్యంలో అదే గ్రామానికి చెందిన మరోవర్గం టీడీపీ నాయకుడు కూడా దాని పక్కనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయటానికి పూనుకున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇరు వర్గాల మధ్య వాగ్వాదం స్వల్ప ఘర్షణకు దారితీయడంతో సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి ఇరువురికి నచ్చచెప్పి పంపించారు.

ముగిసిన దివ్యాంగుల క్రీడా పోటీలు

క్రీడా పోటీల విజేతలతో అతిథులు, అధికారులు

గుంటూరు వెస్ట్(క్రీడలు): స్థానిక బీఆర్ స్టేడియంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు క్రీడా పోటీలు ఎంతో మేలు చేస్తాయన్నారు. వారిలోని ఆత్మస్థైర్యం మరింత పెరుగుతుందన్నారు. అనంతరం కోటేశ్వరరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల శాఖ ఏడీ దుర్గాబాయి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి అఫ్రోజ్ ఖాన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

21న పల్స్‌పోలియో

మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి

గుంటూరు మెడికల్: జిల్లాలో పోలియో కేసులు నమోదు కాకుండా ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి అన్నారు. ఈనెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఏ ఒక్క బిడ్డను వదలకుండా, ముఖ్యంగా వలస ప్రాంతాల పిల్లలు, ఇటుక బట్టీలు, యాచకుల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు. జిల్లాలో ఐదేళ్లలోపు 2,14,981 మంది చిన్నారులు ఉన్నారని చెప్పారు. వీరికి 958 పోలియో చుక్కల కేంద్రాలు (బూతులు) ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 ట్రాన్సిట్ పాయింట్లు ఉన్నాయని, 97 మొబైల్ టీమ్‌లు, 4090 మంది వ్యాక్సినేటర్లు, 104 మంది సూపర్‌వైజర్‌లను, 8 మంది జిల్లా స్థాయి నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు పరస్పరం సహకరించుకుంటూ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామం, పట్టణంలో ఉన్న ఐదు సంవత్సరాల లోపల పిల్లలందరి జాబితా తయారు చేసుకోవాలని చెప్పారు. జలుబు, జ్వరం లాంటి చిన్నచిన్న రుగ్మతలు ఉన్నప్పటికీ పోలియో చుక్కలు వేయవచ్చన్నారు. ఈ పోలియో చుక్కలు ప్రతినెలా వేసే పోలియో చుక్కలకు అదనమని పేర్కొన్నారు. యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ఏ ఒక్క బిడ్డ మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని మాట్లాడుతూ 21న బూత్ వద్ద వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారన్నారు. కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ అన్నపూర్ణ, డాక్టర్ బి ఎస్ ఎస్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ సుజాత, సూపర్‌వైజర్ శాస్త్రి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ విభాగంలో నెలకు రూ.12,500, ఎస్జీటీ విభాగంలో నెలకు రూ.10వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వబడుతుందని తెలిపారు. గుంటూరు జిల్లాలోని 54 స్కూల్ అసిస్టెంట్, మూడు ఎస్జీటీ పోస్టుల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పని చేసేందుకు అర్హత గల అభ్యర్థులు డీఈవో బ్లాగ్ స్పాట్.కామ్ సైట్‌లో పొందుపర్చిన దరఖాస్తును పూర్తి చేసి, ప్రింటవుట్ కాపీలతో పాటు ధ్రువపత్రాలను సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు ఈనెల 5వ తేదీలోపు అందజేయాలని సూచించారు. ఖాళీల వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచామని, పెనుమాకలో రెండు ఉర్దూ పోస్టులు మినహా మిగిలిన పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

పట్టణ పోలీసులు రికవరీ చేసిన ద్విచక్రవాహనాలు

మంగళగిరి టౌన్: మంగళగిరి నగరంలో కొద్ది కాలంగా ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని మంగళగిరి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సేకరించిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన వెంకటరెడ్డి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలసి విజయవాడలోని పటమటలో నివాసముంటున్నాడు. వంటపని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. జీవనం కష్టంగా ఉండడంతో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడ్డాడు. కొన్ని నెలల కిందట మంగళగిరిలో ఓ ద్విచక్రవాహనాన్ని చోరీ చేసి పారిపోయాడు. పట్టణ పోలీసులు సీసీ కెమెరా పుటేజ్ ద్వారా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసుల విచారణలో విజయవాడలో మూడు ద్విచక్రవాహనాలు, మంగళగిరిలో మూడు ద్విచక్రవాహనాలు చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు సమాచారం. కొన్ని రోజులుగా ఎలాంటి దొంగతనాలకు పాల్పడడం లేదని, తన దగ్గర ఉన్న సొమ్ముతో ఆటో కొనుక్కుని జీవనం సాగిద్దామని భావించినట్లు నిందితుడు పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

శివాలయం కేశఖండనశాలలో వ్యక్తి మృతి



పెదకాకాని: శివాలయం కేశఖండన శాలలో క్షౌ రవృత్తి చేస్తున్న కొమ్మూరి సదాశివరావు (65) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానంలోని గత కొంత కాలంగా తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కొమ్మూరి సదాశివరావు క్షౌ రవృతిని కొనసాగిస్తున్నాడు. ఏళ్ళ తరబడి వారసత్వంగా వస్తున్న వృత్తిలో కొనసాగుతున్న ఆయనకు మంగళవారం హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో అక్కడే కుప్పకూలి మరణించాడు. శివాలయంలో సంప్రోక్షణ అనంతరం పూజా కార్యక్రమాలు కొనసాగించారు.

అగ్నిప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రెంటచింతల: మండలంలోని పాలువాయి జంక్షన్ సమీపంలో బయో డీజిల్ బంక్‌లో నవంబర్ 23న జరిగిన భారీ అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగం భాగ్యారావు (52) మంగళ వారం మృతి చెందాడు. పాలువాయి జంక్షన్ సమీపంలో బయోడీజిల్ దుకాణంలోని స్టీల్ క్యాన్‌లకు బయో డీజిల్ ట్యాంకర్ వచ్చి బయోడీజిల్ నింపుతుండగా ఇన్వర్టర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో రషీద్(30) అక్కడికక్కడే అగ్నికి ఆహుతైన విషయం పాఠకులకు తెలిసిందే. బయోడీజిల్ దుకాణానికి 10 అడుగుల బయట ఉన్న భాగ్యారావుకు మంటలు అంటుకోవడంతో అక్కడ ఉన్నవారు అతనిని రోడ్డు వద్దకు లాగి దుస్తులు తీసివేయడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే భాగ్యారావును అంబులెన్స్ ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లి అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్ల ప్రవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు మృతి చెందినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

■ కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq. Yards గజాల site గల 10,000+Sq. Feet విల్లా అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 99662 28370

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారాం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును ✆ 8790741166

WANTED

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM M/F నర్సింగ్ స్టాఫ్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వసతి కలదు. ✆ 91339 19291

■ పేరేచర్ల, గుంటూరు, జంగుంట్లపాలెం, ఆటోనగర్, నవభారత్‌నగర్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10 టైర్స్ లారీకి డ్రైవర్ కావలెను. వయసు: 45–70 ✆ 73867 43664

■ గుంటూరులో గల కాలేజ్ నందు పనిచేయుటకు ఆటో మరియు కారు నడుపుటకు డ్రైవర్లు కావలెను. తగిన లైసెన్స్ కల్గి ఉండవలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8122461164, 9440681862

■ వెంటనే కావలెను. Ltd కంపెనీల్లో కం॥ ఆపరేటర్స్,రిసెప్షనిస్ట్,అకౌంటెంట్స్,టెలికాలర్స్, సూ॥వైజర్స్,ఆఫీస్‌బాయ్స్,ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ కావలెను.10th-PG,జీ:10-25. ✆7993976590

■ కృష్ణసాయి క్లాత్ శారీస్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్‌గా స్త్రీ/పు కావలెను, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 4/1 అశోక్‌నగర్, గుంటూరు. 98855 13844

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో సేల్స్ మేనేజర్స్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. ఆన్‌రోల్ 30k శాలరీ ఇన్సెంటివ్+ కమీషన్ P/T స్త్రీ/పు 9849839400, 9032592584

■ చిలకలూరిపేట పరిధిలోని రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7097972927, 7032809961

■ ఉద్యోగ అవకాశం డిగ్రీ పూర్తిచేసిన వారికి ఫీల్డ్ వర్క్ (Field Work) కోసం వయస్సు: 30 సంవత్సరాల లోపు వారు సంప్ర॥ +81 8800629648. RSJ Inspection Service Ltd

■ వంట మాస్టర్లు భార్యభర్తలు వెంటనే కావలెను. వసతి సౌకర్యం కలదు. వరంగల్ సిటీ లోని ప్రైవేటు మెడికల్ కాలేజీలో వంట చేయుటకు సంప్ర: 9390809999, 9849235255.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు
7075167663
7075167541

క్లుప్తంగా

మాదక ద్రవ్యాల సరఫరాను నిర్మూలించాలి

మంగళగిరి టౌన్: గంజాయి, డ్రగ్స్ సరఫరాను పూర్తిగా నిర్మూలించాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. కాజా గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గంజాయి మాఫియాను అరికట్టాలని కోరుతూ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి మాఫియా హత్యాకాండలో మరణించిన కామ్రేడ్ పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పూర్తిగా గంజాయి మాఫియాను అరికడతామని చెప్పినప్పటికీ ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరి, గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, ఝూన్సీ, అరుణ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు మోటారు చోరీ

దుగ్గిరాల: పాఠశాలలో చేతిపంపు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారు చోరీ చేశారని దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.శోభాదేవి తెలిపారు. మంగళవారం ఆమె ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. శనివారం గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్ల వద్ద గల చేతిపంపు మోటారును చోరీ చేశారని.. సంబంధిత దృష్యాలు సీసీ కెమెరాలో నమోదు అయ్యాయని తెలిపారు. సోమవారం పాఠశాలను పరిశీలించగా విద్యుత్ మోటారు దొంగిలించారని.. దాని విలువ సుమారు రూ.4,500 ఉంటుందని అన్నారు. పోలీసులు దర్యాప్తు జరిపి మోటారును ఇప్పించవలసిందిగా ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యార్థులకు చలి రక్షణ టోపీల పంపిణీ

దుగ్గిరాల: బాలుర వసతి గృహం విద్యార్థులకు చలి నుంచి రక్షణ పొందే టోపీలను అందించామని టి.రామస్వామి యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుగ్గిరాల ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ నిర్వహించారు. విద్యార్థులు ఆటలు, చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించాలని రామస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డెన్ నాగేశ్వరరావు, జెట్టి బాలరాజు, అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు, నాగయ్య, సుభాని, హనుమాన్, శ్రీను, శ్రీధర్ బాబు, గణేష్, కొండయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధి పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న పోటీలను మంగళవారం తెనాలి డివిజన్ ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఈవో జి.శాంతకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయినీలకు త్రోబాల్ పోటీలు.. ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో డి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అనంత శివ, తాడేపల్లి మండలానికి సెలెక్ట్ అయిన త్రోబాల్, క్రికెట్ టీమ్‌ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యను పరిష్కరించాలి

తాడేపల్లి రూరల్: కార్మికుల కష్టంతో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.కోట్లు సంపాదించిందని ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ విమర్శించారు. బ్రహ్మానందపురం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 364 రోజులకు చేరుకున్నాయి. దీంతో దీక్షా శిబిరాన్ని నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, బూరుగ అంకయ్య, వై.సాంబశివరావులతో కలిసి స్టీవెన్ ప్రారంభించారు. కార్మికుల కష్టాన్ని యాజమాన్యం దోపిడీ చేసిందని నాయకులు విమర్శించారు. దీక్షల్లో పిచ్చయ్య, నాగేశ్వరరావు, యహోషువా, సాంబశివరావు, సూర్యప్రకాష్ కూర్చున్నారు. కార్యక్రమంలో గురవయ్య, శివకుమారి, ఇజ్రాయేల్, దార్ల శ్రీనివాసరావు, మాణిక్యరావు, సువర్ణ, శారద, శారమ్మ, రమాదేవి, రిబ్కా, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల పరిరక్షణ అందరి బాధ్యత

పీపీపీ నిర్ణయాన్ని విరమించుకోవాలి

సేకరించిన సంతకాల ప్రతులను వేమారెడ్డికి అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మంగళగిరి టౌన్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడం అందరూ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు పిలుపునిచ్చారు. మంగళగిరి మండల పరిధి ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా సేకరించిన పత్రాలను ఎమ్మెల్సీ మురుగుడు, వేమారెడ్డి, చిల్లపల్లిలకు పార్టీ నాయకులు మంగళవారం అందజేశారు. మంగళగిరి మండల పరిధి పెదవడ్లపూడి గ్రామ అధ్యక్షులు భరత్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారంతో పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావులు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రైవేటీకరణతో వైద్యవిద్యను అభ్యసించే పేద విద్యార్థులకు కలిగే నష్టాన్ని, పేద.. మధ్య తరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందని దుస్థితిని ప్రజలకు వివరించడంలో విజయవంతం కావడం అభినందనీయమన్నారు.

పీపీపీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి..

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవోను చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పీపీపీ విధానం ద్వారా ప్రభుత్వం ప్రైవేటుపరంగా మెడికల్ కాలేజీలు నడిపితే పేద విద్యార్థులకు వైద్యవిద్య అందుబాటులో ఉండదన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి చేరితే మెడికల్ సీటును కోట్ల రూపాయలు పెట్టి కొనాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మెడికల్ కాలేజీలను ప్రభుత్వం నిర్వహిస్తే మెడికల్ సీట్ల నుంచి అనుబంధ ఆసుపత్రి వరకూ ప్రజలకు సేవలు సక్రమంగా అందుతాయని వివరించారు.

పేదలకు సౌకర్యంగా..

పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు పేదల కుటుంబాల్లోని విద్యార్థుల డాక్టర్ కల నెరవేర్చేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని పార్టీ నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు షాలిని, అగస్టీన్, బాజీ సైదా, దుర్గా నాయక్, క్రాంతి కుమార్, రాహుల్, సుదర్శన్, అబ్బాస్, బాలు, సాంబశివరావు, లాజరు, కరిముల్లా, శ్రీకాంత్, శ్రీను, లక్ష్మణ్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు

దుగ్గిరాల: ఉపాధ్యాయ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని దుగ్గిరాల విద్యావనరుల కేంద్రం నుంచి మంగళవారం వెలువడిన ప్రకటనలో ఆయన వివరాలను తెలిపారు. మండలంలోని పెదపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటు(బయోలాజికల్ సైన్స్) పోస్టు 1, పెదపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో ఎస్‌జీటీ తెలుగు పోస్టు 1 ఖాళీగా ఉన్నాయన్నారు. సదరు ఖాళీ పోస్టులను అకడమిక్ ఇన్‌స్ట్రక్టరుగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు.

అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తును దుగ్గిరాల ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు ఇవ్వాలని.. మరిన్ని వివరాలకు ఎంఈవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు 2026 మే 7వ తేదీ వరకూ విధులు నిర్వహించాలని అన్నారు.

హత్యకేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు

తాడేపల్లి రూరల్: నెల్లూరులో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తున్న పెంచలయ్యను దారుణంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని సుందరయ్య చౌక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ.. పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గంజాయి, డ్రగ్స్ మాఫియాను ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కళారూపాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజా కళాకారుడు పెంచలయ్య అని ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా నాయకులు ఆర్.వి.రాఘవయ్య అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగదీశ్వర్ రెడ్డి, ఈమని రామారావు, ఇమ్మానియేలు, ఎర్రపీరు, రామకృష్ణ, పార్థసారథి, సాంబశివరావు, కొండూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒక కొళాయికి రెండు కనెక్షన్లుగా నమోదు!

రెండు కనెక్షన్లకూ పన్ను చెల్లించాలంటున్న అధికారులు

మంగళగిరి టౌన్: ఉన్న ఒక్క కొళాయి కనెక్షన్‌కు ఎంటీఎంసీ కార్యాలయ రికార్డుల్లో రెండు కొళాయి కనెక్షన్లుగా నమోదు అయ్యిందని.. రెండు కొళాయి కనెక్షన్లకు పన్ను చెల్లించాలని సంబంధిత అధికారులు అంటున్నారని ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషాకు మంగళవారం బాధితుడు వినతి పత్రం అందజేశారు. కొత్తపేటలో నివాసం ఉంటున్న ఎండీ సలీమ్ తన ఇంట్లో ఒక కొళాయి కనెక్షన్ మాత్రమే ఉందని.. కానీ నగరపాలక సంస్థ రికార్డుల్లో రెండు తాగునీటి కొళాయి కనెక్షన్లు ఉన్నట్లు తప్పుగా నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. గత 8 ఏళ్లుగా ఈ సమస్య ఉండడంతో తాగునీటి కొళాయి పన్ను కూడా చెల్లించుకోవడం లేదని తెలిపారు. అదనంగా నమోదైన రెండో కనెక్షన్‌ను రద్దు చేసి ఒక కనెక్షన్‌కు సంబంధించిన బిల్లు చెల్లిస్తామని చెబుతున్నా, అధికారులు మాత్రం రెండింటి బిల్లులు చెల్లించాల్సిందేనని చెబుతున్నారని బాధితుడు పేర్కొన్నారు. ఇదే సమస్య పలువురు ఎదుర్కొంటున్నారని కమిషనర్‌కు వివరించారు.

5న పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే

దుగ్గిరాల: మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ డేను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని దుగ్గిరాల ఎంఈవో కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో ఆయన వివరాలను వెల్లడించారు. మండలంలోని 52 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డేను 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలి

ఫిరంగిపురం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మండలంలో గృహాలు లేనివారు నూతన గృహాలు నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో పి.శివ సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. గ్రామీణ ఆవాస్ సర్వే 2025 యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు గ్రామ సచివాలయంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించాలని.. బుధవారం(నేడు)తో దరఖాస్తు గడువు పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మంగళగిరి టౌన్: చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళగిరి నగర పరిధిలోని చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శాఖా డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఉచిత కరెంటు, రూ.25 వేల స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 200 విద్యుత్ యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు ఇస్తామని 2024లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఆ ఉచిత కరెంటు జీవో వచ్చినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని, సహకార సంఘాల బకాయిలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మల్లికార్జునరావు, రామారావు, దుర్గాప్రసాద్, సీతా రామాంజనేయులు, హేమ సుందరరావు, గుంటి రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ ఆపాలంటూ రక్షా తోరణాలు

మిద్దె సెంటర్‌లో రక్షా తోరణాలు కట్టేందుకు వచ్చిన తెనాలి రోడ్డు విస్తరణ బాధితులు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో తెనాలి రోడ్డు విస్తరణ ఆపాలని పట్టణ పరిధి మిద్దె సెంటర్‌లో గల హనుమంతుని మిద్దెకు మంగళవారం తెనాలి రోడ్డు విస్తరణ బాధితులు రక్షా తోరణాలు కట్టారు. అనంతరం హనుమంతుని మిద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన తమలపాకు తోరణాలు కట్టి శతాబ్దాలుగా ప్రజలకు రక్షణగా నిలుస్తున్న ఈ పవిత్ర స్థలాన్ని రోడ్డు విస్తరణ పనుల నుంచి కాపాడాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి రోడ్డు విస్తరణ బాధితులు మాట్లాడుతూ.. తమను సంప్రదించకుండా, అభ్యంతరాలు తీసుకోకుండా గెజిట్ తీసుకురావడం అన్యాయమని అన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా తీసుకువచ్చిన గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. తెనాలి రోడ్డును 60 అడుగుల విస్తరణ చేసినట్లయితే వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మలుపులతో కూడిన తెనాలి రోడ్డు 60 అడుగుల విస్తరణకు అనుకూలం కాదని.. ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెనాలి రోడ్డు చేనేత వ్యాపార పరిరక్షణ, విస్తరణ బాధితుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పెంచలయ్య హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు

దుగ్గిరాల: ప్రజా నాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ కొట్టివిడి పెంచలయ్య హత్యకు నిరసనగా సీపీఎం నాయకులు మంగళవారం మండలంలోని చిలువూరు గ్రామంలో కొవ్వొత్తుల నిరసన చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల నిరసన తెలిపిన సీపీఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడారు. కళల ద్వారా యువతను మేల్కొల్పుతూ గంజాయిని నివారించాలని ప్రచారం చేస్తున్న ఒక కళాకారుడిని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో హత్య చేయడం దారుణమన్నారు. గంజాయి అమ్మే మాఫియా గుండాలు అతి దారుణంగా హత్య చేశారని ఆరోపించారు. పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.జోజి, ఎం.కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, కె.ప్రసాద్, టి.శ్రీనివాసరావు, చిరంజీవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులను కాపాడడం మనందరి బాధ్యత

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

తాడేపల్లి రూరల్: రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అన్నారు. తాడేపల్లి రూరల్ పరిధి కుంచనపల్లిలో ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల మూడో మహా సభను మంగళవారం నిర్వహించారు. ముందుగా రైతు సంఘం జెండాను రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజధాని పేరుతో ఈ ప్రాంతంలో 50 వేల ఎకరాలను తీసుకున్నారని విమర్శించారు. రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ.. తాడేపల్లి మండల ప్రాంతంలో విలువైన, సారవంతమైన భూములు సంవత్సరానికి మూడు పంటలు పండే భూములు ఉన్నాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. తాడేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులుగా మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా అమ్మిశెట్టి రంగారావు, సహాయ కార్యదర్శిగా బొప్పన గోపాలరావు, కమిటీ సభ్యులుగా డోకిపర్తి రాజేంద్రబాబు, బుర్రరాజు, పల్లపాటి సుబ్బారావు, గుంపెన వెంకటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, బొడ్డు సంజీవరావు, అమరా ఉమామహేశ్వరరావు, గోపాలరెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొర్రపోలు ఈశ్వరరెడ్డి, సీఐటీయూ తాడేపల్లి మండల కన్వీనర్ పల్లెకృష్ణ, దొంతిరెడ్డి బుల్లికోటిరెడ్డి, బక్కిరెడ్డి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, కేవీపీఎస్ మండల నాయకులు నాగపోగు విజయరాజు, అమ్మిశెట్టి సుబ్బారావు, బొడ్డు మోహనరావు, అమ్మిశెట్టి ఆదియ్య, కాశీ రాంబాబు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ కార్మికులకు శిక్షణ

మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న సేఫ్టీ ట్రైనింగ్ అధికారులు

తాడికొండ: రాజధాని అమరావతిలో ఏపీ సీఆర్డీయే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న హెచ్‌వోడీ టవర్ల-1, 2 ప్రాజెక్ట్‌లో 'వర్క్ అట్ హైట్, ఫాల్ ఫ్రమ్ హైట్ రెస్క్యూ ఆపరేషన్-స్కాఫోల్డింగ్ సేఫ్టీ ట్రైనింగ్.. మాక్ డ్రిల్‌ను ఏపీ సీఆర్డీయే విజయవంతంగా నిర్వహించింది. భవన నిర్మాణ పనులలో భాగంగా అత్యంత ఎత్తులో నిర్వహించే నిర్మాణ కార్యక్రమాలలో భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, కార్మికులలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని ప్రముఖ భద్రతా సంస్థ అయిన కరం సేఫ్టీ సహకారంతో, హెచ్‌వోడీ టవర్లు 1, 2 నిర్మాణ కాంట్రాక్టర్ షాపూర్‌జీ-పల్లోంజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక ఎత్తులో పనులు చేసే సందర్భాలలో అనుసరించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే పద్ధతులపై కార్మికులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ సీఆర్డీయే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అనిత వాణి, సీఆర్డీయే సీనియర్ ఓహెచ్ఎస్ అధికారి గుడివాడ గోపీకృష్ణ, సీనియర్ లేబర్-ఓహెచ్ఎస్ మేనేజర్లు బోయ శ్రీధర్ రెడ్డి, పీజీఎంసీ ప్రతినిధులు, కాంట్రాక్టర్ సిబ్బంది, కార్మిక బృందం పాల్గొన్నారు.

వర్గ వైషమ్యాలతో ఇబ్బందులంటూ ఫిర్యాదు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

దుగ్గిరాల: దేవరపల్లి అగ్రహారం చర్చిలో ఏర్పడిన వైషమ్య భేదాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దుగ్గిరాల మండలం దేవరపల్లి అగ్రహారం గ్రామంలో వర్గ భేదాలపై పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని స్థానిక మహిళలు మంగళవారం మండల తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. మహిళలు మాట్లాడుతూ.. సుమారు 30 కుటుంబాలు గల గ్రామంలో చర్చిలోని పాస్టర్‌ను మార్చే సందర్భంలో ఏర్పడిన వివాదంలో 15 కుటుంబాలు ఒక వైపునకు రాగా.. మిగిలిన 15 కుంటుంబాలపై వారు వివక్షత చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తి చనిపోయినా చివరి సారిగా చేసే ప్రార్థనకు సైతం రానివ్వడం లేదని.. సండే స్కూల్ పిల్లలను దరిచేరనీయడం లేదని.. 'మిమ్మల్ని వెలివేశాం మా వద్దకు రాకండి' అంటూ సామాజిక వివక్షతకు ఆ 15 కుటుంబాల ప్రజలు పాల్పడుతున్నారని మహిళలు తెలిపారు. ప్రతి శుక్రవారం చర్చిలో నిర్వహించే భోజనాల దగ్గర కూడా తీవ్రంగా పరుష పదజాలం ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామ మహిళలు ఆరోపించారు. జరుగుతున్న పరిణామాల పట్ల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడేపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను తాడేపల్లి పట్టణ టీడీపీ నాయకులు మంగళవారం బాధితులకు అందజేశారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని 8వ వార్డుకు చెందిన జక్కల ప్రమీలకు రూ.42,646లు, 14వ వార్డుకు చెందిన గజ్జర్లపూడి సదానందంకు రూ.30,121లు, 15వ వార్డుకు చెందిన గద్దం వెంకటేశ్వర్లుకు రూ.24,450లు, షేక్ హసీనాకు రూ.20,451ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, నాయకులు కొర్రపాటి రమణ, రవికుమార్, బెజ్జం బాబూరావు, నరసింహారావు, సువర్ణరాజు, బాబూరావు, శివశంకర్, అశోక్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

మంగళగిరి టౌన్: ఇల్లు లేని పేదలకు రెండు సెంట్ల స్థలాన్ని మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి మండల కాజా గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మహా సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చంద్రబాబు సర్కార్ ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ ఆచరణ కాలేదని విమర్శించారు. ఏన్నో ఏళ్లుగా చెరువు, పోరంబోకు భూముల్లో, ఫారెస్ట్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని.. లంక భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా రెహమాన్



తాడికొండ: గ్రామ సచివాలయం వార్డు సచివాలయం డిప్యూటీ ఎంపీడీవోగా మహమ్మద్ అతుక్కుల్ రెహమాన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కంతేరు గ్రామ కార్యదర్శిగా పనిచేసిన ఆయనకు పదోన్నతి రావడంతో ఇదే మండలంలో జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా విధులు కేటాయించారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

చినకాకానిలో అవగాహన కలిగిస్తున్న కళాశాల విద్యార్థులు

మంగళగిరి టౌన్: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వాహనదారులకు మంగళవారం హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళగిరి మండల పరిధి చినకాకాని జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ఉపయోగించాలని కోరారు. అనంతరం చినకాకాని గ్రామంలో హెల్మెట్‌తో ప్రయాణం సురక్షితం అనే నినాదాలతో ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రేమ్‌దాస్, కళాశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సురేష్ అన్నారు. ఫిరంగిపురం గ్రామశివారులో మంగళవారం సీఐ శివరామకృష్ణ ఆదేశాలతో పోలీస్ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. పలు ద్విచక్రవాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యం గొప్ప బహుమతి.
సంతృప్తి గొప్ప సంపద.
విశ్వాసం గొప్ప అనుబంధం.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 3 డిసెంబర్ 2025

వెనిజులాపై ట్రంప్ పంజా

మొన్నటివరకూ నోబెల్ శాంతి బహుమతి కోసం తెగ తాపత్రయపడిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడు యుద్ధవీరుడి అవతారమెత్తారు. మాదకద్రవ్యాల అడ్డాగా మారి అమెరికా వినాశనానికి కంకణం కట్టుకున్నదని ఆరోపిస్తూ దక్షిణ అమెరికా దేశమైన వెనిజులాపై కత్తులు నూరుతున్నారు. అక్కడ 'కార్టెల్ ఆఫ్ సన్స్' అనే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఉన్నదని ప్రకటించి, దాన్ని నిషేధించారు. అదంతా అబద్ధమని వెనిజులా చెబుతోంది. మొన్న ఆగస్టు నుంచి కరీబియన్ దీవులకు 10,000 మంది సైనికులనూ, అతి పెద్ద విమాన వాహక నౌకనూ, క్షిపణులు వగైరా ఆయుధ సామగ్రినీ తరలించిన అమెరికా ఆ మరుసటి నెల 2న వెనిజులా నుంచి పోతున్న పడవలపై దాడి చేసి 11 మందిని హతమార్చింది. ఇవి మాదకద్రవ్యాలు తరలిస్తున్నాయని ఆరోపించింది. ఆ సాకుతోనే 22 దాడుల్లో 83 మంది ప్రాణాలు తీసింది. ఇందులో ఏ ఉదంతానికీ అమెరికా దగ్గర సాక్ష్యాధారాలు లేవు. ఈమధ్య వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ట్రంప్ ఫోన్ చేసి అధికారం వదిలిపెట్టి దేశం వదిలి పారిపోవాలని హెచ్చరించారు. వెనిజులా గగనతలాన్ని మూసివేసినట్టు ప్రకటించారు.

తాజాగా బయటపడిన వీడియో ట్రంప్ ప్రభుత్వ హంతక మనస్తత్వాన్ని తెలియజేస్తోంది. దాడిలో పడవలోని 9 మంది ప్రయాణికులు చనిపోగా, ఇద్దరు బతికి బయటపడ్డారు. వెనువెంటనే మళ్లీ దాడిచేసి ఆ ఇద్దర్నీ కూడా చంపేశారు. మొదట్లో ఆ దాడి గురించి అతిశయోక్తులు చెప్పిన ట్రంప్, వీడియో బయటపడగానే స్వరం మార్చారు. పడవలోని వారందరినీ చంపేయమని రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ ఆదేశించటం వల్లే ఇలా చేశామని సైనికాధికారులు చెబుతుండగా, అలా చెప్పలేదని హెగ్సెత్ అంటున్నారు. అది తప్పేనన్నట్టు ట్రంప్ సంజాయిషీ ఇస్తున్నారు. ఈ ఉదంతంపై రిపబ్లికన్లలోనే విభేదాలు బయల్దేరాయి. ప్రతినిధుల సభ అనుమతి లేకుండా దండయాత్రకు అసలు ఎలా దిగుతారంటూ డెమోక్రాట్లు, రిపబ్లికన్లు నిలదీస్తున్నారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు మొదలుకాబోతోంది.

సంక్షోభాన్ని సృష్టించటం, ఒక సార్వభౌమాధికార దేశం ప్రమాదకరంగా పరిణమించిందని ఆరోపించటం, ఆ సాకుతో దురాక్రమణకు ప్రయత్నించటం అమెరికాకు అలవాటు. వేరే దేశం గగనతలాన్ని మూసేసినట్టు చెప్పటం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధం. సమస్యలుంటే, సాక్ష్యాధారాలుంటే దౌత్యపరంగా పరిష్కరించుకోవటానికి ప్రయత్నించాలి. నిజానికి వెనిజులాపై అమెరికా కడుపుమంట ఈనాటిది కాదు. అక్కడి భూగర్భంలో చమురు, సహజవాయు నిక్షేపాలు, వజ్రాలు, బంగారం వగైరాలున్నాయి. బహుళజాతి సంస్థల ద్వారా వాటిని కైంకర్యం చేస్తూ వచ్చిన అమెరికాకు 1999లో తొలిసారి హ్యూగో చావెజ్ రూపంలో ఆటంకం ఎదురైంది. ఆయన అధికారంలోకొచ్చిన వెంటనే దాన్నంతటినీ ఆపేశారు. అప్పటినుంచి ఏదో వంకన వెనిజులాను హస్తగతం చేసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తోంది. చావెజ్ అనారోగ్యంతో మరణించాక 2013లో అధికారంలోకొచ్చిన మదురోను ఇబ్బందిపెట్టని రోజంటూ లేదు. క్రితంసారి ఏలుబడిలో ట్రంప్, వెనిజులా నుంచి పారిపోయివచ్చిన జువాన్ గైదోను దేశాధ్యక్షుడిగా ప్రకటించి భంగపడ్డారు. అక్కడ జరిగిన ఎన్నికలు అప్రజాస్వామికమంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఆ గైదో ఏమయ్యాడో తెలియదు. ఈసారి మాదకద్రవ్యాల సాకుతో కత్తిగట్టారు.

ట్రంప్‌కు మాదకద్రవ్యాలు అరికట్టే ఉద్దేశం ఉందా? ఉంటే కొకైన్ తరలింపు కేసులో నిరుడు అమెరికా కోర్టు 45 ఏళ్ల శిక్ష విధించిన హోండురస్ మాజీ అధ్యక్షుడు జువాన్ ఓర్లాండోకు క్షమాభిక్ష పెడతామని గతవారం ట్రంప్ ఎలా చెప్పగలిగారు? వెనిజులాపై సైనిక చర్యకు 70 శాతం మంది అమెరికన్లు వ్యతిరేకమని సీబీఎస్ సర్వే వెల్లడించింది. సైనిక జోక్యం పేరిట ఇప్పటికే అమెరికా ఆర్థిక వ్యవస్థ గుల్లయిందని, వాటి జోలికి పోవద్దని మెజారిటీ అమెరికన్లు కోరుకుంటున్నారు. నిజానికి అలాంటి హామీతోనే ట్రంప్ అధికారంలోకొచ్చారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేస్తానంటూనే మరో యుద్ధానికి అంకురార్పణ చేస్తున్న ట్రంప్ పోకడ ప్రమాదకరం. అమెరికాకు మాత్రమే కాదు, ప్రపంచానికే ఇది పెను ముప్పు. దీన్ని తక్షణం కట్టిపెట్టాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** శు.త్రయోదశి ప.10.05 వరకు తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** భరణి సా.4.53 వరకు తదుపరి కృత్తిక, **వర్జ్యం:** తె.4.02 నుండి 5.31 వరకు (తెల్లవారితే గురువారం), **దుర్ముహూర్తం:** ప.11.34 నుండి 12.18 వరకు, **అమృత ఘడియలు:** ప.12.21 నుండి 1.52 వరకు.

సూర్యోదయం : 6.18
సూర్యాస్తమయం: 5.20
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

సోషల్ టాక్

కలిసి లేకున్నా...

మా అమ్మ అంటూ ఉండేది, "కలిసి సంతోషంగా లేని తల్లితండ్రుల దగ్గర పెరిగే బిడ్డ కన్నా, విడిపోయి సంతోషంగా ఉన్న తల్లితండ్రుల ఆదరణలో ఉన్న బిడ్డ ఆత్మవిశ్వాసంతో ఎదుగుతుంది" అని! నేను నా విడిపోయిన తల్లిదండ్రుల దగ్గర స్వేచ్ఛగా, స్వతంత్రంగా పెరిగాను.

– కొంకణా సేన్ శర్మ, నటి

అవరోధాలు

మన ప్రయత్నాలకు అడ్డంకులు ఉంటాయి. మనపై సందేహాలు ఉంటాయి. మనం చేసే తప్పులూ ఉంటాయి. ఎన్నున్నా, కష్టపడితే మనం విజయం సాధించటం ఖాయం. కఠోర సాధన మన దూకుడును తగ్గించి, మనల్ని ప్రశాంతంగా గెలుపు వైపు నడిపిస్తుంది.

– మిథాలీ రాజ్, మాజీ క్రికెటర్

మంచి-చెడు

మీరు చూసిన మంచిని మీలోనే ఉంచుకోకండి. పది మందికీ పంచండి. పది చోట్లకు విస్తరింపజేయండి. మీకేదైనా చెడు కనిపిస్తే దానిని మీలోకి తీసుకోకండి. దాని గురించి ఎక్కడా అనకండి. జీవితం విలువైనది. మంచితనంతో ఆ విలువను మరింతగా పెంచండి.

– హెచ్.ఎల్. దత్తు, భారత మాజీ సీజేఐ

సవాళ్లు

ప్రయత్నం శిఖరాగ్రాన్ని తాకినప్పుడు దాని ముందు లక్ష్యం చాలా చిన్నదిగా కనిపిస్తుంది. కృషిలో నిజాయతీ ఉన్నప్పుడు ఎదురైన ప్రతి సవాలునూ, జీవితంలోని ప్రతి దశనూ విజయంగా మలుచుకోవచ్చు. భారతీయ మహిళలే ఇందుకు నిదర్శనం.

– మమతా చంద్రాకర్, 'పద్మశ్రీ' పొందిన గాయని

జాగృతం

కళ రాజకీయ రహితంగా ఉండాల్సిన పని లేదు. సమకాలీన పరిస్థితులకు ప్రతిస్పందనగా ఉండటం అన్నది కళకు పరిపూర్ణతను తెస్తుంది. మానవాళిని జాగృతం చేయటం కళ పరమార్థం అయినప్పుడు సామాజిక స్పృహ లేకుండా ఆవిర్భవించే కళకు కళగా మాత్రమే విలువ ఉంటుంది.

– ఆర్. శివకుమార్, ఆర్ట్ హిస్టారియన్

కొలమానం



సంవత్సరాలు గడిచే కొద్దీ విజయం పట్ల నా అవగాహన మారిపోతూ వచ్చింది. నా దృష్టిలో విజయం అంటే ఇప్పుడు పేద ప్రజల జీవితాల నాణ్యతను మెరుగు పరచగలగటమే! వారి సంతోషమే నా విజయానికి కొలమానం. వారి సంతృప్తే నాకు స్ఫూర్తి.

– జో మాడియత్, సోషల్ ఆంత్రప్రెన్యూర్

విజయానికి వైఫల్యమే ఇంధనం

విశ్వ గురు

అమెరికా రెండుసార్లు ఒలింపిక్ స్వర్ణ పతకాలు, 'ఫీఫా' వరల్డ్ కప్ సాధించడంలో అబీ వోమ్‌బాక్ కీలక పాత్ర వహించారు. 2015లో మహిళల ప్రపంచ కప్ గెలిచిన తర్వాత రిటైరయ్యారు. న్యూయార్క్‌లోని బర్నార్డ్ మహిళా కళాశాల పట్టభద్రులను ఉద్దేశించి ఆమె చేసిన ప్రసంగ సంక్షిప్త పాఠం:

విద్యార్థినులారా! దీన్ని అథ్లెట్లు బాగా అర్థం చేసుకోగలరు. వైఫల్యానికి సిగ్గు పడనవసరం లేదు. అదొక శక్తినిచ్చే సాధనం. ఆవిరి యంత్రానికి అవసరమైన బొగ్గు లాంటిది.

నేను జాతీయ యువ జట్టులో ఉన్నపుడు 'నా హీరో' మియా హ్యామ్‌తో కలసి ఆడాలని కలలు కనేదాన్ని. ఒకసారి జాతీయ జట్టు లాకర్ రూమును చూసే అవకాశం లభించింది. అపుడు నన్ను ఆకట్టుకున్నది ఆమె చేసిన ప్రాక్టీసును పట్టి చూపే ఆమె షూల కింది భాగానికి అతుక్కున్న గడ్డి పరకలు కావు. లాకర్ల పైనున్న వారి పేర్లు, వేలాడుతున్న నంబర్లు కూడా కాదు. అది ఎవరో తలుపు పక్కన టేపుతో అతికించిన పోస్టరు. మైదానంలోకి వెళ్ళే ప్రతి క్రీడాకారిణి దృష్టినీ ఆకర్షించే విధంగా దాన్ని అమర్చారు. అది వారి కడపటి ఘన విజయాన్ని చూపే చిత్రమని మీరు అనుకోవచ్చు. లేదా పోడియంపై నిలుచుని స్వర్ణ పతకాలు స్వీకరించినదని అనుకోవచ్చు. కానీ అది వారి చిరకాల ప్రత్యర్థి నార్వే జాతీయ జట్టు 1995 ప్రపంచ కప్‌లో అమెరికాను ఓడించిన తర్వాత చేసుకున్న సంబరాన్ని చూపే పోస్టరు. ఆనాడే గ్రహించాను: మైదానంలోనైనా, జీవితంలోనైనా విఫలమైనపుడు అది రేకెత్తించిన భావాలను, వైఫల్యం నేర్పిన పాఠాలను నా శక్తిగా మలచుకుంటూ ముందుకు సాగిపోవాలని!

> పడిన ఆ ఒక్క గోల్ వెనుక జట్టులో ప్రతి సభ్యురాలు, కోచ్, చేసిన ప్రతి ప్రాక్టీసు, ప్రతి పరుగు, ప్రతి సందేహం, చివరకు ప్రతి వైఫల్య ప్రభావం కూడా ఉందని మరచిపోకూడదు.

విజయంలో వైఫల్యం పాత్ర

విద్యార్థినులారా! బాగా గుర్తు పెట్టుకోండి. ఒకసారి విఫలమైనందుకు తదుపరి అవకాశాలను చేజార్చుకోకండి. మనల్ని పక్కన పెట్టినంత మాత్రాన పరువు పోయినట్లు కాదు. మనం అత్యధిక సంఖ్యలో గోల్స్ చేసినవాళ్ళం అనుకుందాం. ఇంచుమించు ప్రతి కేటగిరీలోనూ జాతీయ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాం అనుకుందాం. కానీ, ఒకానొక సందర్భంలో, ప్రపంచకప్ లాంటి పెద్ద పోటీలో మనకు ఆడే అవకాశం ఇవ్వకపోవచ్చు. అది మనల్ని బాధిస్తుంది. అంతటితో మన పని అయిపోలేదని గుర్తుంచుకోవాలి. జీవితం మిమ్మల్ని ఒక్కోసారి పక్కన కూర్చోబెడితే కూర్చోండి. కానీ, అక్కడ నుంచి నేతృత్వం వహించే అవకాశాన్ని చేజార్చుకోవద్దు. కడచిన ప్రపంచ కప్ గెలవడానికి 'బెంచి నుంచి' నేనిచ్చిన మద్దతు, చాంపియన్ షిప్ గెలవడానికి అవసరమైన విశ్వాసాన్ని ఇచ్చాయని జట్టులో తోటి సభ్యులు నాతో అన్నారు. బెంచి మీద ఉన్నపుడు మీరు వారితో కెప్టెన్‌గా వ్యవహరించకపోతే, మైదానంలో తమ నాయకురాలిగా అంగీకరించరు. ప్రతిచోటా నాయకురాలిగా ఉండాలి.

మీరు ఎక్కడ ఉన్నా, అక్కడే అగ్ర భాగాన నిలవండి. తొంభై నిమిషాలపాటు సాగే ప్రతి ఫుట్ బాల్ మ్యాచ్‌లోనూ అద్భుతమైన క్షణాలు కొన్ని ఉంటాయి. బంతి కీపర్‌ను దాటి నెట్‌ను తాకితే గోల్ కొట్టినట్లు! గోల్ కొడితే అన్నీ సక్రమంగా కుదిరినట్లు లెక్క. బంతి ఒకరి నుంచి ఒకరికి సక్రమంగా పాస్ అవ్వాలి. దాన్ని తన్నుకుంటూ గుర్రంలా పరుగెత్తాలి. ప్రతి క్రీడాకారిణీ సరైన సమయానికి సరైన చోట ఉండాలి. పడిన ఆ ఒక్క గోల్ వెనుక జట్టులో ప్రతి సభ్యురాలు, కోచ్, చేసిన ప్రతి ప్రాక్టీసు, ప్రతి పరుగు, ప్రతి సందేహం, చివరకు ప్రతి వైఫల్య ప్రభావం కూడా ఉందని మరచి పోకూడదు.

అందరికోసం అందరం!

ప్రతి మహిళా చాంపియన్‌గా అవతరించే విధంగా మనం ఒకరికొకరం తోడ్పడాలి. అది మనకు కష్టమే కావచ్చు. జట్టులో చోటు కోసం మనం మరో మహిళతోనే పోటీపడవలసి వస్తుంది. అలా తలపడటం సృష్ట్యాది నుంచీ ఉంది. కొరతను మన లోపల, మన మధ్యన సృష్టించారు. ఈ కొరతకు మనం బాధ్యులం కాము. కానీ, అది మన సమస్య. కొరత ఉన్న చోటల్లా మహిళలకు అవకాశాలు పుష్కలంగా సృష్టించగలిగిన శక్తి మన చేతుల్లోనే ఉంది. ప్రపంచంలోకి అడుగిడబోతున్న మీరు ఒకరి గొంతును ఒకరు బిగ్గరగా వినిపించండి. నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో మహిళలకు, ముఖ్యంగా అన్ని వర్ణాల మహిళలకు, బడుగు వర్గాల నుంచి వచ్చినవారికి స్థానం కోసం డిమాండ్ చేయండి.

అమెరికాలో ఒక శ్వేతజాతి పురుషుడు చేసే పనికి ఒక డాలర్ దక్కుతున్నప్పుడు, దానితో పోల్చితే మహిళకు దక్కేది 80 సెంట్లే! అదే నల్లజాతి మహిళకైతే 63 సెంట్లే!! ఇక లాటిన్ అమెరికన్లకు వచ్చేది కేవలం 54 సెంట్లు. ఈ అంతరం గురించి ప్రశ్నించాలి. చరిత్రలో ఈ క్షణం మన నాయకత్వాన్ని కోరుకుంటోంది. అవకాశాన్ని ఇవ్వాలని అడగండి. జాబ్ కోసం డిమాండ్ చేయండి. పక్కనున్న అబ్బాయి కిస్తున్న పారితోషికంతో సమానమైన పారితోషికం కోసం పట్టుబట్టండి. పదోన్నతి, మైక్రోఫోన్‌లను అడగండి. నేను గడించుకున్న గౌరవాన్ని నాకివ్వమని డిమాండ్ చేయండి.

వ్యక్తిత్వమే మనం!

చివరగా, సాకర్ నుంచి నిష్క్రమించిన తర్వాత, నేను నేర్చుకున్న అత్యంత ముఖ్యమైన పాఠాన్ని మీకు చెప్పదలచుకున్నాను. రిటైరైనపుడు, నన్ను స్పాన్సర్ చేస్తూ వచ్చిన గేటరేడ్ ఒక వాణిజ్య ప్రకటనకు ప్లాన్ చేసి, నన్ను ఆశ్చర్యపరచింది. 'నన్ను మరచిపోండి' అన్నదే దాని సారాంశం. నేను నా జీవితాన్ని ఏ క్రీడకు అంకితం చేశానో, నా వారసత్వం ఆ క్రీడ భవిష్యత్ విజయాలకు పూచీ నివ్వాలని కోరుకుంటున్నానని వారికి తెలుసు. నన్నే తలచుకుంటూ కూర్చోకుండా ఉంటేనే, నా వెనుక వచ్చిన క్రీడాకారిణులు రికార్డులను బద్దలు కొడతారు. చాంపియన్ షిప్‌లు గెలుస్తారు. క్రీడను కొత్త శిఖరాలకు తీసుకువెళతారు. ఆ కమర్షియల్ షూటింగ్‌లో పాల్గొన్నప్పుడు నా కళ్ళు చెమర్చాయి.

> సాకర్ నన్ను తీర్చిదిద్దలేదు. సాకర్‌కు నా వ్యక్తిత్వాన్ని అద్దాను. మనం చేసే పని మనల్ని నిర్వచించదు. మన వ్యక్తిత్వమే మనల్ని ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలబెడుతుంది.

రిటైరైన తర్వాత, కొత్త జీవితానికి శ్రీకారం చుట్టాను. గ్లెనాన్‌ను పెళ్ళి చేసుకున్నాను. ముగ్గురు పిల్లలకు తల్లినయ్యాను. వ్యాపార సంస్థకు యజమానినయ్యాను. ఉద్యమకారిణిగా మారాను. నా పదేళ్ళ కూతురు ఉన్న జట్టుకు కోచింగ్ ఇచ్చి, వారిని విజేతలుగా తయారు చేశాను. కానీ, నేను ఇప్పటికీ అబీ వోమ్‌బాక్‌నే! చేపట్టిన పనిలో 100 శాతం అంకిత భావాన్ని కనబరుస్తాను. తదుపరి తరానికి మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ప్రతి రోజూ పోరాడతాను. సాకర్ నన్ను తీర్చిదిద్దలేదు. నేను సాకర్‌కు నా వ్యక్తిత్వాన్ని అద్దాను. మనం చేసే పని మనల్ని ఎన్నడూ నిర్వచించదు. మన వ్యక్తిత్వమే మనల్ని ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలబెడుతుంది. మీకు ఉన్నదానికి కృతజ్ఞతతో ఉండండి, కానీ మీరు అర్హమైనదాన్ని కచ్చితంగా డిమాండ్ చేయండి.

వైద్యచరిత్రను మలుపు తిప్పిన రోజు

టైమ్ మిషన్



డా॥ క్రిస్టియన్ బర్నార్డ్

1967 డిసెంబర్ 3: ప్రపంచంలో తొలి గుండె మార్పిడి శస్త్రచికిత్స

నేడు ప్రపంచ వైద్య చరిత్రను మలుపు తిప్పిన రోజు. మొదటి సారిగా ఒక మనిషి గుండెను మరో మనిషికి అమర్చిన దినం! మొత్తం ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ చికిత్స దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో జరిగింది. ఆపరేషన్ నిర్వహించింది అమెరికాలో శిక్షణ పొందిన డాక్టర్ క్రిస్టియన్ బర్నార్డ్. రోడ్డు ప్రమాదంలో తలకు గాయం తగిలి బ్రెయిన్ డెడ్ అయిన డెనిస్ డెర్వల్ అనే 25 ఏళ్ళ యువతి గుండెను లూయిస్ వాష్కాన్‌స్కీ అనే 53 ఏళ్ళ వ్యాపారికి అమర్చారు. అతనికి గుండె జబ్బు తీవ్రంగా ఉండి, ఏ మందులతోనూ బతక లేడని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఈ ఆపరేషన్ జరిగింది (1967 డిసెంబర్ 3). ఆపరేషన్ సక్సెస్ అయ్యింది కానీ 18 రోజులకే పేషెంట్ మరణించాడు. రోగ నిరోధక వ్యవస్థను అణచడానికి ఇచ్చిన మందులు సరిగా పని చేయకపోవడంతో న్యుమోనియా వచ్చి అతడు మరణించాడు. ఈ ఘటన తర్వాత ప్రపంచం మొత్తం హార్ట్ సర్జరీ, అవయవ మార్పిడి, వైద్యపరమైన నైతికత, మరణానికి నిర్వచనం, రోగుల హక్కుల వంటి అనేక విషయాలను కొత్తగా ఆలోచించడం మొదలుపెట్టింది.

1960వ దశకంలో గుండె శస్త్రచికిత్సలు చాలా అభివృద్ధి చెందాయి. హార్ట్-లంగ్ మెషీన్, బైపాస్ టెక్నిక్, మూత్రపిండ మార్పిడి అనుభవాలు గుండె మార్పిడి దిశగా వైద్య రంగాన్ని తీసుకెళ్లాయి. అయినా కూడా 'మనిషి గుండెను తీసి మరొకరి గుండె పెట్టడం' అనేది ఆశ్చర్యకరమైన, ధైర్యంతో కూడిన, భయానకమైన ఆలోచన. గుండెను ఒక మనిషి ప్రాణంగా; భావాలు, వ్యక్తిత్వం వంటివాటికి ప్రతిరూపంగా చూడటం వల్ల గుండె మార్పిడి పెద్ద సవాలుగా మారింది.

ఈ సర్జరీ మానవ వైద్య చరిత్రలో విప్లవం అనడం అతిశయోక్తి కాదు. జంతువులపై చేసిన ప్రయోగాలన్నీ మానవ శరీరంపై కూడా చేసి విజయం సాధించవచ్చని స్పష్టం అయింది. ఇమ్యూనాలజీని అభివృద్ధి చేయడం, అవయవ నిరాకరణ వంటివి ఆనాటి పెద్ద సమస్యలు. వాష్కాన్‌స్కీ కేసు తర్వాత మంచి ఇమ్యూనోసప్రెషన్ మందుల అవసరం పెరిగింది. ఇది తర్వాత సైక్లోస్పోరిన్ వంటి శక్తిమంతమైన మందుల అభివృద్ధికి దారితీసింది. ఈ కేసు తర్వాత బ్రెయిన్ డెత్‌ను లీగల్‌గా అంగీకరించడం ప్రారంభమైంది. ఇది అవయవ దానం అభివృద్ధికి కీలకంగా మారింది. ఈ శస్త్రచికిత్స తర్వాత ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ హృదయ మార్పిడి ప్రయత్నాలు జరిగాయి. వైద్య కళాశాలల్లో ట్రాన్స్‌ప్లాంట్ మెడిసిన్‌కు ప్రత్యేక శిక్షణ మొదలైంది.

అయితే నైతికపరమైన ప్రశ్నలు కొన్ని తలెత్తాయి. అప్పట్లో 'బ్రెయిన్ డెడ్' అనే నిర్వచనం ఇప్పటిలా లేదు. వెంటిలేటర్ తీసేసి, పొటాషియం ఇంజెక్షన్ ఇచ్చి డెనిస్ గుండెను ఆపేశారు. ఇది చాలా మంది డాక్టర్లకు 'దాతను చంపి గుండె తీసినట్టు' అనిపించింది. రోగి, దాత కుటుంబాలకు శస్త్రచికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలు చెప్పలేదనే విమర్శ ఉంది. ముఖ్యంగా రోగికి 'మీరు బతికే ఛాన్స్ చాలా తక్కువ' అని స్పష్టంగా చెప్పలేదనీ అంటారు. ప్రచారం కోసం రోగి జీవితంతో ఆటలాడారనీ అన్నారు. అమెరికా కంటే తామే ముందు ఇటువంటి శస్త్రచికిత్స చేశామనే ప్రచారం కోసం అప్పట్లో జాతి వివక్ష అమలులో ఉన్న దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఈ సర్జరీని వాడుకోవడమూ గమనార్హమే. విమర్శలు ఎన్ని వచ్చినా, గుండెమార్పిడి శస్త్ర చికిత్సలో అద్భుతమైన ప్రగతి సాధించడానికి బర్నార్డ్ ధైర్యంగా నిర్వహించిన సర్జరీ పునాదిగా నిలిచింది. ఇప్పుడు ఈ చికిత్స చేయించుకున్నవారు 20 నుంచి 30 ఏళ్లు బతకడం ఇందుకు నిదర్శనం.

జాతీయగీతం – 1857

ఇన్ బాక్స్

1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన నానా సాహెబ్ పేరు మనకు బాగా తెలుసు. ఆయన ఆంతరంగిక కార్యదర్శి అజీమ్ ఉల్లాఖాన్ మంచి వ్యవహారదక్షుడే కాక గొప్ప యుద్ధ వ్యూహకర్త కూడా! ఆ సంగ్రామ కాలంలో ఆయన నడిపిన రహస్య పత్రిక పేరు 'పయామ్– ఎ– ఆజాదీ'. అందులో అవధ్ (లక్నో) ప్రాంతానికి చెందిన సమరయోధుడు మౌల్వీ లియాఖత్ అలీ రాసిన గేయం ఆ రోజుల్లోనే ప్రచురితమైంది. భారత జాతీయ గీతాల స్థాయి ఉన్న వాటిల్లో అన్నింటి కన్నా ఇదే తొట్టతొలి గేయం అనుకోవచ్చు. మన జాతీయ గీత/ గేయ రచయితలుగా చెప్పుకొనే బంకించంద్ర ఛటర్జీ, మహమ్మద్ ఇక్బాల్, రవీంద్రనాథ్ టాగోర్, గురజాడ అప్పారావు, సుబ్రహ్మణ్య భారతి తదితరులు అందరి కన్నా ముందుగా రాసిందిది. మళ్ళీ ఒకమారు దేశభక్తి గేయాలపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఈ గీతం ఆసక్తికరం. గుంటూరులో నివసిస్తున్న సయ్యద్ నశీర్ అహ్మద్ రాసిన అనేక పుస్తకాలలో ఒకటైన 'స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లిం యోధులు'లో ఈ ఉర్దూ గేయాన్ని తెలుగు అక్షరాలలో ప్రచురించారు. ఆ గీతం ఇలా సాగుతుంది:



మౌల్వీ లియాఖత్ అలీ

హిందుస్థాను మన దేశం
దీనికి మనమే వారసులం
పవిత్రమైనది మా దేశం
స్వర్గం కంటే మహాప్రియం
సమస్త సంపద మాదేలే
హిందుస్థాను మనదేలే!

దీని వైభవం దీని ప్రాభవం
వెలుగులు చిమ్మును జగమంతా
అతి ప్రాచీనం ఎంతో ధాటి
దీనికి లేదుర ఇలలో సాటి!

గంగా యమునలు పారు నిండుగా
మా నేలల్లో బంగారు పండగ
దిగువున పరుచుకు మైదానాలు
దిగ్గున ఎగసే సంద్రపుటలలు
మంచు నిండిన ఎత్తు కొండలు
కావలి దండిగ మాకు అండగా

దూరం నుండి వచ్చిన దుష్టులు
చేసిరి కంతిరి మాయ చేష్టలు
ప్రియాతి ప్రియమవు దేశాన్నంత
దోచివేసిరి రెండు చేతులా!

అమర వీరులు విసిరిన సవాలు
దేశవాసులు వినరండి
బానిస సంకెలు తెంచండి!
నిప్పుల వానై కురవండి!!

హిందూ, ముస్లిం, సిక్కులందరం
ప్రియాతి ప్రియమవు సోదరులం
అదిగదిగో మన స్వతంత్ర జెండా
చేస్తాం సలాము గుండెల నిండా!
చేస్తాం సలాము గుండెల నిండా!!

ఉర్దూ మూలం: మౌల్వీ లియాఖత్ అలీ
తెలుగు అనువాదం: దివి కుమార్

టాప్-10లో నితీశ్

డేటా పాయింట్

పదోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారు బిహార్ సీఎం నితీశ్ కుమార్. దేశంలో సుదీర్ఘకాలం పరిపాలించిన 10 మంది సీఎంలలో ఆయనా ఒకరు.

పేరు	రాష్ట్రం	సంవత్సరాలు - రోజులు
పవన్ కుమార్ చామ్లింగ్	సిక్కిం	24-165
నవీన్ పట్నాయక్	ఒడిశా	24-99
జ్యోతిబసు	పశ్చిమ బెంగాల్	23-137
గెగాంగ్ అపాంగ్	అరుణాచల్ ప్రదేశ్	22-250
లాల్ థన్వాలా	మిజోరం	22-60
వీరభద్ర సింగ్	హిమాచల్‌ప్రదేశ్	21-13
మాణిక్ సర్కార్	త్రిపుర	19-363
నితీశ్ కుమార్	బిహార్	19-91
ఎం.కరుణానిధి	తమిళనాడు	18-362
ప్రకాశ్ సింగ్ బాదల్	పంజాబ్	18-350

ఆధారం: జాతీయ వార్తా పత్రికలు, రాష్ట్ర అసెంబ్లీలు

బొమ్మ పొత్తికలు

జ్యోతిర్మయం

తింటే గారెలే తినాలి. చదివితే మానవ స్వభావాలకు అద్భుతంగా అద్దంపట్టే తిక్కనగారి విరాట పర్వం చదవాలి. ఎన్నెన్నో విధి విలాసాలూ, విచిత్ర ఘటనల సమాహారం విరాట పర్వం. నవరస భరితం. బీరాలు మాత్రం గొప్పగా పలకగల ఆత్మస్తుతి పరులందరిలాగే, ఉత్తర కుమారుడు పిరికివాడు. గత్యంతరం లేని స్థితిలో ఆయన, బృహన్నలను సారథిగా చేసుకొని, కురువీరులతో ఉత్తర గోగ్రహణ యుద్ధానికి వెళుతుంటే, చెల్లెలు ఉత్తర చిన్న కోరిక వెలిబుచ్చింది. 'కురు వీరులందరినీ గెలవబోతున్నావు. వాళ్ళ తలపాగాలు రంగురంగులుగా బాగుంటాయి. అవి నా బొమ్మలకు పనికి వస్తాయి. **లోచనోత్సవ/కరములుగ బొమ్మ పొత్తికలకున్ తెండీ!**' అంది. 'అందరు వీరులను గెలవబోతున్న అన్నగారికి అదెంత పని! తప్పక తెస్తాం' అన్నాడు బృహన్నల. ఉత్తరుడి పిరికి గుండెలో అప్పటికే రథాలు పరుగెత్తుతూ ఉండి ఉంటాయి.

యుద్ధమంటే వణికిపోతున్న ఉత్తరుడిని సారథిగా కూర్చోబెట్టి, విజయుడే రణభూమిలో విజృంభించి, అఖండ విజయం సాధించాడు. యుద్ధాంతంలో కురువీరుల మీద సమ్మోహనాస్త్రం వేసి, వారి సేననంతటినీ మూర్ఛలో ముంచాడు. 'రాకుమారా! కురువీరులు మూర్ఛలో ఉన్నారు. మీ చెల్లి కోరిన బొమ్మ పొత్తికలు తెచ్చుకో. ఇదే సమయం! రారాజు, అశ్వత్థామలవి తెల్లపాగాలు. కర్ణుడిది పచ్చ పాగా. కృపద్రోణులు నల్లపాగాలు ధరించారు. మీ చెల్లికి నచ్చుతాయి' అన్నాడు. 'అయితే ఒక హెచ్చరిక. భీష్మ పితామహుడి జోలికి వెళ్ళకు, కొంప మునుగుతుంది. ఆయన సమ్మోహనాస్త్రానికి లొంగడు'. ఉత్తరుడు వెళ్ళి పొత్తికలు తెచ్చాడు.

మూర్ఛ నుంచి తేరుకొన్న తరువాత దుర్యోధనుడికి భీష్ముడు సలహా ఇచ్చాడు, 'చూశావా! అర్జునుడి ఔదార్యం? తలపాగాలు తెగకోసి, తలలు మిగిల్చాడు. ఇక, ఇప్పటికి, ఈ యుద్ధంలో ఓటమి ఒప్పుకొని, నువ్వు నీ రాజధాని చేరటం క్షేమం' అని. ఆ యుద్ధం అలా ముగిసింది. ఒకే యుద్ధం. దాన్ని ఎవరి కోణాల నుంచి వాళ్ళు చూడటం విశేషం. ఎవరి దృష్టి వారిది. దృక్కోణాలలో ఎంతో వ్యత్యాసం. జీవితం అంటే అంతే కదా!

– ఎం. మారుతి శాస్త్రి

సాక్షి **బిజినెస్**
బుధవారం
3-12-2025

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
504	144
85,138	26,032

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,443	△	166
డోజోన్స్	47,456	△	167
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,670	▽	3
డాక్స్	23,700	△	110
షాంఘై	3,897	▽	16
నికాయ్	49,303	△	1

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.04	91.04
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	116.24	120.61
€	యూరో	ఎస్‌బీఐ	102.17	106.11
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	46.00	59.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	56.49	60.35
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	66.93	70.64
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.08	24.58
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.58	24.82
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.83	13.66

అయ్యో... రూ'పాయే'

- 43 పైసలు బలహీనపడి 89.96 వద్ద ముగింపు
- ఇంట్రాడేలో 90 స్థాయిని కోల్పోయిన వైనం
- ఇంట్రాడే, ముగింపులోనూ రికార్డు కనిష్ట స్థాయిలు నమోదు

న్యూఢిల్లీ: చరిత్రలో అత్యంత కనిష్టానికి రూపాయి విలువ పడిపోయింది. స్పెక్యులేటర్ల నుంచి భారీగా షార్ట్ కవరింగ్, దిగుమతిదారుల నుంచి అమెరికా కరెన్సీకి డిమాండ్ కొనసాగడం దేశీయ కరెన్సీపై తీవ్ర ఒత్తిడి పెంచాయి. ఫలితంగా డాలర్ మారకంలో రూపాయి విలువ 43 పైసలు బలహీనపడి జీవితకాల కనిష్టం 89.96 వద్ద స్థిరపడింది. ఎఫ్ఐఐలు వరుస విక్రయాలు, అమెరికా–భారత్‌ల వాణిజ్య ఒప్పందం ఆలస్యం కావడం తదితర అంశాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో 89.70 వద్ద మొదలైంది. ఒక దశలో 47 పైసలు కుప్పకూలి 90.00 స్థాయి వద్ద ఇంట్రాడే రికార్డు కనిష్టాన్ని నమోదు చేసింది. ''సాంకేతికంగా రూపాయి 90 స్థాయిపై ముగిసినట్లయితే.., ఆ పైన స్థాయిల్లో బై-స్టాప్ ఆర్డర్లు మరిన్ని ఉండొచ్చు. కావున 90కి దిగువునే ఆర్‌బీఐ జోక్యం చేసుకోవాలి. లేకపోతే 91 స్థాయిని ఛేదించేందుకు మరెంతో సమయం పట్టదు. అంతకంతా పెరుగుతున్న వాణిజ్య లోటు రూపాయిపై మరింత భారాన్ని పెంచుతోంది. అయితే డిసెంబర్‌లో వడ్డీరేట్ల తగ్గింపు, ఆర్‌బీఐ జోక్యం చేసుకోవచ్చనే ఆశావహ అంచనాలతో రానున్న రోజుల్లో రూపాయి 89.60 – 90.20 శ్రేణిలో ట్రేడవ్వచ్చు'' అని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ, కరెన్సీ హెడ్ అనింద్య బెనర్జీ తెలిపారు.

రూపాయి పడితే .. మంచిదే..!

- ఎగుమతులకు, ఉద్యోగాలకు దన్ను
- నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్

న్యూఢిల్లీ: ప్రధాన కరెన్సీలతో పోలిస్తే రూపాయి మారకం విలువ క్షీణించడం ఆర్థిక వ్యవస్థకు మంచిదేనని ప్రముఖ ఆర్థికవేత్త, నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీనితో కార్మిక శక్తి ఎక్కువగా ఉండే ఎగుమతి రంగాలకు మేలు జరుగుతుందని చెప్పారు. విదేశీ మారకంలో ఆదాయాలు పెరుగుతాయని, మరింతగా ఉద్యోగాల కల్పనకు ఇది దోహదపడుతుందని తెలిపారు. రూపాయి బలంగా ఉండటమనేది ఆర్థిక పటిష్టతను సూచిస్తుందనే భావనకు కాలం చెల్లిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ప్రధాన కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువ పడిపోతుండటంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వాస్తవానికి ఇది ఏకానమీకి మంచిదే. ఎగుమతులకు, ఉద్యోగాల కల్పనకు, విదేశీ మారకంలో ఆదాయాలు పెరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది. రూపాయి విలువ ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు.

సంచార్ సాథీని డిలీట్ కూడా చేయొచ్చు

ప్రీ-ఇన్‌స్టలేషన్ వివాదంపై కేంద్రం వివరణ

న్యూఢిల్లీ: కొత్త మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా సంచార్ సాథీ యాప్‌ని ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలంటూ హ్యాండ్‌సెట్ కంపెనీలకిచ్చిన ఆదేశాలపై విమర్శలు రావడంతో కేంద్రం స్పష్టతనిచ్చింది. యూజర్లు కావాలంటే దీన్ని అట్టే పెట్టుకోవచ్చని, వద్దనుకుంటే డిలీట్ కూడా చేయొచ్చని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. సైబర్ మోసాల నుంచి రక్షణ కల్పించే ఈ యాప్ గురించి చాలా మందికి ఇంకా తెలియదని, వారందరికీ దీన్ని చేరువ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టే ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 'ఈ యాప్‌ని అందరికీ చేరువ చేయడం మా బాధ్యత. మీరు డిలీట్ చేయదల్చుకుంటే చేయొచ్చు. వాడకూడదనుకుంటే రిజిస్టర్ చేసుకోవద్దు. రిజిస్టర్ చేసుకుంటే యాక్టివ్‌గా ఉంటుంది. లేకపోతే ఇనాక్టివ్‌గా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. మోసాలపై సత్వరం ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే సంచార్ సాథీ యాప్‌ను కొత్తగా తయారు చేసే అన్ని మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని, ఇప్పటికే విక్రయించిన ఫోన్లలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా ఇన్‌స్టాల్ చేయాలని హ్యాండ్‌సెట్ల తయారీ సంస్థలను టెలికం శాఖ (డాట్) ఆదేశించిన సంగతి తెలిసిందే.

మూడోరోజూ డీలా

- విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు,
- ఫారెక్స్ మార్కెట్లో రూపాయి బలహీనత
- బ్లూ చిప్ షేర్లలో అమ్మకాల ప్రభావం

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ మూడోరోజూ నష్టాలతో ముగిసింది. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, ఫారెక్స్ మార్కెట్లో రూపాయి క్షీణత, బ్లూ చిప్(అధిక వెయిటేజీ) షేర్లలో షేర్లలో విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా మంగళవారం సెన్సెక్స్ 504 పాయింట్లు నష్టపోయి 85,138 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 144 పాయింట్లు కోల్పోయి 26,032 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే బలహీనంగా మొదలయ్యాయి. రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 589 పాయింట్లు కోల్పోయి 85,053 వద్ద, నిఫ్టీ 180 పాయింట్లు పతనమై 25,998 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని నమోదు చేశాయి. ఫైనాన్షియల్, సర్వీసెస్, బ్యాంకులు, ఇండస్ట్రియల్స్, వినిమయ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. టెలికం, కన్జూమర్ డ్యూరబుల్స్, టెక్, ఆటో షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్ఈలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 0.49%, 0.14% నష్టపోయాయి. జపాన్ కీలక వడ్డీరేట్ల పెంపు అంచనాలతో బాండ్లలో అమ్మకాలు, క్రిప్టో కరెన్సీ పతనంతో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు స్తబ్ధుగా ట్రేడవుతున్నాయి. వరుస అయిదు ట్రేడింగ్ సెషన్‌లో ఎఫ్ఐఐలు రూ.9,642 కోట్ల దేశీయ ఈక్విటీలను విక్రయించారు. మంగళవారం ఒక్కరోజే రూ.3,642 కోట్ల షేర్లను అమ్మేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు(–1.25%), రిలయన్స్ ఇండస్ట్రీస్(–1.25%), ఐసీఐసీఐ బ్యాంకు(–1.25%), ఎల్అండ్‌టీ(–1%), యాక్సిస్ బ్యాంకు (–1.29%)శాతం నష్టపోయి ఇండెక్సు పతనానికి ప్రధాన కారణమయ్యాయి.

విప్రో చేతికి హర్మన్ డిజిటల్

డీల్ విలువ రూ. 3,270 కోట్లు

న్యూఢిల్లీ: ఐటీ సర్వీసుల దేశీ దిగ్గజం విప్రో తాజాగా హర్మన్‌కు చెందిన డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సొల్యూషన్స్(డీటీఎస్) బిజినెస్ కొనుగోలుని పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఇందుకు రూ. 3,270 కోట్లు వెచ్చించింది. 2025 ఆగస్ట్ 21న డీటీఎస్‌ను సొంతం చేసుకోనున్నట్లు విప్రో ప్రకటించింది. డీల్‌ను విజయవంతంగా ముగించడంతో తమ ఇంజినీరింగ్ గ్లోబల్ బిజినెస్‌లో విభాగంగా డీటీఎస్ పనిచేయనున్నట్లు విప్రో తెలియజేసింది. డీటీఎస్ కొనుగోలు ద్వారా అడ్వాన్స్ ఏఐ సామర్థ్యాలు, ఇంజినీరింగ్ ఇన్నోవేషన్, ఆర్అండ్‌డీ నైపుణ్యాల పెంపుపై కంపెనీ కట్టుబాటులో మరో మైలురాయిని చేరుకున్నట్లు పేర్కొంది. డీటీఎస్‌లో 100 % వాటా కొనుగోలుకి విప్రో.. దక్షిణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్‌కు చెందిన హర్మన్‌తో ఆగస్టులో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.

సిప్ సిప్ హుర్రే

చిన్న పట్టణాల్లోనూ పెట్టుబడుల విప్లవం

- ప్రతి నెలా ఫండ్స్‌లోకి రూ.10,000 కోట్లకు పైనే పంప్
- అక్టోబర్‌లో ఏకంగా 12,130 కోట్లకు చేరిక

సాక్షి, బిజినెస్ డెస్క్: మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో వస్తున్న పెట్టుబడుల్లో చిన్న పట్టణాల వాటా క్రమంగా పెరుగుతోంది. ప్రతి నెలా రూ.29వేల కోట్ల వరకు సిప్ రూపంలో ఫండ్స్‌లోకి పెట్టుబడులు వస్తుండగా, ఇందులో మూడింట ఒక వంతు చిన్న పట్టణాల నుంచే ఉంటున్నట్టు యాంఫి డేటా తెలియజేస్తోంది. ఏడాదికి పైగా మార్కెట్లలో తీవ్ర ఆటుపోట్లు నెలకొన్న తరుణంలోనూ చిన్న పట్టణాల్లోని ఇన్వెస్టర్ల నుంచి సిప్ పెట్టుబడులు క్రమంగా పెరుగుతుండడం గమనార్హం. దేశంలోని టాప్30 పట్టణాలు కాకుండా ఇతర పట్టణాల నుంచి (బీ30) నెలవారీ వచ్చే సిప్ పెట్టుబడులు మొదటిసారి 2025 సెప్టెంబర్‌లో రూ.10వేల కోట్ల మార్క్‌ను అధిగమించి రూ.10,080 కోట్లుగా నమోదయ్యాయి. అక్టోబర్‌లో ఏకంగా రూ.12,130 కోట్లకు పెరిగాయి. ఇదే నెలలో వచ్చిన మొత్తం సిప్ పెట్టుబడులు రూ.29,529 కోట్లు. 2021 మార్చిలో బీ30 పట్టణాల నుంచి వచ్చిన సిప్ పెట్టుబడులు రూ.2,831 కోట్లతో పోల్చితే మూడు రెట్లకు పైగా పెరిగినట్టు తెలుస్తోంది.

పరిణతికి నిదర్శనం..

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పట్ల ఇన్వెస్టర్లలో పెరిగిన అవగాహన, ఆమోదానికి ఈ గణాంకాలు నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ''బీ30 పట్టణాల నుంచి సిప్ పెట్టుబడులు క్రమంగా పెరుగుతుండడం పొదుపు, పెట్టుబడుల్లో నిర్మాణాత్మక మార్పును సూచిస్తోంది. చాలా ఏళ్లుగా ఆర్థిక అవగాహన, మ్యూచువల్ ఫండ్స్ సేవల విస్తరణ ప్రధానంగా పెద్ద పట్టణాలకే పరిమితమైంది. కానీ, గత కొన్నేళ్లలో పెట్టుబడుల్లో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. డిజిటల్‌గా సేవలు అందుబాటులో ఉండడం, నియంత్రణ సంస్థల చొరవ, సులభతర కేవైసీ ప్రక్రియ ఇందుకు సానుకూలిస్తున్నాయి''అని మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ పంపిణీ హెడ్ సురంజన బోర్తకర్ తెలిపారు. పంపిణీదారుల నెట్‌వర్క్ పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. రూ.100–250 నుంచి సూక్ష్మ సిప్ పెట్టుబడులకు వీలు కల్పించడం, మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) పెద్ద ఎత్తున మీడియాలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ముఖ్యంగా ఎంఎస్ ధోనీ, సచిన్ టెండూల్కర్ వంటి ప్రముఖ స్టార్లతో యాంఫి రూపొందించిన ప్రచార చిత్రాలు మంచి ప్రభావం చూపించినట్టు అభిప్రాయం వ్యక్తమవుతోంది.

డేటా కచ్చితత్వం ఎంత?

బీ30 నుంచి నెలవారీ వస్తున్న సిప్ పెట్టుబడులు కేవలం సూచనాత్మకమేనని నిపుణులు అంటున్నారు. సాధారణంగా కేవైసీ డాక్యుమెంట్లలో ఉన్న చిరునామా ఆధారంగా ఈ గణాంకాలు విడుదల అవుతుంటాయి. అయితే ఉద్యోగం, ఉపాధి రీత్యా పెద్ద పట్టణాలకు వెళ్లినప్పటికీ, చాలా మంది తమ శాశ్వత చిరునామాలో మార్పులు చేసుకోకపోవడాన్ని గుర్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ చిన్న పట్టణాల్లోనూ మ్యూచువల్ ఫండ్స్ పట్ల అవగాహన పెరుగుతున్నట్టు ఎన్నో రకాల డేటా ఆధారంగా అర్థం చేసుకోవచ్చు. కేవలం ఈక్విటీ ఫండ్స్ వరకే కాకుండా డెట్ ఫండ్స్‌లోనూ బీ30 పట్టణాలకు చెందిన వారు ఇన్వెస్ట్ చేస్తున్నారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
ఐపీవోకు నాలుగు కంపెనీలు | బంగారం ర్యాలీకి బ్రేక్

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు పర్సంటేజీ జీతాల చెల్లింపు

ఉక్కునగరం: విశాఖలోని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తన పంతం నెరవేర్చుకుంది. తాము చెప్పినట్టే ఉత్పత్తి ఆధారిత పర్సంటేజీ జీతాలను మంగళవారం ఉద్యోగులకు చెల్లించింది.కోక్ ఓవెన్స్ విభాగం ఉద్యోగులకు 93%, సింటర్ ప్లాంట్ ఉద్యోగులకు 80 శాతం, బ్లాస్ట్ ఫర్నేస్ ఉద్యోగులకు 83 శాతం, ఎస్ఎంఎస్ ఉద్యోగులకు 81 శాతం, రోలింగ్ మిల్స్ ఉద్యోగులకు 79 శాతం, మార్కెటింగ్ ఉద్యోగులకు 84 శాతం, ఎంఎం ఉద్యోగులకు 66 శాతం, ఇతర విభాగాలకు 83 శాతం చొప్పున జీతం చెల్లించింది.

నకిలీ మద్యం కేసులో ఎక్సైజ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

మదనపల్లె: అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ములకలచెరువు ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భాస్కర్‌ను సస్పెండ్ చేసినట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు మంగళవారం రాత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసులోని నిందితులతో కానిస్టేబుల్ భాస్కర్‌కు లింకులు ఉన్నాయని వెల్లడైనట్టు తెలుస్తోంది. కానిస్టేబుల్ భాస్కర్ 2024లో జరిగిన బదిలీల్లో ములకలచెరువు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా.. అన్నమయ్య జిల్లా మదనపల్లె ఎక్సైజ్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జి.మణిని చిత్తూరు జిల్లా కార్వేటినగరానికి, బోర్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ కానిస్టేబుల్ ఎం.కిరణ్ చిత్తూరు జిల్లా వీ.కోట చెక్ పోస్ట్‌కు, చిత్తూరు జిల్లా పుంగనూరు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఎ.వినోద్ కుమార్‌ను నరహరిపేట చెక్ పోస్ట్‌కు, ఎం.నరేందర్‌రెడ్డిని క్యాటిల్‌ఫామ్ చెక్‌పోస్ట్‌కు అటాచ్ చేస్తూ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నలుగురూ నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నట్టు సమాచారం. ఎక్సైజ్ అధికారులు మాత్రం ఈ నలుగురిపై విచారణ జరుగుతోందని, అందుకే స్థానికంగా లేకుండా అటాచ్ చేస్తూ బదిలీ చేశారని చెబుతున్నారు.

జోగి రమేష్ సోదరులకు 14 రోజుల రిమాండ్

ములకలచెరువు: అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం కేసులో అక్రమంగా అరెస్టు చేసిన విజయవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రామును ఎక్సైజ్ అధికారులు పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లె కోర్టులో మంగళవారం హాజరుపరిచారు. న్యాయమూర్తి ఉమర్ ఫారుక్ ఇద్దరికీ 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు వారిని ప్రత్యేక వాహనాల్లో నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

మద్యం కేసులో దొంగా ఆయనే.. పోలీసూ ఆయనే

- చంద్రబాబును పునీతం చేసేందుకే ఆధారాలు లేవంటున్న సీఐడీ
- 18 నెలల పాలనలో 5 లక్షల పెన్షన్ల కోత
- మాజీ మంత్రి కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: మద్యం కేసులో దొంగా ఆయనే.. పోలీసూ ఆయనే అన్నట్టుగా చంద్రబాబు తీరు ఉందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కో–ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆక్షేపించారు. మంగళవారం కాకినాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 2014–19 మధ్య చంద్రబాబు హయాంలో మద్యం అమ్మకాలు, వాటి విక్రయానికి ఇచ్చిన ఆదేశాలన్నింటిలో అవినీతి, కుట్ర దాగి ఉన్నాయంటూ 2023లో అప్పటి ప్రభుత్వం సీఐడీ కేసు పెట్టిందని, ఈ రోజు అదే సీఐడీ ఆధారాలు లేవంటూ చంద్రబాబును పునీతం చేసే విధంగా పనిచేస్తోందని అన్నారు. శాంతిభద్రతల అంశం ఇప్పుడు సీఎం చంద్రబాబు చేతిలో ఉందని, 2023లో లిక్కర్ కేసులో ఆయనే ప్రధాన నిందితుడని కేసు పెట్టిన సీఐడీ, ఇప్పుడు ఆధారాలు లేవని వాంగ్మూలం ఇవ్వడం కన్నా తప్పుడు వ్యవహారం మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబు కూర్చుని తానే నిందితుడు.. తానే విచారణాధికారి అన్నట్టుగా రెండు క్యారెక్టర్లు చేస్తున్నట్టు కనిపిస్తోందని విమర్శించారు.

రూ.5,300 కోట్ల నష్టం జరిగిందని సీఐడీ తేల్చింది

'2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మద్యం విధానం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.5,300 కోట్ల నష్టం జరిగిందని సీఐడీ విచారణలో తేల్చారు. 2016లో రెండు జీఓల ప్రకారం ఫీజు మినహాయింపు, 20 శాతం అదనపు రేట్లకు అమ్ముకోవడం, 14 కొత్త డిస్టిలరీల ఏర్పాటుకు అనుమతి, 43 వేల బెల్టు షాపుల ద్వారా అధిక ధరలకు అమ్ముకోవడం, 4,840 బార్లు, షాపులకు ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయడం ఈ కేసులో భాగం. కనీసం కేబినెట్ ఆమోదం లేకుండా, ఫైనాన్స్ అప్రూవల్ లేకుండా రాత్రికి రాత్రే జీఓలు ఇవ్వడం ఆ కేసు సారాంశం. ఈ కేసు కొట్టివేయాలని చంద్రబాబు, వారి మనుషులు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు అధికారం అండతో చంద్రబాబే ఈ కేసు కొట్టివేయించుకుంటున్నారు. నిజంగా నిరపరాధి అయితే ఎందుకు వాదించడం లేదు? ఎందుకు న్యాయస్థానం ద్వారా పునీతం కావాలనుకోవడం లేదు? ప్రభుత్వమే దానిని మూయించే కార్యక్రమం ఎందుకు చేస్తోంది? ఆధారాలు, సాక్ష్యాలు ఉన్నప్పటికీ దర్యాప్తు సంస్థలు ఎందుకు చేతులెత్తేశాయి?' అని కన్నబాబు నిలదీశారు.

వైఎస్సార్‌సీపీపై తప్పుడు ప్రచారం ఇందుకోసమే

'చంద్రబాబు తన హయాంలో జరిగిన కుంభకోణాన్ని కప్పిపుచ్చుకునేందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరిగిందనే తప్పుడు ప్రచారానికి తెరతీశారు. బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించి, దీనిని బిల్డప్ చేశారు. ఇప్పుడు కూడా వాసుదేవరెడ్డి ఎండీగా ఉన్నప్పటి పిటిషన్‌ను రివర్స్ చేశారు. అంటే.. అధికారులు, సాక్షులను బెదిరిస్తూ అధికార దుర్వినియోగం చేస్తున్నారని అర్థమవుతోంది. ముఖ్యమంత్రి స్వయంగా ఉన్నతాధికారులతో ఈ కేసులపై సమీక్షించినట్టు పత్రికల్లో చూశాం. సిద్ధార్థ లూథ్రా అనే పెద్ద లాయర్‌కు కోట్ల రూపాయల ఫీజులిచ్చి కథ నడిపిస్తున్నారు. ప్రజాధనాన్ని ఆయనకిచ్చి సొంత కేసులు వాదించుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో స్కిల్ స్కామ్, ఫైబర్‌నెట్ కేసు, అసైన్డ్ భూములు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులు ఉన్నాయి. ఇప్పుడు అధికారులను బెదిరించి మళ్లీ కోర్టులో కొత్త వాంగ్మూలాలు ఫైల్ చేయిస్తున్నారు. ఇదీ రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగమే. చంద్రబాబు మద్యం విధానం అవినీతికి చోటు ఇచ్చేలా ఉంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో అనుకూల మీడియా ద్వారా తిమ్మిని బమ్మిని చేసేలా ప్రచారం చేసుకుంటూ గొప్పలు, అబద్ధాలతో పబ్బం గడుపుకుంటున్నారు' అని కన్నబాబు దుయ్యబట్టారు.

రైతుల గోడు పట్టించుకోరు

'మోంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులకు పైసా పరిహారం ఇవ్వలేదు. ఇప్పుడు దిత్వా తుపానుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకునే ప్రయత్నం జరగడం లేదు. ప్రతి నెలా ఒకటో తేదీన అబద్ధాలు ప్రచారం చేసేందుకు మాత్రమే పెన్షన్ల పంపిణీకి చంద్రబాబు వెళుతున్నారు. చంద్రబాబు చెప్పుకున్నంత గొప్పగా పెన్షన్ల పంపిణీ జరగడం లేదు. సుమారు 5 లక్షల పెన్షన్లకు కోత పడింది. ఇంటింటా సర్వే చేసి దివ్యాంగుల పెన్షన్లు తొలగించే కార్యక్రమం చేపట్టారు. 18 నెలల పాలనలో కొత్తగా ఒక్కరికైనా పెన్షన్ ఇచ్చారా? మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చంద్రబాబు చెప్పారు. దానిని అమలుకు ప్రణాళిక ఏదీ' అని కన్నబాబు ప్రశ్నించారు.

గంజాయి డాన్ కామాక్షి పక్కా టీడీపీనే

ఆ పార్టీ ఎమ్మెల్యేనే నిందితురాలికి అండగా ఉన్నారు: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరులో గంజాయి లేడీ డాన్ అరవ కామాక్షి పక్కా టీడీపీనేనని, ఆ పార్టీ ఎమ్మెల్యే మనిషి కావడంతో ఆయన అండతోనే ఈ స్థాయికి ఎదిగిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆమె వైఎస్సార్‌సీపీ అంటూ తమ పార్టీకి మసి అంటించాలని చూస్తున్నారని కాకాణి ఆక్షేపించారు. చివరకు సీఎం చంద్రబాబూ నిస్సిగ్గుగా అవే మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కాకాణి నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, నెల్లూరులో అరవ కామాక్షి ఇల్లు కూల్చివేత ప్రజల అసహనానికి ఒక నిదర్శనమన్నారు. ఒక హంతకురాలి ఇంట్లో 25 కేజీల గంజాయి దొరికిందంటే, ఆమెకు అధికార పార్టీ అండ ఉన్నట్లు కాదా, అది ఇంటెలిజెన్స్ వైఫల్యం కాదా అని నిలదీశారు. పెంచలయ్య హత్యపై ఇటీవల సీఎం ఒక బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

ప్రభుత్వంపై ప్రజల్లో అసహనం

పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితురాలు అరవ కామాక్షిని పోలీసులు అరెస్టు చేసి సోదాలు జరపగా, ఆమె ఇంట్లో 25 కేజీల గంజాయి బయట పడిందని, ఓ మహిళ కిరాయి మూకల ద్వారా గంజాయి దందా నడుపుతుంటే పోలీసు శాఖ, నిఘా వ్యవస్థ నిద్రపోతున్నాయా అని కాకాణి మండిపడ్డారు. కామాక్షి ఇంట్లో గంజాయి ఉన్నట్లు తెలుసుకున్న స్థానికులు ఆగ్రహంతో ఆమె ఇంటిని కూల్చివేయడం ప్రజల్లో పెరిగిన అసహనానికి నిదర్శనమని, ఈ రోజు కామాక్షి ఇల్లు కూల్చారని, రేపు మీ ప్రభుత్వాన్నే కూల్చేస్తారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కాకాణి హెచ్చరించారు. పెంచలయ్య హత్యకు నిరసనగా చేపట్టిన బంద్‌కు మద్దతు ప్రకటించిన టీడీపీ.. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ర్యాలీ నిర్వహిస్తుంటే పోలీసులను ప్రయోగించి అడ్డుకోవడం ఏమిటని కాకాణి ప్రశ్నించారు. పెంచలయ్య కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని కాకాణి స్పష్టం చేశారు.

నేడు అగ్రిగోల్డ్ ఆవేదన దీక్ష

సాక్షి, అమరావతి: అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి రావు ప్రకటించారు. ఈ విషయాన్ని విజయవాడలో మంగళవారం మీడియాకు తెలిపారు. ఈనెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి అగ్రిగోల్డ్ బాధితుల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం విజయవాడ ధర్నా చౌక్‌లో ఆవేదన దీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ప్రభుత్వ బడులకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు

- 5 నెలల కాలానికి 1,146 మంది నియామకం
- ప్రభుత్వ అస్తవ్యస్త బదిలీలతో బడుల్లో భారీగా ఖాళీలు
- తాత్కాలిక చర్యలు చేపట్టిన విద్యా శాఖ

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నచోట అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు పాఠశాల విద్యా శాఖ చర్యలు చేపట్టింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ వరకు.. అంటే 5 నెలల కాలానికి 1,146 మంది ఇన్‌స్ట్రక్టర్లను నియమించనుంది. ఇందులో 892 మంది స్కూల్ అసిస్టెంట్లు, 254 మంది ఎస్జీటీలు. వీరిని ప్రభుత్వ, జెడ్పీ, ఎంపీపీ, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల స్కూళ్లలో నియమిస్తారు. తాత్కాలిక ప్రాతిపదికన నియమితులయ్యే వీరికి విద్యా శాఖ గౌరవ వేతనం ఇవ్వనుంది. స్కూల్ అసిస్టెంట్లకు రూ.12,500, ఎస్జీటీలకు రూ.10 వేల చొప్పున చెల్లించనుంది. ఇందుకోసం సమగ్ర శిక్ష రాష్ట్ర విభాగం నుంచి రూ.8,21,40,000 కేటాయించింది. మండలాల వారీగా స్కూళ్లు.. వాటిలో సబ్జెక్టుల వారీగా ఉన్న ఖాళీలను అధికారులు ప్రకటించారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఈనెల 5లోగా దరఖాస్తులు స్వీకరించాలని.. 6వ తేదీ నాటికి అకడమిక్ నియామకాలు పూర్తి చేయాలని జిల్లా అధికారులను విద్యా శాఖ ఆదేశించింది.

అస్తవ్యస్త బదిలీలతో ఇబ్బందులు..

ప్రభుత్వం ఈ ఏడాది జూన్‌లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించింది. దాదాపు 70 వేల మందిని బదిలీ చేసింది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంతో వేలాది ప్రభుత్వ స్కూళ్లలో రిలీవర్ లేక బదిలీ అయిన ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు. బదిలీ అయిన స్కూళ్లలో రిపోర్టు చేసి.. ఇప్పటికీ పాత స్థానాల్లోనే బోధన చేస్తున్నారు. బదిలీ పొందిన స్కూళ్లలో కనీసం 50 శాతం సిబ్బంది ఉండాలని ఉన్నత స్థాయి ఆదేశాలు ఉండడంతో ఉపాధ్యాయులు ఇరకాటంలో పడ్డారు. ఈ క్రమంలో డీఎస్సీ అభ్యర్థులతో సమస్య తీరుతుందని అధికారులు ప్రకటించారు. కానీ, కొత్త టీచర్లు విధుల్లోకి చేరినా సమస్య తీరలేదు. ఇప్పుడు టీచర్లు లేని స్కూళ్లలో సిలబస్ పూర్తికాక.. పరీక్షలు పెట్టినా పేపర్లు దిద్దే పరిస్థితి లేదు. ప్రణాళిక లేని బదిలీలతో సమస్య తీవ్రమైంది. ఈ నేపథ్యంలో విద్యా శాఖ తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తోంది.

ఆక్వా రైతులను నిండా ముంచిన బాబు ప్రభుత్వం

- అప్సడా మాజీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం ధ్వజం

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం ఆక్వా రైతులను నమ్మించి నట్టేట ముంచేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం(ఆక్వాకల్చర్) వర్కింగ్ ప్రెసిడెంట్, అప్సడా మాజీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే జోన్, నాన్ ఆక్వాజోన్, విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఆక్వా సాగు చేసే రైతులందరికీ యూనిట్ రూ.1.50కే విద్యుత్ సరఫరా అంటూ ఇచ్చిన హామీలను అటకెక్కించేశారన్నారు. గద్దెనెక్కి 18 నెలలైనా హామీలు అమలు చేయకపోగా.. నిస్సిగ్గుగా అమలు చేసేశామంటూ చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. మోంథా తుపాను వల్ల ఆక్వా రైతులకు రూ.1,200 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పిన ప్రభుత్వం.. కేంద్రానికి పంపిన నివేదికలో రూ.519 కోట్లుగా పేర్కొందని మండిపడ్డారు. ఇక నుంచి మన రొయ్యలన్నీ ఆస్ట్రేలియాకు పంపేందుకు ఆ ప్రభుత్వంతో చర్చలు జరిపానంటూ మంత్రి లోకేశ్ గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆస్ట్రేలియా జనాభా ఎంత? ఆ దేశం ఏ మేరకు రొయ్యలను దిగుమతి చేసుకుంటుందో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అమెరికాకు ఏటా 10 లక్షల టన్నుల రొయ్యలు అవసరం కాగా, దాంట్లో ఐదు లక్షల టన్నులు ఏపీ నుంచే దిగుమతి చేసుకుంటారని, అలాగే చైనాకు 25 లక్షల టన్నులు అవసరం కాగా, ఏపీ నుంచి ఏటా 3–4లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటుందన్నారు. ట్రంప్ ట్యాక్స్‌ల ప్రభావంతో అమెరికాకు ఎగుమతులు నిలిచిపోతే, తిరిగి అమెరికాకు ఎలా పంపాలని ఆలోచించకుండా రొయ్య రైతులను ఏమార్చేందుకు తండ్రీకొడుకులు అబద్ధాలు వల్లెవేస్తున్నారని మండిపడ్డారు. ఫిష్ ఆంధ్ర పేరిట ఐదేళ్ల పాటు డొమెస్టిక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తే వైఎస్ జగన్ చేపలమ్ముకుంటున్నారని ఎగతాళి చేశారని, వైఎస్ జగన్ కృషి ఫలితంగానే 10–25 వేల టన్నుల వినియోగం ఉన్న ఏపీలో నేడు 50–60వేల టన్నులకుపైగా జరుగుతోందని గుర్తుచేశారు.



ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ రాబిన్ స్మిత్ కన్నుమూత

ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు ఎనిమిదేళ్ల పాటు ప్రాతినిధ్యం వహించిన బ్యాటర్ రాబిన్ స్మిత్ (62) సోమవారం పెర్త్‌లో కన్నుమూశారు. 1988–1996 మధ్య కాలంలో 62 టెస్టులు ఆడిన స్మిత్ 43.67 సగటుతో 4236 పరుగులు సాధించాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. 71 వన్డేల్లో బరిలోకి దిగిన అతను 39.01 సగటుతో 4 సెంచరీలు సహా 2419 పరుగులు చేశాడు. ఫాస్ట్ బౌలింగ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేయగల ఆటగాడిగా గుర్తింపు ఉన్న స్మిత్... వెస్టిండీస్‌తో ఇంగ్లండ్ రెండు వరుస టెస్టు సిరీస్‌లు 'డ్రా' చేయడంలో కీలక పాత్ర పోషించాడు. వన్డేల్లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు (167 నాటౌట్; ఆస్ట్రేలియాపై 1993లో) రికార్డు స్మిత్ పేరిట 23 ఏళ్ల పాటు నిలిచింది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఏకంగా 426 మ్యాచ్‌లు ఆడిన స్మిత్ 61 శతకాలతో 26,155 పరుగులు సాధించడం విశేషం. అయితే స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో వైఫల్యం అతని కెరీర్‌ను 32 ఏళ్ల వయసుకే ముగిసేలా చేసింది. మరోవైపు ఆటకు గుడ్‌బై చెప్పాక ఆస్ట్రేలియాలో స్థిరపడిన స్మిత్... ఆల్కహాల్‌కు బానిసై ఆ తర్వాత మానసిక సమస్యలతో సుదీర్ఘ కాలం బాధపడ్డాడు.

అభిమానమా... దురభిమానమా!

భద్రతా ఏర్పాట్లలో హెచ్‌సీఏ విఫలం

సాక్షి, హైదరాబాద్: 42 ఫోర్లు... 20 సిక్సర్లు... ఇరు జట్లు కలిపి 446 పరుగులు నమోదు చేశాయి... ఒక టి20 మ్యాచ్‌లో అభిమానుల వినోదానికి ఇంతకంటే ఏం కావాలి! చాలా రోజుల తర్వాత హైదరాబాద్ క్రికెట్ ఫ్యాన్స్ ఐపీఎల్ తరహాలో ఒక టి20 మ్యాచ్‌ను మైదానంలో ఫుల్ జోష్‌తో ఆస్వాదించారు. మంగళవారం ఉప్పల్ స్టేడియంలో పంజాబ్, బరోడా జట్ల మధ్య జరిగిన ముస్తాక్ అలీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లో ఈ పరుగుల పండగ కనిపించింది. ప్రవేశం ఉచితమైనా సరే... సాధారణంగా దేశవాళీ మ్యాచ్‌లకు ప్రేక్షకులు మైదానానికి రావడం తక్కువ. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా జరుగుతున్న ముస్తాక్ అలీ టి20 టోర్నీ మ్యాచ్‌లలో అన్ని చోట్లా దాదాపు ఇదే పరిస్థితి ఉంది. అయితే అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్యాలు ఆడుతుండటంతో పంజాబ్, బరోడా మ్యాచ్‌పై బాగా ప్రచారం జరిగింది. దాంతో పెద్ద సంఖ్యలో అభిమానులు స్టేడియానికి వచ్చారు. ఈస్ట్, వెస్ట్ గ్యాలరీలలోకి వారిని అనుమతించారు. ఇక్కడి వరకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అసలు సమస్య అభిమానులు చప్పట్లతో సరిపెట్టకుండా మైదానంలోకి దూసుకుపోవడంలోనే కనిపించింది! ఒకటి కాదు, రెండు కాదు నాలుగు సార్లు కొందరు ఫ్యాన్స్ గ్యాలరీల్లోంచి దూకి గ్రౌండ్‌లోకి వచ్చేశారు. ఇక్కడ భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. గ్రౌండ్ సెక్యూరిటీతో పరిమిత సంఖ్యలోనే పోలీసులు ఉండటంతో నియంత్రణ సాధ్యం కాలేదు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఈ మ్యాచ్‌ల కోసం కనీస ఏర్పాట్లు చేయలేకపోయిందనేది స్పష్టం. భద్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పేలవ రీతిలో నిర్వహిస్తున్నట్లు ఇది చూపించింది. ఆటగాళ్లకు చేరువగా వెళ్లడం, చేతులు కలపడం, కాళ్లు మొక్కడం మాత్రమే కాదు ఏకంగా సెల్ఫీలు తీసుకోవడం, కౌగిలించుకునే ప్రయత్నం చేయడం అభిషేక్ శర్మను ఒక్కసారిగా షాక్‌కు గురి చేసింది! ఇది నిజంగా దురభిమానంగా మారి ఏదైనా ప్రమాదం తలెత్తి ఉంటే బాధ్యత ఎవరిది?

హార్దిక్ పాండ్యా దూకుడు

పంజాబ్‌పై బరోడా విజయం • అభిషేక్ శర్మ మెరుపులు వృథా

సాక్షి, హైదరాబాద్: దాదాపు రెండున్నర నెలల విరామం తర్వాత మైదానంలోకి దిగిన భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా సత్తా చాటాడు. పునరాగమనపు మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో చెలరేగిన అతను ముస్తాక్ అలీ టి20 ట్రోఫీ టోర్నీలో తన జట్టును గెలిపించాడు. మంగళవారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బరోడా 7 వికెట్ల తేడాతో పంజాబ్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. అసాధారణ ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (19 బంతుల్లో 50; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) మళ్లీ అర్ధసెంచరీ సాధించాడు. అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (32 బంతుల్లో 69; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) కూడా అంతే స్థాయిలో దూకుడుగా ఆడగా, నమన్ ధీర్ (28 బంతుల్లో 39; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. బౌలింగ్‌లో 4 ఓవర్లు వేసిన హార్దిక్ పాండ్యా (1/52) ప్రభావం చూపలేకపోగా, రాజ్ లింబానికి 3 వికెట్లు దక్కాయి. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హార్దిక్ పాండ్యా (42 బంతుల్లో 77 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధాటిని ప్రదర్శించగా... శివాలిక్ శర్మ (31 బంతుల్లో 47 రిటైర్డ్ అవుట్; 4 ఫోర్లు, 1 సిక్స్), విష్ణు సోలంకి (21 బంతుల్లో 43; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), శాశ్వత్ రావత్ (18 బంతుల్లో 31; 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

సిరీస్ విజయంపై భారత్ గురి

- **నేడు** దక్షిణాఫ్రికాతో రెండో వన్డే
- **జోరు** మీదున్న టీమిండియా

మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

రాయ్‌పూర్: వన్డే క్రికెట్‌లో తమ ఆధిపత్యాన్ని మరోసారి ప్రదర్శిస్తూ దక్షిణాఫ్రికాపై గత మ్యాచ్‌లో పైచేయి సాధించిన భారత్ ఇప్పుడు మరో విజయంపై గురి పెట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు జరిగే రెండో వన్డేలో భారత్, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమిండియా పట్టుదలగా ఉండగా, దక్షిణాఫ్రికా కోలుకోవాలని భావిస్తోంది. గత మ్యాచ్‌లో 349 పరుగులు చేసిన తర్వాత కూడా కేవలం 17 పరుగుల తేడాతో భారత్ గెలవడం ఇరు జట్ల మధ్య బలమైన పోటీని చూపిస్తోంది. ఈ నేపథ్యంలో మరో ఆసక్తికర పోరు ఖాయం.

మార్పుల్లేకుండా...

భారత్ ఆడిన గత వరుస రెండు వన్డేల్లో ఒక మ్యాచ్‌లో (ఆస్ట్రేలియాతో) రోహిత్ శర్మ, మరో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీలు సాధించి తమ విలువేంటో చూపించారు. ఈ నేపథ్యంలో వారిద్దరి ప్రదర్శనపై చర్చ అనవసరం. భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ కూడా ఇదే విషయాన్ని చెప్పాడు. ఇలాంటి స్థితిలో జట్టు సిరీస్ సాధించడంపైనే పూర్తిగా దృష్టి పెట్టింది. తొలి మ్యాచ్‌లో మన జట్టు ఆటను చూస్తే తుది జట్టులో ఎలాంటి మార్పూ చేయాల్సిన అవసరం లేదు. కాబట్టి రిషభ్ పంత్ మరోసారి పెవిలియన్‌కే పరిమితం కావచ్చు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ తమ సత్తాను ప్రదర్శించే ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రాంచీ వన్డే ప్రదర్శన తర్వాత పేసర్ హర్షిత్ రాణాపై విమర్శలు తగ్గాయి.

బరిలోకి బవుమా...

తొలి వన్డేతో పోలిస్తే దక్షిణాఫ్రికా జట్టులో రెండు మార్పులు ఖాయమయ్యాయి. గత మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్న కెప్టెన్ తెంబా బవుమాతో పాటు స్పిన్నర్ కేశవ్ మహరాజ్ కూడా బరిలోకి దిగుతున్నాడు. రికెల్టన్, సుబ్రాయెన్ స్థానాల్లో వీరు ఆడతారు. రాంచీలో ఓడినా దక్షిణాఫ్రికా చివరి వరకు పట్టుదలను ప్రదర్శించింది. అంచనాలకు తగినట్లు బ్రీట్‌కీ, బ్రెవిస్ రాణించగా, మార్క్‌రమ్ వైఫల్యం జట్టుకు ఇబ్బందిగా మారింది. ఆల్‌రౌండర్లు యాన్సెన్, కార్బిన్ బాష్ బ్యాటింగ్ జట్టుకు అదనపు బలంగా మారింది.

క్వార్టర్ ఫైనల్లో భారత హాకీ జట్టు

మదురై: సొంతగడ్డపై భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగిస్తోంది. అండర్–21 ప్రపంచకప్ టోర్నీలో ఆతిథ్య భారత జట్టు వరుసగా మూడో విజయంతో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. స్విట్జర్లాండ్ జట్టుతో మంగళవారం జరిగిన గ్రూప్ 'బి' చివరి లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు 5–0తో ఘనవిజయం సాధించింది. భారత్ తరఫున మన్‌మీత్ సింగ్ (2వ, 11వ నిమిషాల్లో), శార్దానంద్ తివారి (13వ, 54వ నిమిషాల్లో) రెండు గోల్స్ చొప్పున చేయగా... అర్ష్‌దీప్ సింగ్ (28వ నిమిషంలో) ఒక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఎనిమిది పెనాల్టీ కార్నర్‌లు రాగా, రెండింటిని మాత్రమే సద్వినియోగం చేసుకుంది. స్విట్జర్లాండ్ జట్టు ఐదు పెనాల్టీ కార్నర్‌లతోపాటు ఒక పెనాల్టీ స్ట్రోక్‌ను వృథా చేసింది. నాలుగు జట్లున్న గ్రూప్ 'బి'లో భారత జట్టు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి 9 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. మొత్తం 29 గోల్స్ చేసిన భారత్ ప్రత్యర్థి జట్లకు ఒక్క గోల్ కూడా ఇవ్వలేదు. భారత్‌తోపాటు జర్మనీ, అర్జెంటీనా, స్పెయిన్, నెదర్లాండ్స్, స్పెయిన్ జట్లు కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

నా ఫైనల్ గోల్ అదే!

- హీరోయిన్ సంయుక్త

"నాకు స్క్రీన్ టైమ్ ముఖ్యం కాదు. సినిమాలో నేను చేసే క్యారెక్టర్ కథకు కీలకం అయ్యుండాలి. అలాంటి సినిమాలనే ఒప్పుకుంటాను. 'అఖండ 2: తాండవం'లో నా పాత్రకు మంచి ప్రాధాన్యం ఉంది. అందుకే ఈ సినిమా చేశాను. ఈ సినిమా చేసేందుకు కాల్షీట్స్ లేకపోయినా అడ్జస్ట్ చేసుకుని మరీ చేశాను" అని చెప్పారు హీరోయిన్ సంయుక్త. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన సినిమా 'అఖండ 2: తాండవం'. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటించారు. ఎం. తేజస్విని నందమూరి సమర్పణలో బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించిన ఈ చిత్రం 2డీ, 3డీ ఫార్మాట్స్‌లో ఈ నెల 5న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సంయుక్త చెప్పిన విశేషాలు.

- 'అఖండ 2: తాండవం'లో స్టయిలిష్ క్యారెక్టర్ చేశాను. బాలకృష్ణగారితో మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్. మంచి విజన్‌తో బోయపాటిగారు ఈ సినిమా చేశారు. రామ్, గోపీగార్లు చాలా సపోర్ట్ చేశారు. వారి సహకారంతోనే ఈ సినిమాకు దేశవ్యాప్తంగా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. అలాగే ఈ సినిమాలో తమన్ స్వరపరిచిన కొన్ని పాటలు లార్డ్ శివకు ట్రిబ్యూట్‌లా ఉంటాయి. సంస్కృత పదాలతో కూడిన సాహిత్యం థియేటర్స్‌లో ఆడియన్స్‌ను ఓ ట్రాన్స్‌లోకి తీసుకు వెళ్తుంది. ఈ సినిమాలో నేను చేసిన ఓ పాటలో దాదాపు 500 మంది డ్యాన్సర్లు ఉంటారు. ఇలాంటి పాట చేయడం నాకు ఇదే తొలిసారి. రెండు రోజుల ప్రాక్టీస్ తర్వాత మోకాలి నొప్పితో ఇబ్బందిపడ్డాను. ఫిజియోథెరపీ చేయించుకుని, ఈ పాట పూర్తి చేశాను. అయినా ఎంత కష్టపడ్డానన్నది నాకు ముఖ్యం కాదు. నా సినిమాను చూసేందుకు థియేటర్స్‌కు వచ్చిన ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేయాలి. అదే నా ఫైనల్ గోల్.
- 'విరూపాక్ష' చిత్రం తర్వాత నాకు చాలా అవకాశాలు వచ్చినా సెలెక్టెడ్‌గానే సినిమాలు చేశాను. 'బింబిసార, సార్, భీమ్లా నాయక్' చిత్రాలు ఒకేసారి సైన్ చేశాను. కానీ ఈ చిత్రాలు డిఫరెంట్ టైమ్స్‌లో రిలీజ్ అయ్యాయి. ఆ తర్వాత 'స్వయంభు, నారీ నారీ నడుమ మురారి, అఖండ 2' చిత్రాలు సైన్ చేశాను. పూరీగారి సినిమా చేశాను. కానీ 'అఖండ 2' చిత్రం ముందుగా రిలీజవుతోంది.
- ఏదైనా మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి ఉంటుంది. నేను స్పిరిట్యువల్ పర్సన్‌ని. సినిమాని కూడా ఆధ్యాత్మిక ధోరణిలోనే చూస్తాను. ఇటీవల నేను సైన్ చేసిన కొన్ని చిత్రాల్లో మైథలాజికల్ సినిమాలు ఉన్నాయి. ఇది నేను ప్లాన్ చేసింది కాదు. సహజంగా అలా జరిగిపోయింది... అంతే. 'స్వయంభు'లో ఓ యాక్షన్ క్యారెక్టర్ చేశాను. శర్వా 'నారి నారి నడుమ మురారి'లో ఓ మంచి రోల్ చేశాను. ఇక పూరీగారి (పూరీసేతుపతి వర్కింగ్ టైటిల్)తో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్. ఆయన దర్శకత్వంలో యాక్టర్స్ వారి కెరీర్‌లో ఒకసారైనా యాక్ట్ చేయాలేమో అని నాకు అనిపించింది.

థ్రిల్‌కి గురి చేసే హిప్నాటిస్ట్

• బొమన్ ఇరానీ

సైకియాట్రిస్ట్, హిప్నాటిస్ట్, పారానార్మల్ ఇన్వెస్టిగేటర్‌గా కనిపించి, థ్రిల్ చేయనున్నారు బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ. ఏ సినిమాలో అంటే ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'లో. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటులు సంజయ్ దత్, బొమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 9న రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే... డిసెంబరు 2న బొమన్ ఇరానీ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీలోని ఆయన ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేసింది యూనిట్. ''వెర్సటైల్ యాక్టర్‌గా పేరొందిన బొమన్ ఇరానీ 'ది రాజా సాబ్'లో కీలక పాత్ర చేస్తున్నారు. సైకియాట్రిస్ట్, హిప్నాటిస్ట్, పారానార్మల్ ఇన్వెస్టిగేటర్‌గా ఆయన క్యారెక్టర్ ప్రేక్షకులను థ్రిల్ చేసేలా ఉంటుంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను తెరకెక్కిస్తున్నారు మారుతి'' అని యూనిట్ పేర్కొంది.

బంధు మిత్రుల అభినందనలతో...

• వెంకటేశ్

హీరో వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (ఎస్. చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే 'వెంకటరమణ, వెంకటరమణ కేరాఫ్ ఆనంద నిలయం, అబ్బాయిగారు 60 ప్లస్' వంటి టైటిల్స్ తెరపైకి వచ్చాయి. తాజాగా 'బంధు మిత్రుల అభినందనలతో...' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరి... ఈ సినిమాకు ఇదే టైటిల్ ఖరారవుతుందా? లేక వార్తల్లో ఉన్న వేరే టైటిల్స్‌లో ఏదో ఒకటి ఫిక్స్ అవుతుందా? ఇవేవీ కాకుండా ఇంకో టైటిల్ పెడతారా? అనేది వేచి చూడాలి.

అలాంటి భావోద్వేగం తెలుగు సినిమాకే సొంతం

- రామ్ పోతినేని

• రవిశంకర్, రామ్, భాగ్యశ్రీ, పి. మహేశ్‌బాబు

''ఇప్పటి వరకు ఎన్నో సినిమాల్లో మనం చాలా ఎమోషన్స్ చూశాం. కానీ, ఓ స్టార్ హీరో, ఫ్యాన్‌కి మధ్య ఉన్న భావోద్వేగాన్ని చెబుతూ, హ్యూమన్ ఎమోషన్‌ని కూడా టచ్ చేసిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఇలాంటి భావోద్వేగం ప్రపంచంలో ఎక్కడా లేదు... మన తెలుగు సినిమాకే సొంతం. మనం సినిమా లవర్స్... మంచి సినిమాకి గుర్తింపు వస్తూనే ఉంటుంది'' అన్నారు రామ్ పోతినేని. మహేశ్‌బాబు పి. దర్శకత్వంలో రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం నవంబరు 27న విడుదలైంది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో వై. రవిశంకర్ మాట్లాడుతూ– ''మా సినిమాకి ప్రశంసలతో పోల్చుకుంటే వసూళ్లు కాస్త తక్కువగానే ఉన్నాయి. నెక్ట్స్ వీక్ అద్భుతమైన రన్ ఉంటుందని నమ్ముతున్నాం. నేటి నుంచి థియేటర్స్‌ని విజిట్ చేసి, ఫ్యాన్స్‌ని కలుసుకుంటాం'' అని తెలిపారు. ''ఈ చిత్రంలో మహాలక్ష్మిలాంటి మంచి పాత్ర చేసినందుకు గర్వంగా ఉంది'' అన్నారు భాగ్యశ్రీ. ''ఇక్కడి నుంచి మా సినిమా చాలా లాంగ్ వెళ్లబోతోంది'' అని మహేశ్‌బాబు పి. పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్, మెర్విన్ మాట్లాడారు.

గెలిచే వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను

- శ్రీ నందు

• వరుణ్ రెడ్డి, శ్రీ నందు, యామినీ భాస్కర్

''**నే**ను ఇండస్ట్రీకి వచ్చి పద్దెనిమిదేళ్లు అయింది. నా నటన గురించి ఇప్పటివరకు నెగెటివ్ కామెంట్స్ రాలేదు. 'సైక్ సిద్ధార్థ' సినిమా నచ్చకపోతే ప్రెస్ మీట్ పెట్టి ప్రేక్షకులకు క్షమాపణలు చెబుతాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటూ సినిమాలు చేస్తాను. గెలిచేవరకు ప్రయత్నిస్తూనే ఉంటాను'' అన్నారు శ్రీ నందు. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీ నందు మాట్లాడుతూ– ''ఈ చిత్రకథ ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలా, యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకులు రాఘవేంద్రరావు, సాయిరాజేశ్, అనుదీప్‌గార్లు మా సినిమా చూసి, అభినందించారు. ఈ చిత్రం కోసం నేను పద్దెనిమిది కిలోలు తగ్గాను'' అని చెప్పారు. ''మా సినిమా అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది'' అన్నారు వరుణ్ రెడ్డి. ''చాలా గ్యాప్ తర్వాత నా సినిమా రిలీజవుతోంది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను'' అన్నారు యామినీ భాస్కర్.

వాస్తవ ఘటనతో...

భాస్కరాచారి, విష్ణు

భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రల్లో మణికంఠ రాజేంద్ర బాబు దర్శకత్వం వహించిన చిత్రం 'విధాత'. అప్పినపల్లె భాస్కరాచారి నిర్మించిన ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, తొలి కాపీ సిద్ధమైంది. భాస్కరాచారి మాట్లాడుతూ– ''వైవిధ్యభరితమైన చిత్రం 'విధాత'. వాస్తవ ఘటన ఆధారంగా తీశాం. మా సినిమాలోని పాత్రలన్నీ సహజంగా ఉంటాయి. మా సినిమాని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం'' అని చెప్పారు. ''ఈ చిత్రంలోని ప్రతి పాత్ర ఓ కొత్త కోణాన్ని వెలుగు చూస్తుంది'' అన్నారు రాజేంద్ర బాబు.

ప్రతివోడు హీరోనే...

• సాక్షి, రోషన్

'**అ**నగనగా ఒకరాజు... రాజుకి ఏడుగురు కొడుకులు... ఏడుగురు కొడుకులు యాటకెళ్లి ఏడు చేపలు ఎట్టుకొచ్చారు... అందులో ఓ చేప ఎండలేదు... చేప చేప ఎందుకు ఎండలేదు అని చెప్పి ఏడో కొడుకు ఏడో చేపని అడిగాడు... అప్పుడు ఆ చేప ఏం చెప్పి ఉంటుంది?' అంటూ నటుడు బండి సరోజ్‌కుమార్ చెప్పే డైలాగ్స్‌తో 'మోగ్లీ 2025' ట్రైలర్ ప్రారంభమైంది. రోషన్ కనకాల, సాక్షి సాగర్ మడోల్కర్ జంటగా నటించిన చిత్రం 'మోగ్లీ 2025'. సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బండి సరోజ్‌కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు. టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ని హీరోయిన్ రష్మికా మందన్న లాంచ్ చేసి, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ''జాస్మిన్‌ని కాపాడుకుని మోగ్లీగాడు హీరో అయితే... ఈ కిట్టుపైన దోమ కూడా వాలకుండా చూసుకున్న బంటీగాడు కూడా హీరోనే మామ్మ... తన ప్రేమకోసం యుద్ధం చేస్తున్న ప్రతివోడు హీరోనే...' అంటూ రోషన్ కనకాల చెప్పే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి.

క్రికెట్ నేపథ్యంలో...

• చంద్రశేఖర్, దివ్య భారతి

సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'జీ.ఓ.ఏ.టీ'. మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మించారు. ఈ చిత్రం టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దివ్య భారతి మాట్లాడుతూ– ''బ్యాచిలర్' సినిమా తమిళ్‌లో నాకు ఎంత మంచి పేరు తెచ్చిందో... తెలుగులో 'జీ.ఓ.ఏ.టీ' చిత్రం అంత పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నాను. కథ విన్నప్పుడు నవ్వుతూనే ఉన్నాను. ఈ సినిమా అందర్నీ అలరిస్తుంది'' అని చెప్పారు. చంద్రశేఖర్ మొగుళ్ళ మాట్లాడుతూ– ''మా సినిమా టీజర్‌ని రిలీజ్ చేసిన 'దిల్' రాజుగారికి థ్యాంక్స్. క్రికెట్ నేపథ్యంలో కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. ఆడియన్స్ ఫుల్ మీల్స్‌లాగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. సమాజంలోని ఒక సమస్యను కూడా చూపిస్తున్నాం. లియోన్ జేమ్స్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. మణిశర్మగారు నేపథ్య సంగీతం అందిస్తున్నారు. త్వరలో సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అని తెలిపారు. నటుడు నితిన్ ప్రసన్న, సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

బిజినెస్ రీల్

జియోస్టార్‌తో స్టార్ టీవీ విలీనం

న్యూఢిల్లీ: జియోస్టార్‌తో అనుబంధ సంస్థ స్టార్ టెలివిజన్ ప్రొడక్షన్స్ లిమిటెడ్(ఎస్‌టీపీఎల్) విలీనాన్ని పూర్తిచేసినట్లు డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా వెల్లడించింది. స్టార్ బ్రాండ్‌తోపాటు.. గ్రూప్ కంపెనీలకు లైసెన్సులను ఎస్‌టీపీఎల్ కలిగి ఉంది. స్టార్ ఇండియాతో ఎస్‌టీపీఎల్ విలీనం(ప్రస్తుతం జియోస్టార్ ఇండియా)పై 2024 నవంబర్ 14న రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. జియోస్టార్ సైతం రిలయన్స్‌కు అనుబంధ కంపెనీకాగా.. 2025 నవంబర్ 30 నుంచి జియోస్టార్‌లో ఎస్‌టీపీఎల్ విలీనం అమల్లోకి వచ్చినట్లు తెలియజేసింది. నిజానికి రిలయన్స్ మీడియా బిజినెస్, గ్లోబల్ మీడియా దిగ్గజం వాల్ట్ డిస్నీ దేశీ బిజినెస్ మధ్య భాగస్వామ్య కంపెనీగా 2024 నవంబర్‌లో జియోస్టార్ అవతరించింది. వెరసి సంయుక్త సంస్థ విలువ 8.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. దీంతో దేశీయంగా మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ దిగ్గజ ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తున్న కంపెనీ జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో రూ. 7,232 కోట్ల ఆదాయం సాధించింది. రూ. 1,322 కోట్ల నికర లాభం ఆర్జించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ జియోసినిమా, డిస్నీప్లస్ హాట్‌స్టార్ కలయికతో జియో హాట్‌స్టార్ ఆవిర్భవించిన సంగతి తెలిసిందే.

సాయి పేరెంటరల్స్ చేతికి నౌమెడ్

74.6 శాతం వాటా కొనుగోలు

ముంబై: ఔషధ రంగ డైవర్సిఫైడ్ ఫార్ములేషన్ల కంపెనీ సాయి పేరెంటరల్స్ తాజాగా ఆస్ట్రేలియన్ కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలు చేసింది. నౌమెడ్ ఫార్మాస్యూటికల్స్‌లో 74.6 శాతం వాటాను సొంతం చేసుకుంది. ఇందుకు రూ. 125 కోట్లు వెచ్చించినట్లు సాయి పేరెంటరల్స్ వెల్లడించింది. ప్రయివేట్ లేబుల్ ఓటీసీ ప్రొడక్టుల కంపెనీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఫార్మసీ చైన్‌ను నిర్వహిస్తోంది. 6 కోట్ల ఆస్ట్రేలియన్ డాలర్ల(ఏయూడీ) ఆదాయం సాధించింది. ప్రస్తుతం అడిలైడ్‌లో 5.3 కోట్ల ఏయూడీ పెట్టుబడితో ఆధునిక తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. వివిధ థెరప్యూటిక్ విభాగాలలో 451కుపైగా ప్రొడక్టుల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. కాగా.. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సాయి పేరెంటరల్స్ పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు వీలుగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా రూ. 285 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో 35 లక్షల షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు.

ఐపీవోకు 4 కంపెనీలు రెడీ

- తాజాగా సెబీ గ్రీన్ సిగ్నల్
- ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ..
- రూ. 10,000 కోట్ల సమీకరణకు సై
- జాబితాలో టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్..
- పవరికా, అన్నూ ప్రాజెక్ట్స్ సైతం

ఐపీవో స్ట్రీట్

తాజాగా సెకండరీ మార్కెట్లు కొత్త గరిష్టాల రికార్డ్‌ను సాధించగా.. ప్రైమరీ మార్కెట్లు సైతం ఈ కేలండర్ ఏడాది(2025) సరికొత్త రికార్డులవైపు పరుగెడుతున్నాయి. ఇప్పటికే ఈ ఏడాది 96 కంపెనీలు రూ. 1.6 లక్షల కోట్లు సమకూర్చుకోవడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యాయి. గత మూడు నెలల్లోనే 40 కంపెనీలకుపైగా ఐపీవోకు రావడం విశేషం! ఇంతక్రితం 2024లో 94 కంపెనీలు రూ. 1.6 లక్షల కోట్లు సమీకరించి రికార్డ్ నెలకొల్పాయి. కాగా.. తాజాగా మరో 4 కంపెనీలు నిధుల సమీకరణకు సిద్ధపడనున్నాయి. వివరాలు చూద్దాం..

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ అనుబంధ సంస్థ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ(ఏఎంసీ) పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు తాజాగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రూ. 10,000 కోట్ల సమీకరణ ద్వారా దేశీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు వీలు చిక్కింది. ఈ బాటలో మరో మూడు కంపెనీల ముసాయిదా ప్రాస్పెక్టస్‌లకు సైతం సెబీ ఆమోదముద్ర వేసింది. జాబితాలో పవరికా లిమిటెడ్, టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్, అన్నూ ప్రాజెక్ట్స్ చేరాయి. పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు అనుమతించమంటూ ఈ కంపెనీలు సెబీకి 2025 జూలై– సెప్టెంబర్ మధ్య కాలంలో ప్రాస్పెక్టస్ దాఖలు చేశాయి. తాజాగా అనుమతులు పొందాయి.

ఈ నెలలోనే ఆఫర్

ప్రస్తుతం కళకళలాడుతున్న ప్రైమరీ మార్కెట్ల ప్రభావంతో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ ఈ నెలలోనే పబ్లిక్ ఇష్యూకి రానున్నట్లు తెలుస్తోంది. తద్వారా రూ. 10,000 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. ప్రస్తుతం సంస్థలో ఐసీఐసీఐ బ్యాంక్ వాటా 51 శాతంకాగా.. ప్రుడెన్షియల్ కార్పొరేషన్ 49 శాతం వాటా కలిగి ఉంది. ఇష్యూలో భాగంగా 1.76 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్ సంస్థ ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్(యూకే) ఆఫర్ చేయనుంది. దీంతో ఐపీవో నిధులు ప్రుడెన్షియల్ కార్పొరేషన్(ప్రమోటర్)కు చేరనున్నాయి. దేశీయంగా ఇప్పటికే నాలుగు అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యాయి. లిస్టెడ్ ఏఎంసీలు.. హెచ్‌డీఎఫ్‌సీ, యూటీఐ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్, శ్రీరామ్, నిప్పన్ లైఫ్ జాబితాలో ఐదో కంపెనీగా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ చేరనుంది.

పవర్ సొల్యూషన్స్..

పవర్ సొల్యూషన్స్ సమకూర్చే పవరికా లిమిటెడ్ ఐపీవోకు రానుంది. దీనిలో భాగంగా రూ. 700 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 700 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు ఆఫర్ చేయనున్నారు. వెరసి ఇష్యూ ద్వారా రూ. 1,400 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 525 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించనుంది. సాధారణ కార్పొరేట్ అవసరాలకు మరికొన్ని నిధులు కేటాయించనుంది.

వృథా నీటి సొల్యూషన్లు

వ్యర్థ జలాల ట్రీట్‌మెంట్ సొల్యూషన్లు అందించే టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ ఐపీవోకు వస్తోంది. దీనిలో భాగంగా 95.05 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో 23.76 లక్షల షేర్లను ప్రమోటర్ సంస్థ కార్తకేయ కన్‌స్ట్రక్షన్స్ విక్రయానికి ఉంచనుంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 138 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, మిగిలిన నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది.

ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌లో

ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌లో సేవలందిస్తున్న అన్నూ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతోంది. ఇందుకు అనుగుణంగా 2.2 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. తద్వారా ఐపీవో చేపట్టనుంది. 2003లో అన్నూ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్ట్(ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్‌గా ఏర్పాటైన కంపెనీ తదుపరి అన్నూ ప్రాజెక్ట్స్‌గా అవతరించింది. మౌలిక రంగ సంబంధ డిజైన్, డెవలప్‌మెంట్, అభివృద్ధి, నిర్వహణ తదితర సర్వీసులు సమకూర్చుతోంది.

వేక్‌ఫిట్ @ రూ. 185–195

హోమ్, ఫర్నిషింగ్స్ కంపెనీ వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రూ. 185–195 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 8న ప్రారంభంకానున్న ఇష్యూలో భాగంగా రూ. 377 కోట్లకుపైగా విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా రూ. 912 కోట్ల విలువైన 4.67 కోట్లకుపైగా షేర్లను కంపెనీ ప్రమోటర్లతోపాటు ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఇష్యూ ద్వారా రూ. 1,289 కోట్లు సమీకరించాలని ఆశిస్తోంది. ఇష్యూ 10న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఈ నెల 5న షేర్లను ఆఫర్ చేయనుంది. ఇష్యూ తదుపరి ప్రమోటర్ల వాటా 43.7 శాతం నుంచి 37 శాతానికి దిగిరానున్నట్లు కంపెనీ సహవ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామలింగెగౌడ వెల్లడించారు. ఈ నెల 15కల్లా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్‌కానుంది. కంపెనీ విలువ రూ. 6,400 కోట్లుగా నమోదయ్యే వీలుంది.

నిధుల వినియోగమిలా

ఈక్విటీ జారీ నిధులలో రూ. 31 కోట్లు కొత్తగా 117 కోకో రెగ్యులర్ స్టోర్ల ఏర్పాటుకు, రూ. 15 కోట్లు మెషీనరీ తదితర కొనుగోళ్లకు, రూ. 161 కోట్లు లీజ్, సబ్‌లీజ్ అద్దెలుసహా ప్రస్తుత స్టోర్ల లైసెన్స్ ఫీజు చెల్లింపులకు వినియోగించనున్నట్లు వేక్‌ఫిట్ పేర్కొంది. మరో రూ. 108 కోట్లు మార్కెటింగ్, ప్రకటనలకు కేటాయించనుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. ప్రస్తుతం 130 స్టోర్లను నిర్వహిస్తున్న కంపెనీ వార్షికంగా 25–45 స్టోర్లను జత చేసుకునే ప్రణాళికలు అమలు చేయనుంది. 2016లో ఏర్పాటైన కంపెనీ హోమ్, ఫర్నిషింగ్ మార్కెట్లో దేశీయంగా వేగవంత వృద్ధిని సాధిస్తోంది. 2024 మార్చి31కల్లా రూ. 1,000 కోట్లుపైగా ఆదాయం అందుకుంది. 2025 సెప్టెంబర్30కల్లా 6 నెలల్లో రూ. 724 కోట్ల టర్నోవర్, రూ. 35 కోట్ల నికర లాభం ఆర్జించింది. కంపెనీ సొంత చానళ్లు, కోకో స్టోర్లతోపాటు.. ఇతర ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మల్టీబ్రాండ్ ఔట్‌లెట్ల ద్వారా విభిన్న ఫర్నీచర్, ఫర్నిషింగ్స్ ప్రొడక్టులను విక్రయిస్తోంది. బెంగళూరు(కర్ణాటక), హోసూర్(తమిళనాడు), సోనిపట్(హర్యానా)లలో రెండేసి చొప్పున తయారీ యూనిట్లను కలిగి ఉంది.

క్రిప్టో తరహా ఆర్థిక ఉత్పత్తులతో సవాళ్లు

- ప్రపంచ దేశాల మధ్య సహకారం అవసరం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ఆర్థిక వ్యవస్థలు డిజటల్‌గా మారుతుండడం, క్రిప్టో, స్టెబుల్ కాయిన్లు తరహా కొత్త ఆర్థిక ఉత్పత్తులు పుట్టుకొస్తుండడంతో.. వీటి కారణంగా తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాల మధ్య సహకారం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. లబ్ధిదారుల వివరాలు, పన్నుల సమాచారాన్ని సకాలంలో పంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇందుకోసం కృత్రిమ మేథ (ఏఐ) వంటి సాధనాలను వినియోగించుకోవాలని, దేశాల మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు. ఇందుకు వీలుగా అంతర్జాతీయ ఫోరమ్ కోసం మంత్రి సీతారామన్ పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రమాణాలను మరింత బలోపేతం చేయడంతోపాటు పంచుకున్న సమాచారం ఆధారంగా ఫలితాలు సాధించేందుకు ఇది అవసరమని అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో మంగళవారం 18వ గ్లోబల్ ఫోరమ్ ప్లీనరీ సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతారామన్ మాట్లాడారు. ఏ ఒక్క దేశం తనంతట తాను ఈ సవాళ్లను పరిష్కరించలేదన్నారు. సహకారం, విశ్వాసం, సకాలంలో సరైన సమాచారం పంచుకోవడం అవసరమన్నారు. స్పష్టమైన నిబంధనల మేరకు నడుచుకుంటే పన్నుల్లో పారదర్శకత, కచ్చితత్వం ఉంటుందన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో దేశంలో స్వచ్ఛంద నిబంధనల అమలు మెరుగుపడినట్టు మంత్రి చెప్పారు. సకాలంలో సమాచారాన్ని గుర్తించేందుకు ఏఐ తరహా టెక్నాలజీలు అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఆవిష్కరణలు అన్నవి జవాబుదారీగా ఉండాలంటూ.. ఇవి వ్యవస్థలకు బలాన్ని, విశ్వసనీయతను తెచ్చిపెట్టే విధంగా ఉండాలన్నారు.

రహస్య సమాచారం..

డేటా గోప్యతకు సంబంధించి బలమైన వ్యవస్థల దిశగా దేశాలు కలసి పనిచేయాలని ఇదే కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ పిలుపునిచ్చాన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పంచుకునే సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలన్నారు.

మెరుగైన స్థితిలో భారత్

- జీడీపీ వృద్ధి 7 శాతంపైనే
- జీడీపీలో తయారీ వాటా పెరగాలి
- ఫిక్కీ ప్రెసిడెంట్ అనంత్ గోయెంకా

న్యూఢిల్లీ: భారత్ వృద్ధి పరంగా మెరుగైన స్థానంలో ఉందని.. సంస్కరణలు, బలమైన స్థూల ఆర్థిక పర్థిస్థితులతో 2025–26లో జీడీపీ వృద్ధి 7 శాతానికిపైనే నమోదవుతుందని ఫిక్కీ ప్రెసిడెంట్ అనంత్ గోయెంకా (ఆర్‌పీజీ గ్రూప్ వైస్ చైర్మన్ కూడా) అన్నారు. జీడీపీలో తయారీ రంగం వాటా ప్రస్తుతం 15–17 శాతం ఉండగా, వచ్చే ఏడాది 20–25 శాతానికి పెంచడంపై ఫిక్కీ దృష్టి సారిస్తుందని చెప్పారు. ''దీన్ని సాధించేందుకు వీలుగా కొన్ని ప్రాధాన్యతలను ఎంపిక చేశాం. పరిశోధన, అభివృద్ధికి (ఆర్‌అండ్‌డీ) జీడీపీలో కేటాయింపులను 0.7 శాతం నుంచి ఒక శాతానికి పైగా పెంచాలి. పరిశ్రమ–విద్యా సంస్థల మధ్య భాగస్వామ్యాలను బలోపేతం చేయాలి. వ్యాపార సులభతర నిర్వహణను ప్రోత్సహించాలి. నాణ్యత, పని ప్రదేశాల్లో మహిళలకు అవకాశం కల్పించడం, సుస్థిర విధానాలను అనుసరించడం ద్వారా తయారీ రంగంలో సమర్థతను పెంచాలి. జీడీపీ వృద్ధి 2025–26లో 7 శాతానికిపైనే నమోదవుతుంది. ఆదాయపన్ను శ్లాబులు, జీఎస్‌టీలో మార్పులు, కార్మిక చట్టాల్లో మార్పులతోపాటు స్థూల ఆర్థిక అంశాలు ఎంతో బలంగా ఉన్నాయి''అని అనంత్ గోయెంకా తెలిపారు. వాణిజ్యం విషయంలో నెలకొన్న సవాళ్లు సైతం స్వల్పకాలంలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కనుక భారత్ ఎంతో సానుకూల స్థితిలో ఉందన్నారు. ప్రైవేటు మూలధన వ్యయాలు సైతం పుంజుకోనున్నట్టు చెప్పారు. సామర్థ్యం వినియోగం పెరిగితే అప్పుడు గ్రీన్‌ఫీల్డ్ (కొత్త ప్లాంట్లు/కొత్త ప్రాజెక్టులపై) పెట్టుబడులు సైతం పెరుగుతాయన్నారు.

బంగారం ర్యాలీకి బ్రేక్

- 10 గ్రాములకు రూ.1,670 నష్టం
- ఢిల్లీలో ధర రూ.1,31,530
- రూ.4,360 ఎగసిన వెండి ధర

న్యూఢిల్లీ: పసిడి వరుస ర్యాలీకి మంగళవారం బ్రేక్ పడగా, వెండి మాత్రం తన పరుగు కొనసాగించింది. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం ధర 10 గ్రాములకు రూ.1,670 నష్టపోయి రూ.1,31,530కు పరిమితమైంది. మరోవైపు వెండి ధర వరుసగా ఐదో రోజూ ర్యాలీ చేసింది. రూ.4,360 పెరగడంతో కిలో ధర రూ.1,81,360కి చేరింది. ''బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరడంతో ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపించారు. ఈ వారం చివర్లో యూఎస్ స్థూల ఆర్థిక డేటా విడుదలకు ముందు ట్రేడర్లు అప్రమత్త ధోరణిని అనుసరించారు''అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ విభాగం సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయంగా చూస్తే స్పాట్ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు 45 డాలర్లు నష్టపోయి (ఒక శాతం) 4,187 డాలర్లకు పరిమితమైంది. వెండి ధర సైతం 1.77 డాలర్లు తగ్గి ఔన్స్‌కు 56.97 డాలర్ల వద్ద ఉంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.95 కనిష్ట స్థాయికి పడిపోవడం, వాణిజ్య అనిశ్చితులు బులియన్ ధరలకు మద్దతునిస్తున్నట్టు మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీ విభాగం హెడ్ ప్రవీణ్‌సింగ్ తెలిపారు. తయారీ వరుసగా తొమ్మిదో నెలలో క్షీణించిందన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ సప్లయ్ మేనేజ్‌మెంట్ డేటా వడ్డీ రేట్లను సులభతరం చేసే దిశగా ఫెడ్‌పై ఒత్తిడులు పెంచినట్టు కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ ఏవీపీ కేనత్ చైన్‌వాలా వివరించారు. యూఎస్ ఫెడ్‌కు కొత్తగా వచ్చే చైర్మన్ మరింత సులభతర విధానాన్ని అనుసరిస్తారన్న అంచనాలు బంగారం, వెండి ధరలు కిందకు వెళ్లకుండా మద్దతునిస్తున్నట్టు ఆగ్మంట్ రీసెర్చ్ హెడ్ రెనీషా చైనాని తెలిపారు.

జాతీయ రహదార్లపై అలర్ట్ వ్యవస్థ

జియోతో ఎన్‌హెచ్ఏఐ ఒప్పందం

న్యూఢిల్లీ: జాతీయ రహదారి నెట్‌వర్క్‌వ్యాప్తంగా భద్రతకు సంబంధించి అలర్ట్ వ్యవస్థను ప్రవేశపెట్టే దిశగా టెలికం దిగ్గజం రిలయన్స్ జియోతో ప్రభుత్వ రంగ ఎన్‌హెచ్ఏఐ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారమున్న ప్రదేశాలు, పశువులు తిరిగే ప్రాంతాలు, మంచు ఉండే ప్రదేశాలు, ఎమర్జెన్సీ డైవర్షన్లకు దగ్గర్లో ఉన్న ప్రయాణికుల మొబైల్ ఫోన్లకు అలర్ట్‌లను పంపి అప్రమత్తం చేసేందుకు ఇది ఉపయోగపడనుంది. జియోకి చెందిన 4జీ, 5జీ నెట్‌వర్క్‌ని ఉపయోగించుకుని కంపెనీ మొబైల్ యూజర్లకు ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్ సందేశాలు, అత్యవసర కాల్స్ చేయడం ద్వారా అలర్ట్ చేస్తారు. దీంతో ఆయా సూచనలకు తగ్గట్లుగా డ్రైవర్లు వేగాన్ని నియంత్రించుకోవడంతో పాటు వాహనాన్ని అప్రమత్తంగా నడిపేందుకు వీలవుతుంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఓఎఫ్ఎస్ షురూ

- 6 శాతం వాటా విక్రయానికి ప్రభుత్వం సై
- ఫ్లోర్ ధర షేరుకి రూ. 54

న్యూఢిల్లీ: పీఎస్‌యూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీవోఎం)లో ప్రభుత్వం 6 శాతం వాటా విక్రయించనుంది. మంగళవారం(2న) ప్రారంభమైన ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్)కు భారీ డిమాండ్ కనిపించిన నేపథ్యంలో గ్రీన్ షూ ఆప్షన్‌కింద ప్రభుత్వం 6 శాతం వాటా విక్రయించాలని నిర్ణయించింది. ఇందుకు ఫ్లోర్ ధర షేరుకి రూ. 54కాగా.. సంస్థాగత ఇన్వెస్టర్లకు ప్రారంభమైన ఆఫర్ నేడు(3న) రిటైలర్లకు అందుబాటులోకి రానుంది. ఓఎఫ్ఎస్‌లో భాగంగా ప్రభుత్వం బ్యాంక్‌లో తొలుత 5 % వాటాకు సమానమైన 38,454,77,748 షేర్లను విక్రయానికి ఉంచింది. అయితే ఆఫర్ తొలి రోజునే 400 శాతం సబ్‌స్క్రిప్షన్‌ను సాధించింది. దీంతో మరో 7,69,15,549 షేర్లను(1 శాతం వాటా) సైతం అమ్మివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎక్స్‌లో పోస్ట్ ద్వారా దీపమ్ కార్యదర్శి అరునిష్ చావ్లా వెల్లడించారు. వెరసి ప్రభుత్వం 6 శాతం వాటాకు సమానమైన 46.14 కోట్లకుపైగా షేర్లను విక్రయించనుంది.

రూ. 2,492 కోట్లు

ఫ్లోర్ ధర ప్రకారం బీవోఎంలో వాటా విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ. 2,492 కోట్లు అందనుంది. సోమవారం ముగింపు ధర రూ. 57.66తో పోలిస్తే 6.3% డిస్కౌంట్‌లో ఫ్లోర్ ధరను ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం బ్యాంక్‌లో ప్రభుత్వానికి 79.6% వాటా ఉంది. తాజా వాటా విక్రయం ద్వారా బ్యాంక్‌లో ప్రభుత్వ వాటా 75% దిగువకు దిగిరావడంతోపాటు.. పబ్లిక్‌కు కనీసం 25% వాటా నిబంధన అమలుకు వీలు చిక్కనుంది. కాగా.. మరో 4 పీఎస్‌యూ బ్యాంకులలో సైతం ప్రభుత్వం గడువులోగా మైనారిటీ వాటాను పబ్లిక్‌కు ఆఫర్ చేయవలసి ఉంది. ఈ జాబితాలో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ప్రభుత్వ వాటా 94.6 శాతం), పంజాబ్– సింద్ బ్యాంక్(93.9 శాతం), యుకో బ్యాంక్(91 శాతం), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(89.3 శాతం) చేరాయి.

లిస్టెడ్ కంపెనీల్లో మహిళలకు దక్కని ప్రాధాన్యం

- 52 శాతం పైగా సంస్థల్లో 10 శాతం లోపే వాటా
- ఎన్ఎస్ఈ కంపెనీలపై నివేదిక

న్యూఢిల్లీ: కంపెనీల సిబ్బందిలో మహిళలకు మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా లిస్టెడ్ సంస్థల్లో వారి వాటా అంతంతమాత్రంగానే ఉంటోంది. ఎన్ఎస్ఈలో లిస్టయిన దాదాపు సగం కంపెనీల్లో (52 శాతం) ఉద్యోగినుల సంఖ్య 10 శాతం లోపే ఉంది. స్వచ్ఛంద సంస్థ ఉదైతీ విడుదల చేసిన 'సీజీజీ డ్యాష్‌బోర్డ్ 2024–25' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఎన్ఎస్ఈలో లిస్టయిన 1,386 కంపెనీల బాధ్యతాయుత వ్యాపారం, పర్యావరణహిత కార్యకలాపాల నివేదికలు (బీఆర్ఎస్ఆర్), సంస్థల వార్షిక నివేదికల ఆధారంగా ఈ రిపోర్ట్ రూపొందింది. వివిధ రంగాలవ్యాప్తంగా మహిళలు .. పురుషుల ప్రాతినిధ్యం, జీతాల్లో అంతరాలు, నాయకత్వ స్థానాల్లో సమ్మిళితత్వం, అట్రిషన్ (ఉద్యోగుల వలసలు) తదితర అంశాలను ఇందులో పరిశీలించారు. 'సిబ్బందిలో మహిళల ప్రాతినిధ్యం గత అయిదేళ్లుగా స్థిరంగా పెరుగుతోంది. అయినప్పటికీ ఈ ఏడాది గణాంకాలు చూస్తుంటే అది అంత వేగంగా పెరగడం లేదని తెలుస్తుంది. ఎన్ఎస్ఈలో లిస్టయిన 2,615 సంస్థల్లో కేవలం సగం మాత్రమే లింగ ప్రాతినిధ్య డేటాను ఇస్తున్నాయి కాబట్టి మన ముందు ప్రస్తుతం ఉన్నది పాక్షిక ముఖ చిత్రమే' అని ఉదైతీ వ్యవస్థాపక సీఈవో పూజా శర్మ గోయల్ తెలిపారు.

రిపోర్ట్‌లో మరిన్ని విశేషాలు..

- మొత్తం ఉద్యోగుల సంఖ్య 6 శాతం పెరగ్గా, మహిళా ఉద్యోగుల సంఖ్య 7 శాతం పెరిగింది. మరింత మంది మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్నప్పటికీ నిర్దేశిత లక్ష్యాల స్థాయిలో వారి వాటా పెరగడం లేదు.
- ఆసుపత్రులు, ప్రయోగశాలల్లో మహిళల ప్రాతినిధ్యం 45 శాతం నుంచి 48 శాతానికి, వినియోగదారుల సర్వీసుల్లో 30 % నుంచి 34 శాతానికి పెరగ్గా, ఐటీ (34 శాతం), బ్యాంకింగ్ (26 శాతం)లో పెద్దగా మార్పు నమోదు కాలేదు.
- మహిళలు, పురుషుల జీతాల మధ్య వ్యత్యాసం 2024, 2025 ఆర్థిక సంవత్సరాల్లో 6.7 శాతం నుంచి 3.3 శాతానికి తగ్గింది. అయితే, మహిళల ప్రాతినిధ్యం ఎక్కువే ఉన్నప్పటికీ టెక్స్‌టైల్స్ (30.4 శాతం), డైవర్సిఫైడ్ (28.5 శాతం), మెటల్స్ .. మైనింగ్ (17 శాతం)లో మాత్రం వ్యత్యాసరం ఎక్కువగానే ఉంటుంది. మరోవైపు పురుషాధిక్యం ఎక్కువగా ఉండే కొన్ని రంగాల్లో జీతాల మధ్య వ్యత్యాసం రివర్స్‌లో ఉంది. పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా ఆర్జిస్తున్న రంగాల్లో ఫార్మా (8 శాతం), కన్జూమర్ డ్యూరబుల్స్ (7 శాతం) ఉన్నాయి.
- లైంగిక వేధింపుల నివారణ నిబంధనలు (పీవోఎస్‌హెచ్) గురించి అవగాహన పెరుగుతోంది. పని ప్రదేశాల్లో సహోద్యోగుల తప్పుడు ప్రవర్తనపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకొస్తున్నారు. లైంగిక వేధింపు ఫిర్యాదులు 16 శాతం పెరగడం ఇందుకు నిదర్శనం. అయితే, ఫిర్యాదుల స్థాయిలో పరిష్కారాల వేగం ఉండటం లేదు. పెండింగ్ కేసులు 28 శాతం దీన్ని సూచిస్తుంది.
- ఈ నేపథ్యంలో భద్రత, సమాన అవకాశాలు, వర్క్‌ప్లేస్ డిజైన్ విషయాల్లో వ్యవస్థాగతంగా ఉన్న అవరోధాలను అధిగమించే దిశగా ఇటీవలి లేబర్ కోడ్ ముందడుగులాంటిది. వీటిని మార్చుకోగలిగి, స్మార్ట్ విధానాలను అమలు చేస్తే, ప్రభుత్వం..కంపెనీలు చొరవ చూపితే మరింత మంది మహిళలు ఆర్థిక కార్యకలాపాల్లో పాలుపంచుకునే ప్రక్రియ వేగవంతం అవుతుంది.

రూఫ్‌టాప్‌కు ఏడీబీ సోలార్ దన్ను

రూ. 5,780 కోట్ల రుణాలకు సై

న్యూఢిల్లీ: విభిన్న రంగాల అభివృద్ధికి నిధులు సమకూర్చే ఏడీబీ తాజాగా భారత్‌లో రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు నిధులు అందించనుంది. 65 కోట్ల డాలర్ల(రూ. 5,780 కోట్లు) పాలసీ ఆధారిత రుణాన్ని మంజూరు చేసేందుకు అనుమతించింది. తద్వారా దేశీయంగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వానికి మద్దతివ్వనుంది. తద్వారా 2027కల్లా కోటి గృహాలకు శుద్ధ ఇంధనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రణాళికలకు ఊతం లభించనుంది.

సబ్‌ప్రోగ్రామ్–1లో భాగంగా మల్టీలేటరల్ బ్యాంక్ ఏడీబీ నిధులు సమకూర్చనుంది. దీంతో ప్రధాన మంత్రి సూర్య ఘర్, ముఫ్త్ బిజిలీ యోజన(పీఎంఎస్‌జీఎంబీవై)లో భాగంగా అందరికీ అందుబాటులో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ అభివృద్ధికి వీలు చిక్కనున్నట్లు ఏడీబీ పేర్కొంది. ఈ పథకంకింద 3 కిలోవాట్ల(కేడబ్ల్యూ)వరకూ రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే గృహ వినియోగదారులకు ఆర్థిక చేయూత అందుతుంది. 2 కేడబ్ల్యూ వరకూ 60 శాతం సబ్సిడీ, అదనంగా మరో 2–3 కేడబ్ల్యూ మధ్య 40 శాతం సబ్సిడీ లభిస్తుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

3-12-2025

విశాఖ	640–00
చిత్తూరు	663–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	645–00
విజయవాడ	670–00
రిటైల్ ధర (డజను)	90.00
హైదరాబాద్	645–00
వరంగల్	647–00
రిటైల్ ధర	7.05

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ASIANPAINT	2,958.00	3.15
DRREDDY	1,276.50	1.3
MARUTI	16,245.00	0.92
BHARTIARTL	2,107.80	0.87
SBILIFE	1,985.00	0.68

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
INDIGO	5,700.00	-1.62
ICICIBANK	1,373.80	-1.17
RELIANCE	1,548.30	-1.14
HDFCBANK	991.4	-1.07
AXISBANK	1,262.30	-1.05

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	5,894
ఎన్ఎస్ఈ	93,814
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,46,905
ఎఫ్ఐఐ	- 3,642
డీఐఐ	+ 4,646

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	58.96	$	59.32
బ్రెంట్	62.79	$	63.17

వెస్టిండీస్‌తో తొలి టెస్టు: న్యూజిలాండ్ 231/9

క్రైస్ట్‌చర్చ్: సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మంగళవారం ప్రారంభమైన తొలి టెస్టులో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 70 ఓవర్లలో 9 వికెట్లకు 231 పరుగులు చేసింది. మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (52 ; 6 ఫోర్లు) హాఫ్ సెంచరీతో రాణించాడు. బ్రేస్‌వెల్ (47 ; 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. కెప్టెన్ టామ్ లాథమ్ (24), బ్లండెల్ (29), నాథన్ స్మిత్ (23) తలా కొన్ని పరుగులు చేశారు. కాన్వే (0), రచిన్ రవీంద్ర (3), విల్ యంగ్ (14) విఫలమయ్యారు. ఈ పర్యటనలో టి20, వన్డే సిరీస్‌లు కోల్పోయిన వెస్టిండీస్ టెస్టు సిరీస్‌లో మాత్రం బౌలింగ్‌తో ఆకట్టుకుంది. కరీబియన్ బౌలర్లలో రోచ్, షీల్డ్స్, గ్రేవ్స్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

టెస్టులు ఆడే సత్తా ఉంది: తిలక్ వర్మ

న్యూఢిల్లీ: సంప్రదాయ టెస్టు క్రికెట్ సైతం ఆడే సత్తా తనలో ఉందని భారత బ్యాటర్ ఠాకూర్ తిలక్ వర్మ అన్నాడు. వికెట్ల మధ్య వేగంగా పరుగులు రాబట్టేందుకు విరాట్ కోహ్లి సలహా తీసుకున్నానని ఈ స్టార్ హైదరాబాదీ క్రికెటర్ చెప్పాడు. భారత్ తరఫున అంతర్జాతీయ వన్డేలు ఆడిన 23 ఏళ్ల బ్యాటర్‌కు ఇంకా టెస్టులు ఆడే అవకాశమైతే రాలేదు. అయితే భారత టి20 జట్టులో మాత్రం పదిలమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇటీవల దుబాయ్‌లో జరిగిన ఆసియా టి20 క్రికెట్ టోర్నీలో భారత్‌ను విజేతగా నిలిపేందుకు అజేయ పోరాటం చేశాడు. డిజిటల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తిలక్ మాట్లాడుతూ 'వన్డేలు, టెస్టులు కూడా నాకు నప్పుతాయి. సంప్రదాయ ఫార్మాట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను. మరిన్ని వన్డేలు ఆడేందుకు నేనెంతగానో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా. ఒకే జట్టులో రోహిత్, విరాట్ ఉంటే ఆ జట్టులో ఆత్మవిశ్వాసం మరోస్థాయిలో ఉంటుంది. వాళ్లిద్దరికి ఎంతో అనుభవముంది. వారి పరుగుల పరిజ్ఞానం అద్భుతం. నేనైతే వీలైనప్పుడల్లా వారి సలహాలు తీసుకుంటూనే ఉంటాను. ముఖ్యంగా ఫిట్‌నెస్‌లో కోహ్లి సూపర్. అందుకే వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసేందుకు అతని చిట్కాలే పాటిస్తా' అని అన్నాడు. హైదరాబాద్ స్టార్ బ్యాటర్ టీమిండియా తరఫున కేవలం నాలుగే వన్డేలు ఆడాడు. ఫిఫ్టీ (52) సహా 68 పరుగులు చేశాడు. రెండేళ్ల క్రితం 2023లో దక్షిణాఫ్రికా పర్యటనలో చివరిసారిగా వన్డే ఆడిన అతనికి మళ్లీ 50 ఓవర్ల ఫార్మాట్‌లో బరిలోకి దిగే అవకాశం లభించలేదు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లలో వచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకుంటానని చెప్పాడు.

మ్యాక్స్‌వెల్ కూడా...

ఐపీఎల్ నుంచి తప్పుకున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్

ఫ్రాంచైజీలు మొగ్గుచూపవనే ముందుజాగ్రత్త ● మొయిన్ అలీ కూడా దూరం



మ్యాక్స్‌వెల్

సిడ్నీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నుంచి తప్పుకుంటున్న సీనియర్ ఆటగాళ్ల జాబితా పెరుగుతోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా స్టార్ ఫాఫ్ డుప్లెసిస్, వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రె రసెల్ లీగ్‌కు దూరం కాగా... ఇప్పుడా జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ చేరారు. ఈ నెల 16న అబుదాబి వేదికగా ఐపీఎల్ మినీ వేలం జరగనుండగా... ఇప్పటికే దాదాపు అన్నీ ఫ్రాంచైజీల వద్ద సరిపడా విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. దీంతో తమకు అవకాశం దక్కదని భావించిన పలువురు సీనియర్ ప్లేయర్లు లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటున్నారు. 2012 నుంచి ఐపీఎల్‌లో కొనసాగుతున్న మ్యాక్స్‌వెల్... చాలా సీజన్‌లలో భారీ అంచనాలతో అత్యధిక ధర దక్కించుకున్నా... మైదానంలో మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. లీగ్‌లో నాలుగు ఫ్రాంచైజీలకు (పంజాబ్, ఢిల్లీ, ముంబై, బెంగళూరు) ప్రాతినిధ్యం వహించిన 37 ఏళ్ల మ్యాక్స్‌వెల్... తనదైన ముద్ర వేయలేకపోయాడు. ఐపీఎల్‌లో 141 మ్యాచ్‌లాడి 2819 పరుగులు చేసిన మ్యాక్స్‌వెల్ 41 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో... ఇక ఐపీఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు మంగళవారం సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించాడు. 'ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో నా పేరు నమోదు చేసుకోలేదు. లీగ్ నాకు ఎంతో ఇచ్చింది. ఇక్కడ ఎన్నో మరపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. కేవలం ఒక క్రికెటర్‌గానే కాకుండా... వ్యక్తిగానూ నన్ను ఐపీఎల్ ఎంతో మార్చింది. ఎంతోమంది అంతర్జాతీయ స్టార్‌లతో కలిసి ఆడే అవకాశం దక్కింది. ఇక అభిమానుల ఆదరణ అమోఘం. ఇలాంటి ఎన్నో తీపి గుర్తులను ఎప్పటికీ దాచుకుంటా' అని మ్యాక్స్‌వెల్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలిపాడు. ఓవరాల్‌గా 13 సీజన్‌ల పాటు ఐపీఎల్ ఆడిన మ్యాక్స్‌వెల్ 2021లో మాత్రమే 500 పైచిలుకు పరుగులు చేశాడు. గతేడాది పంజాబ్ కింగ్స్ జట్టు అతడిని రూ. 4 కోట్ల 20 లక్షలకు కొనుగోలు చేయగా... ఏడు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన మ్యాక్స్‌వెల్ దానికి న్యాయం చేయలేకపోయాడు. దీంతో ఈసారి వేలంలో అతడిని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ముందుకు రాకపోవచ్చనే ఉద్దేశంతో అతడు లీగ్‌కు దూరం అవుతున్నట్లు ప్రకటించాడు.



మొయిన్ అలీ

పీఎస్‌ఎల్ బరిలో మొయిన్ అలీ

ఇక 8 ఏళ్లుగా ఐపీఎల్‌లో ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ కూడా ఐపీఎల్‌ను వీడి పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో ఆడేందుకు ఆసక్తి కనబరుస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మొయిన్ అలీ రెండుసార్లు ఐపీఎల్ ట్రోఫీ నెగ్గాడు. నవంబర్ 30తోనే ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగియగా... మినీ వేలంలో అత్యధికంగా 77 మంది ప్లేయర్లను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. అందులో 31 మంది విదేశీ ఆటగాళ్లకు చాన్స్ ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ. 64.3 కోట్లు ఉండగా... చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో రూ. 43.4 కోట్లు ఉన్నాయి. గత వేలంలో రూ. 23.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసుకున్న వెంకటేశ్ అయ్యర్ సహా మొత్తం 9 మంది ఆటగాళ్లను కోల్‌కతా ఫ్రాంచైజీ వేలానికి వదిలేసింది. 2025 మెగా వేలానికి దూరంగా ఉన్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు ఈసారి భారీ మొత్తం దక్కే అవకాశం ఉంది. వేలం బరిలో ఉన్న వారిలో రవి బిష్ణోయ్, స్టీవ్ స్మిత్, మెక్‌గుర్క్, ఇన్‌గ్లిస్, అట్కిన్సన్, డకెట్, లివింగ్‌స్టోన్, డెవాన్ కాన్వే, జెమీసన్, డేవిడ్ మిల్లర్, పతిరణ, తీక్షణపై అందరి దృష్టి నిలవనుంది.

రూ. 2 కోట్ల ప్రాథమిక ధర గల ఆటగాళ్ల జాబితా

రవి బిష్ణోయ్, వెంకటేశ్ అయ్యర్ (భారత్), ముజీబ్, నవీన్ ఉల్ హక్ (అఫ్గానిస్తాన్), సీన్ అబాట్, అస్టన్ అగర్, కూపర్ కొనొల్లీ, జేక్ ఫ్రెజర్ మెక్‌గుర్క్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇన్‌గ్లిస్, స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా), ముస్తఫిజుర్ రహమాన్ (బంగ్లాదేశ్), అట్కిన్సన్, టామ్ బాంటన్, టామ్ కరన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, డాన్ లారెన్స్, లివింగ్‌స్టోన్, టైమల్ మిల్స్, జేమీ స్మిత్ (ఇంగ్లండ్), ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్‌వెల్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, మ్యాట్ హెన్రీ, కైల్ జెమీసన్, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, విల్ ఓ రూర్కె, రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్), గెరాల్డ్ కోట్జీ, డేవిడ్ మిల్లర్, ఇన్‌గిడి, అన్రిచ్ నోర్జే, రిలీ రూసో, తబ్రేజ్ షమ్సీ, డేవిడ్ వీస్ (దక్షిణాఫ్రికా), హసరంగ, మతీశ పతిరణ, మహేశ్ తీక్షణ (శ్రీలంక), జేసన్ హోల్డర్, షై హోప్, అకీల్ హుసేన్, అల్జారీ జోసెఫ్ (వెస్టిండీస్).

అశ్విన్ హెబ్బర్ మెరుపులు

45 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 78 రైల్వేస్‌పై ఆంధ్ర జట్టు గెలుపు

లక్నో: ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 క్రికెట్ టోర్నీలో ఆంధ్ర జట్టు మళ్లీ గెలుపు బాట పట్టింది. గ్రూప్ 'ఎ'లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి, మూడో మ్యాచ్‌లో ముంబై చేతిలో ఓడిన ఆంధ్ర... నాలుగో మ్యాచ్‌లో రైల్వేస్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన రైల్వేస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 167 పరుగులు చేసింది. ఉపేంద్ర యాదవ్ (44 బంతుల్లో 55; 8 ఫోర్లు, 1 సిక్స్), రవి సింగ్ (23 బంతుల్లో 49; 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు 30 పరుగులిచ్చి 3 వికెట్లు, శశికాంత్ 33 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఆంధ్ర జట్టు 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అశ్విన్ హెబ్బర్ (45 బంతుల్లో 78; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరిపించాడు. అశ్విన్ హెబ్బర్ అవుటయ్యాక... పాండురంగరాజు (25 బంతుల్లో 25; 2 సిక్స్‌లు), ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్ (23 బంతుల్లో 39 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆంధ్ర విజయాన్ని ఖాయం చేశారు. ప్రస్తుతం ఆంధ్ర జట్టు 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. గురువారం జరిగే తదుపరి మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్ జట్టుతో ఆంధ్ర ఆడుతుంది.

రాణించిన తనయ్, రక్షణ్ రెడ్డి

ఉత్తరప్రదేశ్‌పై హైదరాబాద్ విజయం



తనయ్

కోల్‌కతా: బంతితో తనయ్ త్యాగరాజన్ (3/29), రక్షణ్ రెడ్డి (3/31) మెరిపించడంతో... ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ మూడో విజయాన్ని అందుకుంది. ఉత్తరప్రదేశ్‌తో మంగళవారం జరిగిన గ్రూప్ 'బి' మ్యాచ్‌లో హైదరాబాద్ మూడు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ 19.2 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. మాధవ్ కౌశిక్ (31 బంతుల్లో 37; 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హైదరాబాద్ కెప్టెన్ చామా మిలింద్ 2 వికెట్లు పడగొట్టగా... మొహమ్మద్ సిరాజ్, నితిన్ సాయి యాదవ్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. కీపర్ ప్రజ్ఞయ్ రెడ్డి 5 క్యాచ్‌లు పట్టాడు. ఈ క్రమంలో టి20 మ్యాచ్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన హైదరాబాద్ వికెట్ కీపర్‌గా ప్రజ్ఞయ్ రెడ్డి గుర్తింపు పొందాడు. గతంలో ఈ రికార్డు కొల్లా సుమంత్ (4 క్యాచ్‌లు) పేరిట ఉంది. 128 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 17.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి అధిగమించింది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్ (26 బంతుల్లో 43; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), అమన్ రావు (11 బంతుల్లో 22; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు. చివర్లో అర్ఫాజ్ అహ్మద్ (13 నాటౌట్), నితిన్ సాయి యాదవ్ (10 నాటౌట్) సంయమనంతో ఆడి హైదరాబాద్‌ను విజయతీరాలకు చేర్చారు. తనయ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ప్రస్తుతం గ్రూప్ 'బి'లో హైదరాబాద్ 12 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. గురువారం జరిగే తదుపరి మ్యాచ్‌లో జమ్మూకశ్మీర్ జట్టుతో హైదరాబాద్ తలపడుతుంది.

ఒక్కటే మార్పు... విల్ జాక్స్ వచ్చాడంతే!

'యాషెస్' రెండో టెస్టుకు ఇంగ్లండ్ తుది జట్టు

బ్రిస్బేన్: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టు బరిలోకి దిగే ఇంగ్లండ్ తుది జట్టును మంగళవారం ప్రకటించారు. జట్టులో ఒకే ఒక్క మార్పు చోటు చేసుకుంది. తొలి టెస్టు ఆడిన పేసర్ మార్క్ వుడ్ గాయపడటంతో డే–నైట్ రెండో టెస్టు కోసం ఆల్‌రౌండర్ విల్ జాక్స్‌ను తీసుకున్నారు. మూడేళ్ల క్రితం పాక్ పర్యటనలో జాక్స్ రెండు టెస్టులు ఆడాడు. ఆ తర్వాత పూర్తిగా పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లకే పరిమితమయ్యాడు. బ్రిస్బేన్ వేదికగా గురువారం నుంచి 'పింక్ బాల్' టెస్టు జరుగుతుంది. 22 ఏళ్ల స్పిన్నర్ షోయబ్ బషీర్ 12వ ఆటగాడిగా ఉంటాడు. తొలి టెస్టుకు అతను ఇలాగే బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు తొలి టెస్టు గెలిచి 1-0తో సిరీస్‌లో శుభారంభం చేసిన ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టులో కీలకమైన బ్యాటర్ ఉస్మాన్ ఖ్వాజా వెన్ను గాయంతో రెండో టెస్టుకు దూరమయ్యాడు.

విల్ జాక్స్

ఇంగ్లండ్ తుది జట్టు: స్టోక్స్ (కెప్టెన్), క్రాలీ, డకెట్, పోప్, రూట్, బ్రూక్, జేమీ స్మిత్, విల్ జాక్స్, అట్కిన్సన్, కార్స్, ఆర్చర్.

సూర్యవంశీ రికార్డు సెంచరీ

61 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 108 నాటౌట్

అయినా మహారాష్ట్ర చేతిలో బిహార్ పరాజయం

మెరిసిన పృథ్వీ షా ● ఢిల్లీకి త్రిపుర షాక్

ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నీ

కోల్‌కతా: యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (61 బంతుల్లో 108 నాటౌట్; 7 ఫోర్లు, 7 సిక్స్‌లు) మరో శతకంతో మెరిశాడు. దేశవాళీ టి20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బిహార్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 14 ఏళ్ల సూర్యవంశీ అజేయ శతకంతో సత్తా చాటినా జట్టును గెలిపించలేకపోయాడు. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా మంగళవారం జరిగిన ఈ పోరులో మహారాష్ట్ర 3 వికెట్ల తేడాతో బిహార్‌పై విజయం సాధించింది. తాజా సీజన్‌లో మహారాష్ట్రకు ఇది రెండో విజయం కాగా... బిహార్ వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన బిహార్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఈ టోర్నమెంట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ రికార్డుల్లోకెక్కగా... ఆకాశ్ రాజ్ (30 బంతుల్లో 26; 3 ఫోర్లు), ఆయుశ్ (17 బంతుల్లో 25 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్) తలాకొన్ని పరుగులు చేశారు. సాధారణంగా మ్యాచ్ ఆరంభం నుంచే దంచికొట్టే సూర్యవంశీ తన స్థాయి దూకుడు కనబర్చలేకపోవడంతో బిహార్ జట్టు ఆశించిన స్కోరు సాధించలేకపోయింది. అతడికి సహచరుల నుంచి సరైన సహకారం కూడా అందలేదు. అనంతరం లక్ష్య ఛేదనలో మహారాష్ట్ర 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' పృథ్వీ షా (30 బంతుల్లో 66; 11 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన మరో మ్యాచ్‌లో గోవా జట్టు 7 వికెట్ల తేడాతో మధ్యప్రదేశ్‌పై గెలుపొందింది. మధ్యప్రదేశ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 170 పరుగులు చేసింది. హర్‌ప్రీత్ సింగ్ (52 బంతుల్లో 80 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... గోవా బౌలర్లలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం గోవా జట్టు 18.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' సుయాశ్ ప్రభుదేశాయ్ (50 బంతుల్లో 75 నాటౌట్; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధశతకంతో రాణించాడు. మరో మ్యాచ్‌లో జమ్మూకశ్మీర్ 29 పరుగుల తేడాతో చండీగఢ్‌పై నెగ్గింది.

సర్ఫరాజ్ శతకం

టీమిండియా బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (47 బంతుల్లో 100 నాటౌట్; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) 'శత'క్కొట్టడంతో ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై జట్టు వరుసగా నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది. ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా లక్నో వేదికగా మంగళవారం జరిగిన పోరులో ముంబై జట్టు 98 పరుగుల తేడాతో అస్సాంను చిత్తు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై... నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' సర్ఫరాజ్ దంచికొట్టగా... అజింక్య రహానే (42; 6 ఫోర్లు), సాయిరాజ్ పాటిల్ (25 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆయుశ్ మాత్రే (21; 3 ఫోర్లు, 1 సిక్స్), టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (20; 2 ఫోర్లు, 1 సిక్స్) తలాకొన్ని పరుగులు చేశారు. అనంతరం ఛేదనలో అస్సాం 19.1 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. శివశంకర్ రాయ్ (41; 7 ఫోర్లు) టాప్ స్కోరర్. కాగా... ముంబై కెప్టెన్ శార్దుల్ ఠాకూర్ 23 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇదే గ్రూప్‌లో జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో ఒడిశా 27 పరుగుల తేడాతో ఛత్తీస్‌గఢ్‌పై, విదర్భ 6 వికెట్ల తేడాతో కేరళపై గెలిచాయి.

'శత'క్కొట్టిన పడిక్కల్

దేవదత్ పడిక్కల్ (46 బంతుల్లో 102 నాటౌట్; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగడంతో... ఎలైట్ గ్రూప్ 'డి'లో కర్ణాటక భారీ విజయం సాధించింది. మంగళవారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక 145 పరుగుల తేడాతో తమిళనాడుపై గెలిచింది. మొదట కర్ణాటక 20 ఓవర్లలో 3 వికెట్లకు 245 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' పడిక్కల్‌తో పాటు శరత్ (23 బంతుల్లో 53; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), రవిచంద్రన్ స్మరణ్ (29 బంతుల్లో 46 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆకట్టుకున్నారు. అనంతరం తమిళనాడు 14.2 ఓవర్లలో 100 పరుగులకు ఆలౌటైంది. తుషార్ రహెజా (29; 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... కర్ణాటక బౌలర్లలో శ్రేయస్ గోపాల్, ప్రవీణ్ దూబే చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో త్రిపుర జట్టు 12 పరుగుల తేడాతో ఢిల్లీపై గెలిచింది. జార్ఖండ్ 84 పరుగుల తేడాతో సౌరాష్ట్రపై, రాజస్తాన్ 73 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్‌పై నెగ్గాయి.

బెంగళూరులో మంగళవారం హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా కళాకారులు హనుమంతుని వేషధారణలో రహదారిపై సందడిచేస్తున్న దృశ్యం

దిత్వా తుపాను దెబ్బకు మంగళవారం చెన్నైలో కురిసిన భారీ వర్షం కారణంగా జలమయమైన రహదారిలో ఆడుకుంటున్న చిన్నారులు

మంచుకొండల్లో 'సెగలు'

విపరీతంగా వేడెక్కుతున్న హిమాలయాలు

- ప్రపంచ సగటు కంటే 50 శాతం ఎక్కువ
- అన్ని పర్వతాలదీ అదే పరిస్థితి అని పేర్కొన్న అధ్యయనం
- 100 కోట్ల మందికి నీటి కటకట తప్పదు!
- అరుదైన వృక్ష, జంతుజాలం కనుమరుగే

న్యూఢిల్లీ: ఇవి భూమికి నిజంగానే డేంజర్ బెల్స్! మైదాన ప్రాంతాలతో పోలిస్తే కొండ ప్రాంతాలు కనీసం 50 శాతం ఎక్కువగా వేడెక్కుతున్నాయట. 1950 నుంచీ ఈ ధోరణి వేగం పుంజుకుందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఏకంగా 100 కోట్ల మంది విషయంలో ఇది ప్రాణాంతక పరిణామాలకు దారి తీయగలదని అది హెచ్చరించింది కూడా. ముఖ్యంగా 1980 నుంచి 2020 మధ్య 40 ఏళ్లలో సమతల ప్రాంతాలతో పోలిస్తే ఎత్తైన పర్వత ప్రాంతాల్లో శతాబ్దానికి సగటున 0.21 డిగ్రీల చొప్పున అధిక వేడిమి నమోదైంది. అలాగే వాతావరణం పొడిబారడం 11.5 మి.మీ. ఎక్కువగా జరిగింది. ఇక మంచు కరిగే వేగం శతాబ్దానికి ఏకంగా 25.6 మి.మీ. చొప్పున పెరిగిపోయింది! వెన్నులో చలి పుట్టించే ఈ అధ్యయన వివరాలను జర్నల్ నేచర్ రివ్యూస్ అర్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లో ప్రచురించారు.

బృందంలో మనవాళ్లు కూడా..

పరిశోధన బృందంలో భారత్ నుంచి ఉత్త రాంచల్, జవహర్‌లాల్ వర్సిటీలకు చెందిన పరిశోధకులు కూడా భాగస్వాములుగా ఉండ టం విశేషం. యూరప్‌లోని ఆల్ప్స్ మొద లుకుని ప్రపంయచంలోకెల్లా అత్యంత ఎత్తైన ఆసియాలోని టిబెట్ పీఠభూమి దాకా పర్వత ప్రాంతాలన్నింటికీ సంబంధించిన వేడిమి గణాంకాలను వాళ్లు ప్రత్యేకంగా విశ్లేషించారు. ప్రధాన పరిశోధనలో వెల్లడైన ప్రమాదకర వాస్తవాలనే వారి విశ్లేషణ కూడా ధ్రువీకరించం విశేషం. ''ప్రపంచవ్యాప్తంగా కనీసం 100 కోట్ల మందికి పైగా ప్రజలు తమ తాగు, సాగు అవసరాలకు హిమానీన దాలు, మంచు కొండల నుంచి వచ్చే నీటి పైనే ఆధారపడ్డారు. వారి పరిస్థితి త్వరలోనే అతి దుర్భరంగా మారనుంది. అంతేకాదు, వీటి తాలూకు భయానక విపరిణామాలు కేవలం కొండ ప్రాంతవాసులకే పరిమితం కాబోవు. మైదాన ప్రాంతాలు కూడా ఇప్పటికే వాటిని చవిచూస్తున్నాయి. ఈ ధోరణి మున్ముందు మరింత వేగం పుంజుకుంటుంది''అంటూ వారు భవిష్యద్దర్శనం చేశారు. ''ముఖ్యంగా హిమాలయాల్లో మంచు మనం భావిస్తున్న దానికంటే కూడా శరవేగంగా కరిగిపోతోంది. ఇది భయానక వరదలకు, ఆ వెంటనే ఊహాతీతమైన కరువులకు దారితీయవచ్చు. పర్వత ప్రాంతాల్లోని పలు అరుదైన వృక్ష, జీవజాలం శాశ్వతంగా కనుమరుగయ్యే రోజులు కూడా చాలా దగ్గర్లోనే ఉన్నాయి''అంటూ హెచ్చరించారు.

మంచు కరగడమే కారణం!

బ్రిటన్‌లోని పోర్ట్స్‌మత్ వర్సిటీ నిపుణుల సారథ్యంతో కూడిన అధ్యయన బృందం ఈ పరిశోధన జరిపింది. ఎత్తు ఆధారిత వాతావరణ మార్పులపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా భూమిపై పడే రేడియో ధార్మికతతో పోలిసే ఉపరితలం నుంచి పైకి అది ప్రతిఫలించే రేటు, గాల్లో తేలాడే ఘన కణాల సాంద్రత తదితరాలను లెక్కగట్టింది. ఆర్కిటిక్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా పర్వత ప్రాంతాలన్నీ మైదాన ప్రాంతాలతో పోలిస్తే ఎక్కువగా వేడెక్కుతూ వస్తున్నట్టు లెక్కగట్టింది. అక్కడ మంచు విపరీతంగా కరిగిపోతుండటమే ఇందుకు ప్రధాన కారణమని అధ్యయన బృంద సారథి నిక్ పెపిన్ చెప్పుకొచ్చారు. ''ముఖ్యంగా భారత్, చైనా వంటి దేశాల్లో గాల్లో పైకి పయనించే ఘన కణాల సాంద్రత మంచు కరిగే వేగాన్ని మరింత పెంచేస్తోంది. ఇది నిజంగా ఆందోళనకర పరిణామమే''అని వివరించారు.

ఐదేళ్లలో అణుయుద్ధం

తప్పితే పదేళ్లలో పక్కా • ఎలాన్ మస్క్ జోస్యం

వాషింగ్టన్: వివాదాస్పద, ముక్కుసూటి వ్యాఖ్యలకు, గమ్మత్తైన జోస్యాలకు పెట్టింది పేరైన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి నోరు విప్పారు. రానున్న ఐదు నుంచి పదేళ్లలో ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు. అది దాదాపుగా అణుయుద్ధమే అవుతుందని కూడా అభిప్రాయపడ్డారు. ''బహుశా అది అతి త్వరలో జరగనుంది. 2030 నాటికే, లేదా అంతకుముందే మొదలైనా ఆశ్చర్యం లేదు. అందుకు ఆస్కారం చాలా ఎక్కువగా ఉంది'' అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అయితే అది ఎలా మొదలవుతుందన్న దానిపై మాత్రం మస్క్ తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. అణు తటస్థత తదితరాలపై ఎక్స్‌లో జరిగిన సంభాషణలో ఒక యూజర్ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ ఈ మేరకు భవిష్యవాణి వినిపించారు. అణు భయంతో భారీ యుద్ధాలకు దిగేందుకు దేశాలన్నీ భయపడుతున్నాయని సదరు యూజర్ చేసిన వ్యాఖ్యలతో మస్క్ ఏకీభవించలేదు. ''యుద్ధం తప్పదు గాక తప్పదు. ఐదు, లేదంటే మహా అయితే పదేళ్లలోపే ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయం''అని చెప్పుకొచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు కావడంలో మస్క్ కీలక పాత్ర పోషించడం తెలిసిందే. ఆయన ఎన్నికల ప్రచారానికి ఇతోధికంగా ఆర్థిక సాయం చేయడమే గాక ఎక్స్‌ను కూడా అందుకు విరివిగా వాడుకున్నారు. అందుకు ప్రతిగా మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా)లో భాగంగా తెరపైకి తెచ్చిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ) విభాగానికి మస్క్‌ను సారథిగా గత జనవరిలో ట్రంప్ నియమించారు. తర్వాత కొద్ది నెలల పాటు మస్క్ అపరిమిత అధికారాలు చెలాయించడమే గాక ప్రభుత్వానికి చెందిన అత్యంత సున్నితమైన, అతి రహస్యమైన డేటాను కూడా చేజిక్కించుకున్నారంటూ అప్పట్లో అమెరికా మీడియా కోడై కూసింది. ఈ నేపథ్యంలో ఏదో విశ్వసనీయమైన సమాచారం ఆధారంగానే మస్క్ ఇప్పుడిలా ఉన్నట్టుండి 'అణుయుద్ధ'జోస్యానికి దిగారని భావిస్తున్నారు. మస్క్ యాజమాన్యంలోని ఎక్స్‌ఏఐకి చెందిన ఏఐ చాట్‌బోట్ గ్రోక్‌ను ఆయన జోస్యంపై వివరణ ఇవ్వాల్సిందిగా పలువురు ఎక్స్ యూజర్లు కోరారు. ఆయన గతంలో చెప్పిన జోస్యాలన్నీ దాదాపుగా ఫలించాయిగా అంటూ అది తన బాస్‌కు బాసటగా నిలవడం విశేషం!

మైనారిటీల హక్కుల కమిషన్ బిల్లును ఆమోదించిన పాక్

ఇస్లామాబాద్: ముస్లిమేతరుల హక్కులను పరిరక్షించడానికి పాకిస్తాన్ పార్లమెంట్ మంగళవారం ఒక కీలక బిల్లును ఆమోదించింది. వాకౌట్లు, వాడీవేడి చర్చల మధ్య సభ మైనారిటీ హక్కుల కమిషన్ బిల్లును ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అజామ్ నజీర్ తరార్ ఈ మైనారిటీ హక్కుల బిల్లు–2025ను ప్రవేశపెట్టారు. చర్చ తర్వాత జాతీయ అసెంబ్లీ, సెనేట్ సంయుక్త సమావేశంలో బిల్లును ఆమోదించాయి. గందరగోళం మధ్య 160 ఓట్లతో బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ఇప్పటికే పదేళ్లు ఆలస్యం అయిందని, దీనిని రాజకీయాలు ప్రభావితం చేయకూడదని తరార్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దేశంలో మైనారిటీ హక్కుల రక్షణను అధికారికం చేయడం చారిత్రాత్మక ముందడుగని అన్నారు. మైనారిటీలకు రాజ్యాంగ, చట్టపరమైన రక్షణ ఏమేరకు అమలవుతోందని పర్యవేక్షించడం, ప్రతిపాదిత విధానాలను సమీక్షించడం, హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులను దర్యాప్తు చేయడం కమిషన్ ముఖ్య ఉద్దేశం.

16 మంది సభ్యులతో...

కమిషన్‌లో 16 మంది సభ్యులు ఉంటారు. నాలుగు ప్రావిన్సుల్లో ఒక్కో ప్రావిన్స్ నుంచి ఇద్దరు మైనారిటీ సభ్యులను నామినేట్ చేస్తుంది. ముగ్గురు సభ్యులను ఇప్పటికే ఉన్న సంస్థలు జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్, బాలల హక్కుల కమిషన్ నుంచి ఆయా సంస్థల చైర్‌పర్సన్లు నామినేట్ చేస్తారు. న్యాయ మంత్రిత్వ శాఖ, మతపరమైన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మానవ హక్కుల మంత్రిత్వ శాఖల నుంచి గ్రేడ్21 అధికారులు కూడా కమిషన్‌లో పనిచేస్తారు. సభ్యులు, చైర్ పర్సన్‌కు 35 సంవత్సరాలు నిండి ఉండాలి. చైర్ పర్సన్‌కు మానవ హక్కుల్లో అనుభవం ఉండాలి. మైనారిటీ హక్కులను రక్షించడానికి ప్రత్యేక కమిషన్ కోసం సుప్రీంకోర్టు 2014లోనే ఆదేశాలిచ్చింది. దశాబ్దం తరువాత ఈ బిల్లు ఆమోదం పొందింది.

మానసికంగా కుంగిపోయిన ఇమ్రాన్

- ఆయన చనిపోయారన్న వదంతులకు చెక్
- జైళ్లో ఆయనను కలిసి వచ్చిన సోదరి డాక్టర్ ఉజ్మాఖాన్

లాహోర్: తన సోదరుడిని కారాగారంలో జైలు సిబ్బంది మానసికంగా వేధిస్తున్నారని పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్ మంగళవారం ప్రకటించారు. దీంతో ఇమ్రాన్ ఖాన్‌ను జైళ్లో మట్టుబెట్టారన్న వార్తలు ఉత్తి పుకార్లేనని స్పష్టమైంది. జైలులో ఆయనను అధికార కూటమి అంతమొందించిందన్న పుకారు పాకిస్తాన్‌లో దావానలంగా వ్యాపించడం ఆయనకు చెందిన పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ(పీటీఐ) కార్యకర్తలు వేలాదిగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగిన నేపథ్యంలో ఎట్టకేలకు జైలులో ఇమ్రాన్‌ను కలిసేందుకు ఆయన సోదరి ఉజ్మా ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం మంగళవారం అనుమతినిచ్చింది. దీంతో రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్న ఇమ్రాన్‌ను మంగళవారం ఉజ్మా ఖాన్ కలిసి ఆయన యోగక్షేమాలన తెల్సుకున్నారు. తర్వాత ఆమె కారాగారం బయట మీడియాతో మాట్లాడారు. ''అల్లా దయ వల్ల ఇమ్రాన్ ఆరోగ్యంగానే ఉన్నారు. కానీ అధికారులు ఆయనను తీవ్రంగా మానసికంగా హింసిస్తున్నారు. ఈ విషయంలో ఆయన కోపంతో రగిలిపోతున్నారు. రోజంతా కేవలం జైలు గదికి పరిమితం చేస్తున్నారు. ఏదో కొన్ని నిమిషాలు తప్పితే గది దాటి బయటకు రానివ్వట్లేరు. ఎవ్వరితో మాట్లాడనివ్వట్లేరు. ఎవరితోనూ ములాఖత్ కానివ్వట్లేరు. ఆయనతో భేటీలపై అనధికార నిషేధం కొనసాగుతోంది. జరగబోయే పరిణామాలన్నింటికీ అసిమ్ మునీర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది''అని ఆమె అన్నారు. అవినీతి ఆరోపణలతో పలు కేసులు మోపి పాక్ ప్రభుత్వం ఆయనను అడియాలా జైళ్లో పడేసిన విషయం తెల్సిందే. 2023 ఆగస్ట్ నుంచి ఇమ్రాన్ జైలుకు పరిమితమయ్యారు. ములాఖత్‌లు లేకపోవడంతో ఇటీవలకాలంలో ఆయనను కుటుంబసభ్యులుగానీ పార్టీ నేతలుగానీ ఎవరూ కలవలేదు.దీంతో ఆయనను జైలులో చంపేశారన్న పుకార్లు షికార్లు చేశాయి. ఆయనను కలిసే అవకాశం ఇవ్వాలంటూ వందలాది మంది పీటీఐ కార్యకర్తలు మంగళవారం అడియాలా జైలు బయట ఆందోళనకు దిగారు. దీంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసులను మోహరించింది.

'బీఎల్‌ఓ' మృతుల కుటుంబాలకు

మమత ఆర్థికసాయం

వాళ్ల మరణాలను రాజకీయం చేస్తున్నారని బీజేపీ విమర్శ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే కారణంగా తీవ్రమైన పని ఒత్తిడితో బూత్ స్థాయి అధికారు(బీఎల్‌ఓ)లు సహా పలువురు అధికారులు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఉదంతాలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. రాష్ట్రంలో చనిపోయిన 39 మంది మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. విపరీతమైన పని ఒత్తిడి కారణంగా గత 30 రోజుల వ్యవధిలో పశ్చిమబెంగాల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన ముగ్గురు బీఎల్‌ఓలు సహా పదమూడు మందికి తలో లక్ష రూపాయలు ఆర్థికసాయం అందించనున్నారు. తమ 14 ఏళ్ల పరిపాలనా నివేదికను రాష్ట్ర సచివాయలం 'నబన్నా'లో మమత ఆవిష్కరించాక ఎస్ఐఆర్ క్రతువుపై ఆమె మాట్లాడారు. ''రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 4న మొదలైన ఎస్ఐఆర్ సాధారణ ప్రజల గుండెల్లో ఆందోళనల రైళ్లు పరుగెత్తిస్తోంది. తమ ఓట్లు ఓటర్ల జాబితా నుంచి ఇష్టారీతిన కేంద్రం తొలగించబోతోందని జనం భయపడిపోతున్నారు. ఇప్పటికే నలుగురు బీఎల్‌ఓలుసహా 39 మంది చనిపోయారు. వీళ్ల కుటుంబాలను మా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇక మీదట జనం భయపడకుండా వాళ్లకు అండగా ఉంటాం''అని మమత హామీ ఇచ్చారు. అయితే మరణాలన్నీ ఎస్ఐఆర్ కారణంగానే జరిగాయన్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ వాదనను రాష్ట్రంలోని విపక్ష బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. రాజకీయ దురుద్దేశ్యంతో ఎస్ఐఆర్‌పై టీఎంసీ చేస్తున్న దుష్ప్రచారం ఇది అని బీజేపీ వ్యాఖ్యానించిది. బీఎల్‌ఓను మమత సర్కార్ భయభ్రాంతులకు గురిచేస్తోందని, అందుకే ఈ బలవన్మరణాలు సంభవిస్తున్నాయని బీజేపీ ఆరోపించింది.

వరదల కారణంగా 1,300 మందికి పైగా మృతి

టాంగ్ టోరు: ఇండోనేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్‌లలో భారీ వర్షాలతో గత వారం సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మరణించిన వారి సంఖ్య 1,300 దాటింది. 800 మందికి పైగా గల్లంతయ్యారు. ఇండోనేషియాలో 712 మంది, శ్రీలంకలో 410 మంది, థాయ్‌లాండ్‌లో 181 మంది మరణించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

ఇండోనేషియాలో..

ఇండోనేషియాలోని సుమత్రా దీవులు తీవ్రంగా నష్టపోయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు కూలిపోయాయి. 507 మంది గల్లంతైనట్లు ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. తప్పిపోయారు. ఉత్తర సుమత్రాలో వరదలు, కొండ చరియలు విరిగిపడటం వల్ల లక్షలాది క్యూబిక్ మీటర్ల కలప కొట్టుకుపోయిందని అధికారులు తెలిపారు. చెట్లను అక్రమంగా నరికివేయడం విపత్తుకు కారణమై ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదని, మానవ నిర్మిత సంక్షోభమని ఇండోనేషియా పర్యావరణ ఫోరం ఆరోపించింది. తక్షణ పునరుద్ధరణ, కట్టుదిట్టమైన రక్షణ లేకపోతే వరదలు సాధారణమవుతాయని హెచ్చరించింది.

ప్రాణ నష్టాన్ని ఇప్పుడే నిర్ణయించలేం: శ్రీలంక అధ్యక్షుడు

ఇది దేశాన్ని ముంచెత్తిన అత్యంత దారుణమైన విపత్తని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకే అన్నారు. ప్రాణనష్టాన్ని ఇప్పుడే నిర్ణయించలేమన్నారు. మరణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. వరదల్లో, కొండ చరియలు విరిగి పడటంతో చిక్కుకుపోయినవారిని చేరుకోవడానికి ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. కొందరు మొత్తం కుటుంబాన్నే కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

థాయ్‌లాండ్‌లో పబ్లిక్ కిచెన్‌లు..

థాయ్‌లాండ్‌లో భారీ వరదలు 15 లక్షలకు పైగా ఇళ్లను ముంచెత్తాయి. 39 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. వారికి మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడానికి అధికారులు కృషి చేస్తున్నారు. బాధితులకు ఆహారాన్ని అందించడానికి పబ్లిక్ కిచెన్‌లను ఏర్పాటు చేస్తామని థాయ్‌లాండ్ ప్రభుత్వం తెలిపింది. మొదటి దశలో రూ.74 లక్షల నష్టపరిహారం 26,000 మందికి పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి సిరిపోంగ్ అంగ్కసకుల్కియాట్ తెలిపారు.

రుబయ్యా సయీద్ కిడ్నాప్ కేసులో షాంగ్లూకు విముక్తి

జమ్మూకశ్మీర్ ప్రత్యేక టాడా కోర్టు ఆదేశాలు

జమ్మూ: కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ)కు జమ్మూకశ్మీర్ ప్రత్యేక టాడా కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 1989 నాటి రుబయ్యా సయీద్ కిడ్నాప్ కేసులో అరెస్టు షఫత్ అహ్మద్ షాంగ్లూను పోలీసు కస్టడీకి అప్పగించేందుకు న్యాయస్థానం మంగళవారం తిరస్కరించింది. అతడిని విడిచిపెడుతూ ఆదేశాలు జారీ చేసింది. 1989 డిసెంబర్ 8న అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి ముఫ్తీ మొహమ్మద్ సయీద్ కుమార్తె రుబయ్యా సయీద్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉందని అనుమానిస్తూ షఫత్ అహ్మద్ షాంగ్లూను సీబీఐ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. మంగళవారం ప్రత్యేక టాడా కోర్టులో హాజరుపర్చారు. తదుపరి విచారణ నిమిత్తం అతడిని జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. నిందితుడి తరఫున అడ్వొకేట్లు అనిల్ రైనా, సుహైల్ దర్, యోగేశ్ బక్షీ వాదనలు వినిపించారు. రుబయ్యా సయీద్ అపహరణ వ్యవహారంలో షాంగ్లూపై ఎలాంటి కేసు లేదన్నారు. సీబీఐ వాంటెడ్ జాబితాతో అతడి పేరు లేదని చెప్పారు. దాంతో షాంగ్లూను విడిచిపెడుతున్నట్లు న్యాయస్థానం పేర్కొంది. సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో షాంగ్లూ పేరు లేదని గుర్తుచేసింది. అనంతరం షాంగ్లూ మీడియాతో మాట్లాడారు. తాను వ్యాపారం చేస్తుంటానని, 2016లో శ్రీనగర్‌లో పోలీసు వెరిఫికేషన్ తర్వాత తనకు పాస్‌పోర్టు లభించిందని తెలిపారు. ఏ కేసులోనూ తన పాత్ర లేదని స్పష్టంచేశారు. ఏనాడూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని వివరించారు. తనను తప్పుడు కేసులో ఇరికించే కుట్ర జరిగిందని ఆరోపించారు.

షాంగ్లూ

'సమానత్వ' ప్రాతిపదికన బెయిలా?

ఆగ్రహం వ్యక్తంచేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కేవలం సహ నిందితునికి బెయిలిచ్చినంత మాత్రాన ఇతరులకు కూడా ఇవ్వడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. 'సమానత్వ'సూత్రం ఇలాంటి ఉదంతాలకు వర్తించబోదని న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ఓ హత్య కేసులో సహ నిందితునికి బెయిల్ ఇవ్వడాన్ని ప్రాతిపదికగా చూపుతూ మరో నిందితునికి అలహాబాద్ హైకోర్టు బెయిల్‌ను రద్దు చేసింది. ''బెయిల్ నిబంధన, జైలు మినహాయింపు అన్న సాధారణ న్యాయసూత్రాన్ని పాటించడంలో తప్పు లేదు. కానీ కేసు తీవ్రత, అందులో ఇమిడి ఉన్న అన్ని ఇతర పరిస్థితులనూ పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోకుండా, పర్యవసానాలను బేరీజు వేయకుండా, కేవలం ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చారన్న ఏకైక కారణంతో మిగతా వారికి కూడా ఇవ్వడం అస్సలు సరికాదు. ఈ విషయంలో అలహాబాద్ హైకోర్టుది తప్పుడు నిర్ణయమంటూ అక్షింతలు వేసింది. పలువురు వ్యక్తులు కలిసి ఒక నేరానికి పాల్పడితే అందులో అందరి నేర తీవ్రతా ఒకేలా ఉండదు. ఇంత చిన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకపోకపోవడం క్షంతవ్యం కాదంటూ ఆక్షేపించింది.

ఆ కార్మికులు గంటలో విధుల్లోకి

యూపీ సర్కారుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: బాలల అక్రమ రవాణా అంశాన్ని ఎత్తి చూపినందుకు కాంట్రాక్ట్ వర్కర్ దంపతులను విధుల నుంచి తొలగించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. వారిని గంటసేపట్లో తిరిగి విధుల్లోకి తీసుకోవాలని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం మంగళవారం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేగాక వారిని తొలగించిన కాంట్రాక్టు యజమానిని తక్షణం సస్పెండ్ చేయాలని కూడా నిర్దేశించింది. బాలల అక్రమ రవాణా అంశంపై కోర్టుకెక్కినందుకు కక్షగట్టి ఇలా పేద దంపతుల పొట్టగొట్టడాన్ని క్షమించ ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. పింకీ, ఆమె భర్త వారణాసి మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టు పద్ధతిన కార్మికులుగా పని చేస్తున్నారు. వారి ఏడాది వయసున్న బాబును తల్లిపక్కన నిద్రిస్తుండగా అంతర్రాష్ట్ర కిడ్నాపింగ్ ముఠా ఎత్తుకెళ్లింది. ఈ కేసులో అరెస్టయిన 13 మందికి అలహాబాద్ హైకోర్టు బెయిలివ్వడాన్ని పింకీ దంపతులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. వారి బెయిల్‌ను కోర్టు గత ఏప్రిల్ 15 నాటి విచారణ సందర్భంగా రద్దు చేసింది. అంతేగాక దేశవ్యాప్తంగా బాలల కిడ్నాపింగ్ కేసులన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిందిగా కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. వాటిపై విచారణను ఆర్నెల్లలోగా ముగించాలని దిగువ కోర్టులను కూడా నిర్దేశించింది.

కేరళలో ఎస్ఐఆర్ గడువును మరోవారం పొడిగించండి

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ: కేరళలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు దరఖాస్తులు సమర్పించడానికి గడువును మరో వారం పొడిగించే విషయాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఎన్నికల సంఘాన్ని కోరింది. డిసెంబర్ 9, 11 తేదీల్లో కేరళలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు డిసెంబ 13న ముగుస్తుంది. ఈ వాదనలను ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల ప్రక్రియలో దాదాపు 1.76 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నిమగ్నమై ఉన్నారని, అందువల్ల, ఎన్నికల సంఘం నిర్ణయించిన గడువు ఈ నెల 11 నాటికి దరఖాస్తులను సమర్పించడం సాధ్యం కాదని గమనించిన కోర్టు ఈ మేరకు ఆదేశాలిచ్చింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి అధికారిక ప్రాతినిధ్యాన్ని సమర్పించే అవకాశాన్ని కేరళ ప్రభుత్వం, ఇతర పిటిషనర్లకు మంజూరు చేసింది. ప్రాతినిధ్యాన్ని సానుభూతితో, నిష్పాక్షికంగా పరిగణించి, రెండు రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరింది. అయితే ఇప్పటికే దరఖాస్తుల గడువును ఒక వారం పొడిగించామని ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు రాకేష్ ద్వివేది, మణీందర్ సింగ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్ఐఆర్ వేర్వేరు సిబ్బందితో జరిగే భిన్నమైన ప్రక్రియలన్నారు. ఎస్ఐఆర్ సిబ్బంది స్థానిక సంస్థల విధుల్లో పాల్గొనకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందన్నారు. అయితే ప్రభుత్వ సంస్థలకు ఇబ్బంది లేదు కానీ.. పార్టీలకు సమస్య ఉన్నటుదని సీజేఐ వ్యాఖ్యానించారు. అయితే.. ప్రభుత్వ సిబ్బందిపై అధిక భారం మోపకూడదని నొక్కి చెప్పారు.

భారత యుద్ధ విమానాలు కూల్చేశాం

పాకిస్తాన్ వైమానికాధికారి జహీర్ అహ్మద్ బాబర్ సింధూ వెల్లడి

ఇస్లామాబాద్: ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పెద్ద ఎత్తున దాడుల చేశామని, భారత్‌కు చెందిన యుద్ధ విమానాలు కూల్చివేశామని పాకిస్తాన్ చీఫ్ ఆఫ్ ద ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సింధూ మంగళవారం ప్రకటించారు. ఈ ఏడాది మే నెలలో ఇరుదేశాల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారం భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్ ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలపై వైమానిక దాడుల చేసింది. అయితే, భారత దాడులను గట్టిగా తిప్పికొట్టామని జహీర్ అహ్మద్ బాబర్ సింధూ పేర్కొన్నారు. భారత వైమానిక దళానికి చెందిన ఆధునిక ఫైటర్ జెట్లను, ఎస్–400 గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామని చెప్పారు. ఇందులో రఫేల్, ఎస్–30ఎంకేఐ, మిరేజ్–2000, మిగ్–29 లాంటి ఫైటర్ జెట్లు ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా భారత వైమానిక స్థావరాలను, కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ధ్వంసం చేశామని వివరించారు. కానీ, ఆయన అందుకు ఎలాంటి ఆధారాలు చూపలేకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్‌కు చెందిన 12న యుద్ధ విమానాలను కూల్చివేశామని భారత ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ ఇటీవల వెల్లడించారు.

'గగనతలం'పై పాక్ ఆరోపణలు అబద్ధం: భారత్

న్యూఢిల్లీ: వరదల్లో చిక్కుకున్న శ్రీలంకకు మానవతా సాయాన్ని విమానాల్లో చేరవేయడానికి వీలుగా భారత గగనతలాన్ని వాడుకోవడానికి భారత ప్రభుత్వ అనుమతి ఇవ్వలేదని పాకిస్తాన్ ఆరోపించడం పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పాక్ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం ఖండించారు. పాక్ వాదన హాస్యాస్పదంగా ఉందన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయడం పాకిస్తాన్‌కు ఆలవాటేనని ఎద్దేవా చేశారు. భారత గగనతలాన్ని వాడుకోవడానికి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు పాక్ అనుమతి కోరగా, అదే రోజు సాయంత్రం 5 గంటల కల్లా అనుమతి ఇచ్చినట్లు స్పష్టంచేశారు. పాక్ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని పేర్కొన్నారు. శ్రీలంక ప్రజలకు మానవతా సాయం అందడానికి తమ వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు.

మరిన్ని హెరోన్ డ్రోన్లు

ఇజ్రాయెల్‌తో ఒప్పందం

టెల్ అవీవ్: ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటిన అత్యాధునిక హెరోన్ ఎంకే 2 డ్రోన్లను ఇజ్రాయెల్ నుంచి మరింత అధిక సంఖ్యలో కొనుగోలు చేయాలని భారత్ నిర్ణయించింది. ఇజ్రాయెల్ రక్షణ రంగ వర్గాలను ఉటంకిస్తూ విశ్వసనీయ వర్గాలు ఈ మేరకు వెల్లడించాయి. ఈ ఉపగ్రహ ఆధారిత మానవ రహిత డ్రోన్లు ఇప్పటికే సైన్యంతో పాటు వాయు సేనలో కూడా వినియోగంలో ఉన్నాయి. వీటిని నావికా దళంలో కూడా ప్రవేశపెట్టాలని భారత తాజాగా నిర్ణయించింది. నిజానికి 87 హెరోన్ డ్రోన్లకు గత సెప్టెంబర్‌లోనే భారత్ ఆర్డర్ పెట్టింది.

ఏమిటీ హెరోన్ డ్రోన్లు?

ఇవి మధ్య శ్రేణికి చెందిన అత్యాధునిక డ్రోన్లు. ఇవి ఉపగ్రహ ఆధారితంగా పని చేస్తాయి. శత్రువు కన్నుగప్పేలా ఏకంగా 35 వేల అడుగుల ఎత్తున ఎగరడమేగాక ఏకబిగిన 45 గంటల పాటు గాల్లోనే ఉండగల సామర్థ్యం వీటి సొంతం. ప్రపంచవ్యాప్తంగా 20కి పైగా దేశాలు వీటిని ఉపయోగిస్తున్నాయి. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఈ డ్రోన్లను కూడా భారత్ లోనే తయారు చేయడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఇజ్రాయెల్ రక్షణ రంగ ప్రతినిధి ఒకరు ఈ సందర్భంగా తెలిపారు. సాంకేతిక పరిజ్ఞ బదిలీ కూడా ఈ ఒప్పందంలో భాగంగా ఉండటం విశేషమని ఆయన వివరించారు.

భారత ప్రథమ స్వాతంత్య్ర సంగ్రామం

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

1857 సిపాయిల తిరుగుబాటు

దేశానికి స్వాతంత్య్రం రావడానికి 90 ఏళ్ల ముందే సిపాయిల తిరుగుబాటు మీరట్‌లో ప్రారంభమైంది. ఆ సమయంలో లార్డ్ కానింగ్ గవర్నర్ జనరల్‌గా వ్యవహరించారు. సిపాయిల తిరుగుబాటు కాలంలో ఢిల్లీ సైనికులు మొగల్ చక్రవర్తి రెండో బహదూర్‌షాను పాదుషాగా ప్రకటించారు. సిపాయిల తిరుగుబాటు సమయంలో ఢిల్లీ ముట్టడిలో ఆంగ్లేయులు సాగించిన దారుణ హింసాకాండను గాలిబ్ అనే ఉర్దూ కవి వర్ణించాడు. సిపాయిల తిరుగుబాటుకు అయోధ్యలో హజ్రత్ బేగం నేతృత్వం వహించగా, ఝాన్సీలో లక్ష్మీబాయి, మధ్య భారతదేశంలో తాంతియా తోపే నాయకత్వం వహించారు. ఈ తిరుగుబాటును అణచి వేయడంలో ప్రముఖపాత్ర వహించిన బ్రిటిష్ సేనానులు సర్‌జేమ్స్, అవుట్రామ్, హూవ్‌లాక్, నికల్‌సన్, నెయిల్ లారెన్స్, కాంప్‌బెల్, సర్ రోజ్‌వుడ్.

తిరుగుబాటుకు కారణాలు

డల్హౌసీ అనుసరించిన దురాక్రమణ విధానం రాజకీయ కారణం కాగా, బ్రిటిషర్ల నూతన ఆర్థిక విధానం ఆర్థిక కారణమైంది. హైందవ సాంఘిక వ్యవస్థను ఖండించటం సాంఘిక కారణమైతే భారత్, ఐరోపా సైనికుల మధ్య ఉన్న తారతమ్యం సైనిక కారణమైంది.

రాజకీయ కారణాలు

తిరుగుబాటుకు ప్రధాన కారకుడు గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ. ఈయన రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి సతారా, జైపూర్, సంబాల్‌పూర్, ఝాన్సీ తదితర రాజ్యాలు ఆక్రమించుకున్నాడు. అస్తవ్యస్త పాలన సాకుతో అవధ్ (యూపీ)ను కూడా ఆక్రమించాడు. పీష్వా రెండో బాజీరావు దత్త పుత్రుడు నానాసాహెబ్ (దొండు పంత్). డల్హౌసీ ఇతడి పెన్షన్‌ను నిలిపివేశాడు. నానాసాహెబ్‌కు మద్దతుగా అతడి సోదరుడు రావు సాహెబ్ పోరాడాడు. బ్రిటిషర్లు మొగల్ చక్రవర్తి బిరుదును రద్దుచేశారు. చక్రవర్తి కుటుంబీకులు ఎర్రకోటను వదలి వెళ్లాలన్న బ్రిటిష్ కంపెనీ ఆజ్ఞలు భారతీయ ముస్లింలకు బాధ కలిగించాయి. డల్హౌసీ అయోధ్యను ఆక్రమించడంతో అనేక మంది ప్రభువులు, అధికారులు, సైనికులు, నిరుద్యోగులయ్యారు. బ్రిటిషర్లు వారికి ఉపాధి కల్పించలేదు. జమీందార్లు, తాలుక్‌దార్ల భూములను బ్రిటిషర్లు ఆక్రమించారు. ఇది అయోధ్యలో అన్ని వర్గాల ప్రజలకు అసంతృప్తి కలిగించింది. సంస్థానాధీశుల కొలువు నుంచి బ్రిటిషర్లు సైనికులను తొలగించారు. దీంతో వారు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడే అవకాశం కోసం ఎదురు చూశారు.

ఆర్థిక కారణాలు

ప్రజల్లో బ్రిటిష్ పరిపాలన పట్ల వ్యతిరేకతకు వారు అనుసరించిన ఆర్థిక దోపిడీ విధానమే ప్రధాన కారణం. బ్రిటిషర్లు తమ దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి భారతదేశ సంపదను కొల్లగొట్టారు. మనదేశం నుంచి ముడి సరకులను ఇంగ్లండ్‌కు చేరవేశారు. ఇక్కడ తయారైన పట్టు, నూలు వస్త్రాలు విదేశాలకు ఎగుమతి చేయకుండా అడ్డుకున్నారు. వాటిపై సుంకాలు విధించారు. దీంతో స్వదేశీ పరిశ్రమలు మూతపడ్డాయి. పేదరికం ప్రబలి, దేశం కరవు కాటకాలకు నిలయమైంది. సాధారణ ప్రజలు తమ పరిస్థితులను మెరుగుపరుచుకొనే ఉద్దేశంతో తిరుగుబాటుదారులతో చేతులు కలిపారు. సంస్థానాలను బ్రిటిషర్లు ఆక్రమించడం అనేక అనర్థాలకు దారితీసింది. రాజుల అధికారం చేజారింది. వారి సైన్యాలు రద్దయ్యాయి. దీంతో సైనికులు జీవనాధారం కోల్పోయారు. బ్రిటిషర్లు మాత్రం ఉన్నత పదవుల్లో నియమితులయ్యారు. విద్యావంతులైన భారతీయులను కూడా ఉన్నతోద్యోగాలకు అర్హులుగా భావించలేదు. ఉన్నత పదవులకు భారతీయులు అనర్హులని బహిరంగంగా బ్రిటిషర్లు చాటి చెప్పారు. వారి ఆర్థిక విధానం భారతీయ రైతాంగాన్ని, చేతివని వారిని, స్థానిక ప్రభువులను.. అందరినీ కుంగదీసింది.

సాంఘిక కారణాలు

బ్రిటిషర్లు భారతీయులను తక్కువ జాతివారిగా పరిగణించేవారు. సాంఘికంగా భారతీయులంటే వారికి చిన్నచూపు. భారతీయ స్త్రీలను అగౌరవపర్చడం, భౌతిక హింసలకు గురి చేయడం, అవి కొన్నిసార్లు మరణాలకు దారి తీయడం లాంటి సంఘటనలు సర్వసాధారణం. మొదటి తరగతి రైల్వే బోగీల్లో భారతీయులు ప్రయాణించడానికి అనుమతించేవారు కాదు. సాంఘిక సమావేశాల్లో ఆంగ్లేయులతో కలవకుండా భారతీయులను దూరంగా ఉంచేవారు. యూరోపియన్లు నడిపే హోటళ్లు, క్లబ్బుల్లో భారతీయులకు ప్రవేశం లేదు. ఆగ్రాలో మెజిస్ట్రేట్ ప్రకటించిన రెగ్యులేషన్ భారతీయుల పట్ల బ్రిటిషర్ల వైఖరికి అద్దం పట్టింది. ఈ రెగ్యులేషన్ పాటించనందుకు గొప్ప సంస్కర్త అయిన రాజా రామ్మోహన్‌రాయ్ కూడా అవమానానికి గురయ్యాడు. ఈ రకమైన వేధింపులకు గురైన భారతీయులకు చాలా సందర్భాల్లో బ్రిటిష్ న్యాయ మూర్తులు న్యాయం చేయలేదు.

మత కారణాలు

బ్రిటిషర్లకు హిందూమతం పట్ల ఉన్న అభిప్రాయం భారతీయుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది. భారతీయులను క్రైస్తవంలోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని భయాందోళనలకు గురయ్యారు. 1813 చార్టర్ చట్టానికి ముందు క్రైస్తవ మిషనరీలను దేశంలోకి అనుమతించేవారు కాదు. 1813 చార్టర్ చట్టంతో ఈ నిబంధన ఎత్తివేశారు. దీంతో అనేక మిషనరీలు భారతదేశానికి రావడం ప్రారంభమైంది. మిషనరీలు దేశంలో, ముఖ్యంగా అనేక వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా సంస్థలను స్థాపించి, విద్యా బోధన చేసేవి. విద్యార్థులను క్రైస్తవ మతంలోకి మార్చడమే వీటి ధ్యేయం. మిషనరీలు స్థాపించిన పాఠశాలల్లో బైబిల్ పఠనం తప్పనిసరి. జైళ్లలో ఉన్న ఖైదీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించేలా అనేక విధాలుగా ప్రలోభాలకు గురి చేసేవారు. వారికి క్రైస్తవ గ్రంథాలను బోధించేవారు. క్రైస్తవులుగా మారిన వారిని జైలు నుంచి విడుదల చేసేవారు.

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ప్రకారం

1837 కరవు కాటకాల సమయంలో మిషనరీలు అనేక మంది అనాథలను క్రైస్తవ మతంలోకి మార్చాయి. మిషనరీలు క్రైస్తవాన్ని వ్యాప్తి చేయడానికి ధనాన్ని ఆశగా చూపేవి. ఆ మతంలోకి మారిన వారికి ఉద్యోగాలు ఇచ్చి, గౌరవ మర్యాదలు కల్పించారు. ప్రజల్లో అనుమానాలు సృష్టించేలా బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని చట్టాలు చేసింది. ఉపయోగపడే సాంఘిక చట్టాలనూ ప్రజలు అపార్థం చేసుకున్నారు. విలియం బెంటింగ్ 1829లో సతీ సహగమనాన్ని నిషేధించాడు. దీన్ని హిందూ ఉదారవాదులు సమర్థించారు. కానీ సాధారణ ప్రజలు ప్రభుత్వ ఉద్దేశాలను అనుమానించారు. 1832–50 మధ్య కాలంలో ఆస్తి వారసత్వానికి సంబంధించిన చట్టాలను కంపెనీ ప్రవేశపెట్టింది. 1856లో రిలిజియస్ డిజేబిలిటీస్ యాక్ట్, వితంతు పునర్వివాహ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టాలతో ప్రభుత్వం తమ సాంఘిక, మత విషయాల్లో జోక్యం చేసుకుంటుందని ప్రజలు భావించారు.

సైనిక కారణాలు

భారతీయ సైనికుల్లో అసంతృప్తికి హిదాయత్ అలీ కింది కారణాలను పేర్కొన్నారు. బెంగాల్ సైన్యంలో ఎక్కువ మంది సైనికులు అయోధ్య ప్రాంతానికి చెందినవారు. బ్రిటిష్ సామ్రాజ్యంలో అయోధ్యను కలపడంతో వీరు కోపోద్రిక్తులయ్యారు. పంజాబ్‌ను బ్రిటిష్ ఇండియాలో కలిపాక, సైన్యంలో చేరే సిక్కు, ముస్లిం సైనికులకు గడ్డం లేదా జుట్టు తీసివేసే షరతు పెట్టబోమన్నారు. కానీ తర్వాతి కాలంలో జుట్టు తొలగించాలని ఆజ్ఞాపించారు. ధిక్కరించిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. బ్రిటిషర్లు 1856 సెప్టెంబర్‌లో ఒక ఆజ్ఞ జారీ చేశారు. దీని ప్రకారం కొత్తగా నియమితులయ్యే సైనికులు ఏ ప్రాంతానికైనా వెళ్లి యుద్ధం చేస్తామని ప్రతిజ్ఞ చేయాలి. సముద్ర యానం చేస్తే కులభ్రష్టులవుతారనే నమ్మకం హిందువుల్లో ఉండేది. ఇది బ్రిటిషర్ల పట్ల సైనికుల అనుమానాలు బలపడేలా చేసింది.

తక్షణ కారణం

కొవ్వు పూసిన తూటాల వదంతి వ్యాపించింది. ఇది హిందూ, ముస్లిం సైనికుల మనోభావాలను దెబ్బ తీసింది. దాంతో సైనిక కవాతులో పాల్గొనరాదని 1857 ఫిబ్రవరి 20న బరంపూర్‌లోని పదాతిదళం నిర్ణయించింది. 1857 మార్చి 29న 34వ దేశీయ పటాలానికి చెందిన మంగళ్‌పాండే ఆంగ్లేయాధికారిపై కాల్పులు జరిపి తిరుగుబాటుకు అంకురార్పణ చేశాడు. తర్వాత అతడిపై విచారణ జరిపి ఏప్రిల్ 8న బహిరంగంగా ఉరితీశారు. దాన్ని తిరుగుబాటుగా భావించని కంపెనీ పాలకులు అదొక చిన్న సంఘటనగా, కేవలం హైందవ మేధావి వర్గ ఉద్యమమని భావించారు. త్వరలోనే సమసిపోతుందనుకున్నారు.

తిరుగుబాటు విఫలం కావడానికి కారణాలు

సిపాయిలు తిరుగుబాటు చేసే సమయానికి కంపెనీ సైన్యంలో ఏడుగురు సిపాయిలకు ఒక ఆంగ్ల సైనికుడు మాత్రమే ఉన్నాడు. ప్రజలు కూడా సిపాయిలకు మద్దతు ఇచ్చారు. తిరుగుబాటుదారులు విప్లవ ప్రారంభ దశలో ఢిల్లీని వశపర్చుకున్నారు. తర్వాత ఆగ్రా, కలకత్తాల మధ్య ఉన్న ప్రసార సాధనాలను ధ్వంసం చేశారు. తొలి దశలో వారు బ్రిటిషర్లను ఇబ్బందులకు గురి చేసినా, తర్వాత ఆంగ్లేయులు తిరుగుబాటుదార్లను ప్రతిఘటించారు. విప్లవం విఫలం కావడానికి అనేక కారణాలున్నాయి. తిరుగుబాటు కొద్ది ప్రాంతానికే పరిమితం కావడం, యావత్తు దక్షిణ భారతదేశం, పంజాబ్ ఉత్తర ప్రాంతం, పశ్చిమ రాజస్థాన్, గుజరాత్, మధ్యభారతం, బెంగాల్‌లో తిరుగుబాటు ప్రభావం లేదు. ఢిల్లీ, అయోధ్య, బిహార్, రోహిల్‌ఖండ్, దాని పరిసర ప్రాంతాలకే తిరుగుబాటు పరిమితమైంది. అందువల్ల విప్లవాన్ని అణచివేయడం ఆంగ్లేయులకు తేలికైంది. తిరుగుబాటుదారుల కంటే బ్రిటిషర్లకు మెరుగైన వనరులున్నాయి. క్రమేణా బ్రిటిషర్ల సైన్యం పెరిగింది. సుమారు 1.12 లక్షల బ్రిటిష్ సైన్యాన్ని ఇండియాకు తరలించారు. సుమారు 3.10 లక్షల మంది భారతీయులను కొత్తగా సైన్యంలో చేర్చుకున్నారు. తిరుగుబాటుదారులు సంప్రదాయ ఆయుధాలతో యుద్ధం చేస్తే, బ్రిటిష్ సైన్యం కొత్త గా ప్రవేశపెట్టిన రైఫిల్స్‌ను ఉపయోగించింది. టెలిగ్రాఫ్ సదుపాయం ఆంగ్లేయులకు చాలా ఉపయోగకరంగా మారింది. దీని వల్ల సిపాయిల వ్యూహాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలైంది.

అనేక మంది స్వదేశీ రాజులు బ్రిటిషర్లకు సహాయపడ్డారు. పాటియాల, సింధ్, గ్వాలియర్, హైదరాబాద్ మొదలైన సంస్థానాధీశులు ఆంగ్లేయులకు సహాయం చేశారు. నేపాల్ రాజు తన సైన్యాన్ని బ్రిటిషర్ల ఆధీనంలో ఉంచాడు.

తిరుగుబాటుదారుల్లో సమర్థవంతమైన నాయకత్వం కొరవడింది. బహదూర్‌షా వృద్ధుడు, అతడి కుమారులు నిష్ప్రయోజకులు. లక్ష్మీబాయి వీరవనిత అయినప్పటికీ, ఆంగ్లేయులతో పోరాడే శక్తియుక్తులు ఆమెకు లేవు. లారెన్స్, హ్యూరోస్, హల్‌రాక్, నికల్సన్ వంటి సుప్రసిద్ధ సేనానుల సేవలు లభించడంతో ఆంగ్లేయుల విజయం సులభమైంది. తిరుగుబాటుకు ఒక నిర్ణీత పథకం గానీ, నిర్దిష్ట కార్యక్రమం గానీ లేవు. తిరుగుబాటుదారుల ఆశయాలు వేరు, వారిలో ఐకమత్యం లేదు. పీష్వా పదవి కోసం నానాసాహెబ్, దత్తత అంగీకరించకపోవడం వల్ల లక్ష్మీబాయి తిరుగుబాటు చేశారు. తిరుగుబాటుదారుల్లో జాతీయాభిమానం, దేశాభిమానం ఉన్నా వారికి సరైన మార్గదర్శకత్వం లేదు. తిరుగుబాటుదారులంతా ఒకేసారి తిరుగుబాటు చేయలేదు. ఎవరికి వారు ఒంటరిగా పోరాడి ఓడిపోయారు. తిరుగుబాటు ఎక్కువ భాగం కొన్ని నగరాలకు మాత్రమే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తిరుగుబాటులో పాల్గొనలేదు. కాబట్టే ఇది ప్రజల ఉద్యమంగా రూపాంతరం చెందలేదు. బెంగాల్ సైనికులు పౌరుల పట్ల దూకుడు ప్రదర్శించేవారు. వారి ప్రవర్తన సరిగా ఉండేది కాదు. 1857లో ఇంగ్లండ్‌కు అంతర్జాతీయంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. క్రిమియా యుద్ధంలో గెలుపొందడంతో బ్రిటిషర్లకు రష్యా బెడద తొలగిపోయింది. పర్షియాతో యుద్ధం కూడా ముగిసింది. దీంతో బ్రిటన్ తన సైన్యాన్ని భారతదేశానికి మళ్లించగలిగింది. తిరుగుబాటుదారుల్లో వ్యక్తిగత అసూయలు చోటు చేసుకున్నాయి. ఈ అసూయలే తిరుగుబాటు విఫలమయ్యేందుకు దోహదం చేశాయి.

1857 తిరుగుబాటు స్వభావం

సిపాయిల తిరుగుబాటు స్వభావం మీద చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొంత మంది దీన్ని సిపాయిల పితూరీ అని, మరికొందరు క్రైస్తవుల మీద జరిగిన మత యుద్ధమని లేదా తెల్ల వారికి, నల్లవారికి మధ్య జరిగిన యుద్ధమని, హిందూ, ముస్లింలు కలిసి బ్రిటిషర్ల మీద పన్నిన కుట్ర అని పేర్కొన్నారు. చాలా మంది ఆధునిక భారత చరిత్రకారులు దీన్ని 'భారత ప్రథమ స్వాతంత్య్ర సంగ్రామం'గా అభివర్ణించారు.

సిపాయిల పితూరీ

సిపాయిలు తరచూ సొంత కారణాలతో తిరుగుబాటు చేయడం వల్ల సర్‌జాన్ లారెన్స్, సర్‌సీలే, స్మిత్, మార్ష్‌మన్ మొదలైన చరిత్రకారులు ఇది కేవలం సైనికుల తిరుగుబాటుగా భావించారు. అందుకే దీన్ని సిపాయిల పితూరీ లేదా సిపాయిల తిరుగుబాటుగా పిలిచారు. కానీ ఇది వాస్తవదూరం. అనేక మంది పౌరశాఖ ఉద్యోగులు, ప్రజలు కూడా తిరుగుబాటులో పాల్గొన్నారు. తిరుగుబాటుకు కేవలం సైనిక కారణాలే కాకుండా అనేక మత, సాంఘిక, ఆర్థిక కారణాలు కూడా దోహదం చేశాయి.

జాతి సంఘర్షణ

కొందరు చరిత్రకారులు ఈ తిరుగుబాటును తెల్లవారికి, నల్లవారికి మధ్య జరిగిన సంఘర్షణ అని అభిప్రాయపడ్డారు. ఈ దృక్పథం సరైంది కాదు. జె.బి. మోర్లీ ప్రకారం ప్రతి తెల్ల జాతీయుడికి 20 మంది నల్ల జాతి సైనికులు ఉన్నారు. అనేక మంది భారతీయులు ఆంగ్లేయుల తరఫున పోరాడారు. భారతీయులంతా తిరుగుబాటులో పాల్గొనలేదు. టి.ఆర్. హోల్మస్ అనే చరిత్రకారుడు సిపాయిల తిరుగుబాటును 'నాగరికతకు, అనాగరికతకు మధ్య జరిగిన సంఘర్షణ' అని పేర్కొన్నాడు. కానీ ఈ ధోరణి సరికాదని, భారత సంస్కృతి మహోన్నతమైందని విమర్శకులు దీటుగా సమాధానమిచ్చారు.

తిరుగుబాటు ఫలితాలు

1857 తిరుగుబాటు విఫలం కావడంతో భారతదేశ దాస్య శృంఖలాలు మరింత బిగిసిపోయాయి. తిరుగుబాటు ఒక శకాన్ని ముగించి, మరొక శకారంభానికి పునాది వేసిందని చెప్పొచ్చు. సామ్రాజ్య విస్తరణ స్థానంలో ఆర్థిక దోపిడీకి నాంది పలికింది. జాతీయ తత్వాన్ని అలవర్చుకున్న ప్రగతిశీల శక్తుల స్వభావాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సవాల్‌గా ఎదుర్కోవాల్సి వచ్చింది. తిరుగుబాటు ఫలితంగా కంపెనీ పాలన రద్దయింది. దాని స్థానంలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ఆరంభమైంది. బ్రిటన్ రాణి విక్టోరియాను భారత సామ్రాజ్ఞిగా ప్రకటించారు. 1858 నవంబర్ 1న వెలువడిన ఈ ప్రకటనను లార్డ్ కానింగ్ అలహాబాద్‌లో చదివారు.

విద్యాసంస్థల్లో తటస్థ మత విధానాన్ని సమర్థించిన వారు?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

పర్‌స్పెక్టివ్ ఇన్ ఎడ్యుకేషన్

ఉపాధ్యాయ నియామక పరీక్ష రాసే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర వహించే అంశం విద్యాదృక్పథాలు. ఈ విభాగంలో విద్య చరిత్రాత్మక అంశాలు, సమకాలీన అంశాలు, విద్యా విజ్ఞానానికి సంబంధించిన అంశాలు ఉంటాయి. విద్యా దృక్పథాలు అనే అంశాన్ని సరళంగా ఎడ్యుకేషనల్ జి.కె.గా పేర్కొంటారు. ఈ విభాగంలో అధిక భారత్వం కలిగి, లోతైన అధ్యయనానికి అవకాశం ఉన్న అంశం విద్యా చరిత్ర. విద్యా చరిత్రలో ఒక కీలక అంశం బ్రిటిష్ విద్యావిధానంలో ముఖ్య అంశాలు, మాదిరి ప్రశ్నలు గురించి తెలుసుకుందాం.

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) విద్య అనేది భారతీయులను మేధావులుగా తీర్చిదిద్దేలా ఉండాలి – మెకాలే ప్రతిపాదన
   బి) విద్య అనేది భారతీయులను గుమాస్తాలుగా తయారు చేసేదిగా ఉండాలి – వుడ్స్ ప్రతిపాదన.
   1) ఎ, బి రెండూ సరైనవే
   2) ఎ సరైంది, బి సరికాదు
   3) ఎ సరికాదు, బి సరైంది
   4) ఎ, బి రెండూ సరికావు
2. జతపరచండి.
   జాబితా – I
   i) అబ్జర్వేషన్స్
   ii) స్కూల్ అండ్ స్కూల్ బుక్ సొసైటీ
   iii) పుణె సంస్కృత కళాశాల
   iv) సెయింట్ ఆన్స్ పాఠశాల
   జాబితా – II
   a) కెప్టెన్ కెండీ
   b) ఫ్రాన్సిస్ జేవియర్
   c) ఎల్ఫిన్‌స్టన్
   d) చార్లెస్ గ్రాంట్
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-d, ii-c, iii-b, iv-a
   3) i-d, ii-c, iii-a, iv-b
   4) i-d, ii-a, iii-c, iv-b
3. కింది వాటిలో సరికానిది ఏది?
   1) మనదేశంలో ఆంగ్ల విద్య ప్రవేశ పెట్టడానికి కారణం – మెకాలే మినట్స్
   2) యుద్ధానంతర విద్యా పథకం – శాడ్లర్ కమిషన్
   3) భారతీయ విద్యకు మాగ్నాకార్టా – వుడ్స్ నివేదిక
   4) తొలి భారతీయ కమిషన్ – హంటర్ కమిషన్
4. కింది వాటిలో వుడ్స్ నివేదికలోని అంశం కానిది ఏది?
   1) ప్రతి రాష్ట్రానికి ప్రజా విద్యా నిర్దేశక శాఖ ఏర్పాటు చేయాలి
   2) కలకత్తా, బొంబాయి, మద్రాస్ నగరాల్లో విశ్వవిద్యాలయాలు స్థాపించాలి
   3) అథోముఖ వడపోత సిద్ధాంతం ద్వారా ఆంగ్ల విద్యను అందించాలి
   4) గ్రాంట్ – ఇన్– ఎయిడ్ విధానాన్ని రూపొందించాలి
5. జతపరచండి.
   జాబితా – I
   i) హల్క్ బంధీ పాఠశాలలు
   ii) గాంధీజీ ప్రాతిపదిక విద్య
   iii) తొలి ఉపాధ్యాయ కళాశాల
   జాబితా – II
   a) వార్ధా b) ఆగ్రా
   c) ట్వింక్వీ బార్
   1) i-a, ii-b, iii-c
   2) i-b, ii-a, iii-c
   3) i-b, ii-c, iii-a
   4) i-c, ii-b, iii-a
6. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) ప్రాథమిక విద్యావ్యాప్తిని స్థానిక సంస్థలకు అప్పగించాలి – హంటర్ కమిషన్ సూచన
   బి) ప్రజ్ఞ, నైతికత అభివృద్ధి చెందేదిగా విద్య ఉండాలి – వుడ్స్ ప్రతిపాదన
   సి) భారతీయ భాషల మాధ్యమంలోనే విద్యను అందించాలి – మెకాలే మినట్స్‌లో అంశం
   1) ఎ, బి మాత్రమే
   2) ఎ, బి, సి మూడూ సరైనవే
   3) ఎ, బి, సి మూడూ సరికావు
   4) ఎ, సి మాత్రమే
7. జతపరచండి.
   జాబితా – I
   i) వుడ్స్ నివేదిక
   ii) మెకాలే మినట్స్
   iii) హంటర్ కమిషన్
   iv) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
   జాబితా – II
   a) 1902 b) 1854
   c) 1835 d) 1882
   1) i-b, ii-c, iii-a, iv-d
   2) i-b, ii-c, iii-d, iv-a
   3) i-b, ii-a, iii-c, iv-d
   4) i-b, ii-d, iii-c, iv-a
8. నియామక సంవత్సరాలకు అనుగుణంగా కింది వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి.
   ఎ) శాడ్లర్ కమిషన్ బి) సార్జంట్ కమిటీ
   సి) ఎబాట్‌వుడ్ కమిటీ
   డి) హర్టాగ్ కమిటీ
   1) బి, డి, సి, ఎ 2) బి, డి, ఎ, సి
   3) డి, బి, సి, ఎ 4) బి, సి, డి, ఎ
9. కింది వాటిలో మెకాలే మినట్స్‌తో ఏకీభవించని భావన ఏది?
   1) భారతీయులు రక్తంలో, వర్ణంలో భారతీయులై, ఆలోచనలు, అభిరుచులు, అభిప్రాయాల్లో బ్రిటిషర్లుగా ఉండే విద్యను వారికి అందించాలి
   2) ఇండియా, అరేబియా, ఆసియా దేశాల సాహిత్యం మొత్తం ఇంగ్లిష్ గ్రంథాలయంలో ఒక సొరుగు పుస్తకాలతో కూడా సరితూగదు
   3) చౌక వేతనంతో గుమస్తాలను తయారు చేసేదిగా విద్య ఉండాలి
   4) ఏదీకాదు
10. జతపరచండి.
   జాబితా – I
   i) మెకాలే మినట్స్ ii) వుడ్స్ నివేదిక
   iii) హంటర్ కమిషన్
   iv) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
   జాబితా – II
   a) డల్హౌసి b) లార్డ్ రిప్పన్
   c) లార్డ్ కర్జన్ d) విలియం బెంటింక్
   1) i-d, ii-a, iii-b, iv-c
   2) i-d, ii-a, iii-c, iv-b
   3) i-d, ii-b, iii-a, iv-c
   4) i-d, ii-c, iii-b, iv-a
11. కింది అంశాలకు సంబంధించిన సంవత్సరాలకు అనుగుణంగా ఆరోహణ క్రమంలో అమర్చండి.
   ఎ) బేసిక్ విద్యావిధానం
   బి) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
   సి) ప్రాథమిక విద్యకు గోఖలే తీర్మానం
   డి) స్వదేశీ విద్యా ఉద్యమం ప్రారంభం
   1) ఎ, బి, సి, డి 2) డి, సి, బి, ఎ
   3) సి, డి, బి, ఎ 4) బి, డి, సి, ఎ
12. కేంద్రీయ విద్యా సలహా బోర్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
   1) 1921 2) 1917
   3) 1927 4) 1937
13. జతపరచండి.
   జాబితా – I
   i) శాడ్లర్ కమిషన్ ii) సార్జెంట్ కమిటీ
   iii) హర్టాగ్ కమిటీ
   iv) ఎబాట్‌వుడ్ కమిటీ
   జాబితా – II
   a) 1929 b) 1937
   c) 1917 d) 1944
   1) i-c, ii-d, iii-b, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-c, ii-b, iii-d, iv-a
   4) i-c, ii-a, iii-d, iv-b
14. జాకిర్ హుస్సేన్ కమిటీ దేనికి సంబంధించింది?
   1) వృథా, స్తబ్దతల నివారణ
   2) ప్రాతిపదిక విద్య 3) బాలికా విద్య
   4) వయోజన విద్య
15. కింది వాటిలో సరైన జత ఏది?
   i) భారతీయ విద్యా విధానానికి వుడ్స్ నివేదికను 'మాగ్నాకార్టా'గా అభిప్రాయ పడిన విద్యావేత్త – హెచ్.ఆర్. జేమ్స్
   ii) 6–10 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని పేర్కొన్న వారు – గోఖలే
   iii) భారతదేశ ఆధునిక విద్యా పితామహుడు – చార్లెస్ గ్రాంట్
   iv) ఆంగ్ల విద్య మాత్రమే నవీన విజ్ఞానానికి తాళంచెవి లాంటిది అని భావించిన వారు – మెకాలే
   1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
   3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు
16. కింది వాటిలో సరైన అంశం ఏది?
   ఎ) కలకత్తా విశ్వవిద్యాలయ సమస్యల పరిష్కారానికి నియమించింది – హర్టాగ్ కమిటీ
   బి) స్వయం పోషకంగా పాఠశాలల అభివృద్ధి చెందాలన్నదే ప్రాతిపదిక విద్య ప్రధాన ఉద్దేశం
   సి) వృథా, స్తబ్దతల నివారణకు నియమించింది – శాడ్లర్ కమిషన్
   డి) వయోజన విద్యా వ్యాప్తికి బ్రిటిషర్లు నియమించింది – ఎబాట్‌వుడ్ కమిటీ
   1) ఎ, బి మాత్రమే
   2) ఎ, బి, సి మాత్రమే
   3) సి మాత్రమే 4) బి మాత్రమే
17. జతపరచండి.
   జాబితా – I
   i) బేసిక్ విద్యావిధానం
   ii) గోఖలే విద్యాతీర్మానం
   iii) విశ్వవిద్యాలయాల చట్టం
   iv) జాతీయ విద్యావిధానం
   జాబితా – II
   a) 1913 b) 1904
   c) 1911 d) 1937
   1) i-d, ii-c, iii-b, iv-a
   2) i-d, ii-c, iii-a, iv-b
   3) i-d, ii-b, iii-c, iv-a
   4) i-d, ii-a, iii-b, iv-c
18. '6–14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి. దానిని 40 ఏళ్లలో అంటే 1984లోగా సాధించాలి' అని సూచించింది?
   1) హర్టాగ్ కమిటీ 2) శాడ్లర్ కమిషన్
   3) సార్జెంట్ ప్లాన్ 4) ఎబాట్‌వుడ్ కమిటీ
19. జతపరచండి.
   జాబితా – I
   i) సార్జెంట్ కమిటీ ii) ఎబాట్‌వుడ్ కమిటీ
   iii) హర్టాగ్ కమిటీ iv) శాడ్లర్ కమిషన్
   జాబితా – II
   a) ఉప కమిటీ
   b) వృత్తి విద్యా కమిటీ
   c) యుద్ధానంతర విద్యా పథకం
   d) విశ్వవిద్యాలయాల సంస్కరణలను సూచించింది
   1) i-c, ii-b, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-b, iv-a
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-c, ii-b, iii-a, iv-d
20. 'ప్రాక్-పశ్చిమ వివాదం' అంటే?
   1) పాశ్చాత్య విజ్ఞానానికి, భారతీయ విజ్ఞానానికి మధ్య వివాదం
   2) భారతీయ భాషలకు, ఇంగ్లిష్‌కు మధ్య వివాదం
   3) భారతీయ సంప్రదాయాలకు, యురోపియన్ సంప్రదాయానికి మధ్య వివాదం
   4) యురోపియన్ సంస్కృతికి, భారతీయ సంస్కృతికి మధ్య వివాదం
21. వివిధ అంశాలు, వాటి సంవత్సరాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) రాష్ట్ర విద్యా నిర్దేశక శాఖలు ఏర్పాటు – 1871
   బి) విశ్వవిద్యాలయాల్లో స్త్రీలకు ప్రవేశం – 1877
   సి) మద్రాస్, కలకత్తా, బొంబాయి విశ్వవిద్యాలయాల స్థాపన – 1857
   1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
   3) ఎ, బి, సి 4) ఎ, సి మాత్రమే
22. కింది వాటిలో సార్జెంట్ కమిటీ సూచన కానిది ఏది?
   1) ఎంప్లాయిమెంట్ బ్యూరోను స్థాపించాలి
   2) విశ్వవిద్యాలయాల విరాళాల కమిటీని ఏర్పాటు చేయాలి
   3) 6–14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి
   4) ఇంటర్మీడియట్‌ను రెండు సంవత్సరాలుగా నిర్వహించాలి
23. కింది వాటిలో సరైన జత ఏది?
   ఎ) రాజా రామ్మోహన్‌రాయ్ హిందూ కాలేజీని స్థాపించారు – 1817
   బి) భారతీయుల విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఈస్టిండియా కంపెనీ ఏటా రూ. ఒక లక్ష కేటాయించాలని తీర్మానం – 1813
   సి) లార్డ్ హార్డింగ్.. ఉద్యోగావకాశాలను కేవలం ఆంగ్ల భాషను అభ్యసించిన భారతీయులకు మాత్రమే ఇవ్వాలని ఆదేశించాడు – 1844
   1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
   3) ఎ, బి, సి 4) ఎ, సి మాత్రమే
24. కింది వారిలో విద్యాసంస్థల్లో తటస్థ మత విధానాన్ని సమర్థించిన వారు?
   ఎ) మెకాలే బి) చార్లెస్ వుడ్స్,
   సి) హంటర్
   1) బి మాత్రమే 2) బి, సి మాత్రమే
   3) ఎ మాత్రమే 4) ఎ, బి, సి
25. కింది వాటిలో హంటర్ కమిషన్ సూచన ఏది?
   1) నిత్యజీవితానికి పనికి వచ్చే భౌతికశాస్త్రం, వ్యవసాయం, క్షేత్ర గణితం లాంటి అంశాలను ప్రాథమిక విద్యాప్రణాళికలో చేర్చాలి
   2) విద్యాలయాల్లో ప్రవేశానికి అన్ని వర్గాల నుంచి ఫీజు వసూలు చేయాలి
   3) ప్రాథమిక పాఠశాలల స్థాపన బాధ్యతను ప్రజలే చేపట్టాలి
   4) ప్రాథమిక విద్యావ్యాప్తిని విశ్వవిద్యాలయాలు చేపట్టాలి
26. 'నిరక్షరాస్యులు, అమాయకులు ఉన్న జాతి సంపూర్ణమైన అభివృద్ధి సాధించ లేదు, పోటీ పడలేదు' అని వ్యాఖ్యానించిన వారు?
   1) హెచ్.ఆర్. జేమ్స్ 2) గోఖలే
   3) హాటెండ్ 4) సార్జెంట్
27. 10 + 2 + 3 విద్యా నమూనాను మొదటిసారిగా సూచించింది?
   1) హర్టాగ్ కమిటీ 2) సార్జెంట్ కమిటీ
   3) ఎబాట్‌వుడ్ కమిటీ
   4) శాడ్లర్ కమిషన్
28. కేంద్రీయ విద్యా సలహా బోర్డ్ పునరుద్ధరణను సూచించిన కమిటీ ఏది?
   1) హర్టాగ్ కమిటీ 2) సార్జెంట్ కమిటీ
   3) ఎబాట్‌వుడ్ కమిటీ
   4) జాకీర్ హుస్సేన్ కమిటీ

సమాధానాలు

1) 4	2) 3	3) 2	4) 3
5) 2	6) 1	7) 2	8) 4
9) 4	10) 1	11) 4	12) 1
13) 2	14) 2	15) 3	16) 4
17) 1	18) 3	19) 4	20) 1
21) 3	22) 4	23) 3	24) 4
25) 1	26) 2	27) 4	28) 1

రక్తాన్ని పలచన చేసే గుణం ఉన్న ఔషధం ఏది?

ఔషధాల వాడకానికి సంబంధించి 'సొంత వైద్యం' చాలా ప్రమాదకరమైంది. తప్పనిసరిగా వైద్యుడి సిఫారసు మేరకే మందులు వాడాలి. అంతేకాకుండా వైద్యుడు సూచించిన మోతాదు కంటే అధిక పరిమాణంలో ఔషధాలను వాడితే అవి విషతుల్యమయ్యే ప్రమాదం ఉంటుంది. 'సైడ్ ఎఫెక్ట్'లు కనిష్ట స్థాయిలో ఉండేవిధంగా ఔషధాలను రూపొందిస్తారు.



సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
రసాయన శాస్త్రం

ఔషధాలు (డ్రగ్స్)

మానవులు, జంతువుల్లో జీవక్రియలను ప్రభావితం చేసి, వ్యాధులను నయం చేయడానికి ఉపయోగించే రసాయన కారకాలనే ఔషధాలు అంటారు.సాధారణ పరిభాషలో వీటిని మందులు గానూ వ్యవహరిస్తారు. వ్యాధులను గుర్తించడానికి,నయం చేయడానికే కాకుండా నిరోధించడానికి ఉపయోగించేవాటిని కూడా ఔషధాలుగా పేర్కొంటారు. వ్యాధులు లేదా రోగాల చికిత్సకు రసాయన పదార్థాలను ఉపయోగించే ప్రక్రియను 'కెమోథెరపీ (Chemothe rapy)' అంటారు.

జీవిలోకి ప్రవేశించిన ఔషధాలు జీవాణువులైన కార్బోహైడ్రేట్లు, లిపిడ్‌లు, ప్రోటీన్లు, న్యూక్లియిక్ ఆమ్లాల లాంటి వాటితో చర్య జరుపుతాయి. ఈ జీవాణువులనే లక్ష్య అణువులు (Target Molecules) అంటారు. ఔషధాలు వరణాత్మకంగా (Selective).. అంటే కేవలం ఆశించిన లక్ష్య అణువులతో మాత్రమే చర్యలో పాల్గొంటాయి. ఇతర లక్ష్య అణువులను ప్రభావితం చేయవు. ఇవి ఆశించిన ప్రదేశంలోనే పనిచేస్తాయి.

వివిధ రకాల ఔషధాలు

బాధా నివారిణులు (Analgesics): ఏ విధమైన ఇతర రకాల నరాల వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలను కలిగించకుండా నొప్పిని లేదా బాధను మాత్రమే తగ్గించే ఔషధాలను ఎనాల్జెసిక్‌లు అంటారు. ఇవి రెండు రకాలు.

అవి:

1. నాన్–నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు: దురలవాట్లకు (Addiction) లోను చేయని ఎనాల్జెసిక్‌లు. వీటినే నాన్–నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు అంటారు.

ఉదా: ఐబూప్రోఫెన్, ఆస్పిరిన్, పారాసెటమాల్.

- ఎనాల్జెసిక్‌లకు జ్వర తీవ్రతను తగ్గించే గుణం ఉండటం వల్ల యాంటీ పైరెటిక్‌లుగా కూడా పనిచేస్తాయి.
- ఆస్పిరిన్ (ఎసిటైల్ సాలిసిలికామ్లం) ప్రోస్టాగ్లాండిన్‌లు (కణజాలాల్లో వచ్చే మంటలు, తద్వారా వచ్చే నొప్పులకు కారణమైనవి) అనే రసాయన పదార్థాల ఉత్పత్తి వేగాన్ని తగ్గించి బాధా నివారిణిగా పనిచేస్తుంది. దీనికి రక్తాన్ని పలచన చేసే గుణం (Blood thinner) కూడా ఉంది. అందువల్ల ఆస్పిరిన్ రక్తం గడ్డకట్టకుండా చూసి, గుండెపోటు నివారణకు దోహదపడుతుంది.

2. నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు: ఓపియమ్ పాపీ (నల్లమందు) నుంచి గ్రహించే మార్ఫీన్ రకానికి చెందిన రసాయనాలు దురలవాట్లకు గురి చేసేవి (Addictive)గా ఉంటాయి. సాధారణంగా వీటిని శస్త్ర చికిత్సల అనంతరం కలిగే బాధలు, గుండెకు సంబంధించిన నొప్పి, కేన్సర్‌తో అవసాన దశలో ఉండే రోగికి కలిగే బాధలు, ప్రసవ సమయంలో నొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. వీటిని ఔషధ మోతాదులో సేవిస్తే బాధను తగ్గించి, నిద్రను ప్రోత్సహిస్తాయి. అధిక మొత్తంలో సేవిస్తే మైకం, అపస్మారక స్థితి, మూర్ఛకు దారితీసి చివరికి మరణం కూడా సంభవించే ప్రమాదం ఉంటుంది.

యాంటీ బయాటిక్‌లు: సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించేవి లేదా వాటిని నాశనం చేసే వాటిని యాంటీబయాటిక్‌లు అంటారు.

ఎరిత్రోమైసిన్, టెట్రాసైక్లిన్, క్లోరాంఫెనికాల్ లాంటివి సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తాయి. పెన్సిలిన్, ఆఫ్లోక్సాసిన్ మొదలైనవి సూక్ష్మజీవులను నాశనం చేస్తాయి.

ఆమ్ల విరోధులు (Antacids): హైడ్రోక్లోరికామ్లం ఉదరంలో ఆహారం జీర్ణమవడానికి తోడ్పడుతుంది. ఒక వేళ జీర్ణకోశంలో ఈ ఆమ్లం అధికంగా ఉత్పత్తి చెందితే అది ప్రకోపానికి (Irritation) లేదా నొప్పికి దారితీస్తుంది. ఇంకా తీవ్రస్థాయిలో జరిగితే జీర్ణకోశంలో పుండ్లు (అల్సర్లు) ఏర్పడతాయి. రానిటిడిన్, ఒమిప్రజోల్, పెంటాప్రజోల్ లాంటివి ఈ ఆమ్ల ఉత్పత్తిని నియంత్రిస్తాయి. ఉత్పత్తి అయిన ఆమ్లాన్ని తటస్థీకరించేవి – సోడియం బై కార్బోనేట్ (బేకింగ్ సోడా), మెగ్నీషియం హైడ్రాక్సైడ్, అల్యూమినియం హైడ్రాక్సైడ్ మొదలైనవి.

యాంటీ సెప్టిక్‌లు (చీము నిరోధులు): గాయాలు, కోతలు, అల్సర్‌లు అయినప్పుడు జీవ కణాలకు పూతగా పూసే పదార్థాలే యాంటీ సెప్టిక్‌లు. యాంటీ బయాటిక్‌ల మాదిరిగా వీటిని నోటితో మింగకూడదు.

ఉదా: అయోడిన్ టింక్చర్, స్పిరిట్ (ఇథైల్ ఆల్కహాల్), ఫినాల్ ద్రావణం, డెట్టాల్ (క్లోరోక్జైలినాల్, టెర్పినియోల్‌ల మిశ్రమం), బిథియోనాల్, క్లోరిన్ జలద్రావణం, అయొడోఫాం.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో నాడీ సంబంధమైన వ్యాధి కానిది?
   1) స్పృహ కోల్పోవడం
   2) మానసిక ఆందోళన
   3) పక్షవాతం
   4) జీర్ణకోశంలో పుండ్లు (అల్సర్లు)
2. జీర్ణకోశంలో పెప్సిన్, హైడ్రోక్లోరికామ్లాల ఉత్పత్తిని ప్రేరేపించే రసాయనం?
   1) హిస్టమీన్ 2) రెనిటిడీన్
   3) ఎడ్రినలిన్ 4) మార్ఫీన్
3. అధిక ఆమ్ల వ్యాధి (Acidity) చికిత్సకు ఉపయోగించే ఔషధం?
   1) సిమెటిడిన్ 2) రెనిటిడిన్
   3) ఓమిప్రజోల్
   4) పైవన్నీ
4. కిందివాటిలో ఆమ్ల విరోధిగా పనిచేసేది ఏది?
   1) సోడియం బైకార్బోనేట్
   2) అల్యూమినియం హైడ్రాక్సైడ్
   3) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
   4) పైవన్నీ
5. చిన్న పిల్లలకు ఆమ్ల విరోధిగా ఉపయోగించే మిల్క్ ఆఫ్ మెగ్నీషియా అనేది?
   1) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
   2) అల్యూమినియం హైడ్రాక్సైడ్
   3) రానిటిడీన్
   4) ఓమీప్రజోల్
6. కిందివాటిలో యాంటీ హిస్టమీన్ ఏది?
   1) వేలియం 2) పారాసిటమాల్
   3) బ్రోమ్‌ఫెనిరమీన్
   4) ఆస్పిరిన్
7. నిద్ర తెప్పించే (హిప్నాటిక్) ఔషధం?
   1) సెరటోనిన్ 2) వేలియం
   3) క్లోరోడయజీపాక్సైడ్
   4) పైవన్నీ
8. కిందివాటిలో నార్కోటిక్ నొప్పి నివారిణి ఏది?
   1) మార్ఫీన్ 2) ఆస్పిరిన్
   3) పారాసెటమాల్
   4) పైవన్నీ
9. కిందివాటిలో ఎనాల్జెసిక్ ఏది?
   1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
   3) ఐబూప్రోఫెన్
   4) పైవన్నీ
10. రక్తాన్ని పలచన చేసే గుణం ఉన్న ఔషధం (Blood thinner) ఏది?
    1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
    3) మార్ఫీన్ 4) కొడీన్
11. కెమోథెరపీ అంటే?
    1) కీళ్లు వాచేలా కొట్టడం
    2) ఔషధాలను ఉపయోగించి వ్యాధులు నయం చేయడం
    3) ఫిజియోథెరపీ
    4) యోగా ద్వారా వ్యాధులు నయం చేయడం
12. ఎసిటైల్ సాలిసిలికామ్లం అని దేన్నంటారు?
    1) ఆస్పిరిన్ 2) పారాసెటమాల్
    3) క్లోరోక్విన్ 4) పెన్సిలిన్
13. సింకోనా చెట్టు బెరడు నుంచి సంగ్రహించే ఔషధం?
    1) క్వినైన్ 2) మార్ఫీన్
    3) నికోటిన్ 4) కెఫీన్
14. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
    1) పారాసెటమాల్ అధిక మోతాదులో వాడితే కాలేయం దెబ్బతింటుంది
    2) ఆస్పిరిన్ అధికంగా వాడితే అల్సర్‌లు ఏర్పడతాయి
    3) మిథైల్ సాలిసిలేట్ మూత్రవర్ధకంగా పని చేస్తుంది
    4) పైవన్నీ సరైనవే
15. కిందివాటిలో బాధా నివారిణిగా పనిచేస్తూ జ్వరాన్ని తగ్గించే గుణం ఉన్న ఔషధం కానిది?
    1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
    3) కెఫీన్ 4) మార్ఫీన్
16. ఎలర్జీని తగ్గించే గుణం ఉన్న ఔషధాలను ఏమంటారు?
    1) ఎనాల్జెసిక్‌లు 2) ట్రాంక్విలైజర్‌లు
    3) యాంటీ హిస్టమీన్‌లు
    4) యాంటీ బయాటిక్‌లు
17. హెరాయిన్ అనే మత్తుమందును దేన్ని ఎసిటైలేషన్ చేసి రూపొందిస్తారు?
    1) మార్ఫీన్ 2) కెఫీన్
    3) నికోటిన్ 4) సాలిసిలికామ్లం
18. కిందివాటిలో ఆల్కలాయిడ్ కుటుంబానికి చెందని డ్రగ్ ఏది?
    1) మార్ఫీన్ 2) ఆస్పిరిన్
    3) నికోటిన్ 4) కెఫీన్
19. కిందివాటిలో సరికాని జత?
    1) టీ – కెఫీన్ 2) పొగాకు – నికోటిన్
    3) సింకోనా – క్వినైన్
    4) పెన్సిలియం బూజు – క్లోరాంఫెనికాల్
20. కిందివాటిలో సరికాని జత?
    1) పెన్సిలిన్: యాంటీ బయాటిక్
    2) డెట్టాల్: యాంటీ సెప్టిక్
    3) వేలియం: ట్రాంక్విలైజర్
    4) క్లోరోక్విన్: ఎనాల్జెసిక్
21. క్షయ వ్యాధి నివారణకు ఉపయోగించే ఔషధం?
    1) టెట్రాసైక్లిన్ 2) పెన్సిలిన్
    3) క్లోరోక్విన్ 4) స్ట్రెప్టోమైసిన్
22. మలేరియా నివారణకు వాడే ఔషధం?
    1) క్లోరోక్విన్ 2) పెన్సిలిన్
    3) ఆస్పిరిన్ 4) వేలియం
23. మత్తు మందులకు అలవాటు పడిన వారు అవి దొరకకపోతే సేవించేది ఏది?
    1) డెట్టాల్ 2) పురుగులమందు
    3) దగ్గు మందు 4) ఎండ్రిన్
24. కిందివాటిలో గర్భ నిరోధక ఔషధం (యాంటీ ఫెర్టిలిటీ డ్రగ్) ఏది?
    ఎ. నారిథింఢ్రోన్
    బి. ఇథైనైల్ ఈస్ట్రాడయోల్
    సి. క్లోరామ్‌ఫెనికాల్
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
25. కిందివాటిలో దోమల నియంత్రణకారి?
    1) డెట్టాల్ 2) పైరిథ్రిన్
    3) ఈథర్ 4) ఆలిటేమ్
26. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) కనుపాప విస్ఫారణం: అట్రోపిన్
    2) స్థానిక మత్తు మందు: ఈథర్
    3) గుండె జబ్బు: నైట్రో గ్లిజరిన్
    4) మలేరియా: నికోటిన్
27. పెన్సిలిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
    1) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    2) ఖొరానా 3) సాల్వర్‌సన్
    4) సి.వి. రామన్

సమాధానాలు

1) 4; 2) 1; 3) 4; 4) 4; 5) 1; 6) 3; 7) 4; 8) 1; 9) 4; 10) 2; 11) 2; 12) 1; 13) 1; 14) 4; 15) 3; 16) 3; 17) 1; 18) 2; 19) 4; 20) 4; 21) 1; 22) 1; 23) 3; 24) 1; 25) 2; 26) 4; 27) 1.

Who is second to the left of A?

BANK EXAMS
REASONING

MODEL QUESTIONS

Following topics are some of the areas which are expected in the forthcoming SBI POs prelims examination.

1. SYLLOGISMS
2. SEATING ARRANGEMENT
3. PUZZLE TEST

Let us see some examples with solutions:

SYLLOGISMS

1. Statements:
All balls are round.
Some round are plates.
All plates are utensils.
Conclusions:
I. Some utensils being balls is a possibility.
II. Some plates being balls is a possibility.
Solution:

Basic Diagram Alternate Diagram



Both the possible conclusions follow as an alternate diagram can be drawn.

SHORT CUT: If all the given statements are affirmative (positive), then every positive possible conclusion is VALID on the given terms. Hence, both the conclusions follow.

2. Statements:
All fans are small.
All small are rats.
All rats are cows.
Conclusions:
I. Some cows are not small.
II. Some cows are not fans.
Solution:

Basic Diagram



Alternate Diagram



As all the given statements are affirmative, there is a possibility of 'All cows are small' as well as "All cows are fans". Hence, both the conclusions do not follow.

SHORT CUT: If the given statements are positive then every negative definite conclusion is NOT VALID.

3. Statements:
No wall is roof.
All pens are walls.
All doors are roofs.
Conclusions:
I. No any door is wall.
II. No any roof is pen.
Solution:

Basic Diagram



'No any door is wall' means 'No door is wall'. Similarly, 'No any roof is pen' means 'No roof is pen'. Clearly, both the conclusions are valid as alternate diagram cannot be drawn.

SEATING ARRANGEMENT

A. Study the following information carefully and answer the questions:

A, B, C, D, E, F and G are sitting in straight line facing North.
B sits fourth to the left of A who is second to the left of C. D, who is not an immediate neighbor of A, sits to the immediate right of E. F sits second to the left of G.

4. Which of the following pairs sit at the extreme corners of the line?
   1) BC 2) EC 3) BG
   4) ED 5) None of these
5. How many persons sit between D and G?
   1) One 2) Two 3) Three
   4) None 5) None of these
6. Four of the following five are alike in a certain way based on their seating positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
   1) BD 2) EF 3) AC
   4) AD 5) FG

Solution: While solving seating arrangement questions we have to first of all focus on the definite information given. Step wise explanation is given below.

Step1: B sits fourth to the left of A who is second to the left of C.

B A C
_ _ _ _ _ _ _

Step2: D is not an immediate neighbour of A and D sits to the immediate right of E.

B E D A C
_ _ _ _ _ _ _

Step3: Now, the process can be completed in the following way

B E D F A G C
_ _ _ _ _ _ _

Answers: 4) 1 5) 2 6) 4

Explanation: In every option first person is second to the left of second person where as in the fourth option, first person is second to the right of second person (A is second to the right of D)

B. Study the following information carefully and answer the following questions:

There are eight friends A, B, C, D, E, F, G and H are seated in a circle facing the centre but not necessarily in the same order.
D is as far away from A as C is away from E.
AC, DG, HE and FB are seated adjacent to each other. A is also seated adjacent to H. B is second to the right of H and E is third to the right of C.

7. Who is second to the left of A?
   1) B 2) E 3) G
   4) D 5) None of these
8. If B and G interchange their places, who sits to the immediate right of E?
   1) B 2) C 3) G
   4) D 5) None of these
9. If all the persons are made to sit in alphabetical order starting from A in clockwise manner, the positions of how many will remain unchanged, other than A, as compared to the original seating positions
   1) One 2) Two 3) Three
   4) Four 5) None of these

Solution:
Firstly, focus on the definite information.
1. B is second to the right of H.
2. A is adjacent to H as well as C.
3. E is third to the right of C.
As C is third to the left of E, D must be third to the left of A. So, the arrangement can be properly constructed in the following way.



Answers:
7) 3 8) 3 9) 2

Explanation: 'D' and 'H' positions remain unchanged

PUZZLE TEST

Study the following information carefully and answer the following questions:

A, B, C, D, E and F are six persons in an organization who are of different heights. Each one has different colour of pens - black, white, blue, green, red and yellow.

The tallest person does not like blue or white.

The youngest person does not like black or red.

'C' likes yellow and only one person is taller than him.

'A' likes white colour and is taller than E but shorter than F. B likes black and is shorter than A but taller than E. D likes blue and E likes red.

10. How many persons are taller than D?
    1) One 2) Two 3) Three
    4) Four 5) None of these
11. The tallest among them prefers the pen of
    1) Red colour 2) Green colour
    3) White colour
    4) Cannot be determined
    5) None of these
12. Who is taller than only the shortest?
    1) B 2) E 3) D
    4) A 5) None of these

Solution: Let us focus on the definite points first

1. Only one person is taller than C. So, C is 2nd tallest.
2. A is taller than E but shorter than F → **F > A > E.**
3. B is shorter than A but taller than E. → **A > B > E**
4. Considering 2 & 3 → **F > A > B > E**
5. By considering 1 & 4 → **F > C > A > B > E**

Order of heights:
F > C > A > B > E > D

PERSON	COLOUR OF PEN	HEIGHT
A	WHITE	3rd tallest
B	BLACK	4th tallest
C	YELLOW	2nd tallest
D	BLUE	Shortest
E	RED	5th tallest
F	GREEN	Tallest

Answers:
10) 5 (Total 5 persons are taller than D)
11) 2
12) 2 (Taller than only the shortest means 'the person who is 2nd shortest. i.e. E')

విద్య, ఉద్యోగ సమాచారం

టీఆర్‌టీసీ, గువాహటిలో అప్రెంటిస్‌లు

గువాహటిలోని టూల్ రూమ్–ట్రైనింగ్ సెంటర్(టీఆర్‌టీసీ)జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్,బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్(బీసీఏ) అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 06.
» **ఖాళీల వివరాలు:** జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్–03, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్(బీసీఏ)అప్రెంటిస్–03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీఏ/బీసీఏ(ఆర్ట్స్/సైన్స్/కామర్స్ ఎడ్యుకేషన్, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్)లో ఉత్తీర్ణులై ఉండాలి.**స్టైపెండ్:**నెలకు రూ.12,000
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **ఇంటర్వ్యూ తేదీ:** జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లకు –02.12.2025 బీసీఏ అప్రెంటిస్‌లకు–03.12.2025.
» **ఇంటర్వ్యూ వేదిక:** టూల్ రూమ్–ట్రైనింగ్ సెంటర్, గువాహటి, ఈపీఐపీ దగ్గర, అమింగాన్ ఇండస్ట్రియల్ ఏరియా, నార్త్ గువాహటి రోడ్, అమింగాన్, గువాహటి–31(అస్సాం).
» **వెబ్‌సైట్:** www.trtcguwahati.org

ఐఐటీ మద్రాస్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) మద్రాస్ ఒప్పంద ప్రాతిపదికన ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీటెక్/ఎంటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.31,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**03.12.2025
» **వెబ్‌సైట్:** https://icsrstaff.iitm.ac.in

ఐఐటీ ఢిల్లీలో రీసెర్చ్ అసోసియేట్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఢిల్లీ తాత్కాలిక ప్రాతిపదికన రీసెర్చ్ అసోసియేట్–3 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి. **వేతనం:**నెలకు రూ.67000
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా.
» **ఈమెయిల్:** rsingh@physics.iitd.ac.in
» **దరఖాస్తులకు చివరితేది:** 05.12.2025.
» **వెబ్‌సైట్:** https://ird.iitd.ac.in

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

1857 సిపాయిల తిరుగుబాటు

దేశానికి స్వాతంత్ర్యం రావడానికి 90 ఏళ్ల ముందే సిపాయిల తిరుగుబాటు మీరట్‌లో ప్రారంభమైంది. ఆ సమయంలో లార్డ్ కానింగ్ గవర్నర్ జనరల్‌గా వ్యవహరించారు. సిపాయిల తిరుగుబాటు కాలంలో ఢిల్లీ సైనికులు మొగల్ చక్రవర్తి రెండో బహదూర్‌షాను పాదుషాగా ప్రకటించారు. సిపాయిల తిరుగుబాటు సమయంలో ఢిల్లీ ముట్టడిలో ఆంగ్లేయులు సాగించిన దారుణ హింసాకాండను గాలిబ్ అనే ఉర్దూ కవి వర్ణించాడు. సిపాయిల తిరుగుబాటుకు అయోధ్యలో హజ్రత్ బేగం నేతృత్వం వహించగా, ఝాన్సీలో లక్ష్మీబాయి, మధ్య భారతదేశంలో తాంతియా తోపే నాయకత్వం వహించారు. ఈ తిరుగుబాటును అణచి వేయడంలో ప్రముఖపాత్ర వహించిన బ్రిటిష్ సేనానులు సర్‌జేమ్స్, అవుట్రామ్, హూవ్‌లాక్, నికల్‌సన్, నెయిల్ లారెన్స్, కాంప్‌బెల్, సర్ రోజ్‌వుడ్.

తిరుగుబాటుకు కారణాలు

డల్హౌసీ అనుసరించిన దురాక్రమణ విధానం రాజకీయ కారణం కాగా, బ్రిటిషర్ల నూతన ఆర్థిక విధానం ఆర్థిక కారణమైంది. హైందవ సాంఘిక వ్యవస్థను ఖండించటం సాంఘిక కారణమైతే భారత్, ఐరోపా సైనికుల మధ్య ఉన్న తారతమ్యం సైనిక కారణమైంది.

రాజకీయ కారణాలు

తిరుగుబాటుకు ప్రధాన కారకుడు గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ. ఈయన రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి సతారా, జైపూర్, సంబాల్‌పూర్, ఝాన్సీ తదితర రాజ్యాలు ఆక్రమించుకున్నాడు. అస్తవ్యస్త పాలన సాకుతో అవధ్ (యూపీ)ను కూడా ఆక్రమించాడు. పీష్వా రెండో బాజీరావు దత్త పుత్రుడు నానాసాహెబ్ (దొండు పంత్). డల్హౌసీ ఇతడి పెన్షన్‌ను నిలిపివేశాడు. నానాసాహెబ్‌కు మద్దతుగా అతడి సోదరుడు రావు సాహెబ్ పోరాడాడు. బ్రిటిషర్లు మొగల్ చక్రవర్తి బిరుదును రద్దుచేశారు. చక్రవర్తి కుటుంబీకులు ఎర్రకోటను వదలి వెళ్లాలన్న బ్రిటిష్ కంపెనీ ఆజ్ఞలు భారతీయ ముస్లింలకు బాధ కలిగించాయి. డల్హౌసీ అయోధ్యను ఆక్రమించడంతో అనేక మంది ప్రభువులు, అధికారులు, సైనికులు, నిరుద్యోగులయ్యారు. బ్రిటిషర్లు వారికి ఉపాధి కల్పించలేదు. జమీందార్లు, తాలుక్‌దార్ల భూములను బ్రిటిషర్లు ఆక్రమించారు. ఇది అయోధ్యలో అన్ని వర్గాల ప్రజలకు అసంతృప్తి కలిగించింది. సంస్థానాధీశుల కొలువు నుంచి బ్రిటిషర్లు సైనికులను తొలగించారు. దీంతో వారు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడే అవకాశం కోసం ఎదురు చూశారు.

ఆర్థిక కారణాలు

ప్రజల్లో బ్రిటిష్ పరిపాలన పట్ల వ్యతిరేకతకు వారు అనుసరించిన ఆర్థిక దోపిడీ విధానమే ప్రధాన కారణం. బ్రిటిషర్లు తమ దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి భారతదేశ సంపదను కొల్లగొట్టారు. మనదేశం నుంచి ముడి సరకులను ఇంగ్లండ్‌కు చేరవేశారు. ఇక్కడ తయారైన పట్టు, నూలు వస్త్రాలు విదేశాలకు ఎగుమతి చేయకుండా అడ్డుకున్నారు. వాటిపై సుంకాలు విధించారు. దీంతో స్వదేశీ పరిశ్రమలు మూతపడ్డాయి. పేదరికం ప్రబలి, దేశం కరవు కాటకాలకు నిలయమైంది. సాధారణ ప్రజలు తమ పరిస్థితులను మెరుగుపర్చుకొనే ఉద్దేశంతో తిరుగుబాటుదారులతో చేతులు కలిపారు. సంస్థానాలను బ్రిటిషర్లు ఆక్రమించడం అనేక అనర్థాలకు దారితీసింది. రాజుల అధికారం చేజారింది. వారి సైన్యాలు రద్దయ్యాయి. దీంతో సైనికులు జీవనాధారం కోల్పోయారు. బ్రిటిషర్లు మాత్రం ఉన్నత పదవుల్లో నియమితులయ్యారు. విద్యావంతులైన భారతీయులను కూడా ఉన్నతోద్యోగాలకు అర్హులుగా భావించలేదు. ఉన్నత పదవులకు భారతీయులు అనర్హులని బహిరంగంగా బ్రిటిషర్లు చాటి చెప్పారు. వారి ఆర్థిక విధానం భారతీయ రైతాంగాన్ని, చేతిపని వారిని, స్థానిక ప్రభువులను.. అందరినీ కుంగదీసింది.

సాంఘిక కారణాలు

బ్రిటిషర్లు భారతీయులను తక్కువ జాతివారిగా పరిగణించేవారు. సాంఘికంగా భారతీయులంటే వారికి చిన్నచూపు. భారతీయ స్త్రీలను అగౌరవపర్చడం, భౌతిక హింసలకు గురి చేయడం, అవి కొన్నిసార్లు మరణాలకు దారి తీయడం లాంటి సంఘటనలు సర్వసాధారణం. మొదటి తరగతి రైల్వే బోగీల్లో భారతీయులు ప్రయాణించడానికి అనుమతించేవారు కాదు. సాంఘిక సమావేశాల్లో ఆంగ్లేయులతో కలవకుండా భారతీయులను దూరంగా ఉంచేవారు. యూరోపియన్లు నడిపే హోటళ్లు, క్లబ్బుల్లో భారతీయులకు ప్రవేశం లేదు. ఆగ్రాలో మెజిస్ట్రేట్ ప్రకటించిన రెగ్యులేషన్ భారతీయుల పట్ల బ్రిటిషర్ల వైఖరికి అద్దం పట్టింది. ఈ రెగ్యులేషన్ పాటించనందుకు గొప్ప సంస్కర్త అయిన రాజా రామ్మోహన్‌రాయ్ కూడా అవమానానికి గురయ్యాడు. ఈ రకమైన వేధింపులకు గురైన భారతీయులకు చాలా సందర్భాల్లో బ్రిటిష్ న్యాయమూర్తులు న్యాయం చేయలేదు.

మత కారణాలు

బ్రిటిషర్లకు హిందూమతం పట్ల ఉన్న అభిప్రాయం భారతీయుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది. భారతీయులను క్రైస్తవంలోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని భయాందోళనలకు గురయ్యారు. 1813 చార్టర్ చట్టానికి ముందు క్రైస్తవ మిషనరీలను దేశంలోకి అనుమతించేవారు కాదు. 1813 చార్టర్ చట్టంతో ఈ నిబంధన ఎత్తివేశారు. దీంతో అనేక మిషనరీలు భారతదేశానికి రావడం ప్రారంభమైంది. మిషనరీలు దేశంలో, ముఖ్యంగా అనేక వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా సంస్థలను స్థాపించి, విద్యాబోధన చేసేవి. విద్యార్థులను క్రైస్తవ మతంలోకి మార్చడమే వీటి ధ్యేయం. మిషనరీలు స్థాపించిన పాఠశాలల్లో బైబిల్ పఠనం తప్పనిసరి. జైళ్లలో ఉన్న ఖైదీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించేలా అనేక విధాలుగా ప్రలోభాలకు గురి చేసేవారు. వారికి క్రైస్తవ గ్రంథాలను బోధించేవారు. క్రైస్తవులుగా మారిన వారిని జైలు నుంచి విడుదల చేసేవారు.

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ప్రకారం

1837 కరవు కాటకాల సమయంలో మిషనరీలు అనేక మంది అనాథలను క్రైస్తవ మతంలోకి మార్చాయి. మిషనరీలు క్రైస్తవాన్ని వ్యాప్తి చేయడానికి ధనాన్ని ఆశగా చూపేవి. ఆ మతంలోకి మారిన వారికి ఉద్యోగాలు ఇచ్చి, గౌరవ మర్యాదలు కల్పించారు. ప్రజల్లో అనుమానాలు సృష్టించేలా బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని చట్టాలు చేసింది. ఉపయోగపడే సాంఘిక చట్టాలనూ ప్రజలు అపార్థం చేసుకున్నారు. విలియం బెంటింగ్ 1829లో సతీ సహగమనాన్ని నిషేధించాడు. దీన్ని హిందూ ఉదారవాదులు సమర్థించారు. కానీ సాధారణ ప్రజలు ప్రభుత్వ ఉద్దేశాలను అనుమానించారు. 1832–50 మధ్య కాలంలో ఆస్తి వారసత్వానికి సంబంధించిన చట్టాలను కంపెనీ ప్రవేశపెట్టింది. 1856లో రిలిజియస్ డిజేబిలిటీస్ యాక్ట్, వితంతు పునర్వివాహ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టాలతో ప్రభుత్వం తమ సాంఘిక, మత విషయాల్లో జోక్యం చేసుకుంటుందని ప్రజలు భావించారు.

సైనిక కారణాలు

భారతీయ సైనికుల్లో అసంతృప్తికి హిదాయత్ అలీ కింది కారణాలను పేర్కొన్నారు. బెంగాల్ సైన్యంలో ఎక్కువ మంది సైనికులు అయోధ్య ప్రాంతానికి చెందినవారు. బ్రిటిష్ సామ్రాజ్యంలో అయోధ్యను కలపడంతో వీరు కోపోద్రిక్తులయ్యారు. పంజాబ్‌ను బ్రిటిష్ ఇండియాలో కలిపాక, సైన్యంలో చేరే సిక్కు, ముస్లిం సైనికులకు గడ్డం లేదా జుట్టు తీసివేసే షరతు పెట్టబోమన్నారు. కానీ తర్వాతి కాలంలో జుట్టు తొలగించాలని ఆజ్ఞాపించారు. ధిక్కరించిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. బ్రిటిషర్లు 1856 సెప్టెంబర్‌లో ఒక ఆజ్ఞ జారీ చేశారు. దీని ప్రకారం కొత్తగా నియమితులయ్యే సైనికులు ఏ ప్రాంతానికైనా వెళ్లి యుద్ధం చేస్తామని ప్రతిజ్ఞ చేయాలి. సముద్ర యానం చేస్తే కులభ్రష్టులవుతారనే నమ్మకం హిందువుల్లో ఉండేది. ఇది బ్రిటిషర్ల పట్ల సైనికుల అనుమానాలు బలపడేలా చేసింది.

తక్షణ కారణం

కొవ్వు పూసిన తూటాల వదంతి వ్యాపించింది. ఇది హిందూ, ముస్లిం సైనికుల మనోభావాలను దెబ్బ తీసింది. దాంతో సైనిక కవాతులో పాల్గొనరాదని 1857 ఫిబ్రవరి 20న బరంపూర్‌లోని పదాతిదళం నిర్ణయించింది. 1857 మార్చి 29న 34వ దేశీయ పటాలానికి చెందిన మంగళ్‌పాండే ఆంగ్లేయాధికారిపై కాల్పులు జరిపి తిరుగుబాటుకు అంకురార్పణ చేశాడు. తర్వాత అతడిపై విచారణ జరిపి ఏప్రిల్ 8న బహిరంగంగా ఉరితీశారు. దాన్ని తిరుగుబాటుగా భావించని కంపెనీ పాలకులు అదొక చిన్న సంఘటనగా, కేవలం హైందవ మేధావి వర్గ ఉద్యమమని భావించారు. త్వరలోనే సమసిపోతుందనుకున్నారు.

తిరుగుబాటు విఫలం కావడానికి కారణాలు

సిపాయిలు తిరుగుబాటు చేసే సమయానికి కంపెనీ సైన్యంలో ఏడుగురు సిపాయిలకు ఒక ఆంగ్ల సైనికుడు మాత్రమే ఉన్నాడు. ప్రజలు కూడా సిపాయిలకు మద్దతు ఇచ్చారు. తిరుగుబాటుదారులు విప్లవ ప్రారంభ దశలో ఢిల్లీని వశపర్చుకున్నారు. తర్వాత ఆగ్రా, కలకత్తాల మధ్య ఉన్న ప్రసార సాధనాలను ధ్వంసం చేశారు. తొలి దశలో వారు బ్రిటిషర్లను ఇబ్బందులకు గురి చేసినా, తర్వాత ఆంగ్లేయులు తిరుగుబాటుదార్లను ప్రతిఘటించారు. విప్లవం విఫలం కావడానికి అనేక కారణాలున్నాయి. తిరుగుబాటు కొద్ది ప్రాంతానికే పరిమితం కావడం, యావత్తు దక్షిణ భారతదేశం, పంజాబ్ ఉత్తర ప్రాంతం, పశ్చిమ రాజస్థాన్, గుజరాత్, మధ్యభారతం, బెంగాల్‌లో తిరుగుబాటు ప్రభావం లేదు. ఢిల్లీ, అయోధ్య, బిహార్, రోహిల్‌ఖండ్, దాని పరిసర ప్రాంతాలకే తిరుగుబాటు పరిమితమైంది. అందువల్ల విప్లవాన్ని అణచివేయడం ఆంగ్లేయులకు తేలికైంది. తిరుగుబాటుదారుల కంటే బ్రిటిషర్లకు మెరుగైన వనరులున్నాయి. క్రమేణా బ్రిటిషర్ల సైన్యం పెరిగింది. సుమారు 1.12 లక్షల బ్రిటిష్ సైన్యాన్ని ఇండియాకు తరలించారు. సుమారు 3.10 లక్షల మంది భారతీయులను కొత్తగా సైన్యంలో చేర్చుకున్నారు. తిరుగుబాటుదారులు సంప్రదాయ ఆయుధాలతో యుద్ధం చేస్తే, బ్రిటిష్ సైన్యం కొత్త గా ప్రవేశపెట్టిన రైఫిల్స్‌ను ఉపయోగించింది. టెలిగ్రాఫ్ సదుపాయం ఆంగ్లేయులకు చాలా ఉపయోగకరంగా మారింది. దీని వల్ల సిపాయిల వ్యూహాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలైంది.

అనేక మంది స్వదేశీ రాజులు బ్రిటిషర్లకు సహాయపడ్డారు. పాటియాల, సింధ్, గ్వాలియర్, హైదరాబాద్ మొదలైన సంస్థానాధీశులు ఆంగ్లేయులకు సహాయం చేశారు. నేపాల్ రాజు తన సైన్యాన్ని బ్రిటిషర్ల ఆధీనంలో ఉంచాడు.

తిరుగుబాటుదారుల్లో సమర్థవంతమైన నాయకత్వం కొరవడింది. బహదూర్‌షా వృద్ధుడు, అతడి కుమారులు నిష్ప్రయోజకులు. లక్ష్మీబాయి వీరవనిత అయినప్పటికీ, ఆంగ్లేయులతో పోరాడే శక్తియుక్తులు ఆమెకు లేవు. లారెన్స్, హ్యూరోస్, హేవ్‌లాక్, నికల్సన్ వంటి సుప్రసిద్ధ సేనానుల సేవలు లభించడంతో ఆంగ్లేయుల విజయం సులభమైంది. తిరుగుబాటుకు ఒక నిర్ణీత పథకం గానీ, నిర్దిష్ట కార్యక్రమం గానీ లేవు. తిరుగుబాటుదారుల ఆశయాలు వేరు, వారిలో ఐకమత్యం లేదు. పీష్వా పదవి కోసం నానాసాహెబ్, దత్తత అంగీకరించకపోవడం వల్ల లక్ష్మీబాయి తిరుగుబాటు చేశారు. తిరుగుబాటుదారుల్లో జాతీయాభిమానం, దేశాభిమానం ఉన్నా వారికి సరైన మార్గదర్శకత్వం లేదు. తిరుగుబాటుదారులంతా ఒకేసారి తిరుగుబాటు చేయలేదు. ఎవరికి వారు ఒంటరిగా పోరాడి ఓడిపోయారు. తిరుగుబాటు ఎక్కువ భాగం కొన్ని నగరాలకు మాత్రమే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తిరుగుబాటులో పాల్గొనలేదు. కాబట్టే ఇది ప్రజల ఉద్యమంగా రూపాంతరం చెందలేదు. బెంగాల్ సైనికులు పౌరుల పట్ల దూకుడు ప్రదర్శించేవారు. వారి ప్రవర్తన సరిగా ఉండేది కాదు. 1857లో ఇంగ్లండ్‌కు అంతర్జాతీయంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. క్రిమియా యుద్ధంలో గెలుపొందడంతో బ్రిటిషర్లకు రష్యా బెడద తొలగిపోయింది. పర్షియాతో యుద్ధం కూడా ముగిసింది. దీంతో బ్రిటన్ తన సైన్యాన్ని భారతదేశానికి మళ్లించగలిగింది. తిరుగుబాటుదారుల్లో వ్యక్తిగత అసూయలు చోటు చేసుకున్నాయి. ఈ అసూయలే తిరుగుబాటు విఫలమయ్యేందుకు దోహదం చేశాయి.

1857 తిరుగుబాటు స్వభావం

సిపాయిల తిరుగుబాటు స్వభావం మీద చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొంత మంది దీన్ని సిపాయిల పితూరీ అని, మరికొందరు క్రైస్తవుల మీద జరిగిన మత యుద్ధమని లేదా తెల్లవారికి, నల్లవారికి మధ్య జరిగిన యుద్ధమని, హిందూ, ముస్లింలు కలిసి బ్రిటిషర్ల మీద పన్నిన కుట్ర అని పేర్కొన్నారు. చాలా మంది ఆధునిక భారత చరిత్రకారులు దీన్ని 'భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించారు.

సిపాయిల పితూరీ

సిపాయిలు తరచూ సొంత కారణాలతో తిరుగుబాటు చేయడం వల్ల సర్‌జాన్ లారెన్స్, సర్‌సీలే, స్మిత్, మార్ష్‌మన్ మొదలైన చరిత్రకారులు ఇది కేవలం సైనికుల తిరుగుబాటుగా భావించారు. అందుకే దీన్ని సిపాయిల పితూరీ లేదా సిపాయిల తిరుగుబాటుగా పిలిచారు. కానీ ఇది వాస్తవదూరం. అనేక మంది పౌరశాఖ ఉద్యోగులు, ప్రజలు కూడా తిరుగుబాటులో పాల్గొన్నారు. తిరుగుబాటుకు కేవలం సైనిక కారణాలే కాకుండా అనేక మత, సాంఘిక, ఆర్థిక కారణాలు కూడా దోహదం చేశాయి.

జాతి సంఘర్షణ

కొందరు చరిత్రకారులు ఈ తిరుగుబాటును తెల్లవారికి, నల్లవారికి మధ్య జరిగిన సంఘర్షణ అని అభిప్రాయపడ్డారు. ఈ దృక్పథం సరైంది కాదు. జె.బి. మోడ్లీ ప్రకారం ప్రతి తెల్ల జాతీయుడికి 20 మంది నల్ల జాతి సైనికులు ఉన్నారు. అనేక మంది భారతీయులు ఆంగ్లేయుల తరపున పోరాడారు. భారతీయులంతా తిరుగుబాటులో పాల్గొనలేదు. టి.ఆర్. హోల్‌మస్ అనే చరిత్రకారుడు సిపాయిల తిరుగుబాటును 'నాగరికతకు, అనాగరికతకు మధ్య జరిగిన సంఘర్షణ' అని పేర్కొన్నాడు. కానీ ఈ ధోరణి సరికాదని, భారత సంస్కృతి మహోన్నతమైందని విమర్శకులు దీటుగా సమాధానమిచ్చారు.

తిరుగుబాటు ఫలితాలు

1857 తిరుగుబాటు విఫలం కావడంతో భారతదేశ దాస్య శృంఖలాలు మరింత బిగిసిపోయాయి. తిరుగుబాటు ఒక శకాన్ని ముగించి, మరొక శకారంభానికి పునాది వేసిందని చెప్పొచ్చు. సామ్రాజ్య విస్తరణ స్థానంలో ఆర్థిక దోపిడీకి నాంది పలికింది. జాతీయ తత్వాన్ని అలవర్చుకున్న ప్రగతిశీల శక్తుల స్వభావాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సవాల్‌గా ఎదుర్కోవాల్సి వచ్చింది. తిరుగుబాటు ఫలితంగా కంపెనీ పాలన రద్దయింది. దాని స్థానంలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ఆరంభమైంది. బ్రిటన్ రాణి విక్టోరియాను భారత సామ్రాజ్ఞిగా ప్రకటించారు. 1858 నవంబర్ 1న వెలువడిన ఈ ప్రకటనను లార్డ్ కానింగ్ అలహాబాద్‌లో చదివారు.

విద్యాసంస్థల్లో తటస్థ మత విధానాన్ని సమర్థించిన వారు?



టెట్/డీఎస్సీ - ప్రత్యేకం

పర్‌స్పెక్టివ్ ఇన్ ఎడ్యుకేషన్

ఉపాధ్యాయ నియామక పరీక్ష రాసే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర వహించే అంశం విద్యాదృక్పథాలు. ఈ విభాగంలో విద్య చరిత్రాత్మక అంశాలు, సమకాలిన అంశాలు, విద్యా విజ్ఞానానికి సంబంధించిన అంశాలు ఉంటాయి. విద్యా దృక్పథాలు అనే అంశాన్ని సరళంగా ఎడ్యుకేషనల్ జి.కె.గా పేర్కొంటారు. ఈ విభాగంలో అధిక భారత్వం కలిగి, లోతైన అధ్యయనానికి అవకాశం ఉన్న అంశం విద్యా చరిత్ర. విద్యా చరిత్రలో ఒక కీలక అంశం బ్రిటిష్ విద్యావిధానంలో ముఖ్య అంశాలు, మాదిరి ప్రశ్నలు గురించి తెలుసుకుందాం.

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) విద్య అనేది భారతీయులను మేధావులుగా తీర్చిదిద్దేలా ఉండాలి - మెకాలే ప్రతిపాదన
   బి) విద్య అనేది భారతీయులను గుమాస్తాలుగా తయారు చేసేదిగా ఉండాలి - వుడ్స్ ప్రతిపాదన.
   1) ఎ, బి రెండూ సరైనవే
   2) ఎ సరైంది, బి సరికాదు
   3) ఎ సరికాదు, బి సరైంది
   4) ఎ, బి రెండూ సరికావు
2. జతపరచండి.
   జాబితా – I
   i) అబ్జర్వేషన్స్
   ii) స్కూల్ అండ్ స్కూల్ బుక్ సొసైటీ
   iii) పుణె సంస్కృత కళాశాల
   iv) సెయింట్ ఆన్స్ పాఠశాల
   జాబితా – II
   a) కెప్టెన్ కెండీ
   b) ఫ్రాన్సిస్ జేవియర్
   c) ఎల్ఫిన్‌స్టన్
   d) చార్లెస్ గ్రాంట్
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-d, ii-c, iii-b, iv-a
   3) i-d, ii-c, iii-a, iv-b
   4) i-d, ii-a, iii-c, iv-b
3. కింది వాటిలో సరికానిది ఏది?
   1) మనదేశంలో ఆంగ్ల విద్య ప్రవేశ పెట్టడానికి కారణం – మెకాలే మినట్స్
   2) యుద్ధానంతర విద్యా పథకం - శార్జెంట్ కమిషన్
   3) భారతీయ విద్యకు మాగ్నాకార్టా – వుడ్స్ నివేదిక
   4) తొలి భారతీయ కమిషన్ – హంటర్ కమిషన్
4. కింది వాటిలో వుడ్స్ నివేదికలోని అంశం కానిది ఏది?
   1) ప్రతి రాష్ట్రానికి ప్రజా విద్యా నిర్దేశక శాఖ ఏర్పాటు చేయాలి
   2) కలకత్తా, బొంబాయి, మద్రాస్ నగరాల్లో విశ్వవిద్యాలయాలు స్థాపించాలి
   3) అధోముఖ వడపోత సిద్ధాంతం ద్వారా ఆంగ్ల విద్యను అందించాలి
   4) గ్రాంట్ – ఇన్– ఎయిడ్ విధానాన్ని రూపొందించాలి
5. జతపరచండి.
   జాబితా – I
   i) హలక్ బంధీ పాఠశాలలు
   ii) గాంధీజీ ప్రాతిపదిక విద్య
   iii) తొలి ఉపాధ్యాయ కళాశాల
   జాబితా – II
   a) వార్ధా b) ఆగ్రా
   c) ట్వింక్వీ బార్
   1) i-a, ii-b, iii-c
   2) i-b, ii-a, iii-c
   3) i-b, ii-c, iii-a
   4) i-c, ii-b, iii-a
6. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) ప్రాథమిక విద్యావ్యాప్తిని స్థానిక సంస్థలకు అప్పగించాలి – హంటర్ కమిషన్ సూచన
   బి) ప్రజ్ఞ, నైతికత అభివృద్ధి చెందేదిగా విద్య ఉండాలి – వుడ్స్ ప్రతిపాదన
   సి) భారతీయ భాషల మాధ్యమంలోనే విద్యను అందించాలి – మెకాలే మినట్స్‌లో అంశం
   1) ఎ, బి మాత్రమే
   2) ఎ, బి, సి మూడూ సరైనవే
   3) ఎ, బి, సి మూడూ సరికావు
   4) ఎ, సి మాత్రమే
7. జతపరచండి.
   జాబితా – I
   i) వుడ్స్ నివేదిక
   ii) మెకాలే మినట్స్
   iii) హంటర్ కమిషన్
   iv) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
   జాబితా – II
   a) 1902 b) 1854
   c) 1835 d) 1882
   1) i-b, ii-c, iii-a, iv-d
   2) i-b, ii-c, iii-d, iv-a
   3) i-b, ii-a, iii-c, iv-d
   4) i-b, ii-d, iii-c, iv-a
8. నియామక సంవత్సరాలకు అనుగుణంగా కింది వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి.
   ఎ) శార్జెంట్ కమిషన్ బి) సార్జెంట్ కమిటీ
   సి) ఎబాట్‌వుడ్ కమిటీ
   డి) హర్టాగ్ కమిటీ
   1) బి, డి, సి, ఎ 2) బి, డి, ఎ, సి
   3) డి, బి, సి, ఎ 4) బి, సి, డి, ఎ
9. కింది వాటిలో మెకాలే మినట్స్‌తో ఏకీభవించని భావన ఏది?
   1) భారతీయులు రక్తంలో, వర్ణంలో భారతీయులై, ఆలోచనలు, అభిరుచులు, అభిప్రాయాల్లో బ్రిటిషర్లుగా ఉండే విద్యను వారికి అందించాలి
   2) ఇండియా, అరేబియా, ఆసియా దేశాల సాహిత్యం మొత్తం ఇంగ్లిష్ గ్రంథాలయంలో ఒక సొరుగు పుస్తకాలతో కూడా సరితూగదు
   3) చౌక వేతనంతో గుమస్తాలను తయారు చేసేదిగా విద్య ఉండాలి
   4) ఏదీకాదు
10. జతపరచండి.
    జాబితా – I
    i) మెకాలే మినట్స్ ii) వుడ్స్ నివేదిక
    iii) హంటర్ కమిషన్
    iv) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
    జాబితా – II
    a) డల్హౌసి b) లార్డ్ రిప్పన్
    c) లార్డ్ కర్జన్ d) విలియం బెంటింక్
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-a, iii-c, iv-b
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-d, ii-c, iii-b, iv-a
11. కింది అంశాలకు సంబంధించిన సంవత్సరాలకు అనుగుణంగా ఆరోహణ క్రమంలో అమర్చండి.
    ఎ) బేసిక్ విద్యావిధానం
    బి) తొలి విశ్వవిద్యాలయ కమిషన్
    సి) ప్రాథమిక విద్యకు గోఖలే తీర్మానం
    డి) స్వదేశీ విద్యా ఉద్యమం ప్రారంభం
    1) ఎ, బి, సి, డి 2) డి, సి, బి, ఎ
    3) సి, డి, బి, ఎ 4) బి, డి, సి, ఎ
12. కేంద్రీయ విద్యా సలహా బోర్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
    1) 1921 2) 1917
    3) 1927 4) 1937
13. జతపరచండి.
    జాబితా – I
    i) శార్జెంట్ కమిషన్ ii) సార్జెంట్ కమిటీ
    iii) హర్టాగ్ కమిటీ
    iv) ఎబాట్‌వుడ్ కమిటీ
    జాబితా – II
    a) 1929 b) 1937
    c) 1917 d) 1944
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-c, ii-d, iii-a, iv-b
    3) i-c, ii-b, iii-d, iv-a
    4) i-c, ii-a, iii-d, iv-b
14. జాకిర్ హుస్సేన్ కమిటీ దేనికి సంబంధించింది?
    1) వృథా, స్తబ్దతల నివారణ
    2) ప్రాతిపదిక విద్య 3) బాలికా విద్య
    4) వయోజన విద్య
15. కింది వాటిలో సరైన జత ఏది?
    i) భారతీయ విద్యా విధానానికి వుడ్స్ నివేదికను 'మాగ్నాకార్టా'గా అభిప్రాయ పడిన విద్యావేత్త – హెచ్.ఆర్. జేమ్స్
    ii) 6–10 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలని పేర్కొన్న వారు – గోఖలే
    iii) భారతదేశ ఆధునిక విద్యా పితామహుడు – చార్లెస్ గ్రాంట్
    iv) ఆంగ్ల విద్య మాత్రమే నవీన విజ్ఞానానికి తాళంచెవి లాంటిది అని భావించిన వారు – మెకాలే
    1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
    3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు
16. కింది వాటిలో సరైన అంశం ఏది?
    ఎ) కలకత్తా విశ్వవిద్యాలయ సమస్యల పరిష్కారానికి నియమించింది – హర్టాగ్ కమిటీ
    బి) స్వయం పోషకంగా పాఠశాలల అభివృద్ధి చెందాలన్నదే ప్రాతిపదిక విద్య ప్రధాన ఉద్దేశం
    సి) వృథా, స్తబ్దతల నివారణకు నియమించింది – శార్జెంట్ కమిషన్
    డి) వయోజన విద్యా వ్యాప్తికి బ్రిటిషర్లు నియమించింది – ఎబాట్‌వుడ్ కమిటీ
    1) ఎ, బి మాత్రమే
    2) ఎ, బి, సి మాత్రమే
    3) సి మాత్రమే 4) బి మాత్రమే
17. జతపరచండి.
    జాబితా – I
    i) బేసిక్ విద్యావిధానం
    ii) గోఖలే విద్యాతీర్మానం
    iii) విశ్వవిద్యాలయాల చట్టం
    iv) జాతీయ విద్యావిధానం
    జాబితా – II
    a) 1913 b) 1904
    c) 1911 d) 1937
    1) i-d, ii-c, iii-b, iv-a
    2) i-d, ii-c, iii-a, iv-b
    3) i-d, ii-b, iii-c, iv-a
    4) i-d, ii-a, iii-b, iv-c
18. '6–14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి. దానిని 40 ఏళ్లలో అంటే 1984లోగా సాధించాలి' అని సూచించింది?
    1) హర్టాగ్ కమిటీ 2) శార్జెంట్ కమిషన్
    3) సార్జెంట్ ప్లాన్ 4) ఎబాట్‌వుడ్ కమిటీ
19. జతపరచండి.
    జాబితా – I
    i) సార్జెంట్ కమిటీ ii) ఎబాట్‌వుడ్ కమిటీ
    iii) హర్టాగ్ కమిటీ iv) శార్జెంట్ కమిషన్
    జాబితా – II
    a) ఉప కమిటీ
    b) వృత్తి విద్యా కమిటీ
    c) యుద్ధానంతర విద్యా పథకం
    d) విశ్వవిద్యాలయాల సంస్కరణలను సూచించింది
    1) i-c, ii-b, iii-d, iv-a
    2) i-c, ii-d, iii-b, iv-a
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-c, ii-b, iii-a, iv-d
20. 'ప్రాక్–పశ్చిమ వివాదం' అంటే?
    1) పాశ్చాత్య విజ్ఞానానికి, భారతీయ విజ్ఞానానికి మధ్య వివాదం
    2) భారతీయ భాషలకు, ఇంగ్లిష్‌కు మధ్య వివాదం
    3) భారతీయ సంప్రదాయాలకు, యురోపియన్ సంప్రదాయానికి మధ్య వివాదం
    4) యురోపియన్ సంస్కృతికి, భారతీయ సంస్కృతికి మధ్య వివాదం
21. వివిధ అంశాలు, వాటి సంవత్సరాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) రాష్ట్ర విద్యా నిర్దేశక శాఖలు ఏర్పాటు – 1871
    బి) విశ్వవిద్యాలయాల్లో స్త్రీలకు ప్రవేశం – 1877
    సి) మద్రాస్, కలకత్తా, బొంబాయి విశ్వవిద్యాలయాల స్థాపన – 1857
    1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
    3) ఎ, బి, సి 4) ఎ, సి మాత్రమే
22. కింది వాటిలో సార్జెంట్ కమిటీ సూచన కానిది ఏది?
    1) ఎంప్లాయిమెంట్ బ్యూరోను స్థాపించాలి
    2) విశ్వవిద్యాలయాల విరాళాల కమిటీని ఏర్పాటు చేయాలి
    3) 6–14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి
    4) ఇంటర్మీడియట్‌ను రెండు సంవత్సరాలుగా నిర్వహించాలి
23. కింది వాటిలో సరైన జత ఏది?
    ఎ) రాజా రామ్మోహన్‌రాయ్ హిందూ కాలేజ్‌ని స్థాపించారు – 1817
    బి) భారతీయుల విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఈస్టిండియా కంపెనీ ఏటా రూ. ఒక లక్ష కేటాయించాలని తీర్మానం – 1813
    సి) లార్డ్ హార్డింగ్.. ఉద్యోగావకాశాలను కేవలం ఆంగ్ల భాషను అభ్యసించిన భారతీయులకు మాత్రమే ఇవ్వాలని ఆదేశించాడు – 1844
    1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
    3) ఎ, బి, సి 4) ఎ, సి మాత్రమే
24. కింది వారిలో విద్యాసంస్థల్లో తటస్థ మత విధానాన్ని సమర్థించిన వారు?
    ఎ) మెకాలే బి) చార్లెస్ వుడ్స్,
    సి) హంటర్
    1) బి మాత్రమే 2) బి, సి మాత్రమే
    3) ఎ మాత్రమే 4) ఎ, బి, సి
25. కింది వాటిలో హంటర్ కమిషన్ సూచన ఏది?
    1) నిత్యజీవితానికి పనికి వచ్చే భౌతికశాస్త్రం, వ్యవసాయం, క్షేత్ర గణితం లాంటి అంశాలను ప్రాథమిక విద్యాప్రణాళికలో చేర్చాలి
    2) విద్యాలయాల్లో ప్రవేశానికి అన్ని వర్గాల నుంచి ఫీజు వసూలు చేయాలి
    3) ప్రాథమిక పాఠశాలల స్థాపన బాధ్యతను ప్రజలే చేపట్టాలి
    4) ప్రాథమిక విద్యావ్యాప్తిని విశ్వవిద్యాలయాలు చేపట్టాలి
26. 'నిరక్షరాస్యులు, అమాయకులు ఉన్న జాతి సంపూర్ణమైన అభివృద్ధి సాధించ లేదు, పోటీ పడలేదు' అని వ్యాఖ్యానించిన వారు?
    1) హెచ్.ఆర్. జేమ్స్ 2) గోఖలే
    3) హాలెండ్ 4) సార్జెంట్
27. 10 + 2 + 3 విద్యా నమూనాను మొదటిసారిగా సూచించింది?
    1) హర్టాగ్ కమిటీ 2) సార్జెంట్ కమిటీ
    3) ఎబాట్‌వుడ్ కమిటీ
    4) శార్జెంట్ కమిషన్
28. కేంద్రీయ విద్యా సలహా బోర్డ్ పునరుద్ధరణను సూచించిన కమిటీ ఏది?
    1) హర్టాగ్ కమిటీ 2) సార్జెంట్ కమిటీ
    3) ఎబాట్‌వుడ్ కమిటీ
    4) జాకీర్ హుస్సేన్ కమిటీ

సమాధానాలు

1) 4	2) 3	3) 2	4) 3
5) 2	6) 1	7) 2	8) 4
9) 4	10) 1	11) 4	12) 1
13) 2	14) 2	15) 3	16) 4
17) 1	18) 3	19) 4	20) 1
21) 3	22) 4	23) 3	24) 4
25) 1	26) 2	27) 4	28) 1

సాక్షి ప్లస్
బుధవారం। 3-12-2025

రక్తాన్ని పలచన చేసే గుణం ఉన్న ఔషధం ఏది?

ఔషధాల వాడకానికి సంబంధించి 'సొంత వైద్యం' చాలా ప్రమాదకరమైంది. తప్పనిసరిగా వైద్యుడి సిఫారసు మేరకే మందులు వాడాలి. అంతేకాకుండా వైద్యుడు సూచించిన మోతాదు కంటే అధిక పరిమాణంలో ఔషధాలను వాడితే అవి విషతుల్యమయ్యే ప్రమాదం ఉంటుంది. 'సైడ్ ఎఫెక్ట్'లు కనిష్ట స్థాయిలో ఉండేవిధంగా ఔషధాలను రూపొందిస్తారు.



సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

రసాయన శాస్త్రం

ఔషధాలు (డ్రగ్స్)

మానవులు, జంతువుల్లో జీవక్రియలను ప్రభావితం చేసి, వ్యాధులను నయం చేయడానికి ఉపయోగించే రసాయన కారకాలనే ఔషధాలు అంటారు.సాధారణ పరిభాషలో వీటిని మందులు గానూ వ్యవహరిస్తారు. వ్యాధులను గుర్తించడానికి,నయం చేయడానికే కాకుండా నిరోధించడానికి ఉపయోగించేవాటిని కూడా ఔషధాలుగా పేర్కొంటారు. వ్యాధులు లేదా రోగాల చికిత్సకు రసాయన పదార్థాలను ఉపయోగించే ప్రక్రియను 'కెమోథెరపీ (Chemothe rapy)' అంటారు.

జీవిలోకి ప్రవేశించిన ఔషధాలు జీవాణువులైన కార్బోహైడ్రేట్లు, లిపిడ్‌లు, ప్రోటీన్లు, న్యూక్లియిక్ ఆమ్లాల లాంటి వాటితో చర్య జరుపుతాయి. ఈ జీవాణువులనే లక్ష్య అణువులు (Target Molecules) అంటారు. ఔషధాలు వరణాత్మకంగా (Selective).. అంటే కేవలం ఆశించిన లక్ష్య అణువులతో మాత్రమే చర్యలో పాల్గొంటాయి. ఇతర లక్ష్య అణువులను ప్రభావితం చేయవు. ఇవి ఆశించిన ప్రదేశంలోనే పనిచేస్తాయి.

వివిధ రకాల ఔషధాలు

బాధా నివారిణులు (Analgesics): ఏ విధమైన ఇతర రకాల నరాల వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలను కలిగించకుండా నొప్పిని లేదా బాధను మాత్రమే తగ్గించే ఔషధాలను ఎనాల్జెసిక్‌లు అంటారు. ఇవి రెండు రకాలు.

అవి:

1. నాన్–నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు: దురలవాట్లకు (Addiction) లోను చేయని ఎనాల్జెసిక్‌లు. వీటినే నాన్–నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు అంటారు.

ఉదా: ఐబూప్రోఫెన్, ఆస్పిరిన్, పారాసెటమాల్.

- ఎనాల్జెసిక్‌లకు జ్వర తీవ్రతను తగ్గించే గుణం ఉండటం వల్ల యాంటీ పైరెటిక్‌లుగా కూడా పని చేస్తాయి.
- ఆస్పిరిన్ (ఎసిటైల్ సాలిసిలికామ్లం) ప్రోస్టాగ్లాండిన్‌లు (కణజాలాల్లో వచ్చే మంటలు, తద్వారా వచ్చే నొప్పులకు కారణమైనవి) అనే రసాయన పదార్థాల ఉత్పత్తి వేగాన్ని తగ్గించి బాధా నివారిణిగా పనిచేస్తుంది. దీనికి రక్తాన్ని పలచన చేసే గుణం (Blood thinner) కూడా ఉంది. అందువల్ల ఆస్పిరిన్ రక్తం గడ్డకట్టకుండా చూసి, గుండెపోటు నివారణకు దోహదపడుతుంది.

2. నార్కోటిక్ ఎనాల్జెసిక్‌లు: ఓపియమ్ పాపీ (నల్లమందు) నుంచి గ్రహించే మార్ఫిన్ రకానికి చెందిన రసాయనాలు దురలవాట్లకు గురి చేసేవి (Addictive)గా ఉంటాయి. సాధారణంగా వీటిని శస్త్ర చికిత్సల అనంతరం కలిగే బాధలు, గుండెకు సంబంధించిన నొప్పి, కేన్సర్‌తో అవసాన దశలో ఉండే రోగికి కలిగే బాధలు, ప్రసవ సమయంలో నొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. వీటిని ఔషధ మోతాదులో సేవిస్తే బాధను తగ్గించి, నిద్రను ప్రోత్సహిస్తాయి. అధిక మొత్తంలో సేవిస్తే మైకం, అపస్మారక స్థితి, మూర్ఛకు దారితీసి చివరికి మరణం కూడా సంభవించే ప్రమాదం ఉంటుంది.

యాంటీ బయాటిక్‌లు: సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించేవి లేదా వాటిని నాశనం చేసే వాటిని యాంటీబయాటిక్‌లు అంటారు.

ఎరిత్రోమైసిన్, టెట్రాసైక్లిన్, క్లోరాంఫెనికాల్ లాంటివి సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తాయి. పెన్సిలిన్, ఆఫ్లోక్సాసిన్ మొదలైనవి సూక్ష్మజీవులను నాశనం చేస్తాయి.

ఆమ్ల విరోధులు (Antacids): హైడ్రోక్లోరికామ్లం ఉదరంలో ఆహారం జీర్ణమవడానికి తోడ్పడుతుంది. ఒక వేళ జీర్ణకోశంలో ఈ ఆమ్లం అధికంగా ఉత్పత్తి చెందితే అది ప్రకోపానికి (Irritation) లేదా నొప్పికి దారితీస్తుంది. ఇంకా తీవ్రస్థాయిలో జరిగితే జీర్ణకోశంలో పుండ్లు (అల్సర్లు) ఏర్పడతాయి. రానిటిడిన్, ఒమిప్రజోల్, పెంటాప్రజోల్ లాంటివి ఈ ఆమ్ల ఉత్పత్తిని నియంత్రిస్తాయి. ఉత్పత్తి అయిన ఆమ్లాన్ని తటస్థీకరించేవి – సోడియం బై కార్బోనేట్ (బేకింగ్ సోడా), మెగ్నీషియం హైడ్రాక్సైడ్, అల్యూమినియం హైడ్రాక్సైడ్ మొదలైనవి.

యాంటీ సెప్టిక్‌లు (చీము నిరోధులు): గాయాలు, కోతలు, అల్సర్‌లు అయినప్పుడు జీవ కణాలకు పూతగా పూసే పదార్థాలే యాంటీ సెప్టిక్‌లు. యాంటీ బయాటిక్‌ల మాదిరిగా వీటిని నోటితో మింగకూడదు.

ఉదా: అయోడిన్ టింక్చర్, స్పిరిట్ (ఇథైల్ ఆల్కహాల్), ఫినాల్ ద్రావణం, డెట్టాల్ (క్లోరోక్జైలినాల్, టెర్పినియోల్‌ల మిశ్రమం), బిథియోనాల్, క్లోరిన్ జలద్రావణం, అయొడోఫాం.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో నాడీ సంబంధమైన వ్యాధి కానిది?
   1) స్పృహ కోల్పోవడం
   2) మానసిక ఆందోళన
   3) పక్షవాతం
   4) జీర్ణకోశంలో పుండ్లు (అల్సర్లు)
2. జీర్ణకోశంలో పెప్సిన్, హైడ్రోక్లోరికామ్లాల ఉత్పత్తిని ప్రేరేపించే రసాయనం?
   1) హిస్టమీన్ 2) రెనిటిడీన్
   3) ఎడ్రినలిన్ 4) మార్ఫిన్
3. అధిక ఆమ్ల వ్యాధి (Acidity) చికిత్సకు ఉపయోగించే ఔషధం?
   1) సిమెటిడిన్ 2) రెనిటిడిన్
   3) ఓమిప్రజోల్
   4) పైవన్నీ
4. కిందివాటిలో ఆమ్ల విరోధిగా పనిచేసేది ఏది?
   1) సోడియం బైకార్బోనేట్
   2) అల్యూమినియం హైడ్రాక్సైడ్
   3) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
   4) పైవన్నీ
5. చిన్న పిల్లలకు ఆమ్ల విరోధిగా ఉపయోగించే మిల్క్ ఆఫ్ మెగ్నీషియా అనేది?
   1) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
   2) అల్యూమినియం హైడ్రాక్సైడ్
   3) రానిటిడీన్
   4) ఓమీప్రజోల్
6. కిందివాటిలో యాంటీ హిస్టమీన్ ఏది?
   1) వేలియం 2) పారాసిటమాల్
   3) బ్రోమ్‌ఫెనిరమీన్
   4) ఆస్పిరిన్
7. నిద్ర తెప్పించే (హిప్నాటిక్) ఔషధం?
   1) సెరటోనిన్ 2) వేలియం
   3) క్లోరోడయజీపాక్సైడ్
   4) పైవన్నీ
8. కిందివాటిలో నార్కోటిక్ నొప్పి నివారిణి ఏది?
   1) మార్ఫిన్ 2) ఆస్పిరిన్
   3) పారాసెటమాల్
   4) పైవన్నీ
9. కిందివాటిలో ఎనాల్జెసిక్ ఏది?
   1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
   3) ఐబూప్రోఫెన్
   4) పైవన్నీ
10. రక్తాన్ని పలచన చేసే గుణం ఉన్న ఔషధం **(Blood thinner)** ఏది?
    1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
    3) మార్ఫిన్ 4) కొడీన్
11. కెమోథెరపీ అంటే?
    1) కీళ్ల వాచేలా కొట్టడం
    2) ఔషధాలను ఉపయోగించి వ్యాధులు నయం చేయడం
    3) ఫిజియోథెరపీ
    4) యోగా ద్వారా వ్యాధులు నయం చేయడం
12. ఎసిటైల్ సాలిసిలికామ్లం అని దేన్నంటారు?
    1) ఆస్పిరిన్ 2) పారాసెటమాల్
    3) క్లోరోక్విన్ 4) పెన్సిలిన్
13. సింకోనా చెట్టు బెరడు నుంచి సంగ్రహించే ఔషధం?
    1) క్వినైన్ 2) మార్ఫిన్
    3) నికోటిన్ 4) కెఫీన్
14. కిందివాటిలో సరైన వాక్యం ఏది?
    1) పారాసెటమాల్ అధిక మోతాదులో వాడితే కాలేయం దెబ్బతింటుంది
    2) ఆస్పిరిన్ అధికంగా వాడితే అల్సర్‌లు ఏర్పడతాయి
    3) మిథైల్ సాలిసిలేట్ మూత్రవర్ధకంగా పని చేస్తుంది
    4) పైవన్నీ సరైనవే
15. కిందివాటిలో బాధా నివారిణిగా పనిచేస్తూ జ్వరాన్ని తగ్గించే గుణం ఉన్న ఔషధం కానిది?
    1) పారాసెటమాల్ 2) ఆస్పిరిన్
    3) కెఫీన్ 4) మార్ఫిన్
16. ఎలర్జీని తగ్గించే గుణం ఉన్న ఔషధాలను ఏమంటారు?
    1) ఎనాల్జెసిక్‌లు 2) ట్రాంక్విలైజర్‌లు
    3) యాంటీ హిస్టమీన్‌లు
    4) యాంటీ బయాటిక్‌లు
17. హెరాయిన్ అనే మత్తుమందును దేన్ని ఎసిటైలేషన్ చేసి రూపొందిస్తారు?
    1) మార్ఫిన్ 2) కెఫీన్
    3) నికోటిన్ 4) సాలిసిలికామ్లం
18. కిందివాటిలో ఆల్కలాయిడ్ కుటుంబానికి చెందని డ్రగ్ ఏది?
    1) మార్ఫిన్ 2) ఆస్పిరిన్
    3) నికోటిన్ 4) కెఫీన్
19. కిందివాటిలో సరికాని జత?
    1) టీ – కెఫీన్ 2) పొగాకు – నికోటిన్
    3) సింకోనా – క్వినైన్
    4) పెన్సిలియం బూజు – క్లోరాంఫెనికాల్
20. కిందివాటిలో సరికాని జత?
    1) పెన్సిలిన్: యాంటీ బయాటిక్
    2) డెట్టాల్: యాంటీ సెప్టిక్
    3) వేలియం: ట్రాంక్విలైజర్
    4) క్లోరోక్విన్: ఎనాల్జెసిక్
21. క్షయ వ్యాధి నివారణకు ఉపయోగించే ఔషధం?
    1) టెట్రాసైక్లిన్ 2) పెన్సిలిన్
    3) క్లోరోక్విన్ 4) స్ట్రెప్టోమైసిన్
22. మలేరియా నివారణకు వాడే ఔషధం?
    1) క్లోరోక్విన్ 2) పెన్సిలిన్
    3) ఆస్పిరిన్ 4) వేలియం
23. మత్తు మందులకు అలవాటు పడిన వారు అవి దొరకకపోతే సేవించేది ఏది?
    1) డెట్టాల్ 2) పురుగులమందు
    3) దగ్గు మందు 4) ఎండ్రిన్
24. కిందివాటిలో గర్భ నిరోధక ఔషధం (యాంటీ ఫెర్టిలిటీ డ్రగ్) ఏది?
    ఎ. నారిథిండ్రోన్
    బి. ఇథైనైల్ ఈస్ట్రాడయోల్
    సి. క్లోరామ్‌ఫెనికాల్
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
25. కిందివాటిలో దోమల నియంత్రణకారి?
    1) డెట్టాల్ 2) పైరిథ్రిన్
    3) ఈథర్ 4) ఆలిటేమ్
26. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) కనుపాప విస్ఫారణం: అట్రోపిన్
    2) స్థానిక మత్తు మందు: ఈథర్
    3) గుండె జబ్బు: నైట్రో గ్లిజరిన్
    4) మలేరియా: నికోటిన్
27. పెన్సిలిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
    1) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    2) ఖొరానా 3) సాల్వర్‌సన్
    4) సి.వి. రామన్

సమాధానాలు

1) 4; 2) 1; 3) 4; 4) 4; 5) 1; 6) 3; 7) 4; 8) 1; 9) 4; 10) 2; 11) 2; 12) 1; 13) 1; 14) 4; 15) 3; 16) 3; 17) 1; 18) 2; 19) 4; 20) 4; 21) 1; 22) 1; 23) 3; 24) 1; 25) 2; 26) 4; 27) 1.

Who is second to the left of A?

MODEL QUESTIONS

Following topics are some of the areas which are expected in the forthcoming SBI POs prelims examination.

1. SYLLOGISMS
2. SEATING ARRANGEMENT
3. PUZZLE TEST

Let us see some examples with solutions:

SYLLOGISMS

1. Statements:
All balls are round.
Some round are plates.
All plates are utensils.

Conclusions:
I. Some utensils being balls is a possibility.
II. Some plates being balls is a possibility.

Solution:

Basic Diagram

Alternate Diagram



Both the possible conclusions follow as an alternate diagram can be drawn.

SHORT CUT: If all the given statements are affirmative (positive), then every positive possible conclusion is VALID on the given terms. Hence, both the conclusions follow.

2. Statements:
All fans are small.
All small are rats.
All rats are cows.

Conclusions:
I. Some cows are not small.
II. Some cows are not fans.

Solution:

Basic Diagram



Alternate Diagram



As all the given statements are affirmative, there is a possibility of 'All cows are small' as well as "All cows are fans". Hence, both the conclusions do not follow.

SHORT CUT: If both the given statements are positive then every negative definite conclusion is NOT VALID.

3. Statements:
No wall is roof.
All pens are walls.
All doors are roofs.

Conclusions:
I. No any door is wall.
II. No any roof is pen.

Solution:

Basic Diagram



'No any door is wall' means 'No door is wall'. Similarly, 'No any roof is pen' means 'No roof is pen'. Clearly, both the conclusions are valid as alternate diagram cannot be drawn.

SEATING ARRANGEMENT

A. Study the following information carefully and answer the questions:

A, B, C, D, E, F and G are sitting in straight line facing North.
B sits fourth to the left of A who is second to the left of C. D, who is not an immediate neighbor of A, sits to the immediate right of E. F sits second to the left of G.

4. Which of the following pairs sit at the extreme corners of the line?
   1) BC 2) EC 3) BG
   4) ED 5) None of these
5. How many persons sit between D and G?
   1) One 2) Two 3) Three
   4) None 5) None of these
6. Four of the following five are alike in a certain way based on their seating positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
   1) BD 2) EF 3) AC
   4) AD 5) FG

BANK EXAMS

REASONING

Solution: While solving seating arrangement questions we have to first of all focus on the definite information given. Step wise explanation is given below.

Step1: B sits fourth to the left of A who is second to the left of C.
B _ _ _ A _ C

Step2: D is not an immediate neighbour of A and D sits to the immediate right of E.
B E D _ A _ C

Step3: Now, the process can be completed in the following way
B E D F A G C

Answers: 4) 1 5) 2 6) 4

Explanation: In every option first person is second to the left of second person where as in the fourth option, first person is second to the right of second person (A is second to the right of D)

B. Study the following information carefully and answer the following questions:

There are eight friends A, B, C, D, E, F, G and H are seated in a circle facing the centre but not necessarily in the same order.
D is as far away from A as C is away from E.
AC, DG, HE and FB are seated adjacent to each other. A is also seated adjacent to H. B is second to the right of H and E is third to the right of C.

7. Who is second to the left of A?
   1) B 2) E 3) G
   4) D 5) None of these
8. If B and G interchange their places, who sits to the immediate right of E?
   1) B 2) C 3) G
   4) D 5) None of these
9. If all the persons are made to sit in alphabetical order starting from A in clockwise manner, the positions of how many will remain unchanged, other than A, as compared to the original seating positions
   1) One 2) Two 3) Three
   4) Four 5) None of these

Solution:
Firstly, focus on the definite information.
1. B is second to the right of H.
2. A is adjacent to H as well as C.
3. E is third to the right of C.
As C is third to the left of E, D must be third to the left of A. So, the arrangement can be properly constructed in the following way.



Answers:
7) 3 8) 3 9) 2

Explanation: 'D' and 'H' positions remain unchanged

PUZZLE TEST

Study the following information carefully and answer the following questions:

A, B, C, D, E and F are six persons in an organization who are of different heights. Each one has different colour of pens - black, white, blue, green, red and yellow.
The tallest person does not like blue or white.
The youngest person does not like black or red.
'C' likes yellow and only one person is taller than him.
'A' likes white colour and is taller than E but shorter than F. B likes black and is shorter than A but taller than E. D likes blue and E likes red.

10. How many persons are taller than D?
    1) One 2) Two 3) Three
    4) Four 5) None of these
11. The tallest among them prefers the pen of
    1) Red colour 2) Green colour
    3) White colour
    4) Cannot be determined
    5) None of these
12. Who is taller than only the shortest?
    1) B 2) E 3) D
    4) A 5) None of these

Solution: Let us focus on the definite points first
1. Only one person is taller than C. So, C is 2nd tallest.
2. A is taller than E but shorter than F → F > A > E.
3. B is shorter than A but taller than E. → A > B > E
4. Considering 2 & 3
→ F > A > B > E
5. By considering 1 & 4
→ F > C > A > B > E

PERSON	COLOUR OF PEN	HEIGHT
A	WHITE	3rd tallest
B	BLACK	4th tallest
C	YELLOW	2nd tallest
D	BLUE	Shortest
E	RED	5th tallest
F	GREEN	Tallest

Order of heights:
F > C > A > B > E > D

Answers:
10) 5 (Total 5 persons are taller than D)
11) 2
12) 2 (Taller than only the shortest means 'the person who is 2nd shortest. i.e. E')

విద్య, ఉద్యోగ సమాచారం

టీఆర్‌టీసీ, గువాహటిలో అప్రెంటిస్‌లు

గువాహటిలోని టూల్ రూమ్–ట్రెనింగ్ సెంటర్(టీఆర్‌టీసీ)జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్,బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్(బీసీఏ) అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం ఖాళీల సంఖ్య:** 06.
» **ఖాళీల వివరాలు:** జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్–03, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్(బీసీఏ)అప్రెంటిస్–03.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీఏ/బీసీఏ(ఆర్ట్స్/సైన్స్/కామర్స్ ఎడ్యుకేషన్, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్)లో ఉత్తీర్ణులై ఉండాలి.**స్టైపెండ్:**నెలకు రూ.12,000
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **ఇంటర్వ్యూ తేది:** జనరల్ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లకు –02.12.2025
బీసీఏ అప్రెంటిస్‌లకు–03.12.2025.
» **ఇంటర్వ్యూ వేదిక:** టూల్ రూమ్–ట్రెనింగ్ సెంటర్, గువాహటి, ఈపీఐపీ దగ్గర, అమింగాన్ ఇండస్ట్రియల్ ఏరియా, నార్త్ గువాహటి రోడ్, అమింగాన్, గువాహటి–31(అస్సాం).
» **వెబ్‌సైట్: www.trtcguwahati.org**

ఐఐటీ మద్రాస్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) మద్రాస్ ఒప్పంద ప్రాతిపదికన ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీటెక్/ఎంటెక్/ఎమ్మెస్సీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.31,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**03.12.2025
» **వెబ్‌సైట్: https://icsrstaff.iitm.ac.in**

ఐఐటీ ఢిల్లీలో రీసెర్చ్ అసోసియేట్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఢిల్లీ తాత్కాలిక ప్రాతిపదికన రీసెర్చ్ అసోసియేట్–3 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి. **వేతనం:**నెలకు రూ.67000
» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా.
» **ఈమెయిల్: rsingh@physics.iitd.ac.in**
» **దరఖాస్తులకు చివరితేది:** 05.12.2025.
» **వెబ్‌సైట్: https://ird.iitd.ac.in**